శ్రీ శ్రీనివాస పరబ్రహ్మణే నమః

శ్రియై పద్మావత్యై నమః

# శ్రీవేంకటాచలమాహాత్మ్యమ్

మఙ్గళాచరణమ్

శ్రియః కాన్తాయ కల్యాణనిధయే నిధయేఽర్థినామ్ ।
శ్రీవేంకటనివాసాయ శ్రీనివాసాయ మంగళమ్ ॥

శ్రీవేంకటాచలాధీశం శ్రియాఽధ్యాసితవక్షసమ్।
శ్రితచేతనమందారం శ్రీనివాసమహం భజే ॥

## శ్రీ బ్రహ్మాండపురాణే

## ప్రథమోఽధ్యాయః

### దుర్వాససం ప్రతి దిలీపకృత ప్రశ్నః

**శ్రీ సూతః :-**
రాజా దుర్వాససం పృష్ట్వా దిలీపో గృహమాగతమ్ ।
శ్రుత్వా శ్రీరంగమాహాత్మ్యం శ్రీముష్ణస్య చ వైభవమ్ ॥ 1

వేంకటాచలమాహాత్మ్యం అథ పప్రచ్ఛ సాదరమ్ ।
**దిలీపః :-**
నిర్దిశ్య దేవదేవస్య స్వయంవ్యక్తాష్టవైభవమ్ ॥ 2

శ్రీరఙ్గవైభవం తత్ర శ్రీముష్ణస్య చ వైభవమ్ ।
ఉక్తం త్వయా దయాసిన్ధో సామ్ప్రతం వద వైభవమ్ ॥ 3

శ్రీవేంకటాద్రిసంజ్ఞస్య క్షేత్రస్యానుత్తమస్య చ ।
వేంకటేశ్వరదేవోఽసౌ యత్ర సన్నిహితో హరిః ॥ 4

శ్రీ శ్రీనివాస పరబ్రహ్మణే నమః

శ్రియై పద్మావత్యై నమః

# శ్రీవేంకటాచలమాహాత్మ్యము

మంగళాచరణము

లక్ష్మీదేవికి భర్తయును సమస్త శుభములకు నిధివంటి వాడును పేదల పాలిటి పెన్నిధియై శ్రీవేంకటాచలమున నివసించు శ్రీనివాసునకు మంగళమగుగాక!

శ్రీ వేంకటాచలాధిపతియును, లక్ష్మీదేవిచే నధిష్ఠింపబడిన వక్షస్థలము కలవాడును, తననాశ్రయించిన చేతనుల కోర్కెలను దీర్చుటలో కల్ప వృక్షమును బోలినవాడుననగు శ్రీనివాసుని నేను సేవించుకొనుచున్నాను.

## శ్రీ బ్రహ్మాండపురాణమున

## మొదటి అధ్యాయము

### దిలీప మహారాజు దుర్వాసుని ప్రశ్నించుట

**శ్రీ సూతుడు -**
దిలీప మహారాజు తన గృహమునకు వేంచేసిన దుర్వాస మహర్షి నడిగి శ్రీరంగ మాహాత్మ్యమును, శ్రీముష్ణ దివ్యదేశ 1

**దిలీపుడు :-**
వైభవమును విని ఆదరముతో శ్రీ వేంకటాచల మాహాత్మ్యమును గూర్చి యిట్లు ప్రశ్నించెను. దయామయా! దేవాదిదేవుడు స్వయముగా వెలసిన ఎనిమిది స్థలముల వైభవమును 2

శ్రీరంగపుర వైభవమును, శ్రీముష్ణముయొక్క వైభవమును, నీవు తెలిపితివి. ఇపుడు 3

మిక్కిలి శ్రేష్ఠమగు శ్రీ వేంకటాచల మను పేరు గలిగినట్టియు, శ్రియఃపతియగు శ్రీ శ్రీనివాసుని కత్యంత నివాసభూమియగు పుణ్యభూమి యొక్క 4

తస్యాఽఽగతిం వైభవం చ తీర్థసంఖ్యాం తథైవ చ
యేన ప్రథా కృతా లోకే తదాచక్ష్వ కృపా యది ॥ 5

## దిలీపం ప్రతి దుర్వాససా ప్రోక్తం శ్రీవేంకటాచలవైభవమ్

దుర్వాసః-
శృణు రాజన్! ప్రవక్ష్యామి వేంకటాచలవైభవమ్ ।
తస్యాఽఽగతిం ప్రవక్ష్యామి దేవస్యాపి మహాత్మనః ॥ 6

మేరోః పుత్రో మహాశైలో జామ్బూనదనదీతటే ।
యోజనత్రయవిస్తీర్ణః త్రింశద్యోజనమాయతః ॥ 7

వేంకటేతి కృతం నామ పిత్రా యస్య మహాత్మనః ।
అమృతస్యేన్దిరాయాశ్చ యతో విస్తారకారకః ॥ 8

జీవానాం భారతే వర్షే తతోఽయం గుణనామకః ।
నిర్దోషవిష్ణోరయనం నారాయణమిమం విదుః ॥ 9

వృషస్య భరణాత్పోషాత్ వృషభం చాపి తం విదుః ।
ప్రసవాదంజనాదేవ్యా విదురంజనసంజ్ఞకమ్ ।
సశేషాగమనాచ్చాపి శేషాద్రిం ప్రాహురుత్తమాః ॥ 10

దిలీపః -
సశేషాగమనం తస్య కుత ఏతన్మహావిభో ।
తదాచక్ష్వ మహాప్రాజ్ఞ! శ్రోతుం కౌతూహలం హి మే॥ 11

## వాయుశేషయోః క్షీరాబ్ధిప్రవృత్తకలహోపోద్ఘాతాది వర్ణనమ్

దుర్వాసా ః -
అనన్తశయనః శ్రీమాన్ కదాచిత్ క్షీరసాగరే ।
లక్ష్మీవిలాసనిర్విణ్ణో భగవాన్ మధుసూదనః ॥ 12





అవతారకారణమును, వైభవమును, అచటగల పుణ్యతీర్థముల సంఖ్యను, ప్రపంచముననెట్లు ప్రఖ్యాతిగాంచినదియు నాయందు దయయున్నచో తెలుపుమని యడిగెను. 5

## దిలీపునకు దుర్వాసుడు శ్రీ వేంకటాచల వైభవమును తెలుపుట

**దుర్వాసుడు-**
దిలీపు డట్లడుగగా దుర్వాసుడు "రాజా! వేంకటాద్రియొక్క వైభవమును, దాని అవతారకారణమును శ్రీ శ్రీనివాసుని వైభవమును తెలిపెద నాకర్ణింపుము. 6

స్వర్ణనదీతీర ప్రదేశమున మూడుయోజనముల వైశాల్యమును ముప్పది యోజనముల పొడవును కలిగి మేరుపర్వత పుత్రుడగు గొప్పపర్వతము కలదు. 7

ఆ మహాపర్వతమునకు తండ్రి "వేంకట" యను నామకరణము నొనరించెను. అమృతమునకును, శ్రీ మహాలక్ష్మికిని ఖ్యాతి నొనగూర్చుటచేతను 8

భారతదేశమునందలి ప్రాణుల యభివృద్ధికి కారణమగుటయు నను ఈ గుణములను బట్టి ఆ పేరును సార్థకముగా నుంచెను. దోషరహితుడగు శ్రీమన్నారాయణునకు నివాసమగుటచే నారాయణాద్రియనియు, 9

ధర్మమును భరించుటవలనను పోషించుటవలనను వృషభాద్రియ నియు అంజనాదేవి యిచట(హనుమంతుని) ప్రసవించుటం జేసి అంజనాద్రియనియు ఆదిశేషునితోగూడ శ్రియఃపతి యీ పర్వతమునకు వచ్చుటం జేసి శేషాద్రియనియు పెద్దలు వ్యవ హరింతురని తెలిపెను. 10

**దిలీపుడు :-**
దుర్వాసు డిట్లు తెలుపగనే దిలీపుడు – విద్వజ్జనాగ్రణీ! మహాత్మా శ్రియఃపతి ఆదిశేషునితో గూడ నెందులకు వేంచేసెనో తెలుపుము. నాకు దీనిని విన కుతూహలమగుచున్నదని యడిగెను. 11

## వాయువునకు ఆదిశేషునకును క్షీరసాగరమున జరిగిన తగవునకు కారణము మున్నగువాటిని వర్ణించుట

**దుర్వాసుడు :-**
ఒకానొకప్పుడు క్షీరసముద్రమునందు శేషశాయియు, సమస్త కల్యాణగుణాకరుడును షడ్గుణపూర్ణుడునగు శ్రీ మన్నారాయణుడు 12

బ్రహ్మానన్దవనే రేమే రమయాఽన్తఃపురే సహ ।
సమాదిదేశ చ తదా భగవాన్ రమయా యుతః ॥ 13

శేషమన్తఃపురద్వారే భావి కృత్యంచ చిన్తయన్ ।
తదాశయానుగః శేషః సర్వలోకధురంధరః ॥ 14

తస్థావన్తఃపురద్వారే తస్య చానుమతే తదా ।
ఖ్యాపయామాస చాత్మానం బలిష్ఠం సర్వతోఽధికమ్ ॥ 15

ఏతస్మిన్నన్తరే వాయుః దుగ్ధాబ్ధిశయనం యయౌ ।
తదా వాయుం సమారౌత్సీత్ ఫణీంద్రో బలదైవతమ్ ॥ 16

"న చ తే సమయశ్చాత్ర ప్రాప్తుమంతఃపురం హరేః ।
నాఽత్మజ్ఞో హి భవాన్ వాయో! కదా తేఽభూద్గతిః పురా॥
ఇతఃపరమతీత్య త్రి కక్ష్యా అన్తఃపురే గృహే ॥ 17

ఇతి తద్వచనం శ్రుత్వా వాయు స్తం ప్రత్యవోచత ।
వాయుః :-
నాఽత్మజ్ఞోఽసి త్వ మేవాత్ర త్వయోక్తమవిచారతః ॥ 18

శేషః-
బహిరన్తశ్చ యో నిత్యం అహం నాథసమీపగః ।
త్వం భృత్యో మీఢుషో విష్ణోః నాంతరంగో న మత్సమః ॥ 19

తిష్ఠ తావద్ధరేర్ద్వారి ఇత్యహీశో వాయుమబ్రవీత్।
తచ్ఛృత్వా ప్రహసన్ వాయుః వాయుభక్షమథాబ్రవీత్ ॥ 20

వాయుః-
దాసీదాసజనా యే తు యే చాన్యే పరిచారకాః ।
తాన్ వదంతి తు మిత్రాణి న తేఽర్హన్త్యాసనం విభోః॥ 21





అంతఃపురమునందలి బ్రహ్మానందవనమున శ్రీదేవి విలాస చేష్టితానందనిర్భరుడై క్రీడించుచు 13

రాబోవు కార్యమును మనమున నాలోచింపుచు ఆదిశేషుని అంతఃపురద్వారముననుండ నియమించెను. శ్రీమన్నారాయణుని యాజ్ఞానుసారియు ప్రపంచభారము నంతను వహింప సమర్థుడును నగు నాదిశేషుడు 14

భగవంతు డానతిచ్చినట్లు అంతఃపురద్వారమున నిలిచి తన నందరు బలశాలుల కంటె మహా బలవంతునిగ నిరూపించుకొనుచుండెను. 15

ఇంతలో వాయువు క్షీరసాగరశయనునికడ కేతెంచెను. ఆదిశేషుడు బలమున కధినాథుడగు వాయుదేవుని యడ్డెను. 16

"వాయుదేవా! నీకిపుడు శ్రీమన్నారాయణుని యంతఃపురమున ప్రవేశించు సమయముకాదు. నీవు మూఢుడవు. ఇకపై మూడు ప్రాకారములదాటి అంతఃపురమున నీవెపుడైన ప్రవేశించితివా"? అని 17

ఇట్లాదిశేషుడు పలికినంతనే వాయువు

**వాయువు :-**
నీవే స్వరూపజ్ఞానములేని మూఢుడవు. నీ వాలోచింపక పలుకుచున్నావు" అని వచించెను. 18

**శేషుడు :-**
అంత నాదిశేషుడు-నేను ప్రాణికోటికి లోపలను బయటను వ్యాపించియుండు శ్రీమన్నారాయణుని సమీపమున సంతతము నివసించువాడను. నీవన్ననో యజ్ఞారాధ్యుడగు విష్ణునకు సేవకుడవు. నావలె శ్రియఃపతి కత్యంతాప్తుడవు కాజాలవు 19

కావున నీవు శ్రీహరియొక్క అంతఃపురద్వారమునకు బయటనే యుండుమనెను. ఆ పలుకుల నాలకించి వాయువు నవ్వుచు పవనాశనునితో 20

**వాయువు :-**
దాసదాసీజనములను, ఇతర సేవకులను భగవంతుని మిత్రులందురే కాని వారు శ్రియఃపతి కూర్చొనుట కాసనముగా నుండతగరు. 21

బిడాలోఽన్తఃస్థితో వాపి బహిస్థేభసమో న హి।
మాం త్వం జానాసి నాధ్యక్షం ప్రాణినాం ప్రాణమీశ్వరమ్॥ 22

బలే జ్ఞానే విరాగే చ విష్ణుభక్తౌ న మత్సమః ।
సాక్షాద్విష్ణుప్రసాదస్య పాత్రభూతోఽస్మి సర్వదా॥ 23

మర్యాదయాఽవస్థాతవ్యం వక్తుం నార్హసి చాధికమ్ ।
ఇత్యుక్తస్తేన సంక్రుద్ధః ప్రత్యువాచ బిలేశయః ॥ 24

## వాయుశేషాభ్యాం కృతా పరస్పర బలపరీక్షా

**శేషః :-**

కిం జల్పితేన బహునా పరీక్షాఽత్ర విధీయతామ్ ।
ఆవాభ్యాం బలశాలిభ్యాం దృశ్యతేఽత్ర బలాబలమ్॥ 25

ఇత్యుక్తస్తేన ఫణినా మాతరిశ్వాఽబ్రవీత్తతః

**వాయుః :-**

ఆవయోః స్యాత్ కథం చాత్ర పరీక్షా పౌరుషే గతా॥ 26

తద్వదస్వ మహాబాహో యేన తే నిశ్చయో భవేత్ ।
ఏవం వృత్తే వివాదే తు తత్రాగాద్ధరిరీశ్వరః॥ 27

"కిమేతది తి తౌ పృష్ట్వా శేషేణోక్తోఽతివిస్తరాత్ ।
ప్రాహోద్వృత్తం తదా శేషం భావి కార్యం స చిన్తయన్॥ 28

**శ్రీభగవాన్ :-**

లోకాన్తరాత్మా బలదేవతా యః ప్రాణో మమాపి హృధికో మతోఽయమ్।
త్వం లోకభర్తేతి మహాన్ మదస్తే తవాపి వై కూర్మవరో హి వోఢా॥ 29

తచ్ఛృత్వా ప్రాహ దేవేశం శేషస్త్వాశయానుగః ।

**శేషః -**

భగవన్ మమ వాయో శ్చ పశ్యా ద్య బలపౌరుషే ।
యోఽసౌ మత్పాలితః శైలో భారేణ మహతా యుతః॥ 30





పిల్లి గృహమున నుండినను గృహమునకు బయటనుండు యేనుగుతో సమానము కాజాలదుకదా! నన్ను ప్రాణుల జీవనము నకు ప్రభువనియు నియామకుడనని యు నీ వెఱుంగ జాలవు. 22

బలమునను, జ్ఞానమునను, వైరాగ్యమునను, విష్ణుభక్తియందును నాతో సమానులు లేరు. నే నెల్లవేళలయందును శ్రీమన్నారాయణ అనుగ్రహమును పొందనర్హుడను. 23

నీవు నాయందు గౌరవముతో మెలంగుము. ఇంతకుమించి నాతో భాషించవలద'ని వాయువు ప్రతివచనం బిచ్చెను. దానికి వల్మీక నివాసియగు ఆదిశేషుడు మిక్కిలి కోపించి 24

## వాయువు ఆదిశేషుడు బలాబలములను పరీక్షించుకొనుట

**శేషుడు :**

అనవసర సంభాషణలు పెక్కులేల? బలాఢ్యులమగు మన యిరువురి కిని పరీక్షయొనర్పబడిన మన పరాక్రమములు తేట తెల్లము కాగల'వని హూంకరించెను. 25

ఆదిశేషుడిట్లు పలుకగనే వాయువు మన యిరువురి పౌరుషములకును, గమనములకును పరీక్ష యెట్లు జరుగును ? 26

ఎవరు మనబలాబలములను నిశ్చయింతురో తెలుపుమని యడిగెను. ఇట్లు వీరు వాదించుకొనుచుండగా శ్రియఃపతియట కేతెంచి 27

ఇది యే'మని ప్రశ్నించెను. అంత శేష దంతయును విశదీకరింపగా విని తన మనమున కాబోవు కార్యమును తలంచుకొనుచు గర్వితుడగు శేషునితో –28

ప్రాణికోటి కంతర్యామియై బలమునకు దేవతయై నాకు మిక్కిలి యంతరంగుడైన వాయువే గొప్పవాడని నా యభిప్రాయము. లోకములను భరించుచున్నాననియేకదా! నీవు మిక్కిలి గర్వించు చుంటివి? నిన్నును కూర్మము వహించుచున్నదికదా! యని పలుకగా నాదిశేషుడు – 29

మహాత్మా! నాయొక్కయు, వాయువుయొక్కయు బలపౌరుషములను వీక్షింపుము. ఈ కనబడు పర్వతము నాచే సంరక్షింప బడుచున్నది. మిక్కిలి బరువగునది. 30

మేరుపుత్రో మహాపుణ్యో జామ్బూనదనదీతటే ।
యోజనత్రయవిస్తీర్ణః త్రింశద్యోజనమాయతః॥ 31

అహం మేరుమవష్టభ్య బద్ధ్వా తం కాయరజ్జునా ।
స్థాస్యామి తం మహాశైలం వాయు రుద్ధరతే యది॥ 32

తదా మత్తోఽధికో వాయుః ప్రభో సత్యం న సంశయః ।
ఏవముక్తో హృషీకేశః శేషేణాత్యన్తగర్విణా॥ 33

వాయుముద్వీక్షయామాస వాయుర్జ్ఞాత్వేఙ్గితం హరేః ।
'తథా కుర్వి'తి తం శేషం హరిణా ప్రేరితోఽబ్రవీత్॥ 34

తతః శేషో యయౌ భూమిం తత్రా పశ్యద్గిరిం శుభమ్ ।
తప్తహాటకసఙ్కాశం రత్నసానుం మనోహరమ్॥ 35

మేరోర్దక్షిణదేశే తు జామ్బూనదనదీతటే ।
మేరుపుత్రం మహాపుణ్యం వేఙ్కటాచలసంజ్ఞకమ్॥ 36

మేరువేఙ్కటశైలేన్ద్రౌ అవష్టభ్య మహారుషా ।
స్వకాయరజ్జునా బద్ధ్వా శేషస్తస్థౌ జ్వలన్ రుషా॥ 37

సన్నద్ధః సహ సర్వాఙ్గైః పశ్చాద్వాయుమువాచ హ
యద్యస్తి తే బలం ఘోరం గిరిముద్ధర సామ్ప్రతమ్॥ 38

ఇత్యుక్తో వాయురాయాతః స్పృశన్ పాదేన వేఙ్కటమ్ ।
చిక్షేపాఙ్గుష్ఠతః శైలం దర్పేణానాదరాత్తదా॥ 39

అవిచాల్యం యదా మేనే శేషసంవేష్టితం గిరిమ్ ।
తతః ప్రయేతే బాహుభ్యాం తం తోలయితుమాదరాత్ ॥ 40





ఈ పర్వతము మేరుమహాపర్వతము పుత్రుడు. గొప్ప సచ్చరిత్రుడు. స్వర్ణనదీ తీరమున మూడు యోజనముల వైశాల్యము ముప్పది యోజనముల పొడవును కలిగి విలసిల్లుచున్నాడు. 31

నే నా మేరుపర్వతమును చుట్టి దానిని నా శరీర మను త్రాటితో కట్టియుందును. ఆ పర్వతమును వాయువు యెత్తినచో 32

నా కంటే వాయువే మిక్కిలి బలాఢ్యుడనుటలో సందియము లేదని మిక్కిలి గర్విష్ఠుడై పలికినంతనే 33

శ్రీమన్నారాయణుడు వాయువును పరికించెను. అంత వాయువు శ్రియఃపతి మనోగతము నెఱింగి యాతనిచే ప్రేరేపింపబడి శేషునట్లే చేయుమని పలికెను. 34

అంతట శేషుడు భూలోకమున కేగుదెంచి మేలిమిబంగరును బోలునట్టియు రత్నములచే చెక్కబడిన చరియలు కలిగి మిక్కిలి సుందరమైనట్టియు మేరుపర్వతమును 35

దానికి దక్షిణభాగమున స్వర్ణనదీతీరముననున్న మహాపవిత్రమును, వేంకటాచలమను పేరు కలిగిన మేరుపుత్రుని గాంచి 36

మేరు వేంకటాచల పర్వతములను మిక్కిలి కోపముతో చుట్టుముట్టి తన శరీరమను త్రాటిచే కట్టివైచి కోపముతో ప్రజ్వరిల్లుచు 37

తన యవయవముల నన్నిటిని విస్తరింపజేసి సిద్ధపడినిలచి నీవు బలాఢ్యుడవైనచో నిపుడు పర్వతమును లేవనెత్తు"మని వాయువును పిలిచెను. 38

వాయువా మాటలచే తన పాదముచే వేంకటాచలమును తాకుచు గర్వముగా తిరస్కారభావముతో తన కాలి బొటనవ్రేలితో విసరి వేయవలెనని తలంచెను. 39

ఆదిశేషునిచే చుట్టబడిన యా పర్వతమును తాను కదలించలేనని తలంచగనే దానిని తన భుజములతో నెత్తవలెనని యత్నించెను. 40

న శశాక యదా వాయుః బాహుభ్యామపి పీడయన్ ।
తం చాలయితుమీషద్వా భగ్నదర్పస్తదాఽఽభవత్ ॥ 41

అకీర్తిశఙ్కా చ తతో వాయుర్బ్రహ్మాణ్డపూరణః ।
ఆత్మీయామఖిలాం శక్తిం కమ్పనే శోషణే తథా॥ 42

వ్యఞ్జయన్ కమ్పయామాస సర్వాన్ స్థావరజఙ్గమాన్ ।
అథ బ్రహ్మాదిభిర్దేవైః అనునీతేఽపి మారుతే॥ 43

అకృతోపరమే శేషః సామ్నా విజ్ఞాపితస్తుతైః ।
లఘుర్భూత్వా క్వచిత్కిఞ్చిత్ ఫణాం సంశ్లథయన్ స్థితః॥ 44

తతస్తద్వివరం వాయుః మహావేగో వివేశ హ ।
తతః క్షణేనోచ్చలితః తూలరాశి రివామ్బరే॥ 45

ప్రచలన్ వర్త్మ చోల్లఙ్ఘ్య దూరం లక్షార్ధయోజనమ్ ।
ఉత్తరే దక్షిణామ్భోధేః ద్వాత్రింశద్యోజనాన్తరే ॥ 46

పూర్వామ్భోధేః పశ్చిమే తు పుణ్యే స్వర్ణముఖీతటే ।
పపాత వేగతో వాయోః శైలః శేషసమన్వితః ॥ 47

సహస్రధా శీర్యమాణో బలేన బలశాలినః ।
తతస్తుష్టావ మరుతం మేరుః సుతహితేచ్ఛయా॥ 48

త్రాహి త్రాహి జగత్ప్రాణ! పుత్రభిక్షాం ప్రయచ్ఛ మే।
అపరాధో హి శేషస్య న చ మే పుత్రహేతుకః ॥ 49

ఇతి తేన స్తుతో వాయుః పాలయామీతి చాబ్రవీత్ ।
తం గిరిం స్వయమావిశ్య తేన సార్ధం పపాత హ॥ 50





కాని రెండు భుజములచే ప్రయత్నించియు దానిని కొంచెమైనను కదల్పజాలక పోవుటచే నాతనికి గర్వభంగమాయెను. 41

అపకీర్తి సంభవించునను భయము తోచెను. బ్రహ్మాండములను పూరించు వాయువు కదలించుటలోను ఆర్చివేయుటలోను తనకుగల శక్తి నంతను 42

ఉపయోగించుచు సమస్త చరాచరములను కదలించి వైచెను. బ్రహ్మాదిదేవత లెంత బ్రతిమాలుకొనినను వాయువు 43

తన కృత్యమును మానకుండున వారు శేషునితో సానునయముగ విన్నపమొనరించు కొనినంతనే శేషుడు తన శరీరమును తేలికగా నొనరించుకొని కొంచెముగ పడగల బిగువును సడలింపజేసి నిలచెను. 44

అంతట వాయువు మహావేగముతో నా పడగల సడలింపుచే నేర్పడిన రంధ్రమున ప్రవేశించి క్షణములో నా పర్వతమును దూదిపింజను వలె ఆకాశమున కెగురవేయగా 45

గగనమార్గమున నేగి లక్షన్నర యోజనముల దూరమును దాటి దక్షిణ సముద్రమున కుత్తరదిక్కుగా ముప్పదిరెండు యోజనముల దూరములోను 46

పూర్వసముద్రమునకు పశ్చిమముగా పవిత్ర స్వర్ణముఖీ తీరమున నాదిశేషునితో గూడ నా పర్వతము పడిపోయెను. 47

బలాఢ్యుడగు వాయువుయొక్క బలముచే నా పర్వతము వేయిముక్కలుగా ఖండిత మగునట్లు పడినంతనే మేరువు తన పుత్రులకు మేలు చేయగోరి వాయువును 48

జగదాధారా! రక్షింపుము, రక్షింపుము. నాకు పుత్రభిక్ష నొసంగుము. ఇందాదిశేషుని యపరాధమే యున్నదిగాని నా పుత్రుడిందులకు కారణము కాజాల"డని ప్రార్థింపగా 49

వాయువు "నీ పుత్రుని రక్షించెద"నని తా నా పర్వతమున ప్రవేశించి దానితో కూడ క్రిందపడెను. 50

వాయోరావేశనాచ్చైనం ప్రాహురఞ్జనసంజ్ఞకమ్ ।
శేషో విశీర్ణదేహస్తు తేన సార్థం పపాత హ ॥ 51

*ఇతి శ్రీబ్రహ్మాండపురాణే శ్రీ వేఙ్కటాచలమాహాత్మ్యే దిలీప దుర్వాససంవాదే వాయుశేషయోః పరస్పరం బలపరీక్షాది వర్ణనం నామ ప్రథమోఽధ్యాయః.*

# అథ ద్వితీయోఽధ్యాయః

## వేఙ్కటాద్రౌ శేషకృతతపఃప్రకారః

**దిలీపః :-**
కిమర్థం దేవదేవేశో హిత్వా వైకుణ్ఠముత్తమమ్ ।
సాన్నిధ్యమకరోత్తత్ర వేఙ్కటాఖ్యే నగోత్తమే॥ 1

కిం తత్ర కారణం బ్రూహి శ్రోతుం కౌతూహలం హి మే'।
**దుర్వాసః :-**
శేషో గతమదః పశ్చాత్ తస్మిన్నేవ నగోత్తమే ॥ 2

వాయవ్యే స్వామిసరసో నాగతీర్థే మనోరమే ।
నానాసానుసమాకీర్ణే నానాపాదపమణ్డితే ॥ 3

ఉత్తరే శిఖరే పుణ్యే సాన్నిధ్యార్థం జగత్పతేః ।
తపస్తేపే మహాఘోరం దివ్యం వర్షసహస్రకమ్॥ 4

## శేషతపస్తుష్టభగవదావిర్భావః

తపసా తోషితో దేవః ప్రత్యక్షః సమజాయత ।
'వరం వరయ భద్రే'తి తేనోక్తః శేష ఆహ తమ్॥ 5





వాయువు ప్రవేశించుట వలన దీనిని 'అంజనాద్రి' అని వ్యవహరిస్తారు. దేహము శిథిలముకాగా శేషుడు కూడా ఆ పర్వతముతోపాటు క్రిందపడెను. 51

*ఇది శ్రీ బ్రహ్మాండ పురాణమున శ్రీ వేఙ్కటాచల మాహత్మ్యమున దిలీప దుర్వాససంభాషణమున వాయువును నాది శేషుడును పరస్పర బలపరీక్షాదులనొనరించుగొనుట యనెడు మొదటి యధ్యాయము.*

# రెండవ అధ్యాయము

## వేంకటాచలమున శేషుడొనరించిన తపోవిధానము

**దిలీపుడు :**
మహర్షీ! దేవాధిదేవుడగు శ్రియఃపతి వైకుంఠమును వీడి వేంకటాచలమున నివసించుటకు కారణ మెద్దియో నాకు తెలుపుము. విన కుతూహల మగుచున్న'దని దిలీపుడు దుర్వాసు నడిగెను. 1

(దుర్వాసుడు దిలీపుని ప్రశ్నను విని యటుపై జరిగిన వృత్తాంతము నిట్లు చెప్పనారంభించెను) రాజా! అనంతరము శేషుడు గర్వమును వీడి ఆ పర్వతముననే 2

స్వామి పుష్కరిణీనదికి వాయవ్యదిగ్భాగమున మనోహరమగు నాగతీర్థమునందలి యనేక చరియలతోకూడి పలురకముల వృక్షములచే నలంకరింపబడిన 3

పవిత్రమగు నుత్తరదిగ్భాగ శిఖరమున శ్రియఃపతి సన్నిధానమును కోరి వేయి దివ్యసంవత్సరములు ఘోరమగు తపమాచరించెను. 4

## శేషుని తపస్సుచే సంతసించి శ్రియఃపతి సాక్షాత్కరించుట

ఆ తపమునకు శ్రియఃపతి సంతసించి యాతనికిప్రత్యక్షమై నాయనా! వరమును కోరుకొ'మ్మనిపలుకగా నాదిశేషుడు శ్రియఃపతితో 5

శేషః :-

యది ప్రసన్నో భగవాన్ ఇదం మే దేహి భో వరమ్ ।
యథా శేషే మదఙ్గే త్వం వైకుణ్ఠే భువనోత్తమే॥ 6

శైలాకారే చ మద్దేహే నిత్యమత్ర వస ప్రభో ।
ఇతి శేషేణ సమ్ప్రోక్తః భగవాన్ ప్రత్యువాచ హ॥ 7

శ్రీనివాసుడుః -

## శేషప్రార్థనయా భగవత్కృతవేఙ్కటాద్రివాసాభ్యుపగమః

'పురా విచారితం స్థానం భూమౌ క్రీడాస్పదం శుభమ్ ।
ఏతస్మిన్నన్తరే ప్రాయాత్ నారదో మునిసత్తమః ॥ 8

దృష్టే మునౌ మయా చోక్తం ఋషే కస్మా దిహా గతః' ।
సోఽపి మాం ప్రాహ విప్రేన్ద్రో 'దృష్ట్వా భూగోళమాగతః'॥ 9

ఇత్యుక్తస్తేన చావోచం మమ రన్తుం భువః స్థలే ।
"యోగ్యం కిం స్థాన" మిత్యుక్తః స చోవాచ మునీశ్వరః ॥ 10

నారదః :-

అస్తి కశ్చిద్గిరివరో వేఙ్కటాఖ్యో మనోహరః ।
త్రింశద్యోజనమాయామీ యోజనత్రయవిస్తృతః ॥ 11

అష్టోత్తరసహస్రేణ తీర్థానాం పరిశోభితః ।
జామ్బూనదనదీతీరే మేరుశైలస్య దక్షిణే ॥ 12

కిఞ్చిదూనశ్చ వైకుణ్ఠాత్ విహారో ఽయం మనోహరః ।
విహరస్వ రమానాథ వాసయోగ్యస్త్వవైవ సః ॥ 13

తదా తద్వచనం శ్రుత్వా గన్తుమిచ్ఛా బభూవ మే ।
ఏతస్మిన్నన్తరే వాయోః తవ సంవాదహేతునా ॥ 14





సమస్త కల్యాణ గుణాకరా! నీ వనుగ్రహించినచో - శ్రీవైకుంఠమున నీవు నా శరీరమున పవళించి యుండునట్లే 6

పర్వతాకారముననుండు యీ నా శరీరమున నెల్లపుడు నివసించి యుండు"మని ప్రార్థించెను. ఆదిశేషుడిట్లు ప్రార్థింపగా 7

శ్రీనివాసుడుః -

## ఆదిశేషుడు ప్రార్థింపగా శ్రీనివాసుడు వేంకటాచలమున నివసించుట కంగీకరించుట

పూర్వమొకప్పుడు నేను భూలోకమున చక్కని స్థానమును నా క్రీడావిలాసమునకై పరికించితిని. ఇంతలో నారదమహాముని అరుగుదెంచగా 8

నాతనిని నేను చూడగనే మునీంద్రా! నీవెచటనుండి వచ్చితివని యడిగితిని. ఆతడును "స్వామీ! భూగోళమును చూచి వచ్చుచుంటి" ననెను. 9

ఇట్లు నారదుడు తెలిపినంతనే "నారదా । నేను భూలోకమున రమించుటకు తగిన స్థానమెచటకల"దని యడిగితి,నందుల కాతడు 10

ముప్పదివందల యోజనముల పొడవును, మూడు యోజనముల వైశాల్యమును కలిగి 'వేంకట'మని పేరుగల సుందరమైన పర్వతశ్రేష్ఠ మొకటి కలదు. 11

అది నూట యెనిమిది దివ్యతీర్థములు కలిగి జమ్బూనదీ తీరమున మేరుపర్వత దక్షిణదిగ్భాగమున 12

వైకుంఠముకంటె కొంచెము చిన్నదైన మనోహరమగు విహారస్థలము కలదు. అది నీకే నివాసయోగ్యమైనది. శ్రియఃపతీ! నీ వచ్చట నివసింపుమని తెలిపెను. 13
అప్పటినుండియు నాకు వేంకటాచలమున కేగవలయునను కోర్కె కలిగెను. ఇంతలో మీ యిరువురి వాదవివాదములచే 14

ఆ పర్వతమిచటికి వచ్చినది. నీవును తపమునాచరించి నా తలంపునకనువుగనే కోరితివి. అట్లేయగుగాక!యనివరమొసంగెను. 15

గిరిరత్రాగతః పుణ్యః త్వయాఽపి తపసాఽర్థితః ।
ఇష్టం మే ప్రార్థితం పూర్వం।తథాఽస్తు” ఇతి వరం దదౌ॥ 15

తేన విష్ణు : సమాయాతో హిత్వా వైకుణ్ఠముత్తమమ్ ।
స్వామిపుష్కరిణీతీరే రమయా సహ మోదతే ॥ 16

## భగవతః స్వామితీర్థతీరైకవాసనిమిత్తమ్

తస్మిన్నగోత్తమే పుణ్యే నానాపాదపమణ్డితే ।
ఆదావన్తే చ మధ్యే చ సన్తి తీర్థాన్యనేకశః ॥ 17

దేశా మనోహరాః పుణ్యాః సానూని వివిధాని చ ।
హిత్వా తత్సకలం స్థానం స్వామిపుష్కరిణీ తటమ్ ।
ఆశ్రితో రమయా తత్ర మమ తత్కారణం వద ॥ 18

దుర్వాసః-
పురా సరస్వతీదేవీ తీర్థోత్కృష్టత్వకాఙ్క్షయా
సరస్వతీనదీ నామ బ్రహ్మావర్తే బభూవ హ ॥ 19

తస్యాస్తీరే తపస్తప్తుం పులస్త్యో భగవాన్ యయౌ ।
పుత్రభావేన తం దేవీ నార్చయన్తీ స్థితా మునిమ్॥ 20

తతస్తాం కుపితః ప్రాహ యా తే కాఙ్క్షా సరస్వతి ।
తవ సా విఫలా భూయాత్ నదీరూపేణ సర్వదా ॥ 21

గుణసామాన్యభావే ఽపి విష్ణుపాదప్రభావతః ।
తవాధికేన యశసా భవిష్యతి సరిద్వరా ॥ 22

తీర్థోత్కృష్టా సైవ భూయాత్ భువి గఙ్గాఖ్యయా శుభా ।
ఇతి శప్తా పున ర్దేవీ తం శశాప మహామునిమ్ ॥ 23

రాక్షసస్తే భవేద్వంశో విష్ణోరప్రియకారకః ।
పునః ప్రసాదితా తేన విశాపమపి సా దదౌ ॥ 24





అట్లు వర మొసగుటచే శ్రీమన్నారాయణుడు శ్రేష్ఠమగు వైకుంఠమును వీడి స్వామి పుష్కరిణీ తీరమున లక్ష్మీదేవితో గూడి సంతసమున వేంచేసియున్నాడు. 16

**శ్రీమన్నారాయణుడు స్వామిపుష్కరిణీతీరముననే నివసించుటకు కారణము**

పలురకముల వృక్షములచే నలంకరింపబడిన పవిత్ర పర్వత శ్రేష్ఠమున మూలమున పైభాగమునను మధ్యభాగమున అసంఖ్యాకము లగు తీర్థరాజములున్నవి. 17

మనోహరములును పవిత్రములునగు దేశములు కలవు. అనేకము లగు చరియలు కలవు. అట్టి పర్వతరాజమునువీడి స్వామిపుష్కరిణీతీరమున శ్రీదేవితో గూడి విహరించుటకు కల కారణమేదియో నాకు తెలుపుమని దిలీపుడు దుర్వాసుని ప్రశ్నించెను. 18

**దుర్వాసుడు -**
పూర్వము సరస్వతీదేవి తీర్థరాజములలో తాను గొప్పతనము నార్జింపగోరి బ్రహ్మావర్తమున సరస్వతీనదియై విలసిల్లెను. 19

దాని తీరమున తపమాచరించుటకై పులస్త్యమహాముని చనుదెంచెను. కాని “తన పుత్రు”డను అభిప్రాయముతో సరస్వతి యాతనిని పూజింపకుండెను. 20

అందువలన పులస్త్యుడు కోపించి “సరస్వతీ”! నీవే కోరికతో నుంటివో అది నదీరూపమున నీకెన్నడును సిద్ధింపజాల”దనియు 21

అన్ని నదులతో గుణమున సాదృశ్యమున్నను నదీరూపమున విష్ణు పాదముల నాశ్రయించిన ప్రభావముచే నీకంటె గొప్పకీర్తి కలిగి 22

గంగానదియే నదు లన్నిటికన్నను గొప్పనది కాగల’దని శపించగా సర్వసతియు కోపించి యా మహామునిని 23

నీవంశము శ్రీమన్నారాయణునకపకారమునొనరించు రాక్షస వంశ మగునని శపించెను. మరల ఆ పులస్త్యమహర్షిచే ప్రార్థింపబడి 24

మీవంశమునకు తుదియందు విభీషణుడనువాడు విష్ణుభక్తి కలిగి కల్పమంతయు నుండగల’దని శాపవిమోచన మాచరించెను. మరల సరస్వతి నదీశ్రేష్ఠత్వమును

అన్తిమో వైష్ణవో భూయాత్ కల్పస్థాయీ విభీషణః ।
పునశ్చ తపసా దేవీ తీర్థోత్కృష్టత్వకాఙ్క్షయా ।
తోషయామాస దేవేశం తస్య సాన్నిధ్యమావహత్ ॥ 25

వాఞ్ఛా మే విఫలా బ్రహ్మన్ బ్రహ్మదణ్డేన భూయసా ।
భూమావేవ యథా తీర్థ స్వామిత్వం మే భవేద్ధ్రువమ్ ॥ 26

వరయామి వరం దేవ దేహి మే పురుషోత్తమ ।।
తయైవం ప్రార్థితో దేవో దేవీం తాం ప్రత్యువాచ హ ॥ 27

బ్రహ్మదణ్డో నదీరూపే పుష్కరిణ్యాం న వై కృతః ।
అతః శేషగిరిం గచ్ఛ వాసార్థం యామి తం గిరిమ్ ॥ 28

గిరేర్దక్షిణభాగే తు మూర్ధదేశే సుఖం వస ।
స్వామిపుష్కరిణీనామ్నా వసేయం తవ దక్షిణే ॥ 29

తిస్రః కోట్యో ఽర్ధకోటీ చ తీర్థాని భువనత్రయే ।
స్వస్వపాపవిమోక్షార్థం యాచయిష్యన్తి మాం శుభే ॥ 30

తేషాం పాపవిమోక్షార్థం త్వయి స్నానం దదామ్యహమ్ ।
ధనుర్మాసే సితే పక్షే ద్వాదశ్యా మరుణోదయే ॥ 31

స్నానార్థమాగతం తీర్థజాలం ప్రేష్యత్వమాప్నుయాత్ ।
తీర్థాధిరాజ్యే తత్తీర్థజాలం త్వామభిషేక్ష్యతి ॥ 32

ఇతి దత్త్వా వరం దేవః తత్తీరే న్యవసత్ప్రభుః ।
దేవస్య పాచికా కాచిత్ నామ్నా వకుళమాలికా ॥ 33

ప్రసాద్య దేవం పాకేన శ్రియా సఞ్చోదితా విభోః ।
తీర్థభూమ్యాధిపత్యఞ్చ లేభే పరమముత్తమమ్ ॥ 34

తత్రైవ వాసం దేవస్య యయాచే సా పునర్హరిమ్ ।
వాణీదేవీ తీర్థరూపా భూమిరూపా చ పాచికా ॥ 35





గోరుచు తప మాచరించి శ్రియఃపతిని సంతసింపజేసి యాతని సాన్నిధ్యమును పొందెను. 25

సర్వవ్యాపీ! స్వామీ! గొప్పదైన పులస్త్యబ్రహ్మ శాపముచే నా కోరిక విఫలమైనది. భూలోకముననే నాకు నదీశ్రేష్ఠత్వము కలుగునట్లుగా 26

నీ నుండి వరమును కోరుచున్నాను. పురుషోత్తమా! నాకు వర మొసంగు'మని ప్రార్థించెను. ఆమెచేనట్లు ప్రార్థింపబడి 27

సరస్వతీ! నీకు బ్రహ్మశాపము నదీరూపముననే గాని పుష్కరిణీ రూపమున నున్నపుడు తగులజాలదు. కావున నీవు శేషాద్రికేగుము. నేనును నివాసమునకై యచటి కేతెంతును. 28

నీవా పర్వత శిఖరమున దక్షిణభాగమున స్వామిపుష్కరిణీ పేరుతో సుఖముగా నుండుము. నేను నీకు దక్షిణభాగమున నివసింతును. 29

ముల్లోకములయందలి ముప్పదిన్నరకోట్ల తీర్థరాజములును తమ తమ పాప విమోచనమునకై నన్ను ప్రార్థింతురు. 30

వాని పాపవిమోచనమును నీయందు స్నానమాచరించుటచే నేను లభింపజేతును. మార్గశీర్షమాసమున శుక్లపక్షమున ద్వాదశియందు సూర్యోదయాత్పూర్వమున 31

స్నానముకొరకై వచ్చిన తీర్థముల సమూహములన్నియు నీకు కింకరులగును. నదీజాలముల శ్రేష్ఠతయందు నిన్నాతీర్థము లభిషేకించును. 32

అని వరమొసగి శ్రియఃపతి దాని తీరముననే నివసించెను. శ్రీనివాసుని వంటమనిషియగు వకుళమాలిక 33

వంటచే శ్రియఃపతిని సంతసింపజేసి లక్ష్మీదేవిచే ప్రేరేపింపబడి శ్రియఃపతి నుండి తీర్థభూములలో శ్రేష్ఠత్వమును పొందెను. 34

వకుళమాలికయు శ్రియఃపతిని తనయందే నివసింప ప్రార్థించెను. సరస్వతి నదీరూపము నను వకుళమాలిక భూమిరూపమున నుండిరి. (వకుళమాలిక తీర్థభూమ్యాధిపత్య వరమును బడయుటచే తీర్థభూమిని శరీరముగా గలదై యుండెను.) 35

సముద్రుని ప్రియ(యమునా సరస్వతీ నదుల సంగమము సూచింప బడెను.)

భోగపత్న్యా జలనిధేః కృష్ణవేణ్యా చ యా సమా ।
ఇతి సర్వం సమాఖ్యాతం దేవసాన్నిధ్యకారణమ్ ॥ 36

ఇతి శ్రీబ్రహ్మాణ్డపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే భగవతః
స్వామితీర్థతీరె కవాసనిమిత్తవర్ణనం నామ ద్వితీయోఽధ్యాయః.

## అథ తృతీయోఽధ్యాయః

### వాయోర్భగవద్దత్తప్రధానాఙ్గత్వప్రాప్తిః

దిలీపః -
దేవర్షినరసఙ్ఘేషు శైలస్యాస్య ప్రథా కథమ్? ।
దేవేన కేన దేవేషు మునిష్వపి చ కేన వా ॥ 1

నృణాం కేన నరేణాత్ర బ్రూహి విస్తరతః క్రమాత్ ।
దుర్వాసః-
పురా వాయుర్మహాతేజాః విష్ణోరమితతేజసః ॥ 2

ప్రధానాఙ్గత్వమాకాఙ్క్షన్ తపస్తేపే నగోత్తమే ।
దివ్యవర్షసహస్రాన్తే సహస్రభుజకన్ధరః ॥ 3

ఆవిరాసీత్తదా తస్మై నీలామ్బుదసమప్రభః ।
వరం ప్రాదాత్ "ప్రధానాఙ్గం భవే"తి పురుషోత్తమః ॥ 4





పత్నియగు కృష్ణవేణితోను యమునతోను సమానమైన సరస్వతియు నదీతల్లజమై విరాజిల్లుచున్నది. ఇట్లు శ్రీనివాసుని నివాసకారణమంతయు నెఱింగించితినని దుర్వాసుడు తెలిపెను. 30

ఇది శ్రీబ్రహ్మాండపురాణమున శ్రీ వేంకటాచల మాహాత్మ్యమున భగవంతుడు
స్వామితీర్థ తీరమున నివసించు కారణమును వర్ణించుట యనెడు
రెండవ అధ్యాయము.

## మూడవ అధ్యాయము

### వాయువునకు శ్రియఃపతి ప్రధానాఙ్గత్వము నొసంగుట

**దిలీపుడు -**
దేవర్షి సంఘములలోను మనుజుల గుంపులలోను, ఈ పర్వతమునకు ఖ్యాతి కలుగుటకేమిహేతువు? దేవతలలో నే దేవతచేత, మునులలో నే మునిచేత 1

మనుష్యులలో నే మనుజునిచేత నీ పర్వతమునకు కీర్తి చేకూరెనో పూర్తిగా నా కెఱింగింపుమని దిలీపుడు ప్రశ్నింపగా దుర్వాసుడు– దిలీపా! పూర్వము మహాతేజఃశాలియగు వాయువు నిరుపమ తేజోవంతుడగు శ్రీమన్నారాయణుని గూర్చి 2

ప్రధానాంగత్వమును బడయగోరి యీ పర్వతశ్రేష్ఠమున తపమాచరించెను. దివ్యములగు వేయిసంవత్సరములు గడచి నంతనే వేయి భుజములు, కంఠములును గలిగి 3

కారుమేఘమువంటి కాంతి కలిగిన శ్రీమన్నారాయణుడు ప్రత్యక్షమై 'ప్రధానాంగముగా నుండగల'వని వాయువునకు వరమొసంగెను. (ప్రధానాంగత్వమనగా – సకల ప్రాణులకు నాత్మకంటె వేరగు దేహము ఇంద్రియములు మొదలగు సకలోపకరణములు తమ తమ కార్యనిర్వాహణమునకు తగియుండు లక్షణమును నిరూపించు ప్రధానమగు ప్రాణవాయువుగా నుండుట.) 4

మరియు వాయుదేవా! నే నీ పర్వతముననే నివసింతును. నీవును నాతోడనే నివసింపుము. తారకాసురుని జంపిన పాపమును పరిహరింపజేసికొనుటకై 5

కుమారస్వామియు, నీ పర్వతమునందలి కుమారధారికాతీర్థముననే స్నానమాచరించును అని వాయువునకు వరమొసగి అంతర్ధాన మాయెను. 6

అహమత్ర నివత్స్యామి వస 'త్వం చ మయా సహ ।
తారకాసురవిధ్వంస జాతదోషాపనుత్తయే ॥ 5

కుమారధారికాతీర్థే స్కన్దోऽప్యత్ర తపస్యతి' ।
ఇతి వాయుం సమాదిశ్య పశ్చాదన్తరధీయత ॥ 6

మృడాద్యా వశగా యస్య సోऽపి బ్రహ్మా చతుర్ముఖః ।
శ్రీవేఙ్కటాచలే శ్రీశం వాయోరమితతేజసః ॥ 7

తపఃఫలప్రదానార్థం సమాయాతం విదంస్తతః ।
తత్తపోబలసామర్థ్యాత్ సదా సాన్నిధ్యమత్ర వై ॥ 8

భవిష్యచ్చాపి విజ్ఞాయ తత్ర తేపే స్వయం తపః ।
తథాऽన్యే బ్రహ్మణాऽజ్ఞప్తాః తపస్తేపుః సుదుష్కరమ్ ॥ 9

సబ్రహ్మేశా స్సురా స్సర్వే సనకాద్యాశ్చ యోగినః ।
అగస్త్యాద్యాశ్చ మునయః శఙ్ఖాద్యాశ్చ నృపాస్తథా ॥ 10

తథాऽన్యేऽపి సహస్రాక్షః ఆవిర్భూతం వృషాచలే ।
అప్రాకృతవిమానేన సార్థమేవ శ్రియఃపతిమ్ ॥ 11

ఇత్థం వాయుముఖా దేవా బ్రహ్మేశానముఖా అపి ।
భేజిరే చాపరే సిద్ధిం బహవః సిద్ధికాఙ్క్షిణః ॥ 12

దిలీపః -
యతోऽత్ర తస్మాచ్ఛైలోऽయం।ఖ్యాతో దేవేషువాయునా।
భగవన్నస్య శైలస్య కేనా భూన్మునిషు ప్రథా ॥ 13

దుర్వాసః -
దేవం ద్రష్టుం తపస్తేపే హ్యగస్త్యో మలయాచలే ।
తదా గత్వాऽవదద్బ్రహ్మా మునే! వేఙ్కటమావ్రజ ।
తత్ర తే భవితా సిద్ధిః ఇత్యుక్త్వాऽన్తర్దధే విభుః ॥ 14





రుద్రాదులనున్నూ తన యాజ్ఞానుసారమున నడిపించు చతుర్ముఖుడును శ్రియః పతి మహా తేజశ్శాలియగు వాయువుయొక్క 7

తపస్సునకు ఫలము నొసంగుటకై శ్రీ వేంకటాచలమునకు వచ్చియుండెనని యెఱింగి ఆ వాయువు తపోబలమువలననే శ్రియఃపతి యీ పర్వతమున నెల్లపుడు 8

నివసించునని తెలిసికొనియుండుటవలననే బ్రహ్మయు నిచట తపమాచరించెను. అతని యాజ్ఞవలననే తక్కినవారును ఘోరతపము నాచరించిరి. 9

బ్రహ్మ రుద్రాదిదేవతలందరును, సనకాది యోగిపుంగవులును, అగస్త్యాది మహా మునీంద్రులును శంఖుడు మొదలగు రాజులును 10

ఇంకను ననేకులు వేంకటాద్రియందు దివ్యవిమానముతో కూడ శ్రీనివాసు డవతరించుటను దర్శించియుండిరి. 11

ఈ విధముగా వాయువు మొదలగు దేవతలును, బ్రహ్మరుద్రాదు లును, సిద్ధినిపొందగోరు వారందరును తపమాచరించి సిద్ధిని గాంచిరి. 12

ఇట్లు వాయువుచే నీ పర్వతము దేవతలలో ప్రసిద్ధినిగాంచెన'ని తెలుపగా దిలీపుడు–మహామునీ! ఈ పర్వతమునకు మునీంద్రు లలోఖ్యాతి యెట్లు కలిగెనని ప్రశ్నించెను. 13

దుర్వాసుడు చెప్పుచున్నాడు – శ్రీమన్నారాయణుని దర్శించుటకై అగస్త్యుడు మలయ పర్వతమున తపమాచరించుచుండగాబ్రహ్మ యచటికేగి "మహామునీ। నీవు వేంకటాచలము నకు వచ్చి తపమాచరించితివేని సిద్ధిని పొందగలవ"ని తెలిపి యంతర్ధానమాయెను. 14

## శ్రీవేంకటాచలమున అగస్త్యుని తపస్సుచే సంతసించిన యాకాశవాణి పలుకుట

ఆతడట్లే యని వేంకటాచలమునకేగి ఘోరముగ తపమాచరించెను. వేయి సంవత్సరములు జరిగినంతనే అగస్త్యునితో నాకాశవాణి 15

## శ్రీవేంకటాద్రౌ అగస్త్యతపస్తుష్టభగవద్వాణ్యావిర్భావః

సోఽపి శైలం సమాసాద్య తపస్తేపే సుదుశ్చరమ్ ।
తతో వర్షసహస్రాన్తే తమేవాహాఽశరీరవాక్ ॥ 15

అష్టోత్తరసహస్రాణి సన్తి తీర్థాని చాత్ర వై ।
స్నాత్వా తీర్థేషు సర్వేషు లోకే ఖ్యాపయ తాని చ ॥ 16

నాన్యత్తపో ద్విజాతీనాం ఋతే శాస్త్రోపదేశతః ।
కిం కాయక్లేశధర్మేణ కా సిద్ధిర్భవితా ద్విజ ॥ 17

ఉక్తం మాధ్యన్దినే మన్త్రే మాహాత్మ్యం భూధరస్య చ ।
వదంస్త్వమన్తేవాసిభ్యో గిరేః కురు ప్రదక్షిణమ్ ॥ 18

ఏవం తే భవితా తత్ర కృతే షష్ఠే ప్రదక్షిణే ।
బ్రహ్మణో దర్శనం మధ్యే రౌద్రే దేవాదిదర్శనమ్ ॥ 19

దేవేన్ద్రదర్శనం పూర్వే హ్యాగ్నేయే చ హవిర్భుజః ।
దక్షిణే చర్షిసఙ్ఘానాం సరుద్రాణాం భవేద్ధ్రువమ్ ॥ 20

యక్షరక్షః పిశాచానాం నైఋత్యే దర్శనం భవేత్ ।
విష్వక్సేనఋషేః పశ్చాత్ వాయవ్యే గిరిదర్శనమ్ ॥ 21

ఉత్తరే భగవద్యోగి గణదర్శనమేవ చ
మాహాత్మ్యజ్ఞానపూర్వన్తు స్వామిపుష్కరిణీతటే ॥
ధ్యానయోగం సమాసాద్య తతో జ్ఞాస్యసి తం విభుమ్॥ 22

ఏతావదుక్త్వా విరరామ వాణీ
మాహాత్మ్యయోగం స తతో వివృణ్వన్ ।
ప్రదక్షిణం తస్య గిరేశ్చ కృత్వా
ధ్యానాద్విభుం వీక్ష్య పరాం గతిం యయౌ ॥ 23





అగస్త్యమునీ! ఈ పర్వతమున నూటయెనిమిదివేల తీర్థనదులు కలవు. వాటన్నిటి యందు నీవు స్నానమాచరించి లోకమున వాటిని ప్రసిద్ధి నొందించుము. 16

బ్రాహ్మణులకు శాస్త్రోపదేశముకన్న మరియొక తపములేదు. ఈ శరీరమును శుష్కింపజేయుటవలన నేమి ప్రయోజనము నీకేమిసిద్ధి లభించును. 17

మాధ్యందినశాఖోపనిషన్మంత్రమున నీ పర్వతముయొక్క మాహాత్మ్యము తెలుపబడినది. నీవు శిష్యులకామంత్రమును ఉపదేశించుచు పర్వతమునకు ప్రదక్షిణము నాచరింపుము. 18

ఇట్లు నీవారవప్రదక్షిణ మాచరించుచుండగా మధ్యలో బ్రహ్మయొక్క దర్శనమును ఈశాన్యమున దేవాదుల దర్శనమును 19

తూర్పున దేవేంద్రదర్శనమును, ఆగ్నేయమున నగ్నిదర్శనమును, దక్షిణమున ఋషిసంఘములయొక్కయు రుద్రులయొక్కయు దర్శనము కాగలదు. 20

నైరుతిదిక్కున యక్షరక్షఃపిశాచములు కనుపించగలవు. పడమటదిశయందు విష్వక్సేనఋషియు వాయవ్యమున పర్వత దర్శనమును 21

ఉత్తరమున పూజ్యులగు యోగిసంఘముల దర్శనమును కలుగగలదు. భగవంతుని మాహాత్మ్యము నెఱంగుటద్వారా స్వామి పుష్కరిణీ తీరమున ధ్యానయోగము నవలంబించి యనంతర మా పరమాత్మ నెఱుంగజాలుదువు. 22

ఇట్లు పలికి చాలించినంతనే యగస్త్యమహర్షి పర్వత మాహాత్మ్య యోగమును వివరించుచు నా పర్వతమునకు ప్రదక్షిణ మాచరించి ధ్యానయోగముతో సర్వేశ్వరుని సందర్శించి యుత్కృష్టగతి నందెను. 23

## శ్రీవేంకటాచలమున శంఖుడను మహారాజువలన సంతసించి శ్రీనివాసుడవతరించుట

ఈ పర్వత మిట్లగస్త్యునిచే ప్రసిద్ధి నొందింపబడెను.

**బలిపుడు -**

## శ్రీ వేంకటాచలే శంఖాఖ్యనృపతపస్తుష్ట శ్రీశ్రీనివాసావిర్భావవర్ణనమ్

తతోఽగస్త్యేన మునినా శైలోఽయం ప్రథితోఽభవత్ ।

దిలీపః -

మానుషేష్వస్య శైలస్య కేన జాతా ప్రథా భువి ॥ 24

దుర్వాసః -

పురా శఙ్ఖో మహాప్రాజ్ఞః సూర్యవంశోద్భవో విభుః ।

సాక్షాత్కృత్య మహావిష్ణుం యయాచే వరముత్తమమ్ ॥ 25

యావచ్చన్ద్రశ్చ సూర్యశ్చ యావత్తిష్ఠతి మేదినీ ।

తావత్తిష్ఠతు మే సేవా కృతా విష్ణోర్మయా విభోః ॥ 26

ఇతి సఞ్చిన్త్య మనసా రాజ్యే పుత్రం నిధాయ వై ।

గత్వా వసిష్ఠం పప్రచ్ఛ యత్ర విష్ణుః ప్రసీదతి॥ 27

తత్క్షేత్రం బ్రూహి విప్రేన్ద్ర యత్ర ద్రక్ష్యామ్యహం విభుమ్।

ఇతి పృష్టో మునిః ప్రాహ యత్రాగస్త్యో దిదృక్షయా ॥ 28

తపశ్చరతి ధర్మాత్మా తముద్దిశ్య మహామునిః ।

భగవాన్ యత్ర సర్వాత్మా సాన్నిధ్యఞ్చ కరిష్యతి ॥ 29

త్వఞ్చ తం గచ్ఛ శేషాద్రిం పుణ్యం స్వర్ణముఖీతటే ।

తత్ర బ్రహ్మశిలా కాచిత్ సరిన్మధ్యేచ వర్తతే ॥ 30

అగస్త్యతపసా పశ్చాత్ గయాసాన్నిధ్యమత్ర వై ।

పాదా ఈశానవిష్ణ్వాది దేవానాం తత్ర సన్తి హి ॥ 31

సువర్ణముఖరీ తత్ర కుల్యయా సఙ్గతా విభో ।

తయోస్తు సఙ్గమే రాజన్ యే కేచన నరా భువి ॥ 32

సఙ్కల్ప్య విధివత్స్నాత్వా దేవర్షీనభితర్ప్య చ ।

మధ్యే బ్రహ్మశిలాయాస్తు పితౄనుద్దిశ్య భక్తితః ॥ 33





## శ్రీ వేంకటాచలమున శంఖుడను మహారాజువలన సంతసించి శ్రీనివాసుడవతరించుట

మహామునీ! మనుష్యులలో నీ పర్వతముకే కారణమున ప్రసిద్ధి కలిగెనో తెలుపుడ'ని
దిలీపుడు దుర్వాసమహర్షిని మరల ప్రశ్నించగా దుర్వాసుడు 24

**దుర్వాసుడు :-**

దిలీపా! పూర్వము శంఖుడను సూర్యవంశమున పుట్టిన బుద్ధి మంతుడగు రాజు
మహావిష్ణువును సాక్షాత్కరింపజేసికొని యాక్రింది విధముగా వరమును బడసెను. 25

సూర్యచంద్రులును భూమియు స్థిరముగా నుండునంతకాలము సర్వవ్యాపియగు
శ్రీమన్నారాయణునకు నేను చేసిన సేవ స్థిరముగా నుండవలెను. 26

మనమున నాలోచించి రాజ్యాధికారమున పుత్రుని నియోగించి వసిష్ఠునిచెంత కేగి
శ్రీమన్నారాయణుడెచ్చట ననుగ్రహించును? 27

బ్రాహ్మణోత్తమా! నా కా క్షేత్రమును తెలుపుము, నేనచట పరమాత్మను సందర్శింతున'ని
యడుగగా వసిష్ఠమహర్షి యారాజుతో అగస్త్యుడు స్వామిని దర్శింపగోరి 28

యే ప్రదేశమున తపమాచరించుచున్నాడో సర్వాంతర్యామియగు పరమాత్మయెచట
నిత్యనివాసము నొనరించునో 29

అట్టి పవిత్రమగు స్వర్ణముఖీ నదీతీరమునగల శేషాద్రికేగుము. ఆ
నదీమధ్యభాగముననొక బ్రహ్మశిల యున్నది. 30

అగస్త్యుని తపఃప్రభావమున గయ యిచ్చటనే సన్నిహితమై యుండును. ఈశ్వరుని
యొక్కయు శ్రీమన్నారాయణాదుల పాదము లిచట విలసిల్లుచుండును. 31

సువర్ణముఖీనది యచట చిన్న నదితో కలియును. ఆ రెండును కలియు
సంగమస్థానమున నో రాజా! భూమిలోనే మనుష్యులైనను 32

యథావిధిగ సంకల్పించుకొని స్నానమాచరించి, దేవర్షులను పూజించి, సరోవర
మధ్యమందలి బ్రహ్మశిలామధ్యమున పితృదేవత లకు భక్తిశ్రద్ధలతో 33

శ్రాద్ధతర్పణపిణ్డాదీన్ శ్రద్ధయా సహ వై విభో ।
సమాచరన్తి రాజేన్ద్ర తేషాం సప్తకులావధి ॥ 34

గయాయాం పిణ్డదానేన యథా తృప్తా భవన్తి వై ।
తథా తృప్యన్తి పితరః సత్యమేవ న సంశయః ॥ 35

తస్మిన్ దినేఽన్నం దద్యాచ్చ తామ్బూలం చన్దనాదికమ్।
గోభూతిలహిరణ్యాది వస్త్రధాన్యాని సర్వశః ॥ 36

తత్ర దత్తో యథాశక్తి రేణుర్మేరో స్సమో భవేత్ ।
త్వఞ్చాపి తత్ర రాజేన్ద్ర మహానద్యోః సమాగమే ॥ 37

స్నానదానక్రియాదీని శ్రాద్ధపిణ్డాంస్తిలోదకమ్ ।
కృత్వా సర్వాణి కర్మాణి ధ్యానయోగం సమాస్థితః ॥ 38

వాసుదేవే మనః కృత్వా తపః కురు వృషాచలే ।
తదా కాలాన్తరేఽగస్త్యః సశిష్యః సఙ్గమిష్యతి ॥ 39

మునినోక్తఞ్చ మాహాత్మ్యం శృణ్వన్ కుర్వన్ ప్రదక్షిణమ్।
సాకం తేన సమాధిస్థః సాక్షాత్పశ్యసి తం విభుమ్ ।
త్వయాఽపి సంస్తుతో, దేవః తవాభీష్టం ప్రయచ్ఛతి ॥ 40

దుర్వాసః :-
గురుణా చోదితస్త్వేవం స గత్వా తం వృషాచలమ్ ।
తత్రక్రమేణ తపస్తప్త్వా మునినా తేన సఙ్గతః ॥ 41

ఆవిర్భూతం హరిం దృష్ట్వా యయాచే వరముత్తమమ్ ।
యావచ్చన్ద్రశ్చ సూర్యశ్చ యావత్తిష్ఠతి మేదినీ ॥ 42

తావన్మయా కృతా సేవా శైలేన్ద్రే తవ సమ్భవేత్ ।
ఇత్యుక్తో భగవాన్ ప్రాహ శృణు భూప! వచో మమ ॥ 43





శ్రాద్ధతర్పణపిండముల నొనరించువారియొక్క యేడు తరముల వరకు 34

గయలో పిండప్రదానముచే పితృదేవతలు సంతసించునట్లిచటను పితృదేవతలు సంతసింతురనుటలోసందియములేదు. ఇది సత్యము. 35

ఆ దినమున యథాశక్తిగా దానమొసంగిన, అన్నమును, తాంబూల మును, చందనమును, గోవు, భూమి, నువ్వులు, బంగారము, వస్త్రములు, ధాన్యాదులును36

కొంచెమైనను మేరువుతో సమానమగును, కావున రాజేంద్రా! నీవును ఆ మహానదుల సంగమస్థానమున 37

స్నాన, దాన, క్రియలనొనర్చి పితృదేవతలకు శ్రాద్ధమును, పిండమును, తిలోదకమును ఒసంగి ధ్యానయోగము నవలంబించి 38

శ్రీమన్నారాయణ పాదారవిందములయందు మనస్సును నిలిపి వేంకటాద్రియందు తపమునాచరింపుము. కొంతకాలమైన పిమ్మట అగస్త్యుడు శిష్యులతో నచటి కేతెంచును. 39

అంతవరకు ముని తెలిపిన మాహాత్మ్యమును వినుచు ఆతనితో కూడి పర్వతమునకు ప్రదక్షిణమాచరించుచు సమాధియందుండి శ్రీమన్నారాయణుని సాక్షాత్కరింప చేసికొనగలవు. నీ స్తోత్రమునకు సంతసించి శ్రీమన్నారాయణుడు నీ కోరికను తీర్చగలడ'ని తెలిపెను. 40

దుర్వాసుడు చెప్పుచున్నాడు :-
దిలీపమహారాజా! ఈ విధముగా వసిష్ఠునిచే ప్రేరేపింపబడి యాతడు వేంకటాచలమునకేగి యథాక్రమముగ తపమాచరించి అగస్త్యునితో కూడినవాడై 41

శ్రీమన్నారాయణుని ప్రత్యక్షీకరించుకొని యాతనితో-చంద్ర సూర్య భూదేవులుండునంత కాలము 42

నేనీపర్వతమున నీ కొరకై చేసిన సేవ స్థిరముగా నుండవలెన'ని కోరెను. శ్రీమన్నారాయణుడా రాజుతో-రాజా! నా మాట వినుము. 43

## శ్రీనివాసాజ్ఞయా శంఖనృపకృత భగవద్దివ్యవిమానమ్

అర్చావిగ్రహరూపోఽహం సచ్చిదానన్దవిగ్రహః ।
స్వయంవ్యక్తప్రదేశేషు దృశ్యో బ్రహ్మాదియోగినామ్ ॥ 44

తామేవ ప్రతిమాం కేచిత్ జానన్తి నృపపుఙ్గవ ।
తథాత్వేనాపి వా యోగ్యం దర్శనం మే కలౌ యుగే ॥ 45

యుగేష్వపి చ సర్వేషు దర్శనం యత్తు పాపినామ్ ।
తద్రూపస్య పిధానాయ సాదృశ్యధ్యానహేతవే ॥ 46

విమానఞ్చ శిలాదారు లోష్టేష్టకచితం కురు ।
ప్రతిమాఞ్చ శిలారూపాం తాం పశ్యన్తి కుయోగినః ॥ 47

రూపద్వయం ప్రపశ్యన్తి జ్ఞానినో బ్రహ్మవిత్తమాః ।
భానుమాన్ భానుసఙ్ఘైస్తు రసగ్రాహీ యథా భువః ॥ 48

సాక్షాత్పూజాశ్రయో నిత్యం అహం బిమ్బాన్తరేణ చ ।
యథా దృష్టం విమానం తే మద్రూపం పురుషర్షభ । 49

తథా కురు మహాభాగ తేన తే భవితా గతిః ।
ఇత్యుక్త్వాఽన్తర్దధే దేవః సర్వేషామేవ పశ్యతామ్ ॥ 50

తేనోక్తమార్గేణ విధాయ పుణ్యం విమానవర్యం ప్రతిమాఞ్చ పుణ్యామ్ ।
ప్రఖ్యాప్య శఙ్ఖో నరలోకసఙ్ఘే జగామ విష్ణోః పదమవ్యయం శుభమ్ ॥ 51

*ఇతి శ్రీబ్రహ్మాణ్డపురాణే వేఙ్కటాచలమాహాత్మ్యే శఙ్ఖనృపాదితపస్తుష్ట భగవదావిర్భావాది వర్ణనం నామ తృతీయోఽధ్యాయః.*





## శ్రీనివాసుని యాజ్ఞచే శంఖనృపతి నిర్మించిన భగవంతుని విమాన వర్ణనము

సచ్చిదానందమూర్తినగు నేను అర్చారూపమున స్వయముగా వెలసిన స్థానములలో బ్రహ్మాది యోగీంద్రులు మాత్రమే నన్ను కాంచగలరు. 44

ఆ విగ్రహమును కొందరు మాత్రమే తెలిసికొందురు. కలియుగమున ఆ రూపముగానైనను నన్ను చూడవచ్చును. 45

అన్ని యుగములలోను పుణ్యాత్ము లందరును దర్శించు రూపమును పాపాత్ములకు కానరాకుండునటుల దాచి యుంచుట కును, ఆ రూపమును పోలిన మరియొక రూపమును ధ్యానించుటకును 46

విమానమును రాయి, కఱ్ఱ, మట్టిబెడ్డలు, ఇటుకలతో నిర్మించి విగ్రహమును కూడ రాతితో నిర్మించిన సామాన్య ప్రజలు దానినే సందర్శింతురు. 47

బ్రహ్మనెఱుంగజాలు బ్రహ్మజ్ఞానులు సూర్యుడు తన కిరణజాలము లచే భూమినుండి నీటిని గ్రహించునట్లు నా రెండురూపములను దర్శింతురు. 48

నేను నా ప్రతిరూపముతోనే పూజలను నిత్యము గ్రహింతును. పురుషశ్రేష్ఠా! నీవు నా విమానమును నా రూపమునెట్లు కాంచితివో 49

అట్లే దానిని నిర్మింపుము. నీకు శుభము కలుగున'ని పలికి భగవంతుడందరు చూచుచుండగనే యంతర్ధానమునందెను. 50

శంఖమహారాజు భగవంతుని యాజ్ఞను శిరసావహించి పవిత్ర విమాన, విగ్రహముల నిర్మించి భూలోకమున వానికి ప్రఖ్యాతి నొనరించి శాశ్వత పరమపదము నందెను. 51

*ఇది శ్రీబ్రహ్మాండపురాణమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున శంఖమహారాజాదుల తపస్సుచే సంతసించిన భగవంతుడవతరించుటయనెడు మూడవ అధ్యాయము.*

# అథ చతుర్థోఽధ్యాయః

## శ్రీవేఙ్కటాచలస్థముక్తిప్రదస్వామిపుష్కరిణ్యాది సప్తతీర్థవర్ణనమ్

దిలీపః -

అస్మి న్నగోత్తమే పుణ్యే కతి తీర్థాని సన్తి హి? ।
తేషాం సఙ్ఖ్యాఞ్చ మే బ్రూహి కతి ముఖ్యాని తత్ర వై? ॥ 1

తత్రాప్యత్యన్తముఖ్యాని వద మే మునిసత్తమ ।
సద్ధర్మరతిదాన్యత్ర కతి సఙ్ఖ్యాన్వితాని చ ॥ 2

కతి చ జ్ఞానదాన్యత్ర భక్తివైరాగ్యదాని చ ।
ముక్తిప్రదాని కాన్యత్ర తాని మే వద సువ్రత ॥ 3

దుర్వాసః -

షట్షష్టికోటితీర్థాని పుణ్యాన్యత్ర నగోత్తమే ।
అష్టోత్తరసహస్రన్తు తేషు ముఖ్యాని సువ్రత ॥ 4

తీర్థాని సమ్మతానీహ సద్ధర్మరతిదాని వై ।
అష్టోత్తరసహస్రాచ్చ ముఖ్యతీర్థాని వై తతః ॥ 5

సద్విజ్ఞానప్రదాన్యత్ర తీర్థాన్యష్టోత్తరం శతమ్ ।
తస్మాచ్చాష్టోత్తరశతం ముఖ్యతీర్థాని భూపతే ॥ 6

భక్తివైరాగ్యదాన్యత్ర షష్టిమష్టోత్తరాం విదుః ।
ముక్తిదాన్యత్ర సప్తైవ ముక్తిదాన్యత్ర తే బ్రువే ॥ 7

స్వామిపుష్కరిణీ చైవ వియద్గఙ్గా తతః పరమ్ ।
పశ్చాత్ పాపవినాశఞ్చ పాణ్డుతీర్థం తతః పరమ్ ॥ 8





# నాల్గవ అధ్యాయము

## శ్రీ వేంకటాచలమునందలి ముక్తినొసగు స్వామిపుష్కరిణి మొదలగు నేడు తీర్థముల వర్ణనము

దిలీపుడు-

దుర్వాస మహర్షీ! ఈ పర్వతమునన్నెన్ని తీర్థరాజములున్నవి? వాటి సంఖ్య ఎంత? వాటిలోనెన్ని ముఖ్యమైనవి? 1

అందునను మిక్కిలి ముఖ్యమైనవియు, మంచి ధర్మాచరణాసక్తిని కలిగించునవి యెన్ని? 2

జ్ఞాన భక్తి వైరాగ్యదాయకములెన్ని? మోక్షమునిచ్చునవి యెన్ని? వాటినన్నిటిని నాకెతింగింపుమ'ని యడిగెను. 3

అంత దుర్వాసుడా దిలీపునితో రాజా! ఈ పర్వతమున 66 కోట్ల పుణ్యతీర్థములు కలవు, వాటిలో 1008 తీర్థములు ముఖ్యమైనవి. 4

ఆ తీర్థములు మంచి ధర్మాచరణదీక్షను కలిగించునవిగా అంగీ కరింపబడినవి. ఆ వేయి యెనిమిది తీర్థములకంటెను ముఖ్యములును 5

మంచి విజ్ఞానము నొసంగునవియు, నూటయెనిమిది తీర్థములు కలవు. కావుననవియె ముఖ్యతీర్థములు. 6

అరువది యెనిమిది తీర్థములు భక్తి వైరాగ్యదాయకము లనియు, ముక్తి నొసంగునవి యేడు తీర్థములే యనియు ప్రాజ్ఞులువ్యవహరించుచున్నాడు. ఆ ముక్తిదాయక తీర్థములను నీకు విశదీకరింతును. 7

1. స్వామిపుష్కరిణి 2. ఆకాశగంగ 3. పాపవినాశనము 4. పాండుతీర్థము. 8

కుమారధారికాతీర్థం తుమ్బోస్తీర్థం తతః పరమ్ ।
కృష్ణతీర్థమితి ఖ్యాతం సర్వపాపహరం శుభమ్ ॥ 9

తత్ర స్నాన్తి చ యే మర్త్యాః తే యాన్తి పరమం పదమ్ ।
వర్షే వర్షే చ తీర్థానాం సప్తానాం పర్వతోత్తమే ॥ 10

## పుష్కరిణ్యాం స్నానయోగ్యకాల కథనం

తిథినక్షత్రయోగేన సర్వతీర్థసమాగమః ।
తఇ్చ కాలం ప్రవక్ష్యామి సమాహితమనా భవ ॥ 11

మకరస్థే రవౌ రాజన్ పౌర్ణమాస్యాం మహాతిథౌ ।
పుష్యనక్షత్రయుక్తాయాం స్నానకాలో విధీయతే ॥ 12

తద్దినే స్నాతి యో మర్త్యః కృష్ణతీర్థే మహామతిః ।
సర్వపాపవినిర్ముక్తః సర్వకామాన్ లభేత సః ॥ 13

కుమ్భమాసే పౌర్ణమాస్యాం మఖాయోగో యదా భవేత్ ।
కుమారధారికాం యాన్తి సర్వతీర్థాని వై తదా ॥ 14

తత్ర యః స్నాతి రాజేన్ద్ర రాజసూయఫలం లభేత్ ।
పుత్రో విజయతే తస్య తస్మిన్నేవ హి జన్మని ॥ 15

ముక్తిశ్చ భవితా తత్ర నాత్ర కార్యా విచారణా ।
కుమారధారికాయాఇ్చ సార్ధం దక్షిణయా విభో ॥ 16

అన్నదానఇ్చ కర్తవ్యం పితౄనుద్దిశ్య యత్నతః ।
యుక్తే చోత్తరఫల్గున్యా శుక్లపక్షీయపర్వణి ॥ 17

తుమ్బోస్తీర్థం మీనసంస్థే రవౌ తీర్థాని సర్వశః ।
అపరాహ్ణే సమాయాన్తి తత్ర స్నాత్వా న జాయతే ॥ 18





5. కుమారధారికాతీర్థము 6. తుమ్బురతీర్థము 7. కృష్ణతీర్థము ననునవి సకల పాపముల పోద్రోలి శుభముల నొసంగును. 9

ఈ తీర్థములలో స్నానమాచరించినవారు పరమపదమునందు దురు. ప్రతిసంవత్సరము నను పర్వతరాజమునందలి నీ యేడుతీర్థములయందు 10

## పుష్కరిణులలో స్నానము చేయుటకు తగిన కాలమును చెప్పుట

ఒకానొక తిథి, నక్షత్రము కలిసినపుడు సర్వతీర్థములు వచ్చి ఒక తీర్థమునందు కలియుచున్నవి. వాటిని తెలుపుదును సావధానముగా వినుము. 11

రాజా – సూర్యుడు మకరరాశియందుండగా పూర్ణిమాతిథియందు పుష్యనక్షత్రమున స్నానమునకు తగిన కాలమగుటచే 12

ఆ దినముననే బుద్ధిమంతుడు కృష్ణతీర్థమున స్నానమొనరించునో యాతడు సకల పాపములనుండి విడువబడి సమస్త కోరికల ననుభవించును. 13

కుంభమాసమున పౌర్ణమియందు మఖానక్షత్ర సంయోగమున కుమారధారికా తీర్థముననన్నితీర్థములు వచ్చిచేరును. 14

ఆ రోజున ఆ తీర్థమునందు స్నానమాచరించిన రాజసూయ యాగమొనరించిన ఫలితమునందును. ఆ జన్మయందే యాతనికి పుత్రుడు కలుగును. 15

మోక్షసామ్రాజ్యము లభించుననుటలో సందియమిసుమంతయు నుండబోదు. కుమారధారికాతీర్థములో దక్షిణతో కూడ 16

పితృదేవతల కన్నదానమొసంగవలయును. ఉత్తరఫల్గునితో కూడిన శుక్లపక్షమున 17

రవి మీనరాశియందుండగా తుంబురుతీర్థమున అపరాహ్ణ సమయమున తీర్థములన్నియు వచ్చిచేరును. అచ్చట నా సమయమున స్నానమాచరించినవారికి పునర్జన్మయుండదు. 18

వివాహమౌఞ్జీబన్ధౌ చ కారయేత్ ద్రవ్యదానతః ।
మేషసఙ్క్రమణే భానౌ సంయుతాయాన్తు చిత్రయా ॥ 19

పౌర్ణమాస్యాం సమాయాన్తి వియద్గఙ్గాం తథైవ చ ।
తత్ర స్నాత్వా నరః సద్యః శతక్రతుఫలం లభేత్ ॥ 20

సువర్ణదానం కర్తవ్యం కన్యాదానం విశేషతః ।
వృషభస్థే రవౌ రాజన్ ద్వాదశ్యాం రవివాసరే ॥ 21

శుక్లే వాఽపృథవా కృష్ణే భౌమస్యాపి చ వాసరే ।
పాణ్డుతీర్థం సమాయాన్తి గఙ్గాదీని జగత్త్రయే ॥ 22

తత్ర స్నాత్వా చ గాం దత్వా ముచ్యతే ప్రతిబన్ధకాత్ ।
కాలస్తు సఙ్గమస్తత్ర ఋషిభిః పరికీర్తితః ॥ 23

ఆశ్వినే శుక్లపక్షే తు భానువారేణ సప్తమీ ।
యోత్తరాషాఢయా యుక్తా తస్యాం పాపవినాశనే ॥ 24

ప్రాప్తాయాముత్తరాభాద్రాం ద్వాదశ్యాం వా సమాగతః ।
తదా పాపవినాశాఖ్యే స్నాతుర్ముక్తిర్భవిష్యతి ॥ 25

సాలగ్రామశిలాం దత్వా స్నాత్వా చ విధిపూర్వకమ్ ।
ముచ్యతే సర్వపాపైశ్చ జన్మకోటిశతోద్భవైః ॥ 26

ధనుర్మాసే సితే పక్షే ద్వాదశ్యామరుణోదయే ।
ఆయాన్తి సర్వతీర్థాని స్వామిపుష్కరిణీజలే ॥ 27

తత్ర స్నాత్వా నరస్సద్యో ముక్తిమేతి న సంశయః ।
యేన జన్మసహస్రేషు పుణ్యమేవాఽర్జితం పురా ॥ 28





ఆ సమయముననచ్చట వివాహ, ఉపనయనాదులను ధనమును చక్కగా దానము గావించి చేయవలెను. సూర్యుడు మేషరాశి యందుండి చిత్రానక్షత్రముతో గూడిన 19

పౌర్ణమియందు ఆకాశగంగలోనన్నితీర్థములు వచ్చి చేరును. అచట నా సమయమున స్నానమాచరించినవారికి నూరు యజ్ఞము లాచరించిన ఫలము కలుగును. 20

ఆ సమయమున నచ్చట సువర్ణదానమును కన్యాదానము నాచరించుట శ్రేయస్కరము. సూర్యుడు వృషభరాశియందుండగా ద్వాదశీ ఆదివారమున 21

శుక్లపక్షమునగాని కృష్ణపక్షమునగాని మంగళవారమునకాని మూడులోకములందున్న గంగాదినదులు పాండుతీర్థమున వచ్చి చేరును. 22

అచ్చట స్నానమాచరించి గోదానము నొనరించిన ఆటంకము లన్నియు తీరిపోవును. సంగమకాలము పై క్రియలకు ఉత్తమ మైనదిగా మహర్షులు శ్లాఘించుచుందురు. 23

ఆశ్వియుజమాస శుక్లపక్షమున ఆదివారమున సప్తమీ తిథియందు ఉత్తరాషాఢ నక్షత్రమున గాని 24

ఉత్తరాభాద్ర నక్షత్రముతో గూడిన ద్వాదశీతిథియందుగాని పాపనాశనతీర్థమున స్నానమాచరించిన మనుజునకు మోక్షము లభించును. 25

యథావిధిగ నందుస్నానమాచరించి సాలగ్రామమును దాన మొసంగిన కోటిజన్మలనుండి కలిగిన పాపములనుండి విముక్తిని బడయును. 26

ధనుర్మాసమున శుక్లపక్షమున ద్వాదశియందరుణోదయకాలమున స్వామిపుష్కరిణిలో సర్వతీర్థములు వచ్చి చేరును. 27

అచట నా సమయమున స్నానమాచరించిన మనుజుడు వెంటనే ముక్తిని పొందుననుటలో సందియములేదు. వేయిజన్మలనుండి పుణ్యమును సంపాదించినవానికే 28

తస్య స్నానం తత్ర భవేత్ నాన్యస్యాసుకృతాత్మనః ।
తత్ర స్నానం సకృద్యస్య జన్మకోటిశతేషు సః ॥ 29

గఙ్గాదిసర్వతీర్థేషు స్నాతో భవతి మానవ ః ।
విభవానుగుణం దానం కార్యం తత్ర యథావిధి ॥ 30

సాలగ్రామశిలాఞ్చాన్నం గాఞ్చ దద్యాద్విశేషతః ।
భూమిం దద్యాత్ప్రయత్నేన బ్రహ్మలోకజిగీషయా ॥ 31

పితౄనుద్దిశ్య దాతవ్యం శ్రాద్ధాద్యం తత్క్షణేన వై ।
అరుణోదయమారభ్య తత్ర షట్ఘటికావధి ॥
సఙ్గమః సర్వతీర్థానాం తత్ర పుణ్యమనన్తకమ్॥ 32

ఇతి శ్రీబ్రహ్మాణ్డపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
ముక్తిప్రదస్వామి పుష్కరిణ్యాది సప్తతీర్థమహిమానువర్ణనం
నామ చతుర్థోఽధ్యాయః.

# అథ పఞ్చమోఽధ్యాయః

## శ్రీవేఙ్కటాచల స్థాష్టషష్టితీర్థమహిమానువర్ణనమ్

దిలీపః -
భక్తివైరాగ్యదానాఞ్చ తీర్థానాం నామ వైభవమ్ ।
శ్రోతుమిచ్ఛామి చాఽత్రేయ ప్రాప్తానాఞ్చాష్టషష్టితామ్ ॥ 1

దుర్వాసః -
భక్తివైరాగ్యదం పుణ్యం సద్యః పాపవినాశనమ్ ।
తీర్థానామష్టషష్టేస్తు తవ వక్ష్యామి వైభవమ్ ॥ 2





స్వామిపుష్కరిణీ స్నానము లభించును. కాని పాపియగు నితరునకు లభింపజాలదు. అచట నొకమారు స్నానమాచరించినను కోటిశతముల జన్మలలో 29

గంగాది సర్వతీర్థములయందును స్నానమొనరించినంత ఫలము లభించును. అచట యథావిధిగా తనకు కలిగిన ఐశ్వర్యమునుబట్టి దానమొసంగవలెను. 30

సాలగ్రామమును, అన్నమును, గోవును భూమిని దేనినైనను బ్రహ్మలోకమునంద గోరువారు దానమొనరింపవలెను. 31

పితృదేవతలకు తత్క్షణమే శ్రాద్ధాదుల నొసంగవలెను. అరుణోదయమునుండి యచ్చట నారుఘడియలవరకు సర్వతీర్థములు సంగమించి యుండును. అచట స్నానము నాచరించిన నపారమగు పుణ్యము సిద్ధించును. 32

ఇది శ్రీబ్రహ్మాండపురాణమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమున ముక్తినొసంగు స్వామిపుష్కరిణీ మొదలగు నేడుతీర్థరాజముల మహిమను వర్ణించుటయనెడు నాల్గవయధ్యాయము.

# ఐదవ అధ్యాయము

## శ్రీవేంకటాచలమునందలి అరువది ఎనిమిది తీర్థముల మహిమను వర్ణించుట

దిలీపుడు -
దుర్వాసమహర్షీ! భక్తివైరాగ్యములనొసంగునట్టి అరువది యెనిమిది తీర్థరాజముల వైభవమును వినకుతూహలమగుచున్నదని పలుకగా 1

దుర్వాసు డిట్లు చెప్పదొడంగెను. :-
దిలీపమహారాజా! భక్తివైరాగ్యప్రదములును పవిత్రములును వెంటనే పాపనాశము నొనరించు నరువది యెనిమిది తీర్థరాజముల వైభవము నెఱింగింతును. 2

తీర్థానాంచాత్ర పుణ్యానాం నామ సఙ్కీర్తనాన్నృణామ్ ।
సద్య ఏవ మహాపాప కోటీనాఞ్చ క్షయో భవేత్ ॥ 3

కిము స్నానాదిసత్కర్మ నిరతానాం మహాత్మనామ్ ।
తాని క్రమేణ వక్ష్యామి సమాహితమనా భవ ॥ 4

దేవస్య పూర్వదిగ్భాగే తత్రైవాగ్నేయకోణకే ।
చక్రతీర్థమితి ఖ్యాతం చక్రేణాధిష్ఠితం పురా॥ 5

తస్యోపరి తదాఽఽఖ్యాతం వజ్రతీర్థం మనోహరమ్ ।
వైష్వక్సేనం తథా తీర్థం శక్రపాపహరం వరమ్ ॥ 6

తతః పఞ్చాయుధం తీర్థం తన్మధ్యే చ హలాయుధమ్ ।
తత ఐశాన్యభాగే తు నారసింహం మనోహరమ్ ॥ 7

తతః కాశ్యపతీర్థఞ్చ మాన్మథస్తు తతః పరమ్ ।
బహ్మతీర్థఞ్చాగ్నితీర్థం గౌతమస్తు తతః పరమ్ ॥ 8

దైవతీర్థం దేవలఞ్చ వైశ్వామిత్రమతః పరమ్ ।
భార్గవస్తు తథా తీర్థం అష్టావక్రమతః పరమ్ ॥ 9

దురారోహణతీర్థం తత్ ఆగ్నేయ్యామస్తి వై దిశి ।
ఐశాన్యాం భైరవం తీర్థం పిశాచానాం విమోచనమ్ ॥ 10

మేహతీర్థమితిఖ్యాతం ఉదరవ్యాధినాశనమ్ ।
క్షేత్రపాలశిలాతీర్థం పశ్చిమే పాణ్డవం తథా ॥ 11

వాయుతీర్థం తథా పుణ్యం సేవితుం భూరి వాయునా ।
అస్థితీర్థం మహాపుణ్యం మృతాస్థిక్షేపణాదిహ ॥ 12





ఈ పుణ్యతీర్థముల నామసంకీర్తన మొనరించు మనుజులు వెంటనే కోటి పాపములనుండి విముక్తులగుచున్నారు. 3

ఇక స్నానాది సత్కృత్యములనాచరించు మహానుభావుల సుకృతమును గురించి చెప్పుటకేమున్నది? వాటిని క్రమముగా తెలిపెదను. సావధానమనస్కుడవై యాకర్ణింపుము. 4

శ్రీనివాసునికి తూర్పుభాగమున ఆగ్నేయదిక్కున పూర్వము చక్రముచే నధిష్ఠింపబడిన చక్రతీర్థము కలదు. 5

దానిపై ప్రసిద్ధికెక్కిన మనోహర మగు వజ్రతీర్థము కలదు. అట్లే దేవేంద్రుని పాపమును పోగొట్టిన విష్వక్సేనతీర్థము కలదు. 6

అటుపిమ్మట పంచాయుధతీర్థము దాని మధ్యభాగమున హలా యుధతీర్థము దానికీశాన్యదిక్కున హృద్యమగు నరసింహతీర్థము 7

అటుపిమ్మట కాశ్యపతీర్థము, తరువాత మన్మథతీర్థము, బ్రహ్మ తీర్థము, అగ్నితీర్థము, గౌతమతీర్థము 8

దైవతీర్థము, దేవలతీర్థము, విశ్వామిత్రతీర్థము, భార్గవతీర్థము, అష్టావక్రతీర్థము9

ఆగ్నేయదిక్కున దురారోహణతీర్థము, ఈశాన్యదిక్కున భైరవతీర్థము. ఇది పిశాచబాధలను పోగొట్టును. 10

మేహతీర్థము ఇది ఉదరవ్యాధిని పోగొట్టును. క్షేత్రపాలశిలాతీర్థము, పశ్చిమమున పాండవతీర్థము 11

పవిత్రమగు వాయుతీర్థము (గొప్ప వాయువిచట నుండును). పవిత్రమగు అస్థితీర్థము. ఇచ్చట చనిపోయినవారి అస్థికలనుంచిన 12

పూర్వదేహసమాయుక్తాః పునర్జీవన్తి జన్తవః ।
మార్కణ్డేయం తథా తీర్థం స్నానాదాయుష్యవర్ధనమ్ ॥ 13

తథా జాబాలితీర్థఞ్చ వాలఖిల్యమతః పరమ్ ।
తతో జ్వరహరం తీర్థం సర్వజ్వరనివారణమ్ ॥ 14

తతో విషహరం తీర్థం ఆస్తీకేన వినిర్మితమ్ ।
తక్షకేణా పి సన్దష్టః స్నానేనై వేహ నిర్విషః ॥ 15

లక్ష్మీతీర్థం తతః పశ్చాత్ పూర్వస్యాం దిశి సంస్థితమ్ ।
వాయవ్యాం దిశి తీర్థాని చో త్తరస్యాం తథై వ చ ॥ 16

ఋషితీర్థం మహాపుణ్యం శతానన్దం సుతీక్ష్ణకమ్ ।
వైభాణ్డకం మహాపుణ్యం బిల్వతీర్థమతః పరమ్ ॥ 17

అధస్తాద్విష్ణుతీర్థఞ్చ పుణ్యం మారుతినిర్మితమ్ ।
సర్వతీర్థమితి ఖ్యాతం శారభస్తు తతః పరమ్ ॥ 18

తతో వాయవ్యదేశే తు బ్రహ్మతీర్థం మనోహరమ్ ।
అశ్వమేధేన యత్రేజే భగవన్తం సనాతనమ్ ॥ 19

అధస్తాదిన్ద్రతీర్థస్తు భారద్వాజమతః పరమ్ ।
తతస్త్వమ్బరగఙ్గాఖ్యం తతః ప్రాచేతసం తథా॥ 20

తతః పాపవినాశఞ్చ తీర్థం సారస్వతం తథా ।
యత్ర పాపాని సర్వాణి క్షాలితాని చ సర్వశః ॥ 21

తోయే చ శ్వేతతాం యాన్తి జనానాం పాపకారిణామ్ ।
కుమారధారికా నామ వాయవ్యాం దిశి వర్తతే ॥ 22

అధస్తాదఙ్గతీర్థస్తు ఋష్యశృఙ్గమతః పరమ్ ।
తతస్తుమ్బురుతీర్థఞ్చ నారదాద్యైశ్చ సేవితమ్ ॥ 23





మరల వారు వెనుకటి దేహముతోనే జీవింతురు. మార్కండేయ తీర్థము ఇచట స్నానమాచరించిన  ఆయుస్సు పెరుగును. 13

జాబాలితీర్థము, వాలఖిల్యతీర్థము, సర్వజ్వరములను హరించు జ్వరహరతీర్థము. 14

ఆస్తీకునిచే నిర్మింపబడిన విషహరతీర్థము. ఇచ్చట స్నానమాచ రించిన తక్షకుడను క్రూరసర్పము కరచినను విషము వెంటనే తొలగిపోవును. 15

దానితరువాత తూర్పుదిక్కున లక్ష్మీతీర్థమున్నది. వాయవ్యదిశలోను. ఉత్తరదిక్కునను కొన్ని తీర్థములున్నవి. అవి 16

ఋషితీర్థము, మహాపవిత్రమగు శతానందతీర్థము సుతీక్ష్ణతీర్థము వైభాండకము ఆపైన బిల్వతీర్థము 17

ఆంజనేయ నిర్మితమగు విష్ణు తీర్థము, సర్వతీర్థమని ప్రసిద్ధినిగనిన శారభతీర్థము 18

వాయవ్యదిక్కున మనోహరమగు బ్రహ్మతీర్థము. ఇచ్చట భగవంతుడశ్వమేధ యజ్ఞముచే పూజింపబడెను. 19

క్రింద ఇంద్రతీర్థము, దానికిపైన భారద్వాజతీర్థము, ఆకాశగంగ వరుణతీర్థము. 20

పాపవినాశనము. సారస్వతతీర్థము. ఈ తీర్థమున స్నానమును చేసిన సకల పాపప్రణాశనమగును. 21

పాపాత్ములగు జనుల పాపములన్నియు నేతీర్థజలముచే నిర్మలము లగునో యట్టి కుమారికాతీర్థము వాయవ్యదిశయందు కలదు. 22

అంగతీర్థము, ఋష్యశృంగము, తుంబురుతీర్థము. దీనిని నారదాదులు సేవించుచుందురు. 23

తన్మధ్యేఽష్టాదశం తీర్థం సర్వపాపవినాశనమ్ ।
దశావతారతీర్థఞ్చ హలాయుధమతః పరమ్ ॥ 24

తతః సప్తర్షితీర్థఞ్చ గజకోణమతః పరమ్ ।
వైష్వక్సేనం తథా తీర్థం పశ్చిమే తు విరాజితమ్ ॥ 25

పశ్చాద్యుద్ధసరస్తీర్థం విష్వక్సేనజయావహమ్ ।
ఇతి ముఖ్యాని తీర్థాని మహాపాతకసఙ్క్షయే ॥ 26

ఇతి బ్రహ్మాణ్డపురాణే శ్రీవేంకటాచలమాహాత్మ్యే భక్తివైరాగ్య
ప్రదాష్ట షష్టితీర్థనామ వైభవవర్ణనం
నామ పఞ్చమోఽధ్యాయః

# అథ షష్ఠోఽధ్యాయః

## మన్వాది అష్టోత్తరశతతీర్థనామాని

దుర్వాసః-
మన్విన్ద్రవసుసంజ్ఞాని । రుద్రాదిత్యాహ్వయాని చ ।
నవప్రజేశసంజ్ఞాని । హ్యశ్వినం శుక్రసంజ్ఞితమ్ ॥ 1

వారుణం జాహ్నవీతీర్థం । కాపేయం కాణ్వమేవ చ ।
ఆగ్నేయం నారదం తీర్థం । సోమతీర్థఞ్చ భార్గవమ్ ॥ 2

ధర్మతీర్థం యజ్ఞతీర్థం । పశుతీర్థం గణేశ్వరమ్ ।
భౌమాశ్వం పారిభద్రఞ్చ । జగజ్జాడ్యహరం పరమ్॥ 3

విశ్వకల్లోలతీర్థఞ్చ । తీర్థం యమవినిర్మితమ్ ।
బార్హస్పత్యం రోమహర్షం । అజామోదం జనేశ్వరమ్ ॥ 4





వానిమధ్య సర్వపాపహరమగు అష్టాదశతీర్థము, దశావతారతీర్థము, హలాయుధతీర్థము. 24

సప్తర్షితీర్థము, గజకోణతీర్థము, పశ్చిమమున విష్వక్సేనతీర్థము 25

విష్వక్సేనునకు జయమునొసంగిన యుద్ధసరస్తీర్థమునను నీ తీర్థములు మహాపాతక ధ్వంసకరములైన ముఖ్యతీర్థములు. 26

ఇది శ్రీ బ్రహ్మపురాణమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున భక్తివైరాగ్యములనొసంగు
అరువది ఎనిమిది తీర్థనామవైభవమును వర్ణించు అయిదవ అధ్యాయము.

# ఆరవ అధ్యాయము

## మనువు మొదలగు నూట ఎనిమిది తీర్థముల పేర్లు

దుర్వాసుడు -
మను, ఇంద్ర, వసు, రుద్ర, సూర్య, తొమ్మిదిమంది బ్రహ్మలు అశ్వినుల నామములు కలిగిన, శుక్రనామములు కలిగిన తీర్థములును 1

వరుణతీర్థము, జాహ్నవీతీర్థము, కాపేయకాణ్వతీర్థములును, ఆగ్నేయ, నారదతీర్థములను, సోమతీర్థమును, భార్గవతీర్థమును 2

ధర్మతీర్థము, యజ్ఞతీర్థము, పశుతీర్థము, గణేశ్వరతీర్థము, భౌమాశ్వము, పారిభద్రతీర్థము, జగజ్జాడ్యహరతీర్థము 3

విశ్వకల్లోలతీర్థము, యమవినిర్మితతీర్థము, బార్హస్పత్యతీర్థము, రోమహర్షతీర్థము, అజామోదతీర్థము, జనేశ్వరతీర్థము 4

ఇష్టసిద్ధిః కర్మసిద్ధిః వాటమౌదుమ్బరం తథా ।
కార్తికేయం కుబ్జతీర్థం దశప్రాచేతసం తథా ॥ 5

గారుడం శేషతీర్థఞ్చ వాసుకిర్విష్ణువర్ధనమ్ ।
కర్మకాణ్డం పుణ్యవృద్ధిః ఋణమోచనమేవ చ ॥ 6

పార్జన్యం మేఘతీర్థఞ్చ యత్ర నిత్యప్రవర్షణమ్ ।
సాఙ్కర్షణం వాసుదేవం నారాయణమతః పరమ్ ॥ 7

దేవతీర్థం యక్షతీర్థం కాలతీర్థఞ్చ గోముఖమ్ ।
ప్రాద్యుమ్నమానిరుద్ధఞ్చ పితృతీర్థమతః పరమ్ ॥ 8

ఆర్షేయం వైశ్వదేవఞ్చ స్వధాస్వాహావినిర్మితే ।
అస్థితీర్థఞ్చాఽఽఞ్జనేయం శుద్ధోదకమతః పరమ్॥ 9

అష్టభైరవతీర్థఞ్చ శతమష్టోత్తరంత్విదమ్ ।
తీర్థజాతమిదం నృణామ్ జ్ఞానప్రదమనుత్తమమ్ ॥ 10

తీర్థాన్యష్టోత్తరశతం సన్తి నైఋతకోణకే ।
దక్షపుత్రసహస్రేణ యత్ర తప్తం మహత్తపః ॥ 11

నారదస్యోపదేశేన యచ్చ తైరేవ నిర్మితమ్ ।
అస్తి తీర్థసహస్రం తత్ సద్యః సిద్ధిప్రదాయకమ్ ॥ 12

కాశ్యపాశ్రమమారభ్య హ్యర్ధయోజనమధ్యతః ।
కుమారధారికాతీర్థాత్ పశ్చిమే సంస్థితఞ్చ తత్ ॥ 13
సాష్టభైరవతీర్థం తత్ కర్మసిద్ధిప్రదం నృణామ్ ॥

ఇతి శ్రీబ్రహ్మాణ్డపురాణే శ్రీ వేంకటాచలమాహాత్మ్యే
మన్వాద్యష్టోత్తర శతతీర్థనామానువర్ణనం నామ నామఽ షష్ఠోధ్యాయః





ఇష్టసిద్ధితీర్థము, కర్మసిద్ధితీర్థము, వాటతీర్థము, ఔదుంబరతీర్థము, కార్తికేయతీర్థము, కుబ్జతీర్థము, దశప్రాచేతసతీర్థము, 5

గారుడతీర్థము, శేషతీర్థము, వాసుకితీర్థము, విష్ణువర్ధనతీర్థము, కర్మకాండ తీర్థము, పుణ్యవృద్ధితీర్థము, ఋణవిమోచనతీర్థము 6

పర్జన్యతీర్థము, మేఘతీర్థము (మేఘతీర్థమున నిత్యము వర్షించు చుండును). సాంకర్షణతీర్థము, వాసుదేవతీర్థము, నారాయణ తీర్థము, 7

దేవతీర్థము. యక్షతీర్థము, కాలతీర్థము, గోముఖతీర్థము, ప్రద్యుమ్నతీర్థము, అనిరుద్ధతీర్థము, పితృతీర్థము, 8

ఆర్షేయతీర్థము, వైశ్వదేవతీర్థము, (దీనిని స్వధా, స్వాహా అను అగ్నిదేవుని భార్యలు నిర్మించిరి) అస్థితీర్థము, ఆంజనేయము, శుద్ధోదకము. 9

అష్టభైరవతీర్థము, అనునవి నూటయెనిమిది తీర్థములు. ఈ తీర్థ రాజములు మనుజులకత్యుత్తమ జ్ఞానదాయకములై విలసిల్లుచున్నవి. 10

ఈ తీర్థములన్నియు నైరృతిమూలములో నున్నవి. ఇచ్చట దక్షునిపుత్రులు నూర్గురును గొప్ప తపమాచరించిరి. 11

నారదుడుపదేశించుటచే వారు నూర్గురును వెంటనే అభీష్టము నొసంగు వేయి అస్తితీర్థములను నిర్మించిరి. 12

కాశ్యపుని యాశ్రమమునుండి అర్ధయోజన మధ్యమున కుమార ధారికాతీర్థమునకు పశ్చిమమున సాష్టభైరవతీర్థము కలదు. అచ్చట జపతపముల నొనరించిన మనుజుల యభీష్టములు నెరవేరును. 13

ఇది శ్రీబ్రహ్మాండపురాణమున శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యమున
మనువు మొదలగు నూటయెనిమిది తీర్థములను వర్ణించుటయనెడు
ఆరవ అధ్యాయము.

# అథ సప్తమోఽధ్యాయః

## తౌణ్డమాన్నామక నృపోత్పత్తిక్రమః

దిలీపః -
కేన నామ్నా ప్రసిద్ధోఽసౌ భగవాన్ హరిరీశ్వరః ।
కిం లక్షణశ్చ తత్రాఽస్తే తన్మే బ్రూహి తపోధన ॥ 1

దుర్వాసః -
శ్రీనివాసాఽఖ్యయా దేవః శఙ్ఖచక్రధరో విభుః ।
శాన్తభావం సమాపన్నో మృగయోద్దామలోచనః ॥ 2

కటిం స్పృశన్ వామకరాత్ వరముద్రాఞ్చ దక్షిణాత్ ।
తిరోహితరమాభూభ్యాం దృశ్యతే మృగయుర్యథా ॥ 3

నీలజీమూతసఙ్కాశః పీతకౌశేయశోభితః ।
పీనవృత్తబృహద్బాహుః సునాసశ్చారులోచనః ॥ 4

దోషగన్ధవిదూరశ్చ గుణసాన్ద్రః సుఖోచితః ।
కోటికన్దర్పలావణ్యః స్ఫురన్మకరకుణ్డలః ॥ 5

బృహద్వక్షః స్థలావాసో మహాలక్ష్మ్యా చ శోభితః ।
తత్తదిష్టతమం కామం దదద్భక్తానుకమ్పయా ॥ 6

దర్శయన్ భక్తవాత్సల్యం యో దదౌ హస్తగే శుభే ।
శఙ్ఖచక్రే నృపేన్ద్రాయ 'చక్రవర్తీ'తి యం విదుః ॥ 7





# ఏడవ అధ్యాయము

## తొండమానను రాజు చరిత్రము

**దిలీపుడు :-**
మహర్షీ! భగవంతుడగు శ్రీమన్నారాయణుడేపేరుతో ప్రసిద్ధినొంది, ఏ లక్షణములతో గూడి యచ్చట వేంచేసియుండెనో నాకెఱింగింపుమని దిలీపుడు దుర్వాసునడుగగా దుర్వాసు డిట్లు చెప్పదొడంగెను. 1

దిలీప మహారాజా! అచ్చట శ్రీమన్నారాయణుడు శ్రీనివాసుడను పేరుతో శంఖచక్రములను ధరించి, శాంతభావముతో, వేటచే ప్రకాశించుచున్న కనులు కలిగి 2

ఎడమచేతిని మొలపై నానించి కుడిచేత వరముద్రను ధరించి, శ్రీ, భూదేవులు లేక ఒంటరిగా వేటకానివలె కనుపించును. 3

నల్లని మేఘమువంటి కాంతికలిగి, పచ్చని పట్టువస్త్రముచే ప్రకాశించుచు, చక్కగా బలిసి గుండ్రముగానున్న బాహువులు కలవాడై చక్కనిముక్కు సుందరములగు నేత్రములు కలిగి 4

దోషమనుమాట యించుకయును లేక సద్గుణములు మెండుగా కలిగి, ప్రశాంతముగనుండి, కోటిమన్మథులను బోలిన సౌందర్యము కలిగి, ప్రకాశించు మకరకుండలముల ధరించి 5

విశాలవక్షస్థలమున శోభిల్లు లక్ష్మీదేవిచే మిక్కిలి ప్రకాశించుచు, భక్తుల యందనుగ్రహము కలిగి వారివారి యభీష్టముల నొసంగుచు 6

భక్తులయందలి వాత్సల్యమును సూచించుచు చేతియందలి శంఖచక్రములను 'చక్రవర్తి' యను రాజేంద్రునకొసంగి యిట్టి లక్షణములతో దర్శన మొసంగుచుండును. 7

అత ఏవారిశఙ్ఖాభ్యాం దృశ్యేతే రహితౌ కరౌ ।
అర్చారూపశిలారూప విగ్రహస్య మహాత్మనః ॥ 8

దిలీపః -
కోఽయం నృపశ్చక్రవర్తీ కిం పూర్వః సుచిరాదభూత్ ।
ఇదానీం వర్తతే క్వాయం కావాఽభూ ద్విపదస్య వై ॥ 9

యదర్థం దేవదేవేన శఙ్ఖచక్రే ప్రసాదితే ।
బ్రూహి విస్తరతో బ్రహ్మన్ శ్రోతుం కౌతూహలం హి మే॥ 10

దుర్వాసః -
పురా కశ్చిద్ద్విజవరః ఆసీద్వైఖానసో నృప ।
కృష్ణక్షేత్రే చోళదేశే యా హరిద్రానదీశుభా ॥ 11

తత్తీరే వర్తతే ప్రీత్యా । హరిర్గోపాలవేషవాన్ ।
తప్తే తపసి చోళేన 'ధృతవర్మా'ఽభిధేన చ॥ 12

గోపాలకృష్ణరూపస్య దర్శనార్థం కలౌ యుగే ।
పఞ్చవింశే తు యో భూమౌ పురా వైవస్వతేఽన్తరే ॥ 13

భావికృష్ణావతారస్య కథాం శృత్వాఽతికౌతుకాత్ ।
తదానీమేవ తద్రూప దర్శనాహ్లాదకామతః ॥ 14

నిత్యత్వాత్స్వీయరూపాణాం తదా ప్రత్యక్షతాం గతః ।
వైఖానసో ద్విజస్తత్ర తపసా తమతోషయత్ ॥ 15

ముక్త్యర్థం ప్రీతిమాన్ విష్ణౌ తస్య స్వప్నే హరిః స్వయమ్।
త్వయా ధ్యేయః శ్రీనివాసో నాహం ధ్యేయో ద్విజోత్తమ॥ 16





శంఖచక్రములను రాజేంద్రునకిచ్చుటచేతనే మహాత్ముడగు నా శిలారూపమగు యర్చారూపుడైన శ్రీనివాసునకు చేతులయందు శంఖచక్రములు కానరావు. 8

దిలీపుడు -
దుర్వాసుడిట్లు తెలిపినంతనే దిలీపుడు స్వామీ! ఈ చక్రవర్తియను రాజేంద్రుడెవరు? ఎంత దీర్ఘకాలము క్రిందట నీతడుండెను? ఇతడిపుడెచ్చటనున్నాడు? ఇతనికేమియాపద సంభవించెను? 9

దేవదేవునిచే శంఖచక్రములెందులకీయబడినవి? దానినంతను సవిస్తరముగ నా కెఱింగింపుము. విన కుతూహలముగానున్నదని యడిగెను. 10

దుర్వాసుడు -
ఆ ప్రశ్నకు దుర్వాసుడిట్లు వక్కాణింప నారంభించెను. రాజా! పూర్వము చోళదేశమునందలి కృష్ణక్షేత్రమున వైఖానసుడను బ్రాహ్మణుడొకడుండెను. 11

అచ్చట హరిద్రానది ప్రవహించుచుండును, ఆ తీరమున శ్రీమన్నారాయణుడు గొల్లపిల్లవాని వేషముతో వేంచేసియుండును. 'ధృతవర్మ'యను చోళదేశపురాజు 12

భూలోకమున కలియుగములో నిరువదియైదవ వైవస్వత మన్వంతరమున 13

రాబోవు కృష్ణావతారచరితమును అతికుతూహలముతో విని అపుడే గోపాలబాలుని రూపమును చూచి సంతసించవలెనను నుత్కంఠతో తపమాచరింపగా 14

శ్రీమన్నారాయణుడు స్వసంకల్పమాత్రముననే నా రూపములు ధరించుటచేనవి నిత్య మగుటంజేసి ప్రత్యక్షమాయెను. అంత నా వైఖానసుడనుబ్రాహ్మణుడు ముక్తికొఱకై శ్రీమన్నారాయణుని యందు భక్తికలిగి తపమాచరించి యాతనిని ప్రసన్నుని కావించుకొనెను. 15

అంత శ్రీమన్నారాయణుడాతని స్వప్నమున సాక్షాత్కరించి బ్రాహ్మణోత్తమా! నీవు శ్రీనివాసుని ధ్యానింపుము, నన్ను వలదు. 16

యో యోగ్యో యస్య జీవస్య తేన ధ్యేయః స ఏవ హి ।
యోగ్యోపాసనయా జీవా ముక్తిం యాన్తి న సంశయః ॥ 17

అభిధా శ్రీనివాసస్య తవ యోగ్యా ద్విజోత్తమ ।
వేఙ్కటాద్రిం తతో గచ్ఛ శ్రీనివాసః స్వయం హరిః ॥ 18

స్వామిపుష్కరిణీతీరే రమయా సహ మోదతే ।
ఇత్యాహ భగవాన్ కృష్ణః పునః స్వప్నాన్తరేఽవదత్ ॥ 19

పురా కృతయుగే పశ్చాత్ భాగే శఙ్ఖేన వై కృతమ్ ।
విమానం కల్పప్రలయే నష్టప్రాయమభూద్ద్విజ ॥ 20

వల్మీకస్యాన్తరే విష్ణోః ప్రతిమా వర్తతే శుభా ।
శఙ్ఖేన నిర్మితా పుణ్యా సర్వపాపహరాఽమలా ॥ 21

జానుమాత్రే నిమగ్నా హి తిన్త్రిణీవృక్షమూలతః ।
ధనుర్ద్వయాన్తరే పుణ్యం భూతీర్థం వర్తతే శుభమ్ ॥ 22

పాకార్థం దేవదేవస్య భూమ్యా వై నిర్మితం పురా ।
తత్రా స్తే గౌతమీ ధేనుః సిఞ్చన్తీ పయసా విభుమ్॥ 23

చిఞ్చావృక్షస్య వాయవ్యే భూతీర్థే వాసమీయుషీ ।
యుగాన్తప్రలయే ధేన్వా పూజితో వర్తతే విభుః ॥ 24

దాసనామ్నా చ శూద్రేణ సహ తం పూజయ ప్రభుమ్ ।
త్వదాగమనకాలే తు పాణ్డ్యదేశాత్సుధీః శుభః ॥ 25

'రఙ్గదాస' ఇతి ఖ్యాతః శూద్రస్త్వాం సఙ్గమిష్యతే ।
ఉభాభ్యాం పూజితో దేవః ఇష్టసిద్ధిం ప్రయచ్ఛతి ॥ 26





ఏ ప్రాణికెవడు యోగ్యుడో వానిచే నాతడే ధ్యానింపతగినవాడు. అట్టి తగిన వానినుపాసించుట చేతనే జీవులు ముక్తినందుదురనుటలో సందియములేదు. 17

ఓ బ్రాహ్మణశ్రేష్ఠా! శ్రీనివాసుని నామమే నీకు జపింప యోగ్యమైనది. కావున నీవు వేంకటాద్రికేగుము. శ్రీనివాసుడు సాక్షాత్తుగా శ్రీమన్నారాయణుడే. 18

స్వామిపుష్కరిణీ తీరమున నాతడు లక్ష్మీదేవితో విహరించు చున్నాడ'ని పలికి మరల మరియొక స్వప్నమున 19

పూర్వము కృతయుగాంతమున శంఖనృపతిచే నిర్మింపబడిన విమానము కల్పమున వచ్చు అవాంతర ప్రళయమునశిథిలావస్థ నొందియున్నది. 20

బ్రాహ్మణోత్తమా! శంఖనృపతిచేతనే నిర్మింపబడిన శ్రీనివాసుని సర్వపాప నివారిణియును పవిత్రమునునగు విగ్రహము పుట్టలో 21

చింతచెట్టు క్రిందిభాగములో మోకాటిలోతులోనేయున్నది. ఆ వృక్షమూలమున రెండు ధనువులలోతులో పవిత్రమగు భూతీర్థము న్నది. (పాతాళగంగ) 22

శ్రీనివాసుని వంటకై పూర్వము భూదేవి దానిని నిర్మించెను. అచ్చట గౌతమీ ధేనువు భూమియందలి పుణ్యక్షేత్రమున నివసించగోరు చున్నది 23

చింతచెట్టునకు వాయవ్యభాగమున శ్రీనివాసుని పాలతోనభిషేకించు చున్నది. కృతయుగాంత ప్రళయమున నావుచే ప్రభువగు శ్రీనివాసుడు పూజింపబడు చున్నాడు. 24

'దాస' అను పేరుగల శూద్రునితోగూడి నీవా దేవుని పూజింపుము. నీవు వచ్చునపుడే పాండ్యదేశమునుండి మంచిపండితుడగు 25

'రంగదా'సను శూద్రుడు నిన్ను చేరవచ్చును. మీ యిరువురిచే పూజింపబడి శ్రీనివాసుడభీష్టము నొసంగగలడు. 26

ఏతావదుక్త్వా స్వప్నే తు 'గోపీనాథే' తి నామ చ ।
దదౌ తస్య ప్రియం విష్ణుః సోఽతి బుద్ధ్వాఽతివిస్మితః ॥ 27

ప్రీత్యా జగామ శైలేన్ద్రం వేఙ్కటాఖ్యం స్వసిద్ధయే ।
గిరిప్రవేశకాలే తు రఙ్గదాసః సమాగమత్ ॥ 28

పుష్పోద్యానకరః శూద్రః పూజకశ్చ ద్విజోత్తమః ।
తిన్త్రిణీవృక్షమూలస్థో వల్మీకస్థం హరిం వరమ్ ॥ 29

ఉద్ధృత్య పశ్చిమే భాగే స్థాపయామాసతుశ్చ తౌ ।
సుశిల్పికౌశలాభిలశ్చ శిలాభిర్భిత్తిమఞ్జసా ॥ 30

కృత్వా తదన్తరే రమ్యం తృణైః కృత్వా చ మణ్డపమ్ ।
తన్మధ్యే దేవదేవస్య పరిచర్యాఞ్చ చక్రతుః ॥ 31

భూస్వామిపుష్కరిణ్యోశ్చ మధ్యే క్రీడాస్పదం హరేః ।
పుష్పోద్యానం చకారాసౌ శూద్రో భాగవతోత్తమః ॥ 32

ఉపాహృత్య చ పుష్పాణి త్రికాలేఽపి చ దామకృత్ ।
పూజాకాలే విప్రహస్తే ప్రత్యహఞ్చ సమర్పయత్ ॥ 33

పశ్యన్తౌ తావుభౌ పుణ్యౌ ప్రత్యహఞ్చ దివౌకసామ్ ।
పూజాభికాఙ్క్షిణాం సఙ్ఘం విస్మయంజగ్మతుః పరమ్ ॥ 34

వన్యైః ఫలైశ్చ పుష్పైశ్చ కన్దమూలాదిభిశ్చ తౌ ।
సపర్యాంచక్రతుస్సమ్యక్ భక్త్యుద్రిక్తసుఖాన్వితౌ ॥ 35

తతః కాలాన్తరే కశ్చిత్ గన్ధర్వో నామ కుణ్డలః ।
దివ్యం విమానమారుహ్య సస్త్రీకో గిరిగహ్వరే ॥ 36





ఇట్లు తెలిపి స్వప్నములోనే ఆ బ్రాహ్మణునకు గోపీనాధుడను పేరును ప్రియముతోనుంచెను. అంత నా బ్రాహ్మణుడు మేల్కాంచి మిక్కిలి యాశ్చర్యమును చెంది 27

తన సంకల్పసిద్ధికై వేంకటాచలమునకు సంతోషముతోనేగెను. బ్రాహ్మణుడు కొండపై ప్రవేశించుచుండగనే రంగదాసరుదెంచెను. 28

పూలతోటను సంరక్షించు శూద్రుడును దేవదేవునర్చించు బ్రాహ్మణ శ్రేష్ఠుడును చింతచెట్టుక్రిందనున్న పుట్టలోనుండు శ్రీమన్నారాయణుని 29

లేవనెత్తి పడమటిభాగముననుంచిరి. శిల్పియొక్క చాతుర్యముతో నిండియున్న రాళ్లతో వెంటనే గోడలను 30

కట్టి వానిమధ్యలోన అందమగు మండపమును గడ్డితో నిర్మించి దానిమధ్యలో దేవదేవునుంచి ఆతనికి కైంకర్యమునుచేయుచుండిరి. 31

భగవద్భక్తులలోనుత్తముడగు శూద్రుడైన ఆ రంగదాసు శ్రీనివాసుడు వేంచేసియుండు స్థలమునకు స్వామిపుష్కరిణికిని మధ్య భగవంతుని విహారమునకై పుష్పోద్యానమును నిర్మించెను. 32

ఆ తోటనుండి పుష్పములనుకోసి మూడువేళలయందును మాలలన మర్చి పూజా సమయమునకు బ్రాహ్మణునకు సమర్పించుచుండెను. 33

ప్రతిదినమునను పుణ్యపురుషులగు వారిరువురను 'తామును పూజయొనర్పవలెనను కోరికతో నుండు' దేవతాసమూహములు గాంచి మిక్కిలి యాశ్చర్యమును చెందిరి. 34

వారిరువురును భక్త్యతిశయముచే ఉప్పొంగుచున్న సుఖము ననుభవించుచు వనమునందలి ఫలములచేతను పువ్వులచేతను కందమూలాదులతోను చక్కగా శ్రియఃపతికి సేవలనొనరించు చుండిరి. 35

అంత కొంతకాలమునకు కుండలుడనునొక గంధర్వుడు తన భార్యలతోగూడ విమానములో వచ్చి కొండగుహయందుగల 36

స్వామిపుష్కరిణీతీరే దేవం దృష్ట్వాఽభిపూజ్య చ ।
తత ఉత్తరదేశే తు మనోరమ్యే వనాన్తరే ॥ 37

నానావిలాసభావాభిః రేమే రామాభిరఞ్జసా ।
తం దృష్ట్వా రఙ్గదాసోఽపి పఞ్చబాణశరార్దితః ॥ 38

నిరీక్ష్య కుఞ్జే లీనః సన్ రేతః సద్యో విముక్తవాన్ ।
పశ్చాద్గతమదో భూత్వా మనసైవాతిశఙ్కితః ॥ 39

తదోపహృతపుష్పాణి విసృజ్యాధిగతత్రపః ।
శుద్ధికామో మమజ్జాథ స్వామిపుష్కరిణీజలే ॥ 40

పునరాహృత్య పుష్పాణి తాన్యాదాయాఽలయం యయౌ।
గోపీనాథోఽపి తం దృష్ట్వా ప్రాహ స్మాఽఽతామ్రలోచనః ॥ 41

పూజాకాలో గతః క్వాఽద్య గతోఽసి గతసంస్మృతిః ।
కిం తే విలమ్బహేతుస్తు క్వాఽవాత్సీః కథ్యతామితి ॥ 42

గోపీనాథేనైవముక్తో రఙ్గదాసోఽతిలజ్జయా ।
న ప్రత్యువాచ తం విప్రం తదాఽవనతకన్ధరః ॥ 43

పునః పునః కృతే ప్రశ్నే తస్మింస్తూష్ణీం స్థితే ఽపి చ ।
ఆకాశవాణీ తం ప్రాహ 'శృణు శూద్రే'తి సాదరమ్ ॥ 44

కామేన వ్యాకులం చిత్తం నైవ స్వాస్థ్యం గమిష్యతి ।
అస్వస్థచిత్తో న క్వాఽపి సిద్ధి మేతి న సంశయః ॥ 45

తస్మాద్విసృజ్య కాయం త్వం వ్రజ దేహాన్తరం శుభమ్ ।
తస్మిన్ నృపోత్తమో భూత్వా జీర్ణమేతం మమాలయమ్ ॥ 46

గోపురాద్యైః శుభైః పూర్ణం మణ్డపైరద్భుతైరపి ।
శోభమానం నవం కుర్యాః తేన తే భవితా గతిః ॥ 47





స్వామిపుష్కరిణీ తీరమున శ్రీనివాసుని సేవించి పూజించి పుష్కరిణికుత్తరభాగమున నున్న అందమగు ఉద్యానవనమున 37

విచిత్రానేక శృంగార చేష్టలుకల భార్యలతో క్రీడించెను, రంగదాసాక్రీడలను 38

పొదరిండ్లలో దాగిచూచి మన్మధశరావిష్టుడై వెంటనే రేతస్సును విడిచెను. అనంతరము మదమంతయునుపోయి మనస్సులో మిక్కిలి భయపడుచు 39

మిక్కిలి సిగ్గుపడుచు తానంతకుమున్ను కోసిన పుష్పములను పారబోసి తాను పవిత్రుడగుటకై స్వామిపుష్కరిణిలో స్నానమాచరించి 40

మరల పుష్పములను కోసికొని ఆలయమునకు వెళ్లెను. గోపీనాథుడాతనిని కోపముచే నెర్రవారిన కనులతో 41

పూజాసమయమతిక్రమించినది. మందమతివై యెచటికేగితివి? నీ ఆలస్యమునకు కారణమేమి? ఎచట నింతవరకుంటివని 42

యడుగగా రంగదాసు మిక్కిలి సిగ్గుతో తలవాల్చి బదులిడక నిలచియుండెను. 43

గోపీనాథుడు మరల మరల ప్రశ్నించినను రంగదాసట్లే బదులిడక యుండగా ఆకాశవాణి శూద్రుడా! సాదరముగా వినుము. 44

కామముచే కలతచెందిన చిత్తమెపుడును స్వస్థతనందజాలదు. స్థిరచిత్తములేనివానికి సిద్ధికలుగజాలదు. ఇందు సందియములేదు. 45

కావున నీవీ శరీరమును వీడి మరియొక శరీరమును పొందుము. ఆ జన్మమున రాజేంద్రుడవై శిథిలమైన యీ నా దేవాలయమును 46

చక్కని గోపురాదులతో పూర్తికావించి యద్భుతములగు మంటపముల నిర్మించి నూతనకాంతులతో విరాజిల్లునట్లొనరించితి వేనినీకు శుభములు చేకూరును. 47

తదా నారీసహస్రాణి భోక్ష్యసే త్వం న సంశయః ।
భుక్త్వా భోగాననేకాంశ్చ మత్పాదాఽసక్తచేతసః ॥ 48

తస్మిన్ జన్మని తే శత్రు పీడా చైవ భవిష్యతి ।
తదా తవ జయార్థాయ చక్రశఙ్ఖౌ జయావహౌ ॥ 49

దాస్యామి చాన్తే ముక్తిఞ్చ సకులస్య న సంశయః ।
ఇత్యుక్త్వాఽఽకాశవాణీ తు విరరామ తతః పరమ్ ॥ 50

రఙ్గదాసో నిరాహారః క్రమాత్త్యక్తకళేబరః ।
నారాయణపురే జజ్ఞే 'చక్రవర్తీ' తి నామతః ॥ 51

'తొణ్డమాని'తి తం ప్రాహుః ద్రావిడా ద్రవిడేశ్వరమ్ ।
జన్మప్రభృతి దాసస్సన్ సదా విష్ణుపరాయణః ॥ 52

మణ్డలాధిపతిర్భూత్వా దివ్యనారీసహస్రభుక్ ।
ప్రత్యహఞ్చ బిలద్వారాత్ గత్వా వేఙ్కటపర్వతమ్ ॥ 53

### శ్రీవేఙ్కటాద్రౌ తొణ్డమాన్నృపకృత గోపురాదిక్రమః

అన్వహఞ్చ కరోతి స్మ పూజాం తస్య మహాత్మనః ।
భక్త్యుద్రిక్తమనా భూత్వా దదౌ గ్రామాననేకశః ॥ 54

ప్రాకారద్వయసంయుక్తం గోపురద్వయసంయుతమ్ ।
గర్భాగారసమాయుక్తం అకరోద్దివ్యమాలయమ్ ॥ 55

తథా మహానసాగారం యాగమణ్డపమేవ చ ।
ధాన్యాగారఞ్చ గోశాలాం యద్యదఙ్గం హరేః శుభమ్ ॥ 56

కారయామాస తత్సర్వం అష్టావింశే కలౌ యుగే ।
తథోత్సవవిధిం తస్య కారయామాస వై ద్విజైః ॥ 57





అపుడు నీవు వేలకొలది స్త్రీలతో సుఖింతువు. సందియములేదు. నీవనేక భోగముల ననుభవించిన పిమ్మట నా పాదారవిందముల యందు లగ్నమగు మనస్సు కలిగియుందువు. 48

ఆ జన్మమున నీకు శత్రుపీడ కలుగగలదు అపుడు నీకు జయము లభించుటకై జయమును సంపాదించి యిచ్చు శంఖచక్రముల నొసంగెదను. 49

తుదకు నీవంశమునకంతకును మోక్షము నొసంగుదును. సంశయింపవలదని పలికి మిన్నకుండెను. 50

రంగదాసాహారమును వీడి కొంతకాలమునకు శరీరమును పరిత్యజించి 'చక్రవర్తి'యను పేరుకలిగి నారాయణపురమున జన్మించెను. 51

ద్రావిడులు ద్రవిడదేశ ప్రభువగు నాతనిని "తొండమాన"ని వ్యవహరింతురు. ఆ రాజు పుట్టుకనుండియు శ్రీమన్నారాయణుని దాసుడై యాతనియందత్యంత భక్తి కలిగి 52

కొంతకాలమునకు చక్రవర్తియై సహస్రనారీమణులతో భోగముల ననుభవించుచు ప్రతిదినము బిలద్వారమున వేంకటాచలమునకేగి 53

### శ్రీ వేంకటాచలమున తొండమాను నిర్మించిన గోపురాదుల వర్ణించుట

శ్రీనివాసుని పూజించుచుండెను. పరిపూర్ణభక్తిభావముతో భగవంతునకనేక గ్రామములనొసంగెను. 54

రెండు ప్రాకారములతోను, రెండు గోపురములతోను, గర్భాలయముతోను చక్కగా ఆలయమును నిర్మించెను. 55

అట్లే వంటయింటిని, యజ్ఞమండపమును, ధాన్యపుకొట్లను, గోశాలను, ఇంకను ముఖ్యములగు నావాసములను 56

ఇరువది యెనిమిదవ కలియుగమున చక్కగా నిర్మించి బ్రాహ్మణులచే భగవంతునకు ఉత్సవముల నొనరింప జేసెను. 57

భూషణాని దదౌ తస్య నానారత్నాఞ్చితాని చ ।
స్థితే కదాచిత్ క్షితిపే శ్రీనివాసస్య సన్నిధౌ ॥ 58

### తొణ్డమాన్నృపస్య భగవద్దత్తచక్రాద్యాయుధప్రాప్తిః

శత్రవశ్చ బలోద్రిక్తా రురుధుస్తస్య వై పురీమ్ ।
శ్రుత్వా బలార్ణవం ఘోరం ఆయాన్తం నాతిశఙ్కితః ॥ 59

యోద్ధుకామో జగామాథ పునస్తైశ్చ పరాజితః ।
తతః ఖిన్నమనా భూత్వా తమేవ శరణం యయౌ ॥ 60

బిలద్వారేణ దేవేశం గత్వా పాదౌ ప్రగృహ్య చ ।
రురోద 'త్రాహి, త్రాహీ'తి తం ప్రాహార్చాస్వరూపవాన్ ॥ 61

మా భైషీః పుత్ర । భద్రం తే చక్రశఙ్ఖౌ దదామి తే ।
తాభ్యాం గచ్ఛ పురీం దివ్యాం తౌ తే శత్రూన్ హనిష్యతః ॥ 62

ఇత్యుక్త్వా తౌ దదౌ తస్మై తాభ్యాం సహ జగామ సః ।
తౌ చ శత్రూన్నిహత్యాశు కృత్వా రాజ్యమకణ్టకమ్ ॥ 63

ఆజగ్మతుః క్షితిభృతా సాకం దేవస్య సన్నిధౌ ।
రాజా దేవం వవన్దేఽథ స్తుత్వా స్తోత్రైరనేకశః ॥ 64

### బిమ్బాదౌ శఙ్ఖచక్రాభావే కారణ వర్ణనమ్

'వరం వరయ భద్రే' తి దేవో రాజాన మబ్రవీత్ ।
రాజా -
మమాఽఽయుధప్రదానస్య ఖ్యాత్యై దేవోత్తమ ప్రభో ।
అర్చాబిమ్బే శిలాబిమ్బే చక్రశఙ్ఖౌ న ధారయ ॥ 65





శ్రీనివాసునకనంత రత్నజటిలములగు భూషణముల నొసంగెను. ఒక దినమున రాజు శ్రీనివాసుని సన్నిధానమున నుండగా 58

### రాజునకు భగవంతుడు చక్రాది ఆయుధముల నొసంగుట

బలగర్వితులగు శత్రువులు పట్టణమును ముట్టడించిరి. సముద్రమువలె ఘోషించుచున్న సైన్యఘోషను విని రాజను అనుమానింపక 59

యుద్ధము చేయగోరి వచ్చుచున్న సైన్యమున కెదురేగెను. కాని శత్రువులచే నోడింపబడి దుఃఖాక్రాంత మనస్కుడై శ్రీనివాసునే శరణువేడెను. 60

బిలద్వారమున శ్రీనివాసుని చెంతకేగి యాతని పాదములను గట్టిగా పట్టుకొని "నన్ను రక్షింపుము, రక్షింపుమ"ని యేడువనారంభించెను. అంత నర్చారూపమున నున్న శ్రీనివాసుడు 61

నాయనా! భయపడవలదు. నీకు శుభము చేకూరుగాక! నీకు శంఖచక్రముల నీయగలను. వాటిని తీసికొని దివ్యమగు నీ పట్టణమునకేగుము. అవి నీ శత్రువులను సంహరించునని 62

పలికి వాని నా రాజున కొసంగెను. రాజు వానిని గొని చనినంతనే అవి శత్రువులను చంపి రాజ్యమును శత్రుశూన్యముగా నొనరించి 63

తొండమాన్ రాజుతో నా శంఖచక్రములు దేవుని సన్నిధానమున కేతెంచెను. రాజనేక స్తోత్రములతో దేవుని స్తోత్రముచేసి నమస్కరించెను. 64

### శ్రీనివాసుని ప్రతిరూపవిగ్రహములయందు శంఖచక్రములుండకపోవుటకు కారణము

రాజా :-
శ్రీనివాసుడు ప్రసన్నుడై "నాయనా! వరమును కోరుకొనుము"మని యాజ్ఞాపింపగా రాజు దేవాధిదేవా! సర్వేశ్వరా! నాకు నీయాయుధములగు శంఖచక్రములను ప్రసాదించిన కీర్తి నిలచుటకై 65

ఇతి సమ్ప్రార్థితో దేవో న దధార పునశ్చ తౌ।
అదృశ్యౌ తిష్ఠత శ్చోభౌ పార్శ్వతః శార్ఙ్గధన్వినః ॥ 66

ఇత్యేతత్కథితం సర్వం యత్పృష్టోఽహం త్వయాఽనఘ॥
సకారణం చక్రదానం కిమన్యచ్ఛ్రోతుమిచ్ఛసి ॥ 67

*ఇతి శ్రీ బ్రహ్మాణ్డపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే తొణ్డమాన్నామక నృపోత్పత్తి భగవద్దత్త శఙ్ఖచక్రధారణప్రాప్త్యాదివర్ణనం నామ సప్తమోఽధ్యాయః*

# అథ అష్టమోఽధ్యాయః

## శ్రీవరాహస్య స్వామితీర్థవాయవ్యభాగస్థితి వర్ణనమ్

**దిలీపః -**
స్థితాని స్వామిసరసి తీర్థాని మునిపుఙ్గవ ! ।
కతి తానిచ పుణ్యాని నామధేయాని కాని చ ॥ 1

కా దేవతా? కిం ఫలఞ్చ వద విస్తరతో మునే! ।
**దుర్వాసః :-**
తీర్థానాముత్తమం తీర్థం స్వామిపుష్కరిణీశుభమ్ ॥ 2

స్మర్తవ్యా సర్వతీర్థేషు గఙ్గేవా పాపహారిణీ ।
తస్యా వాయవ్యభాగే తు వారాహం తీర్థముత్తమమ్ ॥ 3

యదాహృతం కాశ్యపేన భూతలం బ్రహ్మణా తదా ।
సంస్తుతో భగవాన్విష్ణుః భూమ్యుద్ధరణమిచ్ఛతా ॥ 4





అర్చావిగ్రహమగు శిలావిగ్రహమున శంఖచక్రములను ధరింపవలద'ని వేడుకొనగా శ్రీనివాసుడట్లే వానిని ధరింపకుండెను. 66

కావుననే శ్రీమన్నారాయణుని పార్శ్వమున శంఖచక్రములు కనుపించకనే యుండును. పాపరహితా! దిలీపమహారాజా! నీవడిగిన శంఖచక్రములర్చావిగ్రహమున కనుపించ కుండుటకు కారణమునంతను తెలిపితిని. ఇకనేమి వినగోరుదువని దుర్వాసమహర్షి దిలీపునడిగెను. 67

***ఇది శ్రీబ్రహ్మాండపురాణమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమున తొండమానుడను రాజు జననవృత్తాంతము. భగవంతుడాతనికి శంఖచక్రముల నొసంగుటయనెడు ఏడవఅధ్యాయము.***

# ఎనిమిదవ అధ్యాయము

## శ్రీ వరాహస్వామి స్వామితీర్థమునకు వాయవ్యభాగముననుండుటకు వర్ణించుట

**దిలీపుడు :-**
మునిశ్రేష్ఠా స్వామి పుష్కరిణిలో పవిత్రములగు తీర్థములెన్నికలవో, వాని నామములేమియో

దానికి దేవత యెవ్వరో స్నానఫలితమేమియో విస్తారముగా నెఱింగింపుమ'ని దిలీపుడు దుర్వాసునడిగెను. దానికి దుర్వాసుడు స్వామిపుష్కరిణి సర్వపుణ్యతీర్థములలో ప్రధానమైన తీర్థము. 2

పాపములను పాలద్రోలుటలో గంగానదివలె స్వామి పుష్కరిణియు తలంచదగిన దివ్యతీర్థము, దానికి వాయవ్యభాగమున శ్రేష్ఠమగు వరాహతీర్థమున్నది. 3

దానిని కశ్యప్రజాపతి భూతలమునకు గొనితెచ్చెను. బ్రహ్మచే స్తుతింపబడి శ్రీమహావిష్ణువు భూదేవినుద్ధరింపగోరగా 4

తన్నాసాపుటసమ్భూతః కిటిః పోత్రీ మహాబలః ।
గత్వా రసాతలం హత్వా హిరణ్యాక్షం మహాబలమ్ ॥ 5

ఉజ్జహార క్షితిం దంష్ట్రా కోట్యా చ పురుషోత్తమః ।
తద్రూపం లోకరక్షార్థం స్థాపితం వేఙ్కటాచలే ॥ 6

స్వామిపుష్కరిణీతీరే బ్రహ్మణా పరమేష్ఠినా ।
జలాధివాసనం తస్య వాయవ్యేఽస్యాం చకార సః ॥ 7

### బ్రహ్మప్రార్థనయా శ్రీనివాసాభ్యుపగతప్రాథమిక వరాహసేవాక్రమః

మమజ్జాథ ప్రతిష్ఠాన్తే దేవర్షిపితృభిస్సహ ।
ఉవాచ వచనం చేదం సర్వలోకస్య పశ్యతః ॥ 8

వరాహతీర్థనామ్నా చ భాగోఽయం ప్రథితో భవేత్ ।

యోఽత్రాయాతి హరిం సోఽత్రనాఽస్నాత్వైవాశుచిర్నమేత్॥ 9

వరాహదర్శనాత్పూర్వం శ్రీనివాసం నమేన్న చ ।
దర్శనాత్ప్రాగ్వరాహస్య శ్రీనివాసో న తృప్యతి ॥ 10

ఇతి కృత్వా వ్యవస్థాం స పరమేష్ఠీ పితామహః ।
దృష్ట్వాఽథ శ్రీనివాసఞ్చ స్తుత్వా చ వివిధైః స్తవైః ॥ 11

పాదౌ ప్రగృహ్య దేవస్య యయాచే వరముత్తమమ్ ।
“మత్స్థాపితవరాహస్య పూర్వం స్యాత్పూజనం హరేః ॥ 12

తథాఽస్త్వితి వరం దత్వా కారయామాస తత్తథా ।
తస్మాత్పుణ్యతమం తీర్థం వాయవ్యాం దిశి సంస్థితమ్ ॥ 13

### నిషాదకృత వరాహదర్శన ప్రకారః

పునర్యుగాన్తసమయే నష్టే దేవాలయేఽపి చ ।
నిషాదోఽభూద్గిరివరే శ్యామాకాఽవాపకః శుచిః ॥ 14





నాతని ముక్కురంధ్రములనుండి మహాబలశాలియగు వరాహ మావిర్భవించి
పాతాళలోకమున కేగి మహాబలశాలియగు హిరణ్యాక్షుని సంహరించి 5

భూమిని కోరకొనతో నుద్ధరించెను. ఆ రూపము లోకరక్షణమునకై
వేంకటాచలమున 6

పరమేష్ఠియగు బ్రహ్మచే స్వామిపుష్కరిణీతీరమున నుంచబడెను. ఆ బ్రహ్మ దానికి
వాయవ్యదిక్కున నా విగ్రహమును జలమునందు శాస్త్రోక్తముగా నుంచెను. 7

### బ్రహ్మ ప్రార్థించగా శ్రీనివాసుడు వరాహస్వామి సేవాప్రాథమ్యము నంగీకరించుట

బ్రహ్మ వరాహస్వామిని ప్రతిష్ఠించిన పిమ్మట దేవర్షి పితృదేవతలతో స్నానమాచరించి
ప్రజలందరు చూచుచుండగా 8

ఈ స్థానము వరాహతీర్థమను పేరుతో ఖ్యాతిని చెందును, వేంకటాచలమునకు
వచ్చినవారు వరాహపుష్కరిణిలో స్నాన మాచరింపక యపవిత్రులై స్వామికి
నమస్కరింపరాదు. 9

వరాహస్వామిని దర్శించక శ్రీనివాసునకు నమస్కరింపరాదు. వరాహస్వామిని
సేవించక మునుపే శ్రీనివాసుని సేవించిన శ్రీనివాసుడు తృప్తినిచెందడు. 10

అని యిట్లు బ్రహ్మ నియమించి శ్రీనివాసుని దర్శించి యనేక స్తోత్రములచే నాతని
స్తుతించి 11

శ్రీనివాసుని పాదములను పట్టుకొని “స్వామీ! నేను స్థాపించిన వరాహస్వామికి
స్వామికంటె ముందుగా పూజ జరుగవలెన’ని కోరెను. 12

శ్రీనివాసుడట్లే యగుగాకయని వరమొసంగి యావిధముగనే చేయించెను. కావున
వాయవ్యదిశయందలి వరాహతీర్థము మిక్కిలి శ్రేష్ఠమైనది. 13

### కిరాతుడు వరాహస్వామిని దర్శించిన విధము

మరల ప్రళయకాలసమయమున దేవాలయము నశించగా నా కొండయందు
శ్యామాక (ఎఱ్ఱ) ధాన్యమును పండించుకొనుపరిశుద్ధుడగు నొక వ్యాధుడుండెను. 14

ఆర్ద్రీభూతః స శ్యామాక తణ్డులం ప్రత్యహం నృప ।
వైఖానసే ద్విజవరే దత్త్వా పాకం విధాయ చ ॥ 15

దాపయిత్వా చ నైవేద్యం స్వయం భుఙ్క్తే తదేవ చ ।
కదాచిత్తణ్డులం కృత్వా దత్త్వా పుత్రవశే త్వగాత్ ।
వనాద్వనాన్తరం వ్యాధో మధ్వన్వేషణతత్పరః ॥ 16

తస్మిన్నేవాన్తరే పుత్రః క్షుధయా పరిపీడితః ।
కృత్వా శ్యామాకపక్వాన్నం మనసా విష్ణవేఽర్పయత్ ॥ 17

అభుంక్తాథ పితాఽప్యాగాత్ మధుచ్ఛత్రం ప్రగృహ్యచ ।
శ్రీనివాసస్య నైవేద్యం తణ్డులం దేహి పుత్రక । ॥ 18

పిత్రేత్యుక్తః సుతః ప్రాహ తాతాహం క్షుధయాఽర్దితః ।
తాన్ పక్త్వా భుక్తవానస్మి విష్ణవే మనసాఽర్పయన్ ॥ 19

ఇత్యుక్తవతి పుత్రే స తచ్ఛ్రుత్వా క్రోధమూర్ఛితః ।
ప్రాయశ్చిత్తం చికీర్షుస్సన్ కరవాలమథాఽదదే ॥ 20

శిరశ్ఛేత్తుం స్వపుత్రస్య తదా వల్మీకగః కిటిః ।
ప్రగృహ్య తరసా ఖడ్గం తం నిషాదమువాచ హ ॥ 21

నాపరాధోఽస్తి తే పుత్రే యతోఽన్నఞ్చార్పితం మమ।
త్వత్తోఽప్యధికభక్తోఽయం భక్త్యా తహమద్మి వై ॥ 22

ఇత్యుక్తో విహ్వలః పశ్చాత్ దదర్శాద్భుతకర్మ తత్ ।
పునర్విమృశ్య తద్రూపం బహుధా న చ దృష్టవాన్ ॥ 23

తమేవ ద్రష్టుకామః స నిషాదోఽన్నవివర్జితః ।
వనే చచార ధర్మాత్మా తదా కోలం మహాద్భుతమ్ ॥ 24





ఆతడు ప్రతిదినమును స్నానము నాచరించి తడివస్త్రములతో శ్యామాకబియ్యమును వైఖానసబ్రాహ్మణున కొసంగి వండించి 15

నైవేద్యమును చేయించి దానినే తాను భుజించుచుండెను. ఒకానొక సమయమున శ్యామాకధాన్యమును బియ్యముగాచేసి పుత్రునకప్పగించి తేనెను వెదకుచు అడవినుండి మరియొక యడవికేగుచుండెను. 16

అంతలో యాబోయవాని కుమారుడు మిక్కిలి యాకలియగుటచే శ్యామాక బియ్యముచే వండిన అన్నమును మనస్సులో విష్ణునకర్పించి 17

తాను భుజించెను, ఇంతలో బోయవాడగు తండ్రి తేనెపట్టును తీసికొని యింటికి వచ్చెను. కుమారా! శ్రీనివాసుని నైవేద్యమునకై నీ కిచ్చిన బియ్యము నిమ్మని 18

తండ్రి యడుగగా కుమారుడు–నాయనా! నేను మిక్కిలి యాకలిచే పీడింపబడి వాటిని వండి మనస్సులో విష్ణునకు నైవేద్యమొనరించి భుజించితిన'ని పలుకగా 19

తండ్రి యా మాటలకు మిక్కిలి కోపించి పిల్లవానికి ప్రాయశ్చిత్త ముగా తల నరకుటకై కత్తిని తీసికొనెను. 20

అపుడు పుట్టలోనున్న వరాహస్వామి వెంటనే యా ఖడ్గమును తీసికొని ఆ బోయవానితో నీ పుత్రుడు నా కన్నమును నైవేద్యమొనరించెను. 21

ఇందు దోషమేమియును లేదు. నీకంటె నీ పుత్రుడే నాయందత్యంత భక్తి కలిగియుండుటం జేసి యాతడొసగినదానిని నేను ప్రీతితో నారగించుచున్నానని పలుకగనే 22

బోయవాడాశ్చర్యమును చెంది యాయద్భుతచర్యను కనులార గాంచి మరల నా భగవంతుని రూపమును చక్కగా ధ్యానించియు కానజాలకపోయెను. 23

ధర్మాత్ముడగు నా బోయవాడారూపమునే మరల దర్శింపగోరి యన్నమును తినక వనమున తిరుగుచు 24

శ్యామాకవనమధ్యస్థం శ్యామాకాంకురభక్షణమ్ ।
కుర్వన్తం శ్వేతముద్వీక్ష్య తం హన్తుం చాన్వగాద్రుషా ॥ 25

సోఽపి నానావనోద్దేశాన్ చారయిత్వా పునః క్రమాత్ ।
ప్రవివేశ స్వవల్మీకం స్వామిపుష్కరిణీతటే ॥ 26

అయమేవ విభుర్విష్ణుః ఇతి జ్ఞాత్వా యయౌ ద్రుతమ్ ।
వల్మీకం పరయా భక్త్యా జగౌ ప్రాకృతయా గిరా ॥ 27

తదా వల్మీకగః ప్రాహ హరిరేవం మృగాన్తకమ్ ।
నాఽహం దృశ్యోఽస్మి తే పుత్ర సచ్చిదానన్దవిగ్రహః ॥ 28

కిన్తు వక్ష్యామి తే పుత్ర! బ్రహ్మణా స్థాపితం పురా ।
శిలారూపఞ్చ వల్మీకే వర్తతే తత్సముద్ధర ॥ 29

విమానం కారయిత్వా చ తస్య పుష్కరిణీతటే ।
బ్రాహ్మణైశ్చ విధానజ్ఞైః పూజాం కారయ మే విభో ॥ 30

ఇత్యుక్తమార్గేణ నిషాదవర్యో వల్మీకగం విష్ణుమథోజ్జహార ।
వాయవ్యభాగే చ విమానవర్యం నిధాపయామాస విధానకోవిదైః ॥ 31

## స్వామితీర్థమధ్యగతధనదాదినవతీర్థవర్ణనమ్

తతో నిషాదం తం ప్రాహ కిటిరూపీ హరిః స్వయమ్ ।
పూర్వం సేవ్యం విమానం మే తీర్థఞ్చ శ్రీనివాసతః ॥
తతః ప్రభృతి తత్తీర్థం పూర్వం సేవ్యం బభూవ హ ॥ 32

ఉత్తరే ధనదం తీర్థం ధనదేన వినిర్మితమ్ ।
యత్ర స్నాత్వాఽఘనిర్ముక్తో ధనసమ్పదమాప్నుయాత్ ॥ 33





శ్యామాక ధాన్యవనమధ్యముననుండి శ్యామాక అంకురములను (చిన్నమొక్కలను) తినుచున్న తెల్లని వరాహమునుగాంచి దానిని చంపుటకై కోపముతో వెంబడించెను. 25

అది యనేక యటవీప్రదేశముల ఆ బోయవానిని త్రిప్పుచు స్వామిపుష్కరిణీ తీరమునందలి తన పుట్టలో ప్రవేశించెను. 26

అంతట కిరాతుడీతడే సర్వవ్యాపియగు శ్రీమన్నారాయణుడని యెఱింగి శీఘ్రముగా పుట్టవద్దకేగి భక్తితో స్వాభావికమగు మోటుమాటతో పిలిచెను. 27

అపుడు పుట్టలోనుండిన శ్రీ మహావిష్ణువు బోయవానితో–నాయనా! సచ్చిదానందస్వరూపుడ నగు నేను నీకు ప్రత్యక్షము కాజాలను. 28

కాని నా మాటను వినుము–పూర్వము బ్రహ్మచే స్థాపింపబడిన శిలావిగ్రహము పుట్టలో నున్నది. దానిని బయటకు తీయుము. 29

దానికి పుష్కరిణీ తీరమున ఆలయమును నిర్మించి శాస్త్రజ్ఞులగు బ్రాహ్మణులచే పూజను చేయింపుమని పలికెను. 30

అనంతరము శ్రీమన్నారాయణుని యాజ్ఞానుసారము కిరాతుడు పుట్టలోనున్న వరాహస్వామిని తీయించి వాయవ్యదిక్కున శాస్త్రజ్ఞులచే శ్రేష్ఠమగు ఆలయమును నిర్మించెను. 31

**స్వామి తీర్థమునకు మధ్యలో నుండు ధనదము మొదలగు 9 తీర్థముల వర్ణనము**

అనంతరము వరాహరూపముననున్న శ్రీమన్నారాయణుడు స్వయముగా నా బోయవానితో – శ్రీనివాసునికంటె ముందుగా నా విమానమును నా తీర్థమును జనులు సేవింప వలెననియు ఆనతిచ్చెను. అది మొదలాతీర్థము శ్రీనివాసునికన్న ముందుగా సంసేవ్యమై యుండెను. 32

వరాహ పుష్కరిణికి ఉత్తరమున కుబేరనిర్మితమగు ధనదతీర్థము కలదు. అందు స్నానమా చరించిన పాపములునశించి ధనధాన్య ములను పొందును. 33

ఐశాన్యాం గాలవం తీర్థం గాలవేన వినిర్మితమ్ ।
తత్ర స్నాత్వా చ పీత్వా చ భుక్తిం ముక్తిఞ్చ విన్దతి ॥ 34

మార్కణ్డేయం పూర్వభాగే మార్కణ్డేయవినిర్మితమ్ ।
తత్ర స్నాన్తి నరా యే తు తేషామాయుః ప్రవర్ధతే ॥ 35

అగ్నినా నిర్మితం తీర్థం ఆగ్నేయ్యాం పాపమోచనమ్ ।
దక్షిణే యమతీర్థస్తు నరకోత్తారకారణమ్ ॥ 36

వసిష్ఠనిర్మితం తీర్థం రాక్షసం త్వృణమోచనమ్ ।
వారుణే వాయుతీర్థఞ్చ సద్యః కైవల్యదాయకమ్ ॥ 37

మధ్యే సరస్వతీ తీర్థం మహాపాతకనాశనమ్ ।
య ఏషు నవతీర్థేషు స్నాన మేకదినే నరః ॥ 38

కృత్వా పశ్యేచ్ఛ్రీనివాసం న పునర్జాయతే తు సః ।
స్వామిపుష్కరిణీస్నానం శ్రీనివాసస్య దర్శనమ్ ॥ 39

సహస్రనామపఠనమ్ నాల్పస్య తపసః ఫలమ్ ।
అస్నాతుర్నవతీర్థే తు వరాహఞ్చాప్యపశ్యతః ॥ 40

సర్వం నిష్ఫలతాం యాతి శ్రీనివాసో న తుష్యతి ।
ఫలం ధర్మాదికం చైవ న యచ్ఛతి నృణాం విభుః ॥ 41

తత్త ్రప్రశంసినీం దివ్యాం కథాం న శృణుయాద్యది ।
తీర్థయాత్రా చ విఫలా భస్మన్యేవ హుతం యథా ।
తస్మాత్కురు మహాభాగ కథాయాః శ్రవణం సదా ॥ 42

ఇతి శ్రీ బ్రహ్మాణ్డపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
శ్రీవరాహావిర్భావ స్వామిపుష్కరిణీగతతీర్థమాహాత్మ్యవర్ణనం
నామ అష్టమోఽధ్యాయః.





ఈశాన్యభాగమునగల గాలవనిర్మితమగు గాలవతీర్థమున స్నాన మాచరించినను,
ఆ తీర్థమునుత్రాగినను ఇహలోకసుఖములను భవించితుదకు మోక్షమునందును. 34

వరాహ పుష్కరిణికి తూర్పువైపున మార్కండేయమహర్షిచే నిర్మింప బడిన మార్కండేయ తీర్థము కలదు. అందు స్నానమాచరించిన మనుజులకాయుర్దాయ మధికముగా నుండును. 35

ఆగ్నేయదిశలో అగ్నిచే నిర్మింపబడిన ఆగ్నేయతీర్థము పాపముల పారద్రోలును. దక్షిణమునందలి యమతీర్థము నరకమునుండి మనుజుని రక్షించును. 36

వసిష్ఠునిచే నిర్మింపబడిన రాక్షసతీర్థము ఋణబాధలనుండి విముక్తి కలిగించును.
పశ్చిమమున వాయుతీర్థము స్నానమాచరించిన వెంటనే కైవల్యము నొసంగును. 37

వరాహపుష్కరిణి మధ్యభాగమునందలి సరస్వతీ తీర్థరాజము మహాపాతకముల
నశింప చేయును. ఈ తొమ్మిది సరస్సులలోను ఒకే దినమున స్నానమాచరించి. 38

శ్రీనివాసుని సందర్శించిన మనుజునకు పునర్జన్మ కలుగబోదు. స్వామిపుష్కరిణిలో
స్నానమాచరించుట శ్రీనివాసుని సేవించుట 39

సహస్రనామపారాయణ మొనరించుట అత్యధిక తపఃఫలము నొసంగును. ఈ తొమ్మిది తీర్థములలోను స్నాన మాచరింపని వారియొక్కయు వరాహస్వామిని దర్శించని వారియొక్కయు 40

తక్కిన సేవలన్నియు నిరుపయోగములే యగుచున్నవి. శ్రీనివాసుడు వారిపై ప్రసన్నుడు కాజాలడు. అట్టి మనుజులకు శ్రీనివాసుడు ధర్మాదిఫలముల నొసంగజాలడు. 41

మరియు నాయా తీర్థముల నా యా భగవంతులయొక్కయు మాహాత్మ్యము నెఱింగించు దివ్యకథలను వినకున్నను బూడిదలోని పన్నీరువలె ఆ మనుజుని తీర్థయాత్ర నిరర్థకమైపోవును. కావున ప్రాజ్ఞుడా! దిలీపా! నీవు భగవత్కథలనెల్లపుడు నాకర్ణింపుము. 42

**ఇది శ్రీ బ్రహ్మాండపురాణమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున**
**శ్రీవరాహస్వామి ఆవిర్భవించుట, స్వామిపుష్కరిణిప్రాంతములందున్న తీర్థముల**
**మాహాత్మ్యమును వర్ణించుటయనెడు యెనిమిదవ అధ్యాయము.**

# అథ నవమోఽధ్యాయః

## శ్రీవేఙ్కటాద్రిగత పుణ్యతీర్థస్నాన ప్రశంసా

దిలీపః :-
కో విధిస్తీర్థయా త్రాయాం కః కాలః కిం ఫలం భవేత్ ।
ఏతద్విస్తార్య మే బ్రూహి తృప్తిర్నాద్యాపి జాయతే ॥ 1

దుర్వాసః -
భువి జన్మ సమాసాద్య సంస్కారైరపి సంస్కృతః ।
అధీతవిద్యో బాల్యే చ స్నాతకవ్రతనిష్ఠితః ॥ 2

### తీర్థయాత్రావిధిః

తీర్థయాత్రాం ప్రకుర్వీత శాస్త్రాణాం ప్రత్యయాయ చ ।
నిత్యం నైమిత్తికం కామ్య మితి కర్మ త్రిధా మతమ్ ॥ 3

తత్ర నైమిత్తికం ప్రాహుః తీర్థయాత్రాం మహత్తమాః ।
నావిద్యస్యాధికారోఽత్ర విద్యావిధిరనుత్తమా ॥ 4

న తీర్థయాత్రాం కుర్వీత మనీషీ మననే రతః ।
యాత్రాయాం మననాభావాత్ చిత్తవిక్షేపహేతుతః ॥ 5

నరో విస్మృతవిద్యత్వాత్ జ్ఞానహీనో భవేత్స్వయమ్ ।
నష్టసంజ్ఞో విమార్గస్థో నిరయఞ్చాధిగచ్ఛతి ॥ 6

నిరాగమస్తు తీర్థస్య తథా చాకృతసత్క్రియః ।
న తత్ఫలమవాప్నోతి శ్రమ ఏవ హి కేవలమ్ ॥ 7





# తొమ్మిదవ అధ్యాయము

## శ్రీవేంకటాచలమునందలి పుణ్యతీర్థములలో స్నానమునాచరించిన ఫలితము

దిలీపుడు :-
మునివర్యా! తీర్థయాత్రలనాచరించునపుడు పాటించవలసిన శాస్త్రపద్ధతియేమి? సమయమెట్టిది? దానివలన కలుగు ఫలితమేమి? దీనినంతను నాకు వివరముగా తెలుపుము. నాకెన్ని వినినను తృప్తికలుగకున్నది అని దిలీపుడడుగగా 1

దుర్వాసుడిట్లు చెప్పదొడంగెను.
రాజా! మనుజుడు భూలోకమున మనుష్యజన్మనుపొంది చక్కని జాతకర్మ నామకరణాది సంస్కారములనుబడసి బాల్యము నుండియు విద్యలనన్నిటినినేర్చి స్నాతకవ్రతమును చక్కగా నడుపుచు 2

### తీర్థయాత్ర తప్పక చేయవలసిన విధిని చెప్పుట

శాస్త్రముల నమ్మికకై తీర్థయాత్ర నాచరింపవలెను. నిత్యకర్మ యనియు, నైమిత్తిక కర్మయనియు, కామ్యకర్మమనియు కర్మలు మూడు విధములు. 3

అందు తీర్థయాత్ర నైమిత్తిక కర్మయని పండితోత్తములు వక్కాణింతురు. చదువురాని మూర్ఖుడు తీర్థయాత్రనుచేయుటకనర్హుడు. విద్యానియమము మిక్కిలి విలక్షణమైనది. 4

ధ్యానయోగమునందే యాసక్తిగల పండితుడు యాత్రాసమయమున మననము జరుగనందున మనస్సు వ్యాకులపాటునుచెందునుకాన తీర్థయాత్రను చేయరాదు. 5

ధ్యానయోగాభ్యాసపరుడు తీర్థయాత్రలకై పరిభ్రమించు సమయమున మననరహితుడై మనస్సు కలతచెంది విద్యను మరచి జ్ఞానహీనుడగుటంజేసి తెలివిలేక చెడు మార్గమున సంచరించి నరకమునందును, 6

వేదాధ్యయనము లేనివాడు, సత్కర్మల నొనరించనివాడును తీర్థయాత్ర నాచరించినను దానివలన కలుగు ఫలితమునంద జాలడు. అతనికి శ్రమయే మిగులును. 7

సత్సఙ్గీ సత్కథాం శృణ్వన్ సదాచారసమన్వితః ।
తీర్థయాత్రాం ప్రకుర్వాణో బ్రహ్మ నిర్వాణమృచ్ఛతి ॥ 8

తీర్థయాత్రాపరో యస్తు విధిజ్ఞో విధివిత్తమైః ।
నిర్ధూతాఖిలపాపస్సన్ స యాతి పరమాం గతిమ్ ॥ 9

కామ్యం న కుర్వీత నరః కామ్యజన్మ సమశ్నుతే ।
జాతః కర్మాణి కురుతే కర్మణా చ పునర్జనిః ॥ 10

ఐహికాముష్మికం సర్వం నిష్కామో లభతే ఫలమ్ ।
సర్వేషామేవ జన్తూనాం విద్యయా మననే విధిః ॥ 11

అభ్యస్తానాఞ్చ విద్యానాం శ్రవణాన్మననాదపి ।
పరాపరోక్షశాస్త్రార్థ ప్రత్యయో లేశతో భవేత్ ॥ 12

దృష్టప్రత్యయశాస్త్రార్థే పునః శ్రద్ధాఽభిజాయతే ।
శ్రద్ధయా జాయతే భక్తిః భక్త్యా తుష్యతి కేశవః ॥ 13

తీర్థయాత్రాం ప్రకుర్వీత శాస్త్రాలాపసమన్వితః ।
శాస్త్రాలాపాచ్చ జానాతి మనసా విభుమవ్యయమ్ ॥ 14

తథా దేవాశ్చ ఋషయః సదాలాపసమన్వితాః ।
ఉపాసతే సజ్ఞానానా భగవన్తమధోక్షజమ్ ॥ 15

వసిష్ఠాద్యాశ్చ ఋషయో దేవతా అపి సర్వశః ।
తీర్థే కృతాధివాసాశ్చ సమాధిస్థాః పరం యయుః ॥ 16

అనాగమస్తు యో మర్త్యో పశ్చాజ్జ్ఞాతవిధిస్తథా ।
న స్నానఫలమాప్నోతి కాకమణ్డూకవత్తు సః ॥ 17





మంచివారితో సహవాసమొనరించుచు మంచికథలను వినుచు సదాచార పరాయణుడగు వాడు తీర్థయాత్ర నొనరించుచు మోక్షసామ్రాజ్యము నలంకరించును. 8

శాస్త్రమును చక్కగా నెఱింగినవారితో నియమముల నెఱింగి తీర్థయాత్రాపరుడగు వాడు పాపములన్నియు నశించి విష్ణుపదము నందును. 9

మనుష్యుడెన్నడును కామ్యకర్మము నొనరించరాదు. కామ్యకర్మవలన జన్మించవలసి యుండును. పుట్టుటవలన కర్మలనాచరించును. కర్మవలన దాని ఫలము ననుభవించుటకై మరల జన్మించును. 10

ఫలమును కోరక కర్మలాచరించువారికి భూలోక భోగములును పరలోకమును లభించును. మనుజులందరకును తెలుసుకొని దానిని మననముచేయుమని శాస్త్రము విధించుచున్నది. 11

విద్యల నేర్చిన వారికైనను వినుటవలనను వినినదానిని మరల మరల తలంచుచుండుట వలన ప్రత్యక్ష అప్రత్యక్ష శాస్త్రవిషయము లలో నమ్మకము కొలదిగమాత్రమే కలుగును. 12

కాని చూచి నమ్మిన శాస్త్రవిషయములలో తిరిగిశ్రద్ధయధిక మగును. శ్రద్ధవలన భక్తియు, భక్తివలన పరమాత్మప్రీతియు లభించును. 13

అట్లు పరమాత్మకు ప్రీతిపాత్రుడై శాస్త్రప్రసంగములతో తీర్థయాత్ర నొనరింపవలెను. శాస్త్రప్రసంగములచే చేతములో నాశరహితుడగు పరమాత్మ నెఱుంగజాలును. 14

అట్లే దేవతలును ఋషులును మంచి ప్రసంగములనే ప్రసంగించుచు చక్కని పరమాత్మ జ్ఞానముగలవారై శ్రీమన్నారాయణు నుపాసించుచున్నారు. 15

వసిష్టాది మహాఋషులును, సమస్త దేవతలును తీర్థస్థలముల యందు నివసించి ధ్యానసమాధిలో నుండి మోక్షమునందిరి. 16

శాస్త్రజ్ఞానములేనివాడును, తీర్థయాత్రానంతరము శాస్త్రమర్యాదల నెఱింగిన వాడును కాకి, కప్పలవలె స్నానఫలము నందజాలడు. 17

అధీతవిద్యః సుకృతీ కృతస్నానాదిసత్క్రియః ।
శుద్ధాన్తరో జ్ఞానవాంశ్చ తేన మోక్షఞ్చ విన్దతి ॥ 18

సత్కర్మసన్తతిర్యా తు జ్ఞానవిజ్ఞానసంయుతా ।
అపరోక్షదృశా చాపి భక్తిశ్రద్ధావిరక్తిభిః ॥ 19

పుంసః కైవల్యదా సా హి క్రమేణ సుకృతాత్మనః ।
దృష్టశ్రుతానుభావాయే దేవాశ్చ ఋషయస్తథా
విశుద్ధ్యర్థం ప్రకుర్వన్తి సత్క్షేత్రస్యానువర్తనమ్ ॥ 20

భక్తిశ్రద్ధావిహీనానాం మనుష్యాణాన్తు కా కథా ।
లబ్ధవిద్యాధికారశ్చ సత్సఙ్గత్యాగసంయుతః ॥ 21

యః శృణ్వన్ శ్రావయంశ్చాపి సతాం సఙ్గేన సంయుతః ।
తీర్థవైభవమాకర్ణ్య సంయుక్తేనైవనిర్వృతః ॥ 22

తీర్థయాత్రాం ప్రకుర్వీత భక్తిశ్రద్ధాసమన్వితః ।
తేన నిర్ధూతపాపస్సన్ స యాతి పరమాం గతిమ్ ॥ 23

యత్ర యత్ర త్వయా కార్యా తీర్థయాత్రా । క్షితీశ్వర ।
తత్రానేన విధానేన ప్రీణయస్వ జనార్దనమ్ ॥ 24

త్వదీయధనధాన్యాదీన్ భక్త్యా కురు సమర్పితాన్ ।
వేఙ్కటేశస్య యాత్రాం వై కురు నిత్యమతన్ద్రితః ॥ 25

ఇతి శ్రీ బ్రహ్మాణ్డపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
తీర్థయాత్రాప్రకార వర్ణనం నామ నవమోఽధ్యాయః





విద్యలనేర్చి పుణ్యాత్ముఁడై స్నానాది సత్కర్మల నాచరించి నిర్మలాంతఃకరణుఁడై జ్ఞానముకలిగి దానివలన మోక్షమును పొందుచున్నాడు. 18

జ్ఞానవిజ్ఞానములతో గూడిన బహుతరపుణ్య కర్మాచరణ, భక్తిని, శ్రద్ధను, విరక్తిని, పరమాత్మ సాక్షాత్కరమును బుట్టించి అది యా పుణ్యాత్మునకు క్రమముగ మోక్షము నొసంగును. 19

పరమాత్మయొక్క మాహాత్మ్యమును శాస్త్రములవలన నెఱింగి తపశ్శక్తిచే గాంచిన దేవతలు ఋషీశ్వరులును గూడ పవిత్రతకై తీర్థయాత్రల నాచరింతురు. 20

అట్టితరి భక్తిశ్రద్ధలులేని మానవులు తీర్థయాత్రలు చేయవలెనని వేరుగ చెప్పవలెనా? చక్కగా నాధ్యాత్మికవిద్యనధిగమించి, సజ్జనులతోసహ వసించి త్యాగశీలుడై. 21

తానెఱింగిన భగవత్తత్వమును ఇతరుల కెఱింగించుచు వారు చెప్పినట్టి విషయములను తాను శ్రద్ధగ వినుచు ఇట్లు పుణ్య తీర్థ మాహాత్మ్యమును విని సజ్జన సాంగత్యముతో నానందనిమగ్నుఁడై 22

శ్రద్ధాభక్తులుకలిగి తీర్థయాత్రల నాచరించి దానివలన పాపములు పోయిన మనుజు డుత్తమగతిని పొందును. 23

రాజా! నీవు చేయు తీర్థయాత్రలయందన్నిటనిట్లే నేను చెప్పిన విధముగా నాచరించి శ్రీమన్నారాయణుని సంతసింపజేయుము. 24

నీ ధనధాన్యములను భక్తితో సమర్పించుచు శ్రీవేంకటేశ్వరుని దివ్యదేశయాత్రను బద్ధకమును వీడి యొనరింపుము.

ఇది శ్రీబ్రహ్మాండపురాణమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమున
తీర్థయాత్రలనొనరింపవలసిన విధము నెఱింగించుటయనెడు తొమ్మిదవఅధ్యాయము.

# అథ దశమోஉధ్యాయః

## వేంకటాద్రౌ కర్తవ్యదాన తత్ఫలకథనమ్

దిలీపః :-
కాని దానాని శస్తాని కర్తవ్యాని మహీధరే ।
ప్రీతయే శ్రీనివాసస్య తాని మే వద సువ్రత ॥ 1

దుర్వాసః :-
శృణు భూప! ప్రవక్ష్యామి కర్తవ్యాని మహీధరే ।
అన్నదానం పితృశ్రాద్ధం ద్వయమేవ ప్రశస్యతే ॥ 2

సువర్ణం యే ప్రయచ్ఛన్తి ప్రీతయే మధుఘాతినః ।
తే యాన్తి మోక్షమమృతం వాసోదా ఆయురేవ చ ॥ 3

కాంక్షన్తి పితరః సర్వే శ్రాద్ధం వేఙ్కటభూధరే ।
కృతే శ్రాద్ధే ప్రహృష్యన్తి ప్రయాన్తి పరమాం గతిమ్ ॥ 4

యః కుర్యాత్కపిలాదానం ప్రీతయే శ్రీపతేర్నృప ।
లోమసఙ్ఖ్యాప్రమాణేన విష్ణులోకే మహీయతే ॥ 5

యో దద్యాద్దేవభోగాయ గాం భూమిం భ క్తిసంయుతః ।
స సద్యో ముక్తిమాప్నోతి జ్ఞానాజ్ఞానకృతాదఘాత్ ॥ 6

దేవభోగాయ యో దద్యాత్ గామనడ్వాహమేవ చ
స మోక్షభోగమాప్నోతి న పునర్జాయతే భువి ॥ 7

కర్పూరం చన్దనం శఙ్ఖం యాని వై భూషణాని చ ।
యో విష్ణవే ప్రదద్యా చ్చ గురుతల్పం వ్యపోహతి ॥ 8





# పదియవ అధ్యాయము

## తిరుపతికొండపై చేయవలసిన దానములు వానిఫలములను చెప్పుట

దిలీపుడు :-
సచ్చరిత్రా! వేంకటాచలమున శ్రీనివాసుడు ప్రసన్నుడగుటకై యేదానములు నిర్ణయింపబడినవో వాటిని నాకు తెలుపుమని దిలీపుడడుగగా దుర్వాసుడు. 1

రాజా! శ్రీ వేంకటాచలమున చేయవలసిన దానములను వక్కా ణింతును. సావధానముగా వినుము. అన్నదానము, పితృ దేవతలను గూర్చి శ్రాద్ధమును చేయుటయను రెండునత్యధికమై నవి. 2

శ్రీమన్నారాయణునకు ప్రీతికలుగునట్లు బంగారమును దానమొనరించువారు నాశరహితమైన అనందప్రదమగు మోక్షమును, వస్త్రదానముచే ఆయుర్దాయమును పొందుదురు. 3

శ్రీ వేంకటాచలమున శ్రాద్ధమును జరుపింపవలయునని పితృ దేవతలందరును కోరుచుందురు. శ్రాద్ధమొనరించినంతనే పితరులు మిక్కిలి సంతసింతురు. దానివలన వారుత్తమగతి నందుదురు. 4

శ్రీమహావిష్ణుప్రీతికై కపిలగోవును దానమొనరించువారు దాని వంటిపైగల రోమముల సంఖ్యతో(చాలకాలము) విష్ణులోకమున పూజింపబడుదురు. 5

శ్రీనివాసుని నిమిత్తమై గోవును, భూమిని భక్తితో దానమొనరించు మనుజుడు తెలిసీ తెలియక యొనరించిన పాపములనుండి వెంటనే విముక్తుడగును. 6

శ్రీనివాసుని కొఱకు గోవునుగాని, యెద్దునుగాని దానము నొనరించువాడు పరమపదమును పొంది మరల జన్మింపడు. 7

శ్రీ శ్రీనివాసులకై కర్పూరమును, చందనమును, శంఖమును, భూషణములను దాన మొనరించు వారికి గురువు ప్రక్కపై శయ నించుట (గురుపత్నితో గూడుట) వలన కలిగిన మహాపాతకము నశించును. 8

గురుభిర్భూషణైర్యస్తు పూజాం కృత్వా జగత్పతేః ।
లిఙ్గభఙ్గమవాప్నోతి స్వానుభూతిఞ్చ విన్దతి ॥ 9

సమస్తదేవపూజార్థం యో వై గ్రామాన్ ప్రయచ్ఛతి ।
స యాతి పరమాం సిద్ధిం నిర్ధూతాఖిలబన్ధనః ॥ 10

కన్యాకోటేః ప్రదానాద్యత్ స్యాదర్బుదగవాం తథా ।
ఏకస్మాద్రథనిర్మాణాత్ విష్ణోస్తత్ఫలమశ్నుతే ॥ 11

ఛత్రఞ్చ కనకంచైవ వ్యజనం చామరం స్రజమ్ ।
యో దద్యాచ్ఛ్రీపతేర్విష్ణోః వేఙ్కటాఖ్యే మహీధరే ॥ 12

ఆబ్రహ్మకల్పపర్యన్తం మహీపాలో భవేత్ ధ్రువమ్ ।
పశ్చాన్మోక్షమవాప్నోతి పితృపైతామహైర్వృతః ॥ 13

యో దద్యాద్గజమశ్వం వా భువనాధిపతేర్విభోః ।
స లోకపాలతామేతి నాత్ర కార్యా విచారణా ॥ 14

యద్యదిష్టతమం వస్తు దీయతే మధుఘాతినః ।
తేనాక్షయఫలం ప్రాప్య మోదతే విష్ణుమన్దిరే ॥ 15

ఫలం పాత్రానుగుణ్యాత్ స్యాత్ పాత్రమత్ర హరిః స్వయమ్।
అక్షయ్యమితి కిం బ్రూయాత్ యత్కిఞ్చిదపి మోక్షదమ్ ॥ 16

తత్ర పుణ్యతమే కాలే శ్రోత్రియే బ్రాహ్మణోత్తమే ।
యత్కిఞ్చిద్దీయతే తత్తు వర్ధతే వటబీజవత్ ॥ 17

ముక్తికామేన దాతవ్యా కన్యా పృథ్వీ సరస్వతీ ।
న తాసాం సదృశం దానం త్రిషు లోకేషు విద్యతే ॥ 18





శ్రీనివాసునకు గొప్ప విలువగల భూషణములచే పూజనాచరించిన వాడు శరీరము నశించి ఆత్మానుభవమునందును. 9

శ్రీవేంకటాచలమునందలి సకలదేవతల పూజకై గ్రామముల దానమొసంగిన వాడు సంసారబంధములన్నిటినివీడి గొప్పగతిని పొందును. 10

కోటి కన్యాదానముల నొనరించిన ఫలమును, పదివేల గోవులను దానమొనరించిన ఫలితమును శ్రీనివాసునికై యొక రథమును నిర్మించుటవలననే పొందగలుగును. 11

శ్రీ వేంకటాచలమున శ్రీనివాసులకు గొడుగును, బంగారమును, విసనకఱ్ఱను, చామరమును, మాలికలను సమర్పించువాడు 12

బ్రహ్మజీవితాంతము తప్పక రాజు కాగలడు. ఆనంతరము తండ్రి, తాతలతో గూడ మోక్షమును పొందును. 13

సకల లోకనాయకుడగు శ్రీనివాసునకు ఏనుగునుకొని, గుఱ్ఱమును కొని దానమొసంగిన వాడన్నిలోకములకు ప్రభుత్వమునందగల డనుటలో సందియములేదు. 14

శ్రీనివాసుల కభీష్ట వస్తువుల నొసంగువా డనంత ఫలమును పొంది పరమపదమున నిరతిశయానందము ననుభవించుచున్నాడు. 15

పాత్రల నెఱింగి(అర్హతల నెఱింగి) దానమొనరించిననే అది ఫలించును. సత్పాత్రదాన మనంత ఫలప్రదము అట్టి సమయమున సాక్షాత్తుగా శ్రీనివాసుడే దానమును పరిగ్రహించువాడైన దానికి ఫలమనంతమని చెప్పవలసిన అవసరములేదు కదా! శ్రీనివాసునికే మాత్రము దానమొనరించిననునది మోక్షదాయకమే యగును. 16

శ్రీవేంకటాచలమున పుణ్యకాలమున(పర్వదినములలో) వేదవిదుడై సదాచారవంతు డగు బ్రాహ్మణోత్తమునకిడిన దానము కొంచెమేయైనను మఱ్ఱిగింజవలె వృద్ధిపొందును. 17

మోక్షమును కోరువాడు కన్య, భూమి, విద్యాదానముల నొనరింప వలెను. వాటికి మించిన దానము ముల్లోకములయందును లేదు. 18

గీతవాదిత్రనృత్యాద్యం యః కారయతి మానవః ।
సద్య ఏవ స ముచ్యేత మహాపాతకకోటిభిః ॥ 19

కుర్యాద్ధ్వజపతాకాభిః సపర్యాం పరమాత్మనః ।
తేన ధూతాఖిలాఘస్సన్ స యాతి పరమాం గతిమ్ ॥ 20

ఘణ్టాం దదాతి యో మర్త్యో విష్ణవే పరమాత్మనే ।
దివ్యజ్ఞాన మవాప్నోతి ప్రతిష్ఠాఞ్చాధిగచ్ఛతి ॥ 21

యః కుర్యాదుత్సవం విష్ణోః సధ్వజైర్గరుడాదిభిః ।
దేవేన్ద్రపదమాప్నోతి మోక్షఞ్చైవాధిగచ్ఛతి ॥ 22

పఞ్చ పర్వాణి దేవస్య యః కారయతి మానవః ।
తస్యాపరాధసాహస్రం క్షమ్యతే నాత్ర సంశయః ॥ 23

ఇహాపి భుక్త్వా భోగాంశ్చ మోక్షఞ్చైవాధిగచ్ఛతి ।
యః కారయతి నైవేద్యం స్వాదు షడ్రససంయుతమ్ ॥ 24

ఐహికాముష్మికాంల్లోకే సర్వాన్ కామానవాప్నుయాత్ ।
సహస్రనామభిః పూజాం శ్రీపతేః కారయేత్తు యః ॥ 25

తేనైవ సకలా పూజా కృతైవ స్యాన్న సంశయః
శారికాశుకపూర్వాంశ్చ విహఙ్గాన్ మర్కటాన్ గురూన్ ॥ 26

సారఙ్గాన్ గవయాన్ వన్యాన్ దత్త్వా స్వర్గమవాప్నుయాత్।
పుష్పోద్యానాని రమ్యాణి వనాని వివిధాని చ ॥ 27

క్రీడాస్పదాని హర్మ్యాణి యః కరోతి స ముచ్యతే ।
యః కుర్యాత్ దీపదానం తు నిత్యం విష్ణోశ్చ సన్నిధౌ ॥ 28



సంగీతము, వాద్యము, నృత్యము మొదలగువాటిని శ్రీ వేంకటా చలమున చేయించినవాడు కోటిమహాపాతకముల నుండియు వెంటనే విముక్తుడగును. 19

శ్రీనివాసులకు జండాలతోను, తోరణములతోను(అలంకరించి) సేవలనాచరించువాడు పాపవిదూరుడై పరమపదమునందును. 20

శ్రీనివాసులకు గంటను సమర్పించిన మనుజునకు దివ్యజ్ఞానము, స్థిరమైన కీర్తియు కలుగును. 21

శ్రీనివాసునకు ధ్వజములతోను గరుత్మంతుడు మున్నగు వాహనములతోను ఉత్సవమును చేయించువాడు దేవేంద్ర పదవినిపొంది అనంతరము మోక్షమును పొందును. 22

శ్రీనివాసులకు 1. అష్టమి 2. చతుర్దశి 3. పూర్ణిమ 4. సూర్య సంక్రాంతి 5. అమావాస్య ఈ రోజులలో ఉత్సవములను చేయించు మనుజుని వేయి అపరాధములనైనను శ్రీనివాసుడు క్షమించు ననుటలో సందియములేదు. 23

ఈ లోకమునను భోగములననుభవించి మోక్షమును కూడ పొందును. తీపి, కారము మొదలగు ఆరు రసములతోకూడిన భక్ష్యములతోను చక్కగా శ్రీనివాసులకు నైవేద్యమొనరింప జేసినవారు. 24

ఇహలోక, పరలోక భోగములనన్నిటి ననుభవింతురు. శ్రీనివాసులకు సహస్రనామములతో పూజచేయించినవాడు 25

దానిచేతనే అన్నిపూజల నాచరించిన ఫలితమును పొందును. సందియములేదు. గోరువంకలు, చిలుకలు మొదలగు పక్షులను, గొప్ప కోతులను 26

జింకలను, అడవియావులను దానమొనరించిన స్వర్గమును పొందును. అందమగు పూలతోటలను అనేక విధములగు ధనములను 27

క్రీడించుటకనువగు మేడలను శ్రీనివాసులకై నిర్మించువారు పాపములనుండి విముక్తులగుదురు. నిత్యము శ్రీనివాసుల సన్నిధానమున దీపదానమొనరించి వానికి 28

బ్రహ్మహత్యాసహస్రాణి గురుతల్పార్బుదాని చ
తథాఽన్యపాపకోటీశ్చ నిర్దహేత్సూర్యవద్ధిమమ్ ॥ 29

### విష్ణువృద్ధాఖ్యద్విజబన్ధువృత్తాన్తః

అత్రైవోదాహరన్తీమం ఇతిహాసం పురాతనమ్ ।
శ్రవణాత్సర్వపాపఘ్నం సర్వమఙ్గళదాయకమ్ ॥ 30

ద్విజబన్ధుః పురా కశ్చిత్ విష్ణువృద్ధాభిధో నరః ।
హత్వా స్వం గురుమత్యుగ్రో దేవస్వామీతి యం విదుః ॥ 31

దాసవృత్త్యా గృహే తిష్ఠన్ తస్య పత్నీసహస్రకమ్ ।
నివృత్తాన్యపథో మూర్ఖో బుభుజే కామమోహితః ॥ 32

భూయాన్ కాలోఽత్యయాత్తస్య ప్రత్యహం పాపవర్త్మనః।
తేన దోషేణ మహతా శ్వేతకుష్ఠ్యభ్యజాయత ॥ 33

అఙ్గాని వ్యగ్రతాం ప్రాపుః రోగోత్కృత్తాని ఖణ్డశః
దరిద్రాః గురుపత్న్యస్తాః పాతిత్యాత్యన్తదుఃఖితాః ॥ 34

మదాదైశ్వర్యజాద్భుక్తాః బలాత్తేన తదాఽపి చ।
తతో లోకాపవాదాచ్చ గృహస్యాప్యగ్నిదాహనాత్ ॥ 35

అయ ఇభ బన్ధుభిః త్యక్తో వనమేవావిశత్ఖలః ।
సృగాలభక్ష్యతాం ప్రాప్తో నీతోఽయం యమకిఙ్కరైః ॥ 36

జగామ నరకం ఘోరం చణ్డకోలాహలమ్ పరమ్ ।
యత్ర వై నారకం దుఃఖం సకలఞ్చాపి వర్తతే ॥ 37





వేలకొలది బ్రహ్మహత్యాదోషములను, కోట్లకొలది గురువు పక్కపై శయనించిన దోషములను అట్లే కోట్లకొలది పాపములు సూర్యుని కిరణమువలన మంచు విడిపోయినట్లు నశించిపోవును. 29

### విష్ణువృద్ధుడను ద్విజబంధువు వృత్తాంతము

ఈ దానముల విషయమై ఉదాహరణగా నీ ప్రాచీనచరిత్రను చెప్పుదురు దీనిని వినుటవలన సర్వపాపములు నశించిసకల శుభములు చేకూరును. 30

పూర్వము విష్ణువృద్ధుడను ఒక చెడిపోయిన ద్విజుడు కలడు. అతడు దేవ స్వామియను తన గురువు నత్యంత కోపముతో చంపి 31

వారింటియందు సేవకావృత్తిచే మెలంగుచు మంచిమార్గమును వీడి మూర్ఖుడై గురుభార్యలను వేయిమందిని కాముకుడై యనుభవించెను. 32

ప్రతిదినము పాపమార్గముననే యాతనికి చాలాకాలము గడచెను. ఆ పాపముచే నాతనికి తెల్లకుష్ఠు సంభవించెను. 33

ఆ రోగముచే నవయవములన్నియు నసహ్యములై ముక్కలు ముక్కలుగ ఊడిపోయి బాధింపసాగెను. దరిద్రావస్థనందిన గురుభార్యలు భ్రష్టలైపోయినందులకు మిక్కిలి దుఃఖించుచు 34

ఐశ్వర్య మదముచే యుక్తాయుక్తముల నెఱుంగని యాతనిచే బలాత్కారముగా ననుభవింప బడి లోకాపవాదమువలనను ఇంటికి నిప్పంటుకొనుటవలనను మిక్కిలి దుఃఖించసాగిరి. 35

విష్ణువృద్ధుడును బంధువులచే విడువబడి అడవికిపోయి అచ్చట నక్కలచే తినబడి యమకింకరులచే 36

భయంకర కోలాహలముతో నిండి నరకానుభములన్నియు ననుభవింపవలసిన నరకమునకు గొనిపోబడెను. 37

## వేంకటాద్రౌ వేదాభిధద్విజకృతదీపారోపప్రశంసా

తత్పుత్రో వేదనామా చ కదాచిద్వేఙ్కటాచలే ।
పితుః పాపఞ్చ సంస్మృత్య దేవదేవస్య సన్నిధౌ ॥ 38

అహోరాత్రం దదావేక దినే దీపం నృపోత్తమ! ॥
తత్పితా తేన పుణ్యేన విధ్వస్తాఖిలపాతకః ॥ 39

ధిక్కృత్య యమదూతాంశ్చ విష్ణులోకముపాయయౌ ।
తస్మాద్దీపప్రదో మర్త్యో న పునర్దుఃఖమశ్నుతే ॥ 40

యత్కిఞ్చిత్కురుతే దానం వేఙ్కటాచలమూర్ధని ।
తదాకల్పమవిచ్ఛిన్నం వర్ధతే వటబీజవత్ ॥ 41

తదేతత్సకలం శ్రుత్వా వేఙ్కటేశస్య వైభవమ్ ।
చలతి స్వగృహాద్యస్తు కృతనిశ్చయయా ధియా॥ 42

పదే పదే సోఽశ్వమేధ ఫలం ప్రాప్నోత్యసంశయమ్ ।
వేఙ్కటేశస్య మాహాత్మ్యే శ్లోకఞ్చార్ధఞ్చ భక్తితః ॥ 43

పదఞ్చాప్యక్షరఞ్చాపి యః పఠేచ్ఛృణుయాత్స తు ।
బ్రహ్మహత్యాసహస్రాణి పాతకాన్యపరాణ్యపి ॥ 44

ఉపపాతకముఖ్యాని నిర్దహేత్సూర్యవద్ధిమమ్ ।
వేఙ్కటేశస్య మాహాత్మ్యం యస్య గేహే ప్రవర్తతే ॥
ఆయురారోగ్యమైశ్వర్యం సోఽన్తే విష్ణుపదం లభేత్ ॥ 45

సూతః -
ఇతి శ్రుత్వా దిలీపోఽపి వైభవం పరమాద్భుతమ్ ।
ఆనన్దామ్బుధిసమ్మగ్నో న హి వేద తదా పరమ్ ॥ 46





## శ్రీ వేంకటాచలమున వేదుడను పేరుగల బ్రాహ్మణుడొనరించినదీపారోపమును ప్రశంసించుట

ఆ విష్ణువృద్ధుని పుత్రుడు వేదుడనువాడు తండ్రి పాపములను తలంచుకొని శ్రీ వేంకటాచలమున కేగి శ్రీనివాసుని సన్నిధానమున 38

ఒకరోజు రాత్రి, పగలు వెలుగునటుల దీపమును వెలిగించెను. ఓ రాజా! ఆ పుణ్యముచే నాతని తండ్రి పాతకములన్నియు నశించి 39

యమదూతలను ధిక్కరించి విష్ణులోకమున కేగెను. కావున శ్రీవేంకటాచలమున శ్రీనివాసుని సన్నిధానమున దీపమును వెలిగించు మనుజుడు దుఃఖమునెన్నడు పొందజాలడు. 40

శ్రీవేంకటాచలమున ఎంత కొంచెము దానముచేసినను కల్పాంతము వరకు ఆ దానము మఱ్ఱిగింజవలెను పెరుగును. 41

ఇట్టి శ్రీనివాసుని వైభవమునంతను విని వేంకటాచలమును చూడవలెనను నిశ్చయబుద్ధితో తన గృహమునుండి బయలు దేరినవాడు. 42

అడుగడుగునను అశ్వమేధ ఫలమును పొందుననుటలో సందియ ములేదు. శ్రీవేంకటాచల మాహాత్మ్యమున భక్తితో శ్లోకమునుకాని అర్థమునుకాని 43

ఒక పదమునుగాని అక్షరమునుగాని చదివినను వినినను వేల కొలది బ్రహ్మహత్యాది మహాపాతకములును, ఇతర పాపములును 44

ఉపపాపములును సూర్యుని వేడిమివలన మంచు కరిగిపోయినట్లు నశించిపోవును. శ్రీవేంకటేశుని మాహాత్మ్యమే గృహమున చదువబడునో వారికి ఆయువు, ఆరోగ్యము, ఐశ్వర్యము కలిగి తుదకు మోక్షము సిద్ధించును. 45

ఇట్లు దుర్వాసుడు తెలుపగా దిలీపుడు శ్రీనివాసుని పరమాశ్చర్య కరమగు వైభవమును విని ఆనందసాగరమున మునిగి తదితర మేమియు నెఱుంగజాలకుండెను. 46

అశ్రుత్వా మహిమానన్తు ఫలం న ప్రాప్యతే నరైః ।
శ్రుత్వా చైవ ఫలం యాన్తి విష్ణోః సాయుజ్యమప్యథ ॥ 47

ఇతి శ్రీ బ్రహ్మాణ్డపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
శ్రీవేఙ్కటాచలే మహాదానమాహాత్మ్యవర్ణనం నామ దశమోఽధ్యాయః.

### శ్రీ బ్రహ్మోత్తరఖణ్డాన్తర్గత వేంకటాచల మాహాత్మ్యమ్

## పఞ్చాశత్తమోఽధ్యాయః

### బ్రహ్మాణం ప్రతి వసిష్ఠ ప్రార్థనయా స్వపారోహిత్య పాపనివృత్తిః

ఋషయ ఊచుః :-

సూత! వేదార్థతత్త్వజ్ఞ వేదవ్యాసకృపానిధే! ।
బ్రూహి నః సర్వతీర్థేషు తీర్థం సర్వాఘనాశనమ్ ॥ 1

సూతః :-

కథయామి కథాం సమ్యక్ సర్వపాపాపనోదినీమ్ ।
యస్యాః శ్రవణమాత్రేణ దృష్టాదృష్టఫలాగమః ॥ 2

ప్రాప్నువన్తి మహత్పుణ్యం ఇతి సర్వర్షిసమ్మతమ్ ।
కథాయాం కథ్యమానాయాం యే భవన్త్యపరాఙ్ముఖాః ॥ 3

తస్మాదేకాగ్రహృదయైః కర్తవ్యాన్తరనిస్స్పృహైః ।
భవాదృశైః పుణ్యకథా శ్రోతవ్యాఽఞ్జలికారిభిః ॥ 4

పురా కదాచిద్విప్రాణాం ఉత్తమోత్తమతాం గతాః ।
వసిష్ఠాద్యాః బ్రహ్మసదం కిఞ్చిత్కార్యేచ్ఛయా గతాః॥ 5





శ్రీ వేంకటేశుని మహిమను వినని మనుజున కేమియు సిద్ధింపదు. వినినవారికి సకల ఫలములు సిద్ధించి తుదకు మోక్షసామ్రాజ్యము లభించును. 47

ఇది శ్రీ బ్రహ్మాండపురాణములోని శ్రీవేంకటాచల మాహాత్మ్యమున
శ్రీవేంకటాచలమున గొప్పదానములనొనరించిన మాహాత్మ్యమును
వర్ణించుటయనెడు పదియవ అధ్యాయము.

### శ్రీ బ్రహ్మోత్తరఖండములోని శ్రీవేంకటాచల మాహాత్మ్యము

## ఏబదియవ అధ్యాయము

### బ్రహ్మను గూర్చి ప్రార్థించి వసిష్ఠుడు తాను పురోహితుడుగానుండుట వలన కలిగిన పాపమును పోగొట్టుకొనుట

**ఋషులు పలికిరి :-**

సూతా! వేదార్థముల చక్కగా నెఱింగినవాడా! వేదవ్యాసుని కృపకు పాత్రమైనవాడా! అన్ని తీర్థములలోను సకలపాపహరమగు తీర్థమును. మాకెఱింగింపుమని ఋషులు సూతునడిగిరి. 1

**సూతుడు :-**

మహర్షులారా! సర్వపాపహరమును, వినిన మాత్రముననే ప్రత్యక్షముగను పరోక్షముగను ఫలము నొసంగునట్టి కథను చక్కగా తెలుపగలను. 2

ఈ పుణ్యచరిత్రను చెప్పునపుడెవరు సావధానచేతస్కులైయుందురో వారికి గొప్ప పుణ్యముకలుగునని మహర్షులందరును సమ్మతించిన విషయము. 3

కావున చలించని మనస్సు కలిగి ఇతర విషయములయందాశలేక చేతులుజోడించి మీవంటి మహాత్ములు వినదగిన పుణ్యకథ. 4

పూర్వమొకానొకప్పుడు బ్రాహ్మణశ్రేష్ఠులలోనగ్రగణ్యులగు వసిష్ఠాదిమహర్షులు కొంచెమేదియో పనియుండి బ్రహ్మసభకేగిరి. 5

తత్ర దేవై స్తథా సిద్ధైః పుణ్యశ్లోకైశ్చ రాజభిః ।
సనన్దసనకాద్యైశ్చ యోగాచార్యైశ్చ సత్తమైః ॥ 6

గఙ్గాద్యాభిర్నదీభిశ్చ సర్వతీర్థైః సవిగ్రహైః ।
సంసేవ్యమానం సదసి బ్రహ్మాణం చతురాననమ్ ॥ 7

వేదైరనన్తైః శాస్త్రైశ్చ మూర్తిమద్భిరుపాసితమ్ ।
సురజ్యేష్ఠముపాగమ్య వసిష్ఠో మునిసత్తమః ॥ 8

ప్రణమ్య సహజానన్దో వాక్యమేతదువాచ హ ।
బ్రహ్మన్ సమస్తలోకానాం నాయకామరశేఖర । ॥ 9

ఇదం వన్దనమాయాతి దయయా మాం విలోకయ ।
ఇతి ప్రణమ్యోత్థితం తం వసిష్ఠం ఋషిసత్తమమ్ ॥ 10

దయయా విధిరాలోక్య నిషీదే త్యబ్రవీత్తదా ।
తత్ర బ్రహ్మ సభామధ్యే వర్తమానకథాసు చ ॥ 11

నివృత్తాసు తతః పశ్చాత్ ఉవాచ చ పితామహః ।
కిమర్థ మాగతోఽసీ తి వసిష్ఠం వాక్యమబ్రవీత్ ॥ 12

తతో వసిష్ఠః ప్రణతో వినయావనతో మునిః ।
వాక్యం విజ్ఞాపయామాస బ్రహ్మణేఽనన్తతేజసే ॥ 13

వసిష్ఠః :-
ప్రసీద భగవన్ బ్రహ్మన్ పఙ్కజాసన! తే నమః ।
విజ్ఞాప్యం కిఞ్చిదస్త్యేతత్ దయయాఽఽకర్ణయ ప్రభో॥ 14

యద్వసిష్ఠవసిష్ఠేతి మానం కుర్వన్తి మే జనా ః ।
తత్సర్వం మమ దుఃఖాయ జాయతే నాత్ర సంశయః ॥ 15





అచ్చుట దేవతలచేతను, సిద్ధులచేతను పుణ్యచరిత్రకల రాజులచేతను సనక సనందనాదుల చేతను యోగివరులచేతను 6

శరీరధారులగు గంగాది నదులచేతను సర్వతీర్థములచేతను సేవించబడుచున్నట్టియు

శరీరధారులగు వేదములచేతను అగణితశాస్త్రములచేత నుపాసింప బడుచున్నట్టియు, దేవతలలో శ్రేష్ఠుడును చతుర్ముఖుడునగు బ్రహ్మను సమీపించి 8

స్వభావముచేతనే ఆనందరూపుడగు వసిష్ఠమహాముని "పూజ్యుడా! సకల లోకనాయకా! దేవతలలో శ్రేష్ఠమైనవాడా! 9

ఇదిగో నమస్కరించుచున్నాను. నన్ను దయతో వీక్షింపు"మని నమస్కరించి లేచినంతనే యాతనిని 10

బ్రహ్మ కటాక్షించి కూర్చుండుమని పలికెను. అంత బ్రహ్మ తన సభయందు జరుగుచున్న కథలు 11

ముగిసినంతనే వసిష్ఠుని ' నీ రాకకు కారణంబేమి' యని యడిగెను. 12

అంత వసిష్ఠుడు నమస్కరించి వినయవినమ్రుడై అనంత తేజోరాశియగు బ్రహ్మతో13

పూజనీయా! పద్మాసనాసీనా! అనుగ్రహింపుము నీతో మనవి చేయదగినది కొంచెమున్నది. దయతో నాకర్ణింపుము. 14

నన్ను జనులందరు వసిష్ఠా! వసిష్ఠా! యని గౌరవించునదంతయు నాకు దుః ఖహేతువే యగుచున్నదనుటలో సందియములేదు. 15

జానాతి మాం రాజపురోహితం, భవాన్
పురోహితానాం బహులం హి పాపమ్ ।
తే రాజానో యద్య దఘం చరన్తి
పురోహితానాం తదితి ప్రవాదః ॥ 16

ప్రాయశ్చిత్తేనాపవార్యం బహులం పాపమస్తి మే ।
తత్పాపశాన్తిమిచ్ఛన్వై సదా వ్యగ్రో భవామ్యహమ్ ॥
అన్యచ్చ కిఞ్చిదస్తీహ తచ్ఛృణుష్వ మహామతే ॥ 17

## సర్వాబద్ధోపాఖ్యానమ్

క్వచిద్గ్రామే కశ్చిదస్తి సర్వదా మత్పరాయణః ।
స నాస్తికో దుష్ప్రకృతిః సర్వపాపరతః సదా ॥ 18

దరిద్రశ్చ దురాచారః సర్వాబద్ధ ఇతి ద్విజః ।
యజ్ఞస్థానేషు సర్వేషు సన్తిష్ఠత్సు ద్విజాతిషు ॥ 19

యత్కిఞ్చిద్దక్షిణాపేక్షీ సో ఽప్యాగత్య స్థితః క్వచిత్ ।
తం దృష్ట్వాఽవదదన్యో వై ద్విజోరోషేణ పూరితః ॥ 20

సర్వాబద్ధ! కిమర్థం త్వం ఇహాగత్య ద్విజాతిషు ।
వసిష్ఠవ త్తిష్ఠసి త్వం స్నానాఽచార వివర్జితః ॥ 21

సర్వాబద్ధస్తు తచ్ఛ్రుత్వా గతోఽన్యత్రాతిదుఃఖితః ।
కోపాద్వసిష్ఠవ దితి మాం ప్రత్యుక్తం ద్విజన్మనా ॥ 22

## ఆచార్య ప్రతిపత్తిరేవోత్తారయతి

స వసిష్ఠో రక్షతు మాం పావనఞ్చ కరోతు మామ్ ।
ఇతి నిత్యం వదత్యేవం ధ్యాయతే హృదయే చ మామ్ ॥ 23

వాగ్వసిష్ఠ వసిష్ఠేతి సర్వదా తస్య వర్తతే ।
కాయికం మానసం పాపం వాచికం నాస్తి తద్భువి ॥ 24





నేను రాజపురోహితుడనని నీకు తెలియును. రాజులొనరించు పాపమంతయు పురోహితులకే సంక్రమించునను నార్యోక్తిచే పురోహితులకు పాపమెక్కువగా నుండును. 16

ప్రాయశ్చిత్తముచే బాపుకొనదగు పాపము నాకు చాలకలదు. అట్టి పాపశాంతిని కోరుచు నేనెల్లపుడును విచారించుచునే యుందును. మరియు నొక విషయమును వినుము 17

## సర్వాబద్ధుని చరిత్రము

ఒకనొక గ్రామముననెల్లపుడును నాయందే ధ్యానముకలిగియు దుష్టస్వభావము కలిగి సమస్త పాపకృత్యములయందాసక్తికలిగి 18

దరిద్రుడును పాపప్రవృత్తిగల సర్వాబద్ధుడను బ్రాహ్మణుడు కలడు. యజ్ఞములు జరుగు సకలస్థలములలోను బ్రాహ్మణులు వచ్చియుండగా 19

అచ్చటకా సర్వాబద్ధుడును దక్షిణను తీసికొనగోరి వచ్చియొకచోట కూర్చుండెను. అతనిని జూచి మరియొక బ్రాహ్మణుడు కోపావేశముతో 20

సర్వాబద్ధా! నీవును స్నానము ఆచారములేక వసిష్ఠునివలె బ్రాహ్మణజాతులలో నెందులకు వచ్చియుంటివని యడిగెను. 21

అది విని సర్వాబద్ధుడు దుఃఖించుచు మరియొక చోటునకు వెడలిపోయి "కోపముతో బ్రాహ్మణుడు "వసిష్ఠునివలె" అని నన్ను పలికెను. 22

## ఆచార్యులపట్ల విశ్వాసమే తరింపజేయును

ఆ వసిష్ఠుడే నన్ను రక్షించునుగాక! పవిత్రునిగానొనరించునుగాక! యని సర్వకాలముల యందు నన్ను గురించి పలుకుచు మనస్సులో నన్ను ధ్యానించుచున్నాడు. 23

ఆతడెల్లపుడును "వసిష్ఠ"యని పలుకుచునే యుండును. శరీరముతోను మనస్సుతోను వాక్కుతోను చేయు పాపముకంటె 24

యన్నామ్నా వై కృతం పాపం తాదృక్వ్యాఽపి నమే మతః ।
తథాఽపి మామాశ్రయతే తస్మాత్తస్మిన్ కృపా మమ ॥ 25

మామాశ్రితస్య మమ చ పాపం రాజపురోధసః ।
యథా సిద్ధ్యతి తన్మే త్వం వద లోకపితామహ ॥ 26

శ్రీ సూతః -
బ్రహ్మా తదాఽబ్రవీదేనం వసిష్ఠం మునిసత్తమమ్ ।
ప్రాయశ్చిత్తాపనోద్యాని పాపానీత్యవధారయ ॥ 27

వసిష్ఠః :-
మునిర్బ్రహ్మాణమవదత్ స్వామింస్తచ్ఛృణు సామ్ప్రతమ్ ।
మమ తస్య చ పాపాని ఘనాని బహులాని చ ॥ 28

ప్రాయశ్చిత్తైర్న నశ్యన్తి తస్మాత్త్వామాగతోఽస్మ్యహమ్ ।
నమస్కరోమి ధర్మాత్మన్ త్వామేవ శరణం గతః ॥ 29

ఆవయోరల్పయత్నేన నశ్యన్తే పాపరాశయః ।
యేన దృష్టం ఫలఞ్చ స్యాత్ తముపాయం వదస్వ మే ॥ 30

## బ్రహ్మాజ్ఞయా శ్రీవేంకటాచలం ప్రతి వసిష్ఠాద్యాగమనమ్

శ్రీ సూతః :-
ఇతి పృష్టస్తతో బ్రహ్మా విచార్య హృదయే హరిమ్ ।
వేఙ్కటేశం నమస్కృత్య వసిష్ఠమిదమబ్రవీత్ ॥ 31

బ్రహ్మా :-
కాశ్యాః దక్షిణదేశే వై కశ్చిదస్తి మహీధరః ।
వేఙ్కటాద్రిరితి ఖ్యాతో విశ్వలోకైకసమ్మతః ॥ 32

శ్రీవేఙ్కటేతి యన్నామ మర్త్యో వాచా వదన్నపి ।
దేవానాం వందనీయత్వం యాతి తాదృఙ్ మహీధరః ॥ 33





ఒకరి పేరుతో నొనరించిన పాపమువంటి పాపము మరియొకటుండబోదని నా యభిప్రాయము. అయినను ఆతడు నన్నాశ్రయించుట నాకాతని యందు దయ కలుగుచున్నది. 25

రాజపురోహితుడ నగుటచే నన్నాశ్రయించిన ఆ పాపము ఎట్లు నశించునో నాకు నీవు తెలుపుమని ప్రార్థించెను. 26

ఇట్లు వసిష్ఠుడు ప్రార్థింపగా బ్రహ్మ వసిష్ఠునితో-పాపములెప్పుడును ప్రాయశ్చిత్తముచేతనే తొలంగునని తెలిసికొనుమని పలికెను. 27

అంత వసిష్ఠుడు-స్వామీ! వినుము. అతని పాపములును, నా పాపములును చాల గొప్పవి, అసంఖ్యాకములైనవి. 28

ప్రాయశ్చిత్తముచే నవి నశింపవు. కావుననే నీవద్దకు వచ్చితిని. నీకు నమస్కరింతును. నిన్నే శరణుజొచ్చుచున్నాను. 29

మా యిరువురి పాపరాసులును కొద్ది ప్రయత్నముచేతనే ఎట్లు నశించునో ఐహికఫలము ప్రత్యక్షముగా నెట్లు సిద్ధించునో ఆ ఉపాయమును నాకు తెలుపుమని యడిగెను. 30

## బ్రహ్మయొక్క ఆజ్ఞచే వసిష్ఠాదులు శ్రీ వేంకటాచలమునకు వచ్చుట

ఇట్లు వసిష్ఠుడడుగగా బ్రహ్మ తన మనమున శ్రియఃపతిని ధ్యానించి శ్రీనివాసునకు నమస్కరించి వసిష్ఠునితో 31

కాశికి దక్షిణదేశమున ప్రపంచ ప్రఖ్యాతిని బడసిన వేంకటాద్రియను పర్వతమొకటి కలదు. 32

శ్రీ వేంకటయను పేరునుచ్చరించిన మాత్రముననే మనుజుడు దేవతలకు సైతము నమస్కరింపదగినట్టి మాహాత్మ్యమాపర్వతము నకు కలదు. 33

తత్ర తీర్థాని సర్వాణి సర్వపాపహరాణి చ ।
షట్షష్టికోటితీర్థాని విద్యన్తే వేఙ్కటాచలే ॥ 34

స్వామితీర్థ మితి ఖ్యాతం సర్వతీర్థోత్తమోత్తమమ్ ।
తత్తీరే దక్షిణే విష్ణుః లక్ష్మ్యా సహ విమోదతే ॥ 35

అగస్త్యశఙ్ఖణాదీనాం అభీష్టవరదాయకమ్ ।
వేఙ్కటేశం నమస్కృత్య దృష్టాదృష్టఞ్చ విన్దతి ॥ 36

తస్య వేఙ్కటశైలస్య మధ్యే ఘోణమితి స్మృతమ్ ।
ఏకం తీర్థం పవిత్రం వై తత్ర స్నాతః శుచిః సదా ॥ 37

మీనసంస్థే సవితరి పౌర్ణమాస్యాం మహాతిథౌ ।
ఘోణస్నానేన సర్వాణి నశ్యన్తి దురితాని హి ॥ 38

త్వదాశ్రితస్త్వఞ్చ తత్ర గత్వా వేఙ్కటభూధరే ।
మీనమాసే పౌర్ణమాస్యాం స్నాతౌ పూతౌ భవిష్యథ ॥ 39

ఇత్యుక్తవన్తం బ్రహ్మాణం నమస్కృత్యా ఽథ హృష్టధీః ।
అవరుహ్య బ్రహ్మలోకాత్ అత్యన్తం త్వరయా ఽన్వితః ॥ 40

సర్వాబద్ధముపాగమ్య వసిష్ఠో వాక్యమబ్రవీత్ ।
రే రే బ్రాహ్మణ మాం నిత్యం ఆశ్రితోఽసి సదా వదన్ ॥ 41

త్వత్పాప పరిహారాయ కిఞ్చిద్వక్ష్యామి తచ్ఛృణు ।
గచ్ఛామి వేఙ్కటగిరిం ఏహి శీఘ్రం మయా సహ ॥
ఇత్యుక్తమాత్రో విప్రోఽసౌ తేన సార్ధం జగామ హ ॥ 42





ఆ పర్వతమున నరువదియారుకోట్ల తీర్థములు కలవు. ఆ తీర్థము లన్నియు అన్ని పాపములను నశింపజేయును. 34

స్వామితీర్థ మనునది సకల తీర్థరాజములలోను శ్రేష్ఠమైనది. దాని దక్షిణతీరమున శ్రీమన్నారాయణుడు శ్రీదేవితో క్రీడానందమున నుండును. 35

అగస్త్యశంఖణాదులకు కోరినకోరికలనొసంగునట్టి వేంకటేశునకు నమస్కరించిన ప్రత్యక్ష పరోక్ష(ఐహిక ఆముష్మిక) ఫలముల నందవచ్చును. 36

ఆ వేంకటాచలమునకు మధ్యలో ఘోణతీర్థము కలదు. అది పవిత్రమైనది. అచ్చట స్నానమాచరించినవాడెప్పుడును పవిత్రుడే. 37

సూర్యుడు మీనరాశియందుండగా పూర్ణిమాతిథియందు ఘోణతీర్థమున స్నానమాచరించిన పాపములన్నియు నశించును. 38

నిన్నాశ్రయించిన సర్వాబద్ధుడును నీవును శ్రీ వేంకటాచలమునకేగి మీనమాసము (ఫాల్గుణము)న పౌర్ణమిరోజున ఘోణ తీర్థమున స్నానమాచరించి పవిత్రులగుదురుగాక! 39

అని బ్రహ్మ తెలుపగా వసిష్ఠుడు మనమున సంతసించి బ్రహ్మకు నమస్కరించి మిక్కిలి శీఘ్రముగా బ్రహ్మలోకమునుండి దిగి 40

సర్వాబద్ధునివద్దకు వచ్చి “ఓరీ! బ్రాహ్మణా! నీవు నన్నెల్లపుడు స్మరించుచు నన్నెల్లపుడాశ్రయించి యున్నావు. 41

నీ పాపముపోవు నొక యుపాయమును చెప్పెద నాకర్ణింపుము. నేను శ్రీ వేంకటాచలమున కేగుచున్నాను. నీవుకూడ నాతో రమ్మ’ని పలుకగా నా సర్వాబద్ధుడును వసిష్ఠునితో పయనించెను. 42

## ఘోణతీర్థ స్నానేన వసిష్ఠాదీనాం పాపనివృత్తిః

స బ్రాహ్మణో వసిష్ఠోఽసౌ వేఙ్కటాచలమీయివాన్ ।
శుకస్య వరదం కృష్ణం సువర్ణముఖరీతటే ॥ 43

దృష్ట్వా ప్రణమ్య పశ్చాత్స వేఙ్కటాచలమూలగః ।
కపిలాఖ్యే కృతస్నానః తీర్థే పాపప్రణాశనే ।
ఆరుహ్య వేఙ్కటం శైలం స్వామిపుష్కరిణీం యయౌ ॥ 44

తత్ర స్నాత్వా భూవరాహం ప్రణమ్య హ్యేనఃశాన్తిం ప్రార్థయిత్వా స విప్రః ॥
లక్ష్మీనాథం దక్షిణే కూలభాగే నత్వా నాథం స్తోత్రయామాస సమ్యక్ ॥45

జయ ధాతృగిరా నిదర్శితో జయ లోకావనదక్ష । రక్ష మామ్।
జయ శఙ్ఖనపూజితేహ మాం ద్విజమేనఞ్చ పునీహి కేశవ॥ 46

తవ వేఙ్కటనాయకాచలే మహతి శ్రీధర ఘోణతీర్థకే ।
అభిషేకవిధిత్సయాఽఽగతో భగవం స్తత్ర ఫలంప్రయచ్ఛమే॥ 47

ఇతి స్తుత్వోత్తరే దేశే పాపనాశనతీర్థకే ।
సర్వాబద్ధేన సహిత స్నాత్వా ఘోణం జగామ హ ॥ 48

ఏకాదశ్యాం తత్ర గత్వా పఞ్చరాత్రమువాసహ ।
మీనమాసే పఞ్చదశ్యాం మధ్యాహ్నే స్నాతుమాగతాన్ ॥ 49

ఋషీన్ దేవాంశ్చ యక్షాంశ్చ గన్ధర్వాన్ కిన్నరాం స్తథా ।
ఆశ్చర్యం పరమం గత్వా వసిష్ఠో విప్రసంయుతః ॥ 50

స్నాత్వా సఙ్కల్ప్య విధివత్ దేవర్షీనభితర్ప్య చ ।
సహ విప్రేణోపవిశ్య జపం చక్రే విధానతః ॥ 51





## ఘోణతీర్థస్నానముచే వసిష్ఠాదులకు పాపములు పోవుట

వసిష్ఠుడాబ్రాహ్మణునితో గూడ వేంకటాచలమున కేగి సువర్ణముఖరీతీరమున శుకమహర్షికి వరమొసంగిన కృష్ణుని 43

సేవించి నమస్కరించి వేంకటాచలపర్వతసమీపమున కేగి పాపముల నశింపజేయు కపిలతీర్థమున స్నామాచరించి వేంకటా చలమునెక్కి స్వామి పుష్కరిణి కేగెను. 44

స్వామిపుష్కరిణిలో స్నానమాచరించి భూవరాహస్వామికి నమస్కరించి పాపపరిహారమునకై బ్రాహ్మణునితో కూడ ప్రార్థించి దక్షిణతీరమునందలి శ్రీనివాసునకు నమస్కరించి స్తుతించెను. 45

బ్రహ్మవచనముచే సేవ నొసంగిన స్వామీ! నీకు జయమగుగాక! లోకములను రక్షించు సామర్థ్యముగల స్వామీ! నన్ను రక్షింపుము. శంఖనృపతిచే పూజింపబడిన స్వామీ! నన్ను యీ బ్రాహ్మణుని పవిత్రుల నొనరింపుము. 46

స్వామీ! శ్రీనివాసా! గొప్పదగు నీ వేంకటాచలమునందలి ఘోణ తీర్థమున స్నానము చేయగోరివచ్చితిని. దాని ఫలమును నాకు సిద్ధింపజేయుము. 47

ఇట్లు ప్రార్థించి ఉత్తరదిక్కునందలి పాపనాశనతీర్థమున సర్వాబద్ధునితో స్నానమాచరించి ఘోణతీర్థమున కేగెను. 48

అచ్చటకేకాదశీతిథియందేగి యైదురాత్రులచట నివసించి మీనమాసమున పౌర్ణమీతిథి యందు మధ్యాహ్నమున స్నానమునకై వచ్చిన 49

ఋషులను, దేవతలను, యక్షులను, గంధర్వులను, కిన్నరులను గాంచి మిక్కిలి యాశ్చర్యమును చెంది బ్రాహ్మణునితో గూడ 50

సంకల్పముతో యథావిధిగ స్నానమాచరించి దేవతలను ఋషులనుగూర్చి తర్పణముల నాచరించి బ్రాహ్మణునితో కూడ కూర్చుండి యథావిధిగ జపమునొనరించెను. 51

జపాన్తే శ్రీహరిం ధ్యాయన్ సమాధిస్థో ఽభవన్మునిః ।
స్నాత్వా తిష్ఠత్సు సర్వేషు తత్ర ఘోణే పురో మునేః ॥ 52

ఆవిరాసీద్వేఙ్కటేశః శ్రియా సార్ధం జగత్పతిః ।
గరుడాసనమారూఢః పీతామ్బరధరో హరిః ॥ 53

ప్రసన్నవదనాంభోజః సర్వప్రాణిదయాపరః ।
కటాక్షయన్ కరుణయా సర్వాంస్తీర్థార్థమాగతాన్ ॥ 54

సనన్దసనకాద్యైశ్చ సేనేశానన్తసంయుతః ।
సేవ్యమానో వేఙ్కటేశో వసిష్ఠం వాక్యమబ్రవీత్ ॥ 55

### వసిష్ఠం ప్రతి భగవద్వర్ణితఘోణతీర్థమాహాత్మ్యమ్

వసిష్ఠాహం ప్రసన్నో ఽస్మి తవ వర్ధస్వ వైభవాత్ ।
మమ తీర్థస్య మాహాత్మ్యం శ్రుత్వా బ్రహ్మముఖాద్భవాన్ ॥ 56

భక్త్యా సమాగతో యస్మాత్ తతస్తుష్టో ఽస్మి తే మునే ।
వరం వరయ విప్రేన్ద్ర యత్తే మనసి వర్తతే ॥
ఇత్యుక్తో వేఙ్కటేశేన మునిః ప్రోవాచ కేశవమ్ ॥ 57

వసిష్ఠః :-

నమో ఽస్తు వేఙ్కటాధీశ! విశ్వరక్షామణే! హరే ।
విజ్ఞాపనాం మదీయాం త్వం సావధానమనాః శృణు ॥ 58

అయం విప్రో మమ సఖా కృతవానపి పాతకమ్ ।
మయ్యనుగ్రహబుద్ధ్యా చ తీర్థస్నానప్రభావతః ॥ 59

సర్వం సోఢ్వా పవిత్రఞ్చ కురు పాపవివర్జితమ్ ।
ఉక్తో వసిష్ఠేనైవన్తు వేఙ్కటాచలనాయకః ॥ 60





జపము సాంతముకాగా శ్రీమన్నారాయణుని ధ్యానించుచు వసిష్ఠుడు సమాధియందు నిలిచెను. ఘోణతీర్థమున స్నానమాచరించి యందరును ముని కెదురుగా నుండగా 52

గరుడవాహనారూఢుడై పీతాంబరమును ధరించి 53

నిర్మలమగు ముఖపద్మము కలిగి, సకల ప్రాణులయందు దయకలవాడై తీర్థస్నానమునకై వచ్చినవారినందరను చల్లని చూపులచే చూచుచు 54

సనకసనందనాదులచేతను విష్వక్సేన ఆదిశేషులచే సేవింపబడుచు లక్ష్మీదేవితో గూడ శ్రీ వేంకటేశుడు ప్రత్యక్షమై వసిష్ఠునితో – 55

### వసిష్ఠునితో శ్రీనివాసుడు ఘోణతీర్థమాహాత్మ్యమును ప్రశంసించుట

వసిష్ఠా! నేను నీయందు ప్రసన్నుడనైతిని. నీ వైభవమినుమడించి వృద్ధిపొందుము. బ్రహ్మవలన నాతీర్థమాహాత్మ్యమును విని నీవు– 56

భక్తితో వచ్చినందులకు చాల సంతసించితిని. బ్రాహ్మణోత్తమా। నీ మనసు నందలి కోరికను కోరుకొను'మని శ్రీనివాసుడు తెలుపగా వషిష్ఠుడు 57

వసిష్ఠుడు :-

శ్రీ వేంకటాచలనాయకా! సకలప్రాణిసంరక్షకా! శ్రీమన్నారాయణా! నా విన్నపమును సావధానముగా వినుము. 58

ఈ బ్రాహ్మణుడు నా స్నేహితుడు. పాపములనెన్నిటినో యాచరించెను. కాని నాయందనుగ్రహమునుంచియు, తీర్థస్నాన మాహాత్మ్యము వలనను 59

వాటినన్నిటిని క్షమించి పాపముల నశించి పవిత్రుడగు నటులాశీర్వదింపు'మని ప్రార్థింపగా 60

భగవాన్ :-

వసిష్ఠ! జాతః సన్తోషో మమాతీవ మహామునే ।
మమాఽఽశ్రితోఽయమిత్యేవ దయా తస్మింస్త్వయా కృతా ॥ 61

య ఆశ్రితేషు వాత్సల్యం కురుతే స ఇహోత్తమః ।
తస్మిన్మమ మహాప్రీతిః తన్మదీయగుణో మహాన్ ॥ 62

అయఞ్చ త్వయి విశ్వాసాత్ భక్తిం విహితవానహో ।
మహత్సు భక్తిం యః కుర్యాత్ స ఏవ పురుషోత్తమః ॥ 63

తస్య లక్ష్మ్యా సమేతోఽహం వసామి సతతం హృది ।
అయన్తు బహుపాపాని కృతవాన్ లోకగర్హితః ॥ 64

ఏకో గుణోఽపి నాస్త్యస్మిన్ సర్వాబద్ధ ఇతీరితః ।
తథాఽపి త్వత్సహాయేన తీర్థమాగత్య భక్తితః ॥ 65

స్నాతశ్చ పూర్ణిమాయోగే పాపం సర్వం లయం గతమ్ ।
సర్వే చాస్మిన్ గుణా జాతాః సహవాసేన తే మునే । ॥ 66

తస్మాత్ స సర్వసిద్ధాఖ్యాం అద్యప్రభృతి యాస్యతి ।
అస్యాహం హృదయే తిష్ఠన్ సత్కర్మాణి ప్రవర్తయన్ ॥ 67

ధనికం ధార్మికఞ్చైవ కరోమి సుఖినం తదా ।
వసిష్ఠ శృణుమద్వాక్యం ఏతేషాం సన్నిధౌ బ్రువే ॥ 68

పౌరోహిత్యేన సఞ్జాతం తవ దోషం హరామ్యహమ్ ।
పురుషో వాఽథవా నారీ బ్రాహ్మణః క్షత్రియోఽపి వా ॥ 69

పాపాన్ముక్తో వాఞ్ఛితాని ప్రాప్నోతి హి న సంశయః ।
మాముద్దిశ్య తపస్తప్త్వా తుమ్బురుర్భగవానిహ ॥ 70





భగవానుడు :-

వసిష్ఠా! నాకు చాల సంతోషము కలిగినది. "నన్నాశ్రయించిన వాడుకదా" అనియే నీ వాతనియం దంతదయ కలిగియుంటివి. 61

ఆశ్రితవాత్సల్యముకలవాడే మహాత్ముడు. వానియందు నే నత్యంత ప్రీతికలిగియుందును. ఆశ్రితవాత్సల్యమే నా ప్రధానగుణము. 62

ఈ సర్వాబద్ధుడును నీయందలి విశ్వాసమువలన నీయందు భక్తి కలిగియున్నాడు. మహాత్ములయందు భక్తికలవాడే పురుషోత్తముడు. 53

వాని మనస్సులో నే నెల్లపుడు లక్ష్మిదేవితో నివసింతును. ఇతడు చాల పాపముల నాచరించినవాడు. లోకులచే నిందింపబడువాడు. 64

ఈతనియందొక మంచిగుణమును లేదు. కావుననే సర్వాబద్ధుడని పిలువబడు చున్నాడు. అయినను నీ సహాయముతో భక్తితో నీ తీర్థమునకు వచ్చి 65

పూర్ణిమ కలసిన దినమున స్నాన మొనరించుటచే నీతని పాప మంతయు నశించినది. నీ సహవాసముచే నీతనికన్నియు మంచి గుణములే కలిగినవి. 66

కావున నేటినుండియు సర్వసిద్ధుడను నామమీతనికి కలుగును. నేను వీని హృదయములోనుండి మంచి పనులను చేయించుచు 67

ధనవంతునిగాను, ధార్మికునిగాను, సుఖవంతునిగాను చేయుదును. వసిష్ఠా! వీరందరి సన్నిధానమునను చెప్పుచున్నాను వినుము. 68

నీకు పౌరోహిత్యమువలన వచ్చిన దోషమునంతయును పోగొట్టుచున్నాను. పురుషుడైనను స్త్రీయైనను బ్రాహ్మణుడైనను క్షత్రియుడైనను 69

ఘోణతీర్థస్నానముచే పాపములుపోయి కోరికలను పొందు ననుటలో సందియము లేదు. పూజ్యుడగు తుంబురుడు నన్ను గూర్చి ఇచ్చట తపమాచరించి 70

తీర్థస్య స్వస్య నామ్నైవ ఖ్యాతిం ప్రార్థితవానభూత్ ।
అజ్ఞానాత్ విహితం జ్ఞానాత్ మనోవాక్కాయకర్మభిః ॥ 71

యత్పాపం తదశేషఞ్చా ప్యత్ర స్నానేన శామ్యతి ।
నారీ వా పురుషోవాఽపి స్నాత్వా తీర్థే శుభే దినే ॥ 72

ఇష్టార్థం స్వం స్వమాప్నోతి నాత్ర కార్యా విచారణా ।
దత్తా తుమ్బురుతీర్థాఖ్యా తీర్థస్యాస్య మహామునే ॥ 73

వర్షే వర్షే మీనమాసే పూర్ణిమాయాం శుభే దినే ।
స్నాతి తుమ్బురుతీర్థే ఽస్మిన్ స ధన్యో భువనత్రయే ॥ 74

కన్యా భర్తారమాప్నోతి లోకే సర్వగుణోత్తరమ్ ।
యువతీ దీర్ఘమాఙ్గల్యం కులోత్తారం సుతం తథా ॥ 75

వృద్ధా పాపవినిర్ముక్తా పుత్రపౌత్రాదిసంయుతా ।
ధనాన్వితా బన్ధుమతీ జీవద్భర్త్రీ చిరం వసేత్ ॥ 76

వన్ధ్యా పుత్రం ప్రసూతేహ స్నానాదత్ర న సంశయః ।
పురుషో ధనమన్విచ్ఛన్ ధనీ భవతి నిత్యదా ॥ 77

పుత్రార్థీ లభతే పుత్రం పౌత్రం పౌత్రేప్సురాప్నుయాత్ ।
మానార్థీ లోకసమ్మానం విద్యార్థీ బహువిద్యతామ్ ॥
లౌకికే వైదికే కార్యే పటుర్భవతి సర్వదా ॥ 78

అత్ర స్నాతా ముక్తపాపాః సమస్తాః
ధాన్యం ద్రవ్యం పుత్రభాగ్యఞ్చ లబ్ధ్వా ।
సౌఖ్యం లబ్ధ్వా బన్ధుమధ్యే సమస్తం
ఆయుష్మన్తో విష్ణులోకం వ్రజన్తి ॥ 79





ఈ తీర్థమునకు తన పేరుతో ప్రఖ్యాతిని ప్రార్థించెను. తెలిసికొని తెలియకకాని మనస్సు వాక్కు శరీరములచే నొనరించిన 71

పాపమంతయు నిచ్చట స్నానమొనరించుటచే నశించును. స్త్రీగాని పురుషుడుగాని శుభదినమున నీ తీర్థమున స్నానము నొనరించి 72

తమతమ యభీష్టములను బడయుదురు. ఇందు సందియములేదు. ఈ తీర్థమునకు తుంబురుతీర్థమను పేరొసంగబడినది. 73

ప్రతి సంవత్సరమునను మీనమాసమున పూర్ణిమా శుభదినమున తుంబురుతీర్థమున స్నానమాచరించినవాడు ముల్లోకములయందు ధన్యుడు. 74

ఈ తుంబురుతీర్థస్నానమువలన కన్య సర్వసద్గుణసంపన్నుడగు భర్తను బడయును. యువతి దీర్ఘసుమంగళిగానుండి వంశోద్ధార కుడైన పుత్రుని కనును. 75

ముసలియామె ఈ తీర్థస్నానముచే పాపములుపోయి పుత్రపౌత్రు లతోగూడి ధనముకలిగి బంధువులుకలిగి సుమంగళియై దీర్ఘకాలము జీవించును. 76

ఈ తీర్థస్నానమున గొడ్రాలు పుత్రుని గనును. సందియములేదు. ధనమును కోరు మనుజుడు ధనవంతుడగును. 77

కొడుకులను కోరువారు కొడుకులను, మనుమలను కోరువారు మనుమలను, గౌరవమును కోరువారు లోకములో నందరిచేతను గౌరవమును, విద్యార్థి పెక్కువిద్యలను పొంది లౌకిక వైదిక కృత్యములలో నెల్లపుడును నిపుణుడగును. 78

ఈ తీర్థమున స్నానమాచరించినవారు పాపములుపోయిధాన్యము, ధనము, పుత్రభాగ్యమునుపొంది బంధువులతో సౌఖ్యవంతులై దీర్ఘాయువుకలవారై చివరకు మోక్ష సామ్రాజ్యము నలంకరింతురు. 79

## పుణ్యతీర్థ దానఫల వర్ణనం

అత్ర తీర్థేఽత్ర దివసే స్నాత్వా యే భాగ్యశాలినః ।
దానం కుర్వన్తి విప్రేభ్యః తేష్వత్యన్తదయా మమ ॥ 80

సువర్ణం యే ప్రయచ్ఛన్తి తేషాం లక్ష్మీః స్థిరా భవేత్ ।
గోదానం రాజతం దానం భూదానఞ్చ ఫలం తిలాన్ ॥ 81

విద్యాం వస్త్రఞ్చ విప్రేభ్యో దాతా సోఽతీవ మే ప్రియః।
తామ్బూలఞ్చ సుగన్ధఞ్చ దధి తక్రం గుడోదకమ్ ॥ 82

దత్వా బ్రహ్మశివాదీనాం వన్దనీయా భవన్తి తే ।
యే బ్రాహ్మణాన్ భోజయన్తి భక్త్యా భాగవతానిహ ॥ 83

తానాలోక్య మహా ఽనన్దో మమ లక్ష్మ్యాశ్చ జాయతే ।
కలౌ యుగే చ ప్రఖ్యాతం తీర్థమేతద్భవిష్యతి ॥ 84

స్నానం దానం మనుష్యాణాం సర్వాఘౌఘవినాశనమ్ ।
అత్ర మార్గప్రపాం యే వై కుర్వన్తి శ్రమహారిణీమ్ ॥ 85

తాన్ మదంశాన్ ఋషిగణాన్ వదన్త్యత్ర న సంశయః ।
సర్వం దానం కోటిగుణం భవత్యత్ర న సంశయః ॥ 86

తస్మాత్ కుర్వన్తు దానాని సర్వే మనుజపుఙ్గవాః ।
సర్వదాఽస్మిన్ పుణ్యదినే సన్నిధిం విదధామ్యహమ్ ॥ 87

స్నాతానామత్ర సర్వేషాం వాఞ్ఛితాని దదామ్యహమ్ ।
తీర్థార్థమాగతాన్ సర్వాన్ ఆహూయ ఘననిఃస్వనః ।
భగవాన్వేఙ్కటాధీశో వాక్యమర్థవదబ్రవీత్ ॥ 88





## పుణ్యతీర్థస్నానములలో దానములు చేయుటచే కలుగు ఫలమును చెప్పుట

ఈ తీర్థమున నీ దినమున స్నానమాచరించి బ్రాహ్మణులకు దానమొనరించు యదృష్టవంతులయందు నాకు మిక్కిలి దయ కలుగును. 80

ఈ తీర్థమున స్నానమాచరించి బంగారమును దానమొనరించు వారివద్ద లక్ష్మీ నిత్యనివాసమొనరించును. గోవును, వెండిని, భూమిని, నువ్వులను 81

విద్యను, వస్త్రమును బ్రాహ్మణులకు దానమొసంగినవారు నాకు మిక్కిలి ప్రియులై యుందురు. తాంబూలమును, సుగంధ ద్రవ్యములను, పెరుగు, మజ్జిగ, బెల్లపుపానకమును యిచ్చువారు 82

బ్రహ్మ ఈశ్వరుడు మున్నగువారికిని పూజ్యులగుదురు. భక్తితో నీ తీర్థతీరమున భగవద్భక్తులకు భోజనమిడిన వారిని 83

గాంచిన నాకును లక్ష్మికిని మహానందము కలుగును. ఈ తీర్థము కలియుగమున మిక్కిలి ప్రసిద్ధిని బడయును. 84

ఈ తీర్థమున స్నానము దానము మనుష్యుల పాపరాశుల నిర్మూలింపజేయును. ఈ తీర్థమునకేగు దారిలో శ్రమనుపోగొట్టు నట్టి చలివేంద్రమును కల్పించునట్టి 85

వారిని నా అంశతోగూడిన ఋషులని చెప్పవచ్చుననుటలో సందియములేదు. ఇచటచేసిన ప్రతి దానమును కోటిరెట్లధిక ముగా ఫలమునిచ్చును. 86

కావున మానవోత్తములందరు దానములను చేయుదురుగాక। ఈ పుణ్యదివసమున నెల్లప్పుడును నే నీ తీర్థమున నివసించి 87

ఈ తీర్థమును స్నానమునొనరించిన వారికందరకును కోరికల నొసంగుదును. అని తెలిపి తీర్థమునకై వచ్చిన వారినందరును పెద్దధ్వనితో శ్రీ శ్రీనివాసుడు పిలచి 88

సర్వేషాం వః సర్వపాపక్షయోఽభూత్ ।
సర్వేషాం వో వాఞ్ఛితం దత్తమేవ ।
సర్వేషాం వః సన్తు కాలాన్తరే చ ।
లోకాః శ్రేష్ఠాః యోగినామప్యలభ్యాః ॥ 89

కలౌ తు భారతే వర్షే మానుషం జన్మ దుర్లభమ్ ।
తతో వేఙ్కటయాత్రా తు దుర్లభా సుకృతం వినా ॥ 90

తతోఽప్యస్మిన్ దినే పుణ్యే తీర్థే తుమ్బురునామకే ।
స్నానం దానఞ్చ లబ్ధఞ్చేత్ తే కృతార్థా న సంశయః ॥ 91

ఇత్యుక్త్వా వేఙ్కటాధీశో హరిర్గరుడవాహనః ।
రమయా సహితో రేమే వేఙ్కటాఖ్యే మహీధరే ॥ 92

ఏవం తుమ్బురుతీర్థే వై స్నాత్వా దేవర్షిమానవాః ।
హరిం నత్వా తద్వచన సుధాం పీత్వా యథాగతమ్ ।
ప్రశంసన్తస్తు తత్తీర్థం యయుః సన్తుష్టమానసాః ॥ 93

### ఘోణస్నానేన సర్వసిద్ధం సర్వాబద్ధం ప్రతి వసిష్ఠాది ప్రశంసా

వసిష్ఠస్సర్వసిద్ధేన తుష్టః స్వాఽవాసమాగమత్ ।
కిఞ్చిత్కాలానన్తరం తం వసిష్ఠో వాక్యమబ్రవీత్ ॥ 94

గచ్ఛ విప్ర స్వకం గ్రామం ధనవత్స్వగృహం వ్రజ ।
వేఙ్కటేశప్రసాదేన ధనధాన్యాదికం బహు ॥ 95

స్నానదానజపాదీని విప్ర కర్మాణి చాఽచర ।
మహత్సు పూజాం కుర్వాణో భోజయన్ బ్రాహ్మణానపి ॥ 96

వేఙ్కటేశేత్యభివదన్ పుత్రపౌత్రైః సుఖీ భవ ।
ఇత్యుక్తః స వసిష్ఠేన నత్వా తత్పాదపఙ్కజమ్ ॥ 97





సాధుపుంగవులారా! మీయందలి పాపములన్నియు నశించినవి. మీ కోరికలన్నియు నిచ్చితిని. మీకు కొంతకాలము పిమ్మట యోగీంద్రులకైనను లభింపశక్యముగాని యుత్తమలోకములు లభించును. 89

కలియుగమున భరతవర్షమున మనుష్యజన్మ దుర్లభము. అందును పుణ్యములేనిచో వేంకటాచలయాత్ర మిక్కిలి దుర్లభము. 90

అందునను ఇట్టి పుణ్యదినమున తుంబురు తీర్థమున స్నానము, దానము చేయుట లభించిన మనుష్యులు కృతార్థులనుటలో సందియములేదు. 91

అని యిట్లు పలికి శ్రీ శ్రీనివాసుడు గరుడవాహనారూఢుడై లక్ష్మీదేవితో వేంకటాచలమున క్రీడించెను. 92

ఈ విధముగా దేవర్షులు మనుజులందరును తుంబురు తీర్థమున స్నానమొనరించి శ్రీనివాసునకు నమస్కరించి శ్రీనివాసుని వాక్కులనెడు అమృతమునుగ్రోలి ఆ తీర్థమును పొగడుచు సంతోషించిన మనస్సుతో వచ్చినట్లుగనే వెడలిపోయిరి. 93

### ఘోణస్నానముచే భగవంతునినుండి సర్వసిద్ధుడని పేరును బడసిన సర్వాబద్ధుని వసిష్ఠాదులు పొగడుట

వసిష్ఠుడు సంతసించి సర్వసిద్ధునితో గూడ తన నివాసమున కేతెంచెను. కొంతకాలము పిమ్మట అతనితో వసిష్ఠుడు 94

బ్రాహ్మణా! నీవు నీ గ్రామమునకేగి ధనవంతమైన నీయింట నుండుము. శ్రీ శ్రీనివాసుని అనుగ్రహముచే మిక్కుటమగు ధన ధాన్యాదులు చేకూరగలవు. 95

బ్రాహ్మణులకు విహితములగు స్నానదాన జపాది నిత్యకర్మల నాచరింపుము. మహాత్ములను పూజించుచు బ్రాహ్మణులకు అన్నదానము నొనరించుచు 96

"శ్రీవేంకటేశ"యని పలుమారుచ్చరించుకొనుచు పుత్రులతోను, పౌత్రులతోను సుఖముగా నుండుమ'ని పలుకగా సర్వసిద్ధుడు వసిష్ఠుని పాదపద్మములకు నమస్కరించి 97

స్వగ్రామమగమత్ సిద్ధః సర్వైరభ్యుద్గతోऽభవత్ ।
సర్వసిద్ధ! భవాన్ ధన్యో వేఙ్కటేశః కృపానిధిః ॥ 98

వసిష్ఠస్య ప్రసాదేన త్వత్సమః పురుషో న హి ।
ఏవం సమ్పూజిత స్సర్వైః బ్రాహ్మణక్షత్రియాదిభిః ॥ 99

ధనధాన్యయుతః సపుత్రపౌత్రః స సదాచారయుతః సదానధర్మః ।
అథ వేఙ్కటనాయకేతి జల్పన్ అవనౌ బ్రాహ్మణపుఙ్గవో బభూవ ॥ 100

ఏవం సత్సఙ్గమహిమా త్వేవం వేఙ్కటవైభవః ।
ఏవం తుమ్బురుతీర్థస్య మహిమా లోకసమ్మతః ॥ 101

ఇమం ప్రసఙ్గం యో విద్వాన్ వేఙ్కటాచలవైభవమ్।
మీనమాసే పూర్ణిమాయాం పఠతే జనసంసది ॥ 102

వక్తుశ్చ భక్త్యా శ్రోతౄణాం వాఞ్ఛితాని దదాత్యసౌ ।
యస్తు వేఙ్కటమాహాత్మ్య కథాకథనకోవిదః ॥
విష్ణ్వంశం తం ప్రశంసన్తి వ్యాసాద్యా మునయస్తథా ॥ 103

శ్రీ సూతః :-
వేఙ్కటాచలమాహాత్మ్యం శ్రుతం వా పావనం ద్విజాః ।
యస్మిఞ్ఛ్రుతేऽన్యమాహాత్మ్య శ్రవణేచ్ఛా న జాయతే ॥ 104

నాస్తి తుమ్బురుతీర్థస్య సమం పాపప్రణాశనమ్ ।
తస్మీనపౌర్ణమాస్యాం చేత్ సర్వపుణ్యోత్తమోత్తమమ్॥ 105

ఇతి శ్రీబ్రహ్మోత్తరఖణ్డే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే తీర్థమాహాత్మ్యే
ఘోణతీర్థ మాహాత్మ్య వర్ణనం నామ
పఞ్చాశత్తమోऽధ్యాయః.





తన గ్రామమునకేగి యందరిచే నెదుర్కొనబడి "సర్వసిద్ధా" నీవు ధన్యుడవు. శ్రీ వెంకటేశ్వరుడు మిక్కిలి దయామయుడు. 98

వసిష్ఠుని అనుగ్రహముచే నీతో సాటియగు పురుషుడు లేడు." ఈ విధముగా సమస్త బ్రాహ్మణ క్షత్రియాదులచే చక్కగా పూజింపబడి 99

ధనధాన్యములు కలిగి పుత్రపౌత్రులతోగూడి మంచినడవడి కలిగి దానధర్మములనాచరింపుచు "వేంకటేశా, వేంకటేశా" యని యుచ్చరింపుచు భూలోకమున బ్రాహ్మణశ్రేష్ఠుడై విరాజిల్లెను. 100

ఈ విధముగా సత్సహవాస మాహాత్మ్యము ఈ విధమైన శ్రీ శ్రీనివాసుని వైభవము ఈ విధమగు తుంబురు తీర్థమహిమ లోకవిఖ్యాతములైనవి. 101

ఈ చరిత్రలను శ్రీ వేంకటాచలపతి వైభవమును మీన మాసమున పౌర్ణమితిథియందు జనులు పలువురుండు స్థలమున నే పండితుడు పఠించునో 102

ఆతనికిని, భక్తితో వినువారికిని శ్రీ శ్రీనివాసుడు కోరిన కోరికల నిచ్చును. వేంకటేశుని మాహాత్మ్య కథలను చెప్పుటలో నేర్పుకలిగి యుండు వానిని విష్ణ్వంశ సంభూతునిగా వ్యాసాది మునులుకూడ స్తుతింతురు. 103

ఋషులారా! అతిపవిత్రమగు వేంకటాచలమాహాత్మ్యము వింటిరికదా! దీనిని వినినపిమ్మట ఇతర మాహాత్మ్యములను వినవలెనను కోరిక కలుగనేరదు. 104

తుంబురుతీర్థమువలె పాపములనశింపజేయు తీర్థము వేరొండులేదు. మీన మాసమున పౌర్ణమితిథియందు స్నానమాచరించిన మహాపుణ్యములలోనుత్తమమైన పుణ్యము చేకూరును. 105

ఇది శ్రీ బ్రహ్మోత్తరఖండమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున
తీర్థమాహాత్మ్యమున ఘోణతీర్థమాహాత్మ్యవర్ణనమను
యేబదియవఅధ్యాయము సమాప్తము.

# అథ ఏకపఞ్చాశత్తమోఽధ్యాయః

## తుమ్బురోర్నారదశాపేన ఘోణతీర్థప్రాప్తిః

ఋషయః :-
సూత! సర్వార్థవిజ్ఞాన విచక్షణ మహామతే ।
కిఞ్చిద్ బ్రూమో వయం సర్వే తన్నో వక్తుం త్వమర్హసి ॥ 1

తుమ్బురుర్నామ భగవాన్ కస్మాద్వేఙ్కటపర్వతే ।
తపస్తప్త్వా క్వచిత్తీర్థే లబ్ధవాన్ కిం ఫలం వద ॥ 2

కస్మాద్వా ఘోణతీర్థస్య స్వాఖ్యాం ప్రార్థితవానభూత్ ।
కిముద్దిశ్య తపస్తప్తం అస్మాకం వక్తుమర్హసి ॥ 3

శ్రీ సూతః :-
వేఙ్కటేశం నమస్కృత్య కథాం కల్మషనాశినీమ్ ।
ప్రవదామి ముదా యుక్తాః శృణుత బ్రహ్మవాదినః ॥ 4

కదాచిద్గగనే యాన్తౌ వీణావాదనతత్పరౌ ।
ధ్యాయన్తౌ హరిమేకాగ్రౌ మునీ తుమ్బురునారదౌ ॥ 5

### మనుష్యస్తుతిరతీవ నిన్ద్యేతికథనమ్

ఆకాశమార్గే దేవర్షిః తుమ్బురుం వీక్ష్య విస్మితః ।
సర్వరత్నమయీం వీణాం దధతం వాక్యమబ్రవీత్ ॥ 6

తుమ్బురోతవ వీణేయం మద్వీణాతో విరాజతే ।
కేనైవం శోభతే వీణా పూర్వమేవం న శోభితా ॥ 7

సత్యం వదేతి పృష్టోఽసౌ తుమ్బురుర్వాక్యమబ్రవీత్ ।
ప్రాచీనబర్హిషం భూపం గత్వాఽహం స్తుతిముక్తవాన్ ॥ 8





# ఏబదియొకటవ అధ్యాయము

## తుంబురునకు నారదుని శాపముచే ఘోణతీర్థము లభించుట

ఋషులు :-
సకల శాస్త్రార్థములెఱుంగుటలో నిపుణుడవును, మహాప్రాజ్ఞుడవు నగు సూతా! మేమందరమును కొంచెము చెప్పదలంచు కొని యున్నాము. దానిని నీవు మాకు వినుపింపవలెనని ఋషులు సూతునడిగిరి. 1

పూజ్యుడగు తుంబురుడెందులకు వేంకటాచలమున ఒకానొక తీర్థమున తపమాచరించెను? ఏమి ఫలమునందెనో తెలుపుము. 2

ఎందులకు ఘోణతీర్థమునకు తనపేరు స్థిరపడునటుల ప్రార్థించెను, దేనికై తపమాచరించెనో మాకు తెలుపుమ'ని యడిగిరి. 3

సూతుడు :-
ఋషులడుగగా సూతుడు శ్రీ వేంకటాచలపతికి నమస్కరించి పాపహరమగు కథను చెప్పుచున్నాను. బ్రహ్మజ్ఞులారా! సంతసమున వినుడని చెప్పుటకారంభించెను. 4

ఒకానొకప్పుడు వీణలను వాయించుటలోనే నిమగ్నులై ఇతర చింతులులేని మనస్సుతో శ్రీమన్నారాయణుని ధ్యానించుచు తుంబురుడు నారదుడును ఆకాశమార్గమున నేగుచుండిరి. 5

### మనుష్యుని స్తుతించుట దుర్గుణమని తెలుపుట

అపుడు నారదుడు రత్నఖచితమైన వీణను ధరించియున్న తుంబురును గాంచి యాశ్చర్యమునుచెంది 6

తుంబురా! నీ యీ వీణ నా వీణకంటె మెరయుచున్నది. ఏ కారణముచే నీ వీణ యిట్లు మెరయుచున్నది. పూర్వమిట్లు ప్రకాశించలేదే. 7

నిజముచెప్పుమనియడుగగా తుంబురుడు నారదా! నేను ప్రాచీనబరిషుడను రాజువద్ద కేగి యాతనిని స్తుతించితిని. 8

సన్తుష్టస్తేన  మే వీణాం ఏవం రాజా త్వకారయత్ ।
నారదస్తద్వచః శ్రుత్వా కోపాऽऽవిష్టో జగాద హ ॥ 9

నారదః :-
నరస్తుతిః కృతా సాధో లోకే సత్సు వినిన్దితా ।
తస్మాన్మత్సంగయోగ్యత్వం న పశ్యామ్యధమే త్వయి ॥ 10

సర్వేషామపి లోకానాం నాయకం కేశవం వినా ।
నరం న స్తోత్రయామ్యేవ తాదృగస్మి హరిప్రియః ॥ 11

మయా సహ న తే సఖ్యం ఉచితం తన్నరస్తుతేః ।
అవాక్ఛిరాః పత త్వం తు ఖేచరత్వం న తే భవేత్ ॥ 12

ఇత్యుక్తమాత్రే మునినా నారదేన తథైవ సః ।
అవాక్ఛిరాః పపాతాऽऽశు వేఙ్కటాచలమధ్యతః ॥ 13

ఘోణతీర్థే క్వచిద్భాగే మనుష్యాదివివర్జితే ।
సింహశార్దూలసహితే భీరూణాం భయదాయిని ॥ 14

పతన్నపి హరిం ధ్యాయన్ ప్రణతః ప్రీతికారకమ్ ।
న వృథామాప్తవాన్ ఘోణ మధ్యం కేవలమాప్తవాన్॥ 15

## ఘోణతీర్థే భగవద్ధ్యానపూర్వకతుమ్బురుకృతతపః ప్రకారః

తతో దృష్ట్వా తు తం ఘోణం దిశః సమవలోక్య చ ।
హరిభక్త్యా ధీరబుద్ధిః । ఏవం చిన్తాం చకార హ ॥ 16

వేఙ్కటాద్రేర్మధ్యదేశో । నాన్యో భవితుమర్హతి ।
తస్మాదేతద్వేఙ్కటేశో । మాం రక్షతు సదా హరిః ॥ 17

గతిర్వేఙ్కటనాథో మే । నాన్యా గతి రితిబ్రువన్ ।
సశఙ్ఖచక్రం లక్ష్మీశం । తం ధ్యాతు ముపచక్రమే ॥ 18





దానిచే నారాజు సంతసించి నా కిట్టి వీణను చేయించియిచ్చెనని తెలిపెను. నారదుడా మాటను విని మిక్కిలి కోపించి 9

**నారదుడు :-**
సత్పురుషా! లోకమున మనుష్యులను స్తుతించుటయనెడు కృత్యమును సజ్జనులు నిందింతురు, అట్టిపనిని నీవాచరించితివి. నీవంటి నీచుడు నాతో స్నేహమొనరింపతగడు. 10

సమస్తలోకములకు ప్రభువగు శ్రీమన్నారాయణునితప్ప మనుజుని స్తుతింపక శ్రీమన్నారాయణునియందే నేను ప్రీతిగలిగియున్నాను. 11

మనుజులను స్తుతించునట్టి నీకు నాతో స్నేహము తగినదికాదు, నీవు తల క్రిందులుగా నేలపడుము. నీకాకాశమార్గ గమనము లభింపదు. 12

అని పలికినంతనే తుంబురుడు తలక్రిందులుగా శ్రీ వేంకటాచలము నకు మధ్యయందున్న 13

మనుష్య సంచారములేక సింహములు వ్యాఘ్రములు తిరుగుచు పిరికివారలకు భయమును కలిగించు ఘోణతీర్థమున నొక ప్రదేశమున తలక్రిందులుగాపడెను. 14

పడుచున్నపుడు శ్రీమన్నారాయణుని ధ్యానించుచు ప్రియమును చేకూర్చు శ్రీమన్నారాయణు నకు నమస్కరించుచు కొంచెమేనియు బాధనొందక ఘోణతీర్థమధ్యమును చేరెను. 15

## ఘోణ తీర్థంలో తుంబురుని తపస్సు

తుంబురుడా ఘోణతీర్థమును చూచి దిక్కులను పరికించి శ్రీమన్నారాయణుని యందలి భక్తితో ధైర్యముకలవాడై 16

ఇది వేంకటాచలముయొక్క మధ్యదేశమే కాని ఇతరస్థలము కానేరదు. కావున నెల్లపుడు నన్నీ శ్రీనివాసుడు రక్షించుగాక! 17

నాకు వేంకటాచలపతియే రక్షకుడు. ఇతర రక్షణలేదని పలుకుచు శంఖచక్రధారియగు శ్రీమన్నారాయణుని ధ్యానించుటకు ప్రారంభించెను. 18

స్నాత్వా తీర్థే తత్ర భక్త్యా ప్రాఙ్ముఖస్తూపవిశ్య చ ।
ప్రాణాయామశతం కృత్వా తుమ్బురుర్ధ్యానమాస్థితః ॥ 19

పీతామ్బరం పీనభుజాచతుష్కం భుజాన్తరాలస్థితలక్ష్మియుక్తమ్ ।
ప్రసన్నవక్త్రం ప్రకటీభవత్కృపా పాథోధినేత్రం పరమం పుమాంసమ్ ॥ 20

అనన్తపక్షీశచమూపముఖ్య
భక్తైస్సమేతం పరమర్షిసేవ్యమ్ ।
దేవాదిదేవం దితిజాన్తచక్రం
సేవాపరాణాం సులభం నిధానమ్ ॥ 21

హృదమ్బుజే హృద్యవపుర్ధరన్తం సఞ్చిన్తయన్ వేఙ్కటశైలనాథమ్
సముచ్చరం త్ర్యక్షరమర్థయుక్తం నివాతనిష్కమ్ప ఇవ స్థితోఽభూత్ ॥ 22

## తుమ్బురుతపస్తుష్టభగవదావిర్భావాదిః

ఏవం తు నియమేనైవ సంవత్సరమువాస హ ।
తతః ఫాల్గుణమాసే తు పౌర్ణమాస్యాం మహాతిథౌ ॥ 23

ప్రాదుర్బభూవ భగవాం స్తత్ర వేఙ్కటనాయకః ।
పీతామ్బరో దివ్యగన్ధ స్రగ్భూషాభిరలఙ్కృతః ॥ 24

రాకాచన్ద్రోపమముఖో రాజీవాఽయతలోచనః ।
లక్ష్మ్యా సర్వజగన్మాత్రా రమణీయభుజాన్తరః ।
సమస్తవాద్యనినద సఙ్ఘుష్టగిరికన్దరః ॥ 25

శ్రీభగవాన్ :-
తుమ్బురో! తుమ్బురో! వత్స! మాం పశ్య కిమపేక్షసే ।
ఇతి బ్రువన్తం తమృషిః దదర్శోన్మీల్య చక్షుషీ ॥ 26





ఆ ఘోణతీర్థమున భక్తితో స్నానమాచరించి తూర్పుముఖముగా కూర్చుని ప్రాణాయామమును నూరుపర్యాయములొనర్చి ధ్యాననిమగ్నుడై 19

పచ్చని పట్టువస్త్రమును ధరించినట్టియు, వక్షస్థలమున శోభిల్లు శ్రీదేవి కలిగినట్టియు, చిరునవ్వుచిందించు ముఖము కలిగినట్టియు, దయాసముద్రముప్పొంగు నేత్రములు కలిగినట్టియు, పరమ పురుషుడైనట్టియు 20

శేషుడు, గరుత్మంతుడు, విష్వక్సేనాదిప్రధానభక్తులతో కూడియుండి, మహాఋషులచే సేవింపబడునట్టియు, దేవాదిదేవుడైనట్టియు, రాక్షససంహారము నొనరించు చక్రమును ధరించినట్టియు, తదేకనిష్ఠతో సేవించువారికి సులభమగు నాశ్రయమైనవాడును 21

చక్కని శరీరసౌష్ఠవముగల శ్రీ వేంకటాచలపతిని హృత్పుండరీకమున ధ్యానించుచు అర్థము చెడకుండునట్లు త్ర్యక్షరమన్త్రమును జపించుచు గాలిపీల్చక చలింపకయుండెను.

## తుంబురుని తపస్సునకు మెచ్చి భగవంతుడు ప్రత్యక్షమగుట

ఇట్లు నియమముగా నొక సంవత్సరముండెను. అంత ఫాల్గుణ మాసమున పౌర్ణమీ మహాతిథియందు 23

పచ్చని పట్టు వస్త్రమును ధరించి దివ్యపరిమళముగల మాలికలు ఆభరణములచే నలంకరింపబడి 24

పౌర్ణమిచంద్రునివంటి ముఖముకలిగి పద్మపత్రములవలె విశాల నేత్రములు కలిగి సుందరమగు వక్షస్థలమున లోకమాతయగు లక్ష్మియలంకరించియుండగా సమస్తమగు వాద్యఘోషములచే ప్రతిధ్వనించు కొండగుహలు కలుగనట్లుగా భగవంతుడగు శ్రీనివాసుడు ప్రత్యక్షమై 25

భగవానుడు :-
తుంబురా! తుంబురా! నాయనా! నన్నవలోకింపుము. నీకేమి కావలయునని పలుకుచున్న శ్రీమన్నారాయణుని తుంబురుడు కనులువిప్పి గాంచెను. 26

సాష్టాఙ్గం తం ప్రణమ్యాథ దేవదేవం దదర్శ హ ।
తస్య పార్శ్వే సేవమానం దదర్శానన్తమవ్యయమ్ ॥ 27

గరుడం గిరిసఙ్కాశం విష్వక్సేనం మహాప్రభుమ్ ।
అగస్త్యమృషిముఖ్యఞ్చ దేవపాదావలోకినమ్ ॥ 28

అన్యాన్ ద్వైపాయనాదీంశ్చ ఋషీనఞ్జలిబన్ధవాన్ ।
సనకాద్యాన్ యోగినశ్చ వైఖానసమునీనపి ॥ 29

శుకమానసపుత్రాంశ్చ శుకఞ్చ మునిసత్తమమ్ ।
దేవగన్ధర్వసిద్ధాంశ్చ విశ్వావసుముఖానపి ॥ 30

యక్షాన్ కింపురుషాంశ్చైవ కిన్నరోరగనాయకాన్ ।
జయ దేవ! జగన్నాథ! సావధాన మనోజయ! ॥ 31

ఇతి మేఘరవోదగ్రాన్ వేత్రపాణీంశ్చ కాంశ్చన ।
ఆబ్రహ్మలోకాదాయాతాన్ అప్సరోగణమాగతమ్ ॥ 32

ఆహూయాశేషలోకం తం ఆహ శేషగిరీశ్వరః ।
భో భోః సర్వేఽపి తీర్థేఽస్మిన్ స్నానం కురుత మా చిరమ్॥ 33

సమస్త పాపహరణే సర్వశ్రేయో విధాయిని ।
ఇతి వాక్యం సమాకర్ణ్య భక్త్యా సఙ్కల్ప్య వాగ్యతాః ॥ 34

గోవిన్దేతి తతః స్నాత్వా తీర మారురుహుశ్చ తే ।
శుద్ధహృత్తుమ్బురుశ్చాపి స్నాత్వా తైః సహితస్తథా ॥ 35

భగవత్సన్నిధిం ప్రాప్తాః స్తోత్రం చక్రుః పృథక్ పృథక్ ।
జయ! సర్వగుహాఽఽవాస లోకరక్షామణే హరే! ॥ 36





శ్రీనివాసునకు సాష్టాంగముగ నమస్కరించి ఆతని ప్రక్కన సేవించుచున్న నాశరహితుడగు ఆదిశేషుని గాంచెను. 27

పర్వతోపమానుడగు గరుత్మంతుని, మహాప్రభువగు విష్వక్సేనుని, దేవుని చరణారవిందము లనే వీక్షించుచున్న అగస్త్యమహర్షిని 28

చేతులు జోడించి నిలిచిన ద్వైపాయనాది యితర ఋషులను, సనకాది యోగీంద్రులను వైఖానసమునులను 29

శ్రీ శుకుని మానస పుత్రులను, శుకమహామునిని దేవగంధర్వ సిద్ధులను, విశ్వావసువు మొదలగు వారిని 30

యక్షులను, కింపురుషులను, కిన్నర, నాగశ్రేష్ఠులను "దేవ! జయ మగుగాక! జగన్నాథా! జయమగుగాక! సావధానచిత్తా! జయమగు గాక! 31

అని మేఘమువంటి గొప్పధ్వనినొనరించు కొందరు పేపబెత్తములను ధరించువారిని, బ్రహ్మలోకమునుండివచ్చినవారిని, అప్సరోగణము లను, 32

అచ్చటనున్నవారినందరను పిలచి శ్రీనివాసుడు "ఓయీ! మీరందరీ తీర్థమున శీఘ్రముగా స్నానమాచరింపుడు. 33

ఇది సమస్త పాపములను పోగొట్టి సకల శ్రేయములనొసంగు తీర్థమ"ని పలుకగా ఆ మాటను వినియందరును భక్తితో సంకల్పించి మౌనముగలవారై 34

గోవిందాయనుచు స్నానమాచరించి యొడ్డునకు విచ్చేసిరి, నిర్మల మనస్కుడగు తుంబురుడును వారితో కలసి స్నానమాచరించెను. 35

వారందరును భగవత్సన్నిధికేగి వేరువేరుగా శ్రీనివాసుని స్తుతించిరి, సర్వహృదయ గుహల యందు నివసించు స్వామీ! జయమగుగాక! లోకములను రక్షించు స్వామీ! జయమగుగాక! 36

భక్తార్తపాలనపర! ప్రణతార్తిహర! ప్రభో! ।
లక్ష్మీనాథ! జయానన్త! రక్షితాశేషభూసుర! ।
పునీహి సకలాన్ లోకాన్ పాలయ త్వం కృపాలయ! ॥ 37

తుమ్బురుః :-
వన్దే సదా వేఙ్కటశైలనాథం
త్వామేవ మే పాపహరో భవ త్వమ్ ।
తీర్థానుభావఞ్చ తవానుభావం
శ్రోతుం మమేచ్ఛా పరివర్ధతే హి ॥ 38

శ్రీసూతః :-
ఇతి స్తుతో వేఙ్కటేశః కుమ్భసమ్భవమబ్రవీత్ ।
ఏతేషామద్య సర్వేషాం వేఙ్కటాచలవైభవమ్ ॥ 39

మాహాత్మ్యమపి తీర్థస్య వద కిఞ్చిన్మహామతే ।।
ఇత్యుక్తో దేవదేవేన తత్రాగస్త్యోఽబ్రవీదిదమ్ ॥ 40

పుణ్యోఽయం వేఙ్కటగిరిః సర్వపుణ్యస్థలేష్వపి ।
సమస్తతీర్థాన్యత్రైవ పుణ్యాని నివసన్తి హి ॥ 41

భక్తాపరాధాన్ సోఢ్వైవ వేఙ్కటేశో దయాపరః ।
రక్షత్యేవ తతః సోఽయం సేవ్యః శ్రీవేఙ్కటేశ్వరః ॥ 43

స్నాతానామత్ర తత్తీర్థే సర్వపాపక్షయో భవేత్ ।
సర్వశ్రేయాంసి సిద్ధ్యన్తి నాత్ర కార్యా విచారణా ॥ 43

సువర్ణమన్నం తామ్బూలం సుగన్ధం శీతలం జలమ్ ।
అత్ర దత్వా నరః పూత సర్వాన్ కామానవాప్నుయాత్ ॥ 44





భక్తులను, దుఃఖితులను రక్షించుటలో ఆసక్తికలవాడా! నమస్కరించు వారి ఆపదలనుబాపు స్వామీ! శ్రియఃపతీ! అనంతా! బ్రాహ్మణుల నందరను బ్రోచినవాడా! సకల లోకములను పవిత్రమొనరిం చుము. కరుణానిధీ! మమ్ములను పాలింపుము'ని ప్రార్థించిరి. 37

**తుంబురుడు :-**
తుంబురుడును-శ్రీవేంకటాచలాధీశా! నిన్నే నేనెల్లపుడును నమస్కరింతును, నా పాపములను నీవే పోగొట్టుము. తీర్థ మహిమను నీ మహిమను వినవలెనని నాకు కుతూహల మధిక మగుచున్నదని ప్రార్థించెను. 38

**సూతుడు :-**
తుంబురుడు స్తుతింపగా శ్రీనివాసుడగస్త్యునితో - బుద్ధిశాలివగు అగస్త్యా! వీరందరకును వేంకటాచల వైభవమును 39

ఘోణతీర్థమాహాత్మ్యమును కొంచెము తెలుపుమని పలుకగా శ్రియఃపతిచే నిట్లాజ్ఞాపింపబడి యగస్త్యుడిట్లు చెప్పుటకారంభించెను. 40

సమస్త పుణ్యస్థలములలోను శ్రీ వేంకటాచలము మిక్కిలి పవిత్రమైనది. పుణ్యతీర్థము లన్నియు నిచ్చటనేయున్నవి. 41

దయామయుడగు వేంకటాచలపతి భక్తుల యపరాధములను సహించి రక్షించునుగాక, శ్రీ వేంకటాచలపతి సేవింపతగినవాడు. 42

ఈ తీర్థమున స్నానమాచరించినవారి పాపములన్నియు నశించి సకల శ్రేయములు చేకూరును. సందియములేదు. 43

బంగారమును, అన్నమును, తాంబూలమును, సుగంధమును, చల్లని నీటిని యిచట దానమునొనరించిన మనుజుడు సమస్త కోరికలను పొందున'ని తెలిపెను. 44

తుమ్బురుః :-
భగవాన్! మమ నామ్నైవ తీర్థమేతత్ప్రసిద్ధ్యతు ।
తథాస్త్విత్యుక్తవాన్విష్ణుః తుమ్బురుం పునరబ్రవీత్ ॥ 45

భగవాన్ :-
నారదేన సహైవ త్వం పూతో మత్కీర్తనం కురు ।
యేఽత్ర ఫల్గుణరాకాయాం స్నానదానాది కుర్వతే ॥ 46

ఇహ లోకే పరత్రాఽపి తేషామిష్టం దదామ్యహమ్ ।
ఇత్యుక్తాః తుమ్బురుముఖాః తుష్టా యాతా యథాగతమ్॥ 47

ఇతి శ్రీబ్రహ్మోత్తరఖణ్డే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
తీర్థమాహాత్మ్యే తుమ్బురుతీర్థమాహాత్మ్యవర్ణనం నామ
ఏకపఞ్చాశత్తమోఽధ్యాయః.

శ్రీస్కాన్ద పురాణాన్తర్గత శ్రీవేంకటాచల మాహాత్మ్యమ్

# ప్రథమోఽధ్యాయః

## కాశ్యపస్య స్వామిపుష్కరిణీస్నానేన మహాపాతకనాశః

శ్రీ సూతః :-
అథాఽతః సమ్ప్రవక్ష్యామి స్వామిపుష్కరిణీం శుభామ్ ।
లక్ష్మీకృత్య కథామేకాం పవిత్రాం ద్విజసత్తమాః ॥ 1

కాశ్యపాఖ్యో ద్విజః పూర్వం తస్మింస్తీర్థవరే శుభే ।
స్నాత్వాఽతిమహతః పాపాత్ విముక్తో నరకప్రదాత్ ॥ 2





తుంబురుడు :-
అంత తుంబురుడు "స్వామీ! నా పేరుతోనే యీ తీర్థము ప్రసిద్ధినొందవలెన"ని యడుగగా "అట్లే యగుగాక" యని వరమొసగి శ్రీనివాసుడు మరల తుంబురునితో 45

భగవానుడు :-
పవిత్రుడవైన నీవు నారదునితో గూడి నన్ను కీర్తింపుము, ఎవరు ఫాల్గుణ పౌర్ణమియందీ తీర్థమున స్నానమును, దానధర్మముల నాచరింతురో 46

వారికీలోకమునను పరలోకమునను వాంఛితార్థముల నీయ గలన'ని పలుకగా తుంబురాదులందరును సంతసించి వచ్చినట్లుగనే వెడలిపోయిరి. 47

ఇది శ్రీబ్రహ్మోత్తరఖండమున శ్రీ వేంకటాచల మాహాత్మ్యమున తీర్థమాహాత్మ్యమున తుంబురు తీర్థమాహాత్మ్య వర్ణనము యేబదియొకటవ అధ్యాయము.

శ్రీస్కాందపురాణములోని శ్రీ వేంకటాచలమాహాత్మ్యము

# మొదటి అధ్యాయము

## కాశ్యపమహర్షికి స్వామిపుష్కరిణీ స్నానముచే మహాపాతకము నశించుట

శ్రీ సూతుడు :-
బ్రాహ్మణోత్తములారా! మంగళప్రదమగు స్వామిపుష్కరిణి గురించిన పవిత్ర కథ నొకదానిని తెలుపగలను. 1

మున్ను కాశ్యపుడను బ్రాహ్మణుడు స్వామిపుష్కరిణిలో స్నానమాచ రించి నరకము నొసంగు మహాపాపమునుండి విముక్తుడాయెను 2

ఋషయః :-

మునే! కాశ్యపనామాఽసౌ అకరోత్ కిం హి పాతకమ్ ।
స్నాత్వా తీర్థవరే హ్యత్ర యస్మాన్ముక్తోఽభవత్క్షణాత్ ॥ 3

ఏతన్నః శ్రద్ధధానానాం బ్రూహి సూత! కృపాబలాత్ ।
త్వద్వచోఽ మృతతృప్తానాం న పిపాసాఽపి విద్యతే ॥ 4

శ్రీ సూతః :-

శ్రీస్వామిపుష్కరిణ్యాశ్చ మాహాత్మ్యప్రతిపాదకమ్ ।
ఇతిహాసం ప్రవక్ష్యామి పఠతాం పాపనాశనమ్ ॥ 5

## పరీక్షిత్ వృత్తాన్తః

అభిమన్యుసుతో రాజా పరీక్షిన్నామ నామతః ।
అధ్యాస్త హాస్తినపురం పాలయన్ ధర్మతో మహీమ్ ॥ 6

## మహాత్మనామనాదరో దుఃఖబీజమ్

స రాజా జాతు విపినే చచార మృగయారతః ।
షష్టివర్షవయా భూపః క్షుత్తృష్ణాపరిపీడితః ॥ 7

నష్టమేకం స విపినే మార్గయన్ మృగమాదరాత్
ధ్యానారూఢం మునిం దృష్ట్వా ప్రాహ భూపాలకోత్తమః ॥ 8

మయా బాణేన విపినే మృగో విద్ధోఽధునా మునే ।
దృష్టః స కిం? త్వయా విద్వన్ విద్రుతో భయకాతరః ॥ 9

సమాధినిష్ఠో మౌనిత్వాత్ న కిఞ్చిదపి సోఽబ్రవీత్ ।
తతో ధనురటన్యా స స్కన్ధే తస్య మహామునేః ॥ 10





ఋషులు :-

అని సూతుడు తెలుపగా మహర్షులు సూతా! కాశ్యపుడను బ్రాహ్మణుడేమి పాపమెనరించెను? ఈ పుణ్యతీర్థమున స్నాన మాచరించి క్షణములో నెట్లాపాపమునుండి విముక్తుడాయెను? 3

సూతా! నీ దయాప్రకర్షమువలన శ్రద్ధగల మాకు తెలుపుము. నీ వాగమృతమును గ్రోలు మాకు దాహముకూడ కలుగుటలేదని అడిగిరి. 4

సూతుడు :-

అంత సూతుడు-మహాత్ములారా! శ్రీ స్వామిపుష్కరిణియొక్క మాహాత్మ్యమును తెలుపునట్టియు, చదువువారి పాపముల నశింపజేయు చరిత్రను తెలిపెదనని యిట్లు చెప్పుట కారంభించెను. 5

## పరీక్షిత్ వృత్తాంతము

అభిమన్యుని పుత్రుడగు పరీక్షిత్తుడను రాజు ధర్మముగా భూమిని పాలించుచు హస్తినాపురమును రాజధానిగా చేసికొనియుండెను. 6

## పూజ్యుల నగౌరవపరచుట దుఃఖదాయకము

ఆరాజు వేటయందాసక్తి కలవాడై యొకప్పుడడవియందు సంచరించగా నరువది సంవత్సరములు వయస్సుగల యా రాజునకాకలి దప్పులు మిక్కుటముగానాయెను. 7

ఆకలిదప్పులచే బాధింపబడుచున్నను అతడరణ్యమున తన లక్ష్యము నుండి తప్పిపోయిన మృగమును వెదకుచు, ధ్యాన నిమగ్నుడై యున్న మునినిగాంచి 8

మునీంద్రా! నేనిపుడే యొక మృగమును బాణముతో కొట్టితిని. అది భయముచే విభ్రాంతి నొందుచు పారిపోయినది. దానిని తమరు చూచితిరా? యని యడిగెను. 9

ఆతడు ధ్యానమున నుండి మౌనము వహించియుండుటవలన నేమియు మాటాడకుండెను. అంత నా రాజు ధనుస్సుయొక్కమొనతో మహాముని భుజముపై. 10

నిధాయ మృతసర్పన్తు కుపితః స్వపురం యయౌ ।
మునేస్తస్య సుతః కశ్చిత్ శృఙ్గీనామ బభూవ వై ॥ 11

సఖా తస్య కృశాఖ్యోఽభూత్ శృఙ్గిణో ద్విజసత్తమః ।
సఖాఽయం శృఙ్గిణం ప్రాహ కృశాఖ్యః స సఖా తతః ॥ 12

పితా తవ మృతం సర్పం స్కన్ధేన వహతేఽధునా ।
మా భూద్దర్పస్తవ సఖే మాకృద్ధ్యస్త్వమిదం వృథా ॥ 13

సోఽభవత్కుపితః శృఙ్గీ దిత్సుః శాపం నృపాయ వై ।
మత్తాతే శవసర్పం యో న్యస్తవాన్ మూఢచేతనః ॥ 14

స సప్తరాత్రాత్ మ్రియతాం సన్దష్టస్తక్షకాహినా ।
శశాపైవం మునిసుతః సౌభద్రేయం పరీక్షితమ్ ॥ 15

శమీకాఖ్యః పితా తస్య శప్తం శ్రుత్వా సుతేన తమ్ ।
నృపం ప్రోవాచ తనయం శృఙ్గిణం మునిపుఙ్గవః ॥ 16

## క్షమాగుణ ప్రశంసా

రక్షకం సర్వలోకానాం నృపం కిం శప్తవానసి ।
అరాజకే వయం లోకే స్థాస్యామః కథమఞ్జసా ॥ 17

క్రోధేన పాతకం భూయాత్ దయయా ప్రాప్యతే సుఖమ్ ।
యః సముత్పాదితం కోపం క్షమయైవ నిరస్యతి ॥ 18

ఇహలోకే పరత్రాసౌ అత్యన్తం సుఖమశ్నుతే ।
క్షమాయుక్తా హి పురుషాః లభన్తే శ్రేయ ఉత్తమమ్ ॥ 19

తతః శమీకః స్వం శిష్యం ప్రాహ గౌరముఖాభిధమ్ ।
భో! గౌరముఖ ! గత్వా త్వం వద భూపం పరీక్షితమ్ ॥ 20





చనిపోయిన పామును వేసి కోపించి తన నగరికి వెడలిపోయెను. ఆ మునికి శృంగియను పుత్రుడుండెను. 11

శృంగికి కృశుడను నొక బ్రాహ్మణశ్రేష్ఠుడు స్నేహితుడుగా నుండెను. అతడు శృంగితో 12

నీ తండ్రి యిపుడు చనిపోయిన పామును భుజమున ధరించు యున్నాడు. చెలికాడా! నీకు గర్వమువలదు. నీవనవసరముగా కోపింపవలదని పలుకగా 13

ఆ మాటలకు శృంగి కోపించి "నాతండ్రిమెడలో బుద్ధిలేనివాడై చనిపోయిన పామును వైచినవాడు 14

తక్షకుడను పాముకరచి యేడురాత్రులలో చనిపోవునుగాక! యని సుభద్ర మనుమడగు పరీక్షిత్తును శపించెను. 15

శృంగి తండ్రియగు శమీకుడు తనపుత్రుడు రాజును శపించెనని విని పుత్రునితో 16

## క్షమాగుణమును కొనియాడుట

సర్వలోకములను రక్షించిన రాజునేల శపించితివి? రాజు లేని రాజ్యమున మనమెట్లు నివసింపగలము ? 17

కోపమువలన పాపమును దయవలన సుఖమును పొందబడు చున్నవి. వచ్చిన కోపమును ఓర్పుతో పోగొట్టుకొనువాడే 18

ఈ లోకముననను, పరలోకముననను మిక్కిలి సుఖించును. ఓర్పుగల పురుషులు ఉత్తమ శ్రేయస్సులను పొందుదురని పలికి 19

శమీకుడు తన శిష్యుడను గౌరముఖుడను వానిని గౌరముఖా! నీవు పరీక్షితుని వద్దకేగి 20

ఇమం శాపం మత్సుతోక్తం తక్షకాధిపదంశనమ్ ।
పునరాయాహి శీఘ్రం త్వం మత్సమీపం మహామతే ॥ 21

ఏవముక్తః శమీకేన యయౌ గౌరముఖో నృపమ్ ।
సమేత్య చాబ్రవీద్భూపం సౌభద్రేయం పరీక్షితమ్ ॥ 22

దృష్ట్వా సర్పం పితు స్స్కన్ధే త్వయా వినిహితమ్ మృతమ్ ।
శమీకస్య సుతః శృఙ్గీ  శశాప త్వాం రుషాఽన్వితః ॥ 23

"ఏతద్దినాత్ సప్తమేఽహ్ని తక్షకేన మహాహినా ।
దష్టో విషాగ్నినా దగ్ధో భూయాదాశ్వభిమన్యుజః ॥ 24

ఏవం శశాప త్వాం రాజన్ శృఙ్గీ తస్య మునే స్సుతః ।
ఏత ద్వక్తుం పితా తస్య ప్రాహిణోన్మాం త్వదన్తికమ్ ॥ 25

## ఋషిశాపస్య నాస్తి ప్రతిక్రియా

ఇతీరయిత్వా తం భూపం ఆశు గౌరముఖో యయౌ ।
గతే గౌరముఖే పశ్చాత్ రాజా శోకపరాయణః ॥ 26

అభ్రంలిహధోత్తుఙ్గం ఏకస్తమ్భసువిస్తృతమ్ ।
మధ్యే గఙ్గం వ్యతనుత మణ్డపం నృపపుఙ్గవః ॥ 27

మహాగారుడమన్త్రజ్ఞైః ఓషధిజ్ఞైః చికిత్సకైః ।
తక్షకస్య విషం హన్తుం యత్నం కుర్వన్ సమాహితః ॥ 28

అనేకదేవబ్రహ్మర్షి రాజర్షిప్రవరాన్వితః ।
ఆస్తే తస్మిన్ నృపస్తుఙ్గే మణ్డపే విష్ణుభక్తిమాన్ ॥ 29

తస్మిన్నవసరే విప్రః కాశ్యపో మాన్త్రికోత్తమః ।
రాజానం రక్షితుం ప్రాయాత్ । తక్షకస్య మహావిషాత్ ॥ 30





నా పుత్రుడొసంగిన 'తక్షకుడగు గొప్పసర్పము కరువవలెనను' శాపమును తెలియపరచి ఓ బుద్ధిమంతుడా? శీఘ్రముగా నా వద్దకు మరలిరమ్మ"ని 21

చెప్పగా గౌరముఖుడు పరీక్షిత్తువద్దకు వచ్చి పరీక్షితునితో 22

"చనిపోయిన పామును నీవు తండ్రిమూపున నుంచుటను గాంచి శమీకముని పుత్రుడగు శృంగి కోపముతో 23

'ఈ రోజునుండి యేడవరోజున పరీక్షిత్తు తక్షకుడను గొప్పపాముచే కరువబడి అగ్నివంటి విషముచే దహించబడుగాక! 24

యని నిన్ను శపించెన. ఈ వృత్తాంతమును నీ కెఱింగించుట కాతని తండ్రి నన్ను నీ వద్దకు పంపియున్నా" దని 25

## ఋషుల శాపమునకు తిరుగులేదు

పలికి వెంటనే గౌరముఖుడు వెడలిపోయెను. గౌరముఖుడు వెడలినవెంటనే రాజు మిక్కిలి దుఃఖించుచు 26

గంగానది మధ్యయందు ఒంటిస్తంభము కలిగి చాల విశాలమై యాకసమునంటు మిక్కిలి యెత్తగు మంటపమును నిర్మించి 27

గొప్ప గారుడ మంత్రములు తెలిసినవారు, ఓషధులెఱింగినవారు, చికిత్సయొనరించు వారలచే తక్షకుని విషమును పోగొట్టు ప్రయత్నము నొనరించుచు సావధానమనస్కుడై 28

అనేక దేవర్షులు, బ్రహ్మర్షులు, రాజర్షిశ్రేష్ఠులతో కూడి విష్ణుభక్తికలిగి యామండపమున కూర్చుండెను. 29

అట్టి సమయమున మంత్రమునెఱింగినవారిలో శ్రేష్ఠుడగు కాశ్యపుడను బ్రాహ్మణుడు తక్షకుని మహావిషమునుండి రాజును రక్షించుటకై 30

సప్తమేఽహని విప్రేన్ద్రో దరిద్రో ధనకాముకః ।
అత్రాన్తరే తక్షకోఽపి విప్రరూపీ సమాయయౌ ॥ 31

మధ్యేమార్గం విలోక్యాథ కాశ్యపం ప్రత్యభాషత ।
బ్రాహ్మణ త్వం కుత్ర యాసి! వద మేఽద్య మహామునే?॥ 32

ఇతి పృష్టః తదాఽవాదీత్ కాశ్యపస్తక్షకం ద్విజః ।
పరీక్షితం మహారాజం తక్షకోఽద్య విషాగ్నినా ॥ 33

ధక్ష్యతే తం శమయితుం తత్సమీపముపైమ్యహమ్ ।
ఇత్యుక్తః స చ తం విప్రం తక్షకః పునరబ్రవీత్ ॥ 34

తక్షకోఽహం ద్విజశ్రేష్ఠ మయా దష్టశ్చికిత్సుతుమ్ ।
న శక్యోఽబ్దశతేనాఽపి మహామన్త్రాయుతైరపి ॥ 35

చికిత్సితుం చేన్మద్దష్టం శక్తిరస్తి తవాధునా ।
అనేకయోజనోచ్ఛ్రాయం దశామ్యుజ్జీవయ ద్రుమమ్ ॥ 36

తతో భవాన్ సమర్థో హీత్యేవం మే భాతి హే ద్విజ ।
ఇతీరయిత్వా తం వృక్షం అదశత్తక్షకస్తదా ॥ 37

అభవద్భస్మసాత్ సోఽపి వృక్షోఽత్యన్తసముచ్ఛ్రితః ।
పూర్వమేవ నరః కశ్చిత్ తం వృక్షమధిరూఢవాన్ ॥ 38

తక్షకస్య విషోల్కాభిః సోఽపి దగ్ధోఽభవత్తదా ।
తన్నరం న విజజ్ఞాతే తౌ చ కాశ్యపతక్షకౌ ॥ 39

కాశ్యపః ప్రతిజజ్ఞేఽథ తక్షకస్యాపి శృణ్వతః ।
మన్త్రశక్తిం పశ్యన్తు సర్వే విప్రాదయోఽధునా ॥ 40





దరిద్రుడగుటచే ధనమునందాసక్తి కలిగి యేడవ దినమున నచ్చుటకు వచ్చుచుండెను. ఇంతలో తక్షకుండును బ్రాహ్మణ వేషమున వచ్చెను. 31

మార్గమధ్యమున తక్షకుడాబ్రాహ్మణుని జూచి "బ్రాహ్మణా! నీవెక్కిడ కేగుచుంటివో తెలుపుము" ని యడిగెను. 32

ఆ మాటలకు కాశ్యపుడు "అయ్యా! నేడు పరీక్షిత్తుడను రాజును తక్షకుడు తన అగ్నివంటి విషముతో 33

కరవనున్నాడు ఆ విషమును పోగొట్టుటకై రాజునొద్దకేగుచున్నాన"ని తెలుపగా తక్షకుడు మరల కాశ్యపునితో 34

బ్రాహ్మణోత్తమా! నేనే తక్షకుడను. నేను కరచిన వానిని బ్రతికించు టకు నూరుసంవత్సరములకైనను పదివేల మహామంత్రము లచేనైనను శక్యముకాదు. 35

నీకు నేను కరచినదానిని బ్రతికించు శక్తియున్నచో అనేక యోజనముల పొడవుకలిగిన యీ వృక్షమునిపుడు కరిచెదను బ్రతికింపుము. 36

అపుడు నీవు సమర్థుడవని నేనంగీకరింతున"ని పలికి తక్షకుడా వృక్షమును కరచెను. 37

మిక్కిలి యెత్తగు నావృక్షము భస్మమైపోయెను, అంతకుముందే ఆ వృక్షముపై నెక్కియున్న మనుష్యుడు 38

తక్షకుని పిడుగువంటి విషవాయువులచే భస్మమైపోయెను. కాశ్యపుడు కాని, తక్షకుడుకాని ఆమనుష్యుడావృక్షముపైనున్నట్లెఱుంగకుండిరి. 39

తక్షకుడు వినుచుండగా మంత్రజ్ఞుడగు కాశ్యపుడు-నా మంత్ర శక్తినిపుడు బ్రాహ్మణులందరు గాంచుదురుగాక యని 40

ఇతీరయిత్వా తం వృక్షం భస్మీభూతం విషాగ్నినా ।
అజీవయన్మన్త్రశక్త్యా కాశ్యపో మాన్త్రికోత్తమః ॥ 41

స నరస్తేన వృక్షేణ సాకముజ్జీవితో ఽభవత్ ।
అథాబ్రవీత్తక్షకస్తం కాశ్యపం మన్త్రకోవిదమ్ ॥ 42

యథా న మునివాక్ మిథ్యా భవేదేవం కురు ద్విజ ।।
యత్తే రాజా ధనం దద్యాత్ తతోఽపి ద్విగుణం ధనమ్ ॥ 43

దదామ్యహం నివర్తస్వ శీఘ్రమేవ ద్విజోత్తమ ।
ఇత్యుక్త్వాఽనర్ఘరత్నాని తస్మై దత్వా స తక్షకః ॥ 44

న్యవర్తయత్ కాశ్యపం తం బ్రాహ్మణం మన్త్రకోవిదమ్ ।
అల్పాయుషం నృపం మత్వా జ్ఞానదృష్ట్యా స కాశ్యపః ॥ 45

స్వాశ్రమం ప్రయయౌ తూష్ణీం లబ్ధరత్నశ్చ తక్షకాత్ ।
సోఽబ్రవీత్ తక్షక స్సర్పాన్ సర్వానాహూయ తత్క్షణే ॥ 46

యూయం తం నృపతిం ప్రాప్య మునీనాం వేషధారిణః ।
ఉపహారఫలాన్యాశు ప్రయచ్ఛథ పరీక్షితే ॥ 47

తథే త్యుక్త్వా సర్వసర్పాః దదూ రాజ్ఞే ఫలాన్యమీ ।
తక్షకోఽపి తథా తత్ర కస్మింశ్చిద్బదరీఫలే ॥
కృమివేషధరో భూత్వా వ్యతిష్ఠద్దంశితుం నృపమ్ ॥ 48

అథ రాజా ప్రదత్తాని సర్వైః బ్రాహ్మణరూపకైః ।
పరీక్షిత్ మన్త్రివృద్ధేభ్యో దత్త్వా సర్వఫలాన్యపి ॥ 49

కౌతూహలేన జగ్రాహ స్థూల మేకం కరే ఫలమ్ ।
తస్మిన్నవసరే సూర్యోఽప్యస్తాచలమగాహత ॥ 50





పలికి విషముచే భస్మమైపోయిన యా వృక్షమును మంత్రశక్తిచే బ్రతికించెను. 41

ఆ మనుష్యుడును. ఆ వృక్షముతోగూడ బ్రతికెను. అంతట తక్షకుడు కాశ్యపునితో 42

బ్రాహ్మణా! మహర్షి వాక్యమసత్యము నొనరింపకుము. పరీక్షిత్తను రాజు నీ కొసంగు ద్రవ్యముకంటె రెండు రెట్లుగా 43

ధనమును నీ కొసంగెదననిపలికి అమూల్యములగు రత్నముల నాబ్రాహ్మణున కొసంగి 44

మంత్రజ్ఞుడగు కాశ్యపుని మరలించివైచెను. కాశ్యపుడును జ్ఞానదృష్టితో నా రాజును అల్పాయుర్దాయము కలవానినిగా తలంచి 45

ఆ రత్నములను తీసికొని తన యాశ్రమమునకు వెడలిపోయెను. వెంటనే తక్షకుడు సర్పములనన్నిటిని పిలచి 46

మీరందరు ముని రూపములను ధరించి రాజునొద్దకేగి యాతనికి కానుకలుగా ఫలములను కొనిపొందని తెలిపెను. 47

అట్లే యని సర్పములన్నియు మునివేషములతో నేగి రాజునకు ఫలములనొసంగెను. తక్షకుడును చిన్నపురుగువలె యొక రేగి పండులో రాజును కరచు సమయమునకై జాగరూకతతో నుండెను. 48

రాజు బ్రాహ్మణ వేషధారులచే నీయబడిన పండ్లన్నిటిని మంత్రి వృద్ధులకొసంగి 49

కుతూహలముతో నొక పెద్దపండును చేతిలోనికి తీసికొనెను. ఆ సమయమున సూర్యుడు పశ్చిమాద్రిని ప్రవేశించెను. 50

మిథ్యా ఋషివచో మా భూ దితి తత్రత్యమానవాః ।
అన్యోన్య మవదన్సర్వే బ్రాహ్మణాశ్చ నృపాస్తదా ॥ 51

ఏవం వదత్సు సర్వేషు ఫలే తస్మిన్ అదృశ్యత ।
సాధు రక్తః కృమిః సర్వైః రాజ్ఞా చాపి పరీక్షితా ॥ 52

అయం కిం మాం దశేదద్య కృమిరిత్యుక్తవాన్ నృపః ।
నిదధే తత్ఫలం కణ్ఠే సకృమి ద్విజసత్తమాః ॥ 53

తక్షకోఽస్మిన్ స్థితః కణ్ఠే కృమిరూపీ ఫలే తదా ।
నిర్గత్య తత్ఫలా దాశు నృపదేహమవేష్టయత్ ॥ 54

తక్షకావేష్టితే భూపే పార్శ్వస్థా దుద్రువుర్భయాత్ ।
అనన్తరం నృపో విప్రాః తక్షకస్య విషాగ్నినా ॥ 55

దగ్ధోఽభూద్భస్మసాదాశు సప్రాసాదో బలీయసా ।
కృత్వౌర్ధ్వదేహికం తస్య నృపస్య స పురోహితః ॥ 56

మన్త్రిణస్తత్సుతం రాజ్యే జనమేజయనామకమ్ ।
రాజానమభ్యషిఞ్చన్ వై జగద్రక్షణవాఞ్ఛయా ॥ 57

తక్షకాద్రక్షితుం భూపం ఆయాతః కాశ్యపాభిధః ।
యో బ్రాహ్మణో మునిశ్రేష్ఠః స సర్వైర్నిన్దితో జనైః ॥ 58

బభ్రామ సకలాన్ దేశాన్ శిష్టైః సర్వైశ్చ దూషితః ।
అవస్థానం న లేభే స గ్రామే వాప్యాశ్రమే ఽపి వా ॥ 59

యాన్యాన్ దేశానసౌ యాతః తత్ర తత్ర మహాజనైః ।
తత్తద్దేశాన్నిరస్తస్సన్ శాకల్యం శరణం యయౌ ॥ 60





ఋషివాక్కనృతముకాదు గదా యని యచ్చటనున్న మనుష్యులు, బ్రాహ్మణులు, రాజులొకరితో నొకరు భాషించుచుండిరి. 51

వారిట్లు పలుకుచుండగా మంచి ఎరుపురంగు కలిగిన పురుగు రాజు చేతియందలి రేగిపండులో రాజునకును తక్కినవారికిని కనుపించెను. 52

రాజంతట "ఈ పురుగు నేడు నన్ను కరచునా"యని పలికి ఆ పురుగుతోనున్న ఫలమును తన కంఠమువద్ద నుంచుకొనెను. 53

ఆ ఫలమున పురుగురూపములోనున్న తక్షకుడు వెంటనే యా ఫలమునుండి బయటకువచ్చి రాజు దేహమునంతను చుట్టివేసెను. 54

రాజునట్లు పాముచుట్టుకొనగా సమీపముననున్నవారందరు భయముతో పారిపోయిరి. శౌనకాది మహామునులారా! తదనంతరమే రాజు తక్షకుని విషాగ్నిచే55

దహింపజేయబడి బలిష్ఠమగువేడతోగూడ వెంటనే భస్మమైపోయెను. పురోహితునితోగూడి ఊర్ధ్వలోకకృత్యముల నా రాజునకు నెరవేర్చి 56

మంత్రులాతని కుమారుడగు జనమేజయుని ప్రపంచ రక్షణమును కోరుచు రాజుగా నభిషిక్తునిచేసిరి. 57

రాజును తక్షకునినుండి రక్షించదలచివచ్చిన మునిశ్రేష్ఠుడును బ్రాహ్మణుడునగు కాశ్యపుని జనులందరును నిందించిరి. 58

కాశ్యపుడు సత్పురుషులచేతను, మిగిలినవారిచేతను దూషింప బడుచు గ్రామమున గాని యాశ్రమమునగాని స్థానములభింపక దేశములన్నియు తిరిగెను. 59

ఈతడేగిన దేశములయందంతటను మహాజనులచే నాయా దేశములనుండి తరిమివేయబడి శాకల్యఋషిని శరణువేడెను. 60

ప్రణమ్య శాకల్య మునిం కాశ్యపో నిన్దితో జనైః ।
ఇదం విజ్ఞాపయామాస శాకల్యాయ మహాత్మనే ॥ **61**

కాశ్యపః :-
భగవన్! సర్వధర్మజ్ఞ! శాకల్య! హరివల్లభ! ।
మునయో బ్రాహ్మణాశ్చాన్యే మాం నిన్దన్తి సుహృజ్జనాః ॥ **62**

నాస్యాహం కారణం జానే కిం మాం నిన్దన్తి మానవాః ।
బ్రహ్మహత్యా సురాపానం గురుస్త్రీగమనం తథా ॥ **63**

స్తేయం సంసర్గదోషో వా మయా నాఽచరితం క్వచిత్ ।
అన్యాన్యపి చ పాపాని న కృతాని మయా మునే ॥ **64**

తథాఽపి నిన్దన్తి జనాః వృథా మాం బాంధవాదయః ।
జానాసి చేత్త్వం శాకల్య మయా దోషం కృతం వద ॥ **65**

ఉక్తో ఽథ కాశ్యపేనైవ శాకల్యాఖ్యో మహామునిః ।
క్షణం ధ్యాత్వా బభాషే తం కాశ్యపం ద్విజసత్తమాః ॥ **66**

## శాకల్యోక్తధర్మాః

పరీక్షితం మహారాజం తక్షకాత్ రక్షితుం భవాన్ ।
ఆయాసీదర్ధమార్గే తు తక్షకేణ నివారితః ॥ **67**

చికిత్సుతుం సమర్థోఽపి విషరోగాదిపీడితమ్ ।
యో న రక్షతి లోకేఽస్మిన్ తమాహుర్బ్రహ్మఘాతుకమ్ ॥ **68**

క్రోధాత్కామాద్భయాల్లోభాత్ మాత్సర్యాన్మోహతోఽపి వా ।
యో న రక్షతి విప్రేన్ద్ర విషరోగాతురం నరమ్ ॥ **69**

బ్రహ్మహా చ సురాపీ వా స్తేయీ చ గురుతల్పగః।
సంసర్గదోషదుష్టశ్చ నాపి తస్య వినిష్కృతిః ॥ **70**





శాకల్యమునికి నమస్కరించి యా మహాత్మునితో 61

కాశ్యపుడు :-
సకల ధర్మముల నెఱింగిన పూజ్యుడా! విష్ణుప్రియా! మునులు, బ్రాహ్మణులు ఇతరులును, స్నేహితులందరును నన్ను నిందించుచున్నారు. 62

నన్ను జనులెందులకు నిందించుచున్నారో దీనికికారణము నెఱుంగను, బ్రహ్మహత్య, కల్లుత్రాగుట గురువుభార్యను హరించుట. 63

దొంగతనము, పాపితో సహవాసముచే వచ్చిన దోషమేమియు నేనెఱుంగను, ఇతర పాపములేమియు నాచే చేయబడలేదు. 64

అయినను నన్ను బంధువులందరును అనవసరముగా నిందించు చున్నారు. నేను చేసిన దోషమేద్దియో నీవెఱింగిన నాకు తెలుపుమ'ని ప్రార్థిపంగా 65

ఓ బ్రాహ్మణుడా! శాకల్యుడు క్షణకాలమాలోచించి కాశ్యపునితో 66

## శాకల్యుడు చెప్పిన ధర్మములు

నీవు పరీక్షిన్మహారాజును తక్షకునినుండి రక్షించుటకై వచ్చుచు మార్గమధ్యమున తక్షకునిచే నడ్డగింపబడితివి. 67

విషరోగముచే పీడింపబడు వానిని రక్షించు శక్తికలిగియు రక్షింపని మనుజుడీ లోకమున బ్రహ్మహత్య నొనరించినవాడుగా చెప్పబడు చున్నాడు. 68

కోపమువలన, భయమువలన, లోభమువలన, అసూయవలన, అజ్ఞానమువలన విషరోగముచేత బాధపడునట్టి మనుజుని రక్షించని వానికిని 69

బ్రహ్మహత్య చేసినవానికిని, కల్లుత్రాగినవానికి, దొంగతనము చేసినవానికి, గురువుశయ్యపై పరుండువానికి అట్టి పాపాత్ములతో సహవాసమును చేసినవానికిని ప్రాయశ్చిత్తము కానరాదు. 70

కన్యావిక్రయిణశ్చాపి హయవిక్రయిణస్తథా ।
కృతఘ్నస్యాఽపి శాస్త్రేషు ప్రాయశ్చిత్తం న విద్యతే ॥ 71

విషరోగాతురం యస్తు సమర్థోఽపి న రక్షతి ।
న తస్య నిష్కృతిః ప్రోక్తా ప్రాయశ్చిత్తాయుతైరపి ॥ 72

న తేన సహ పఙ్క్తౌ చ భుఞ్జీత సుకృతీ జనః ।
న తేన సహ భాషేత న పశ్యేత్తం నరం క్వచిత్ ॥ 73

తత్సంభాషణమాత్రేణ మహాపాతకవాన్ భవేత్ ।
పరీక్షిత్తు మహారాజః పుణ్యశ్లోకశ్చ ధార్మికః ॥ 74

విష్ణుభక్తో మహాయోగీ చాతుర్వర్ణ్యస్య రక్షితా ।
వ్యాసపుత్రాద్ధరికథాం శ్రుతవాన్ భక్తిపూర్వకమ్ ॥ 75

అరక్షిత్వా నృపం తం తు వచసా తక్షకస్య యత్ ।
నివృత్తస్తేన విప్రేన్ద్రైః బాన్ధవైరపి దూష్యసే ॥ 76

స పరీక్షిన్మహారాజో యద్యపి క్షణజీవితః ।
తథాఽపి యావన్మరణం బుధైః కార్యం చికిత్సితమ్ ॥ 77

యావత్కణ్ఠగతాః ప్రాణాః ముమూర్షోర్మానవస్య హి ।
తావచ్చికిత్సా కర్తవ్యా కాలస్య కుటిలా గతిః ॥ 78

ఇతి ప్రాహుః పురా శ్లోకం భిషగ్విద్యాబ్ధిపారగాః ।
తతశ్చికిత్సాశక్తోఽపి యస్మాదకృతభేషజః ॥ 79

అర్ధమార్గనివృత్తశ్చ తేన త్వం గర్హితో హ్యసి ।
శాకల్యేనైవముదితః కాశ్యపః ప్రత్యభాషత ॥ 80





కన్యను అమ్ముకొనినవానికి, గుఱ్ఱమునమ్ముకొనినవానికి, చేసిన మేలు మరచినవానికి శాస్త్రములలో ప్రాయశ్చిత్తముకానరాదు. 71

విషముచే బాధింపబడువానిని ఆ విషయము పోగొట్టజాలినవాడై యుండియు రక్షింపనివానికి అనేక ప్రాయశ్చిత్తములతోనైనను విముక్తి చెప్పబడలేదు 72

పుణ్యాత్ములట్టివాని పంక్తిలో కూర్చుండి భుజింపరాదు. వానితో మాట్లాడరాదు. అ మనుజునెచ్చటను చూడరాదు. 73

వానితో మాట్లాడినంత మాత్రముననే మహాపాపముల నొనర్చిన వాడగును. పరీక్షిన్మహారాజు సచ్చరిత్రకలవాడు, పరమధర్మశీలుడు. 74

విష్ణుభక్తికలవాడు. మహాయోగి, నాల్గువర్ణములను రక్షించువాడు, వ్యాసుని పుత్రుడగు శ్రీ శుకయోగీంద్రునివలన శ్రీమద్భాగవతమును భక్తితో వినియున్నాడు. 75

అట్టివానిని నీవు తక్షకుని మాటచే రక్షింపక మరలిపోవుటచే నిన్ను బ్రాహ్మణులును బంధువులును దూషించుచున్నారు. 76

ఆ పరీక్షిన్మహారాజు క్షణకాలము మాత్రమే జీవించినను చనిపోవు వరకు విజ్ఞులాతనికి చికిత్సచేయవలసియే యున్నది. 77

"చనిపోవుటకు సిద్ధముగానున్నవాడైనను కంఠములో ప్రాణముండు నంతవరకు చికిత్స చేసియేతీరవలెను.కాలము వక్రమైనది." 78

అని పూర్వము ఆయుర్వేదవిద్యనాసాంతము పఠించిన మహాత్ములీపై శ్లోకమును చెప్పుదురు. కావున చికిత్సచేయగల సమర్థుడవై యుండి చికిత్సనొనరింపక79

మధ్యేమార్గమునుండియే మరలితివిగాన నీవు నిందింపబడు చున్నావ"ని పలుకగా కాశ్యపుడు 80

కాశ్యపః :-

మమైతద్దోషశాన్త్యర్థం ఉపాయం వద సువ్రత ।
యేన మాం ప్రతిగృహ్ణీయుః బాన్ధవాః ససుహృజ్జనాః ॥ 81

కృపాం మయి కురుష్వ త్వం శాకల్య! హరివల్లభ ।
కాశ్యపేనైవముక్తస్తు శాకల్యోఽపి మునీశ్వరః ॥
క్షణం ధ్యాత్వా జగాదైవం కాశ్యపం కృపయా తదా ॥ 82

అస్య పాపస్య శాన్త్యర్థం ఉపాయం ప్రవదామి తే ।
తత్కర్తవ్యం త్వయా శీఘ్రం విలమ్బం మా కృథా ద్విజ! ॥ 83

సువర్ణముఖరీతీరే లక్ష్మీపతినివాసభూః ।
వేఙ్కటాద్రిరితి ఖ్యాతః సర్వలోకేషు పూజితః ॥ 84

తస్మిన్ శేషగిరౌ పుణ్యే సురాసురనమస్కృతే ।
బ్రహ్మహత్యాసురాపాన స్వర్ణస్తేయాదినాశకే ॥ 85

స్వామిపుష్కరిణీ చేతి సర్వపాపాపనోదినీ ।
ఉత్తరే శ్రీనివాసస్య వర్తతే మఙ్గళప్రదా ॥ 86

తం గత్వా వేఙ్కటం శైలం స్వామిపుష్కరిణీం శుభామ్ ।
స్నాత్వా సఙ్కల్పపూర్వం తు వరాహస్వామినం హరిమ్ ॥ 87

సేవిత్వా పశ్చిమే తీరే నిర్గత్య హరిమన్దిరమ్ ।
గత్వా తత్ర విధానేన స్వర్ణాచలనివాసినమ్ ॥ 88

శ్రీనివాసం పరం దేవం భక్తానామభయప్రదమ్ ।
శఙ్ఖచక్రధరం దేవం వనమాలావిభూషితమ్ ॥ 89

దృష్ట్వా నిర్ధూతపాపోఽసి సంశయం మా కృథా ద్విజ ।
శాకల్యేనైవముక్తస్తు కాశ్యపో మునిపుఙ్గవః ॥ 90





కాశ్యపుడు :-

సచ్చరిత్రా! నన్ను బంధువులును, స్నేహితులును మరల పరి గ్రహించునటుల నా యీదోషశాంతికై యుపాయము నెఱింగింపుము. 81

శాకల్యా! విష్ణుప్రియా! నాపై దయచూపుమని ప్రార్థింపగా శాకల్య మహర్షి క్షణకాల మాలోచించి దయతో 82

కాశ్యపా! ఈ పాపము పోవుటకై ఉపాయమును నీకు తెలిపెదను. నీవు ఆలసింపక వెంటనే దాని నాచరింపుము. 83

సువర్ణముఖరీతీరమున శ్రీనివాసునకునివాసస్థలమై వేంకటాచల మనిఖ్యాతినొంది సర్వలోకములచే పూజింపబడు పర్వతమున్నది. 84

పుణ్యమైనదియు దేవతలచేతను రాక్షసులచేతను నమస్కరింపబడు నదియు బ్రహ్మహత్య, కల్లుత్రాగుట, బంగారమును దొంగిలించుట యనెడు మహాపాపముల నశింపజేయు నా శేషాద్రియందు 85

శ్రీనివాసున కుత్తరదిక్కున సర్వపాపములను నశింపజేసి శుభముల నొసంగు స్వామిపుష్కరిణి కలదు. 86

ఆ వేంకటాద్రికేగి శుభమగు స్వామి పుష్కరిణిలో సంకల్పముతో స్నానమాచరించి వరాహస్వామిని 87

సేవించి పడమటి తీరమునందలి హరిమందిరమునకేగి అచ్చట శాస్త్రోక్తరీతిగా బంగారు పర్వతముపై నివసించు 88

ఆదిదేవుడును భక్తులకభయము నొసంగునట్టియు, శంఖ చక్రధారి యును, వనమాలాలంకృతుడునునగు శ్రీనివాసుని సేవించి 89

పాపవిదూరుడవగుము. సంశయింప వలదని తెలుపగా వైద్య విద్యయందపార ప్రజ్ఞానిధియగు కాశ్యపముని– 90

గత్వా వేఙ్కటశైలేన్ద్రం సురాసురనమస్కృతమ్ ।
పుష్కరిణ్యాం శుభాయాం తు స్నాతో నియమపూర్వకమ్ ॥ 91

స్వస్థో ఽభూత్కాశ్యపో విప్రో భిషగ్విద్యాబ్ధిపారగః ।
సర్వే బన్ధుజనా విప్రాః కాశ్యపం బ్రాహ్మణోత్తమమ్ ॥ 92

పూజయిత్వా విధానేన పూజ్యోఽసి న చ సంశయః ।
ఏవం వః కథితం విప్రాః వేఙ్కటాచలవైభవమ్ ।
యః శృణోతి నరో భక్త్యా విష్ణులోకే మహీయతే ॥ 93

*ఇతి శ్రీస్కాన్దపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే*
*శ్రీవేఙ్కటాచలస్థస్వామిపుష్కరిణీ మాహాత్మ్యే*
*కాశ్యపదోషనివృత్తిర్నామ ప్రథమోఽధ్యాయః.*

# అథ ద్వితీయోఽధ్యాయః

## స్వామిపుష్కరిణీస్నానాత్ తామిస్రాదినరకనిస్తారః

**ఋషయః :-**
సూత! సర్వార్థతత్త్వజ్ఞ! వేదవేదాఙ్గపారగ ।
శ్రీస్వామిపుష్కరిణ్యాశ్చ వైభవం వద నః ప్రభో ।
యస్యాః స్మరణమాత్రేణ ముక్తః స్యాన్మానవో భువి ॥ 1

### నరకాణాం తదనుభవ నిదాన పాపానాం చ గణనం

**శ్రీసూతః :-**
స్వామితీర్థం ప్రశంసన్తి స్నాన్తి వా కథయన్తి యే ।
అష్టావింశతిభేదాంస్తే నరకాన్నోపభుఞ్జతే ॥ 2





దేవరాక్షసవందనీయమగు వేంకటాద్రికేగి శుభమగు పుష్కరిణిలో యథాశాస్త్రముగ స్నానమాచరించి 91

స్వస్థచిత్తుడాయెను. బంధుజనులందరును, బ్రాహ్మణులును కాశ్యపుని 92

శాస్త్రోక్తరీతిని పూజించి నీవు మాకు పూజ్యుడవు సందియము లేదని పలికిరి. ఋషులారా వేంకటాచలవైభవమును తెలిపితిని. దీనిని భక్తితో వినునట్టి మనుజుడు విష్ణులోకమున పూజింపబడును. 93

*ఇది శ్రీస్కాందపురాణమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమున*
*శ్రీవేంకటా చలమునందలి స్వామిపుష్కరిణీ మాహాత్మ్యమున*
*కాశ్యపుని దోషము నశించుటయనెడు మొదటి అధ్యాయము.*

# రెండవ అధ్యాయము

## స్వామిపుష్కరిణీ స్నానమువలన తామిస్రాదినరకములు పోవుట

**ఋషులు :-**
సర్వశాస్త్రార్థముల చక్కగా నెఱింగిన సూతా! వేదవేదాంగముల నాసాంతముగ చదివిన మహాత్మా! భూలోకములో దేనిని తలచిన మాత్రముననే మానవుడు మోక్షమునొందునో అట్టి స్వామిపుష్కరిణీ వైభవమును మాకెఱింగింపుమ'ని శౌనకాదిమహర్షులు సూతు నడుగగా 1

### నరకములను వానిననుభవింపజేయు పాపములను పేర్కొనుట

**శ్రీసూతుడు :-**
ఎవరు స్వామిపుష్కరిణీ తీర్థమును స్తుతింతురో, అందు స్నానమాచ రింతురో, దానిని గూర్చి పలుకుదురో వారిరువది యెనిమిది విధములగు నరకముల ననుభవింపరు. 2

తామిస్రమన్ధతామిస్రం మహారౌరవరౌరవౌ ।
కుమ్భీపాకం కాలసూత్రం అసిపత్రవనం తథా ॥ 3

కృమిభక్షోఽన్ధకూపశ్చ సన్దంశః శాల్మలీ తథా ।
లాలాభక్షో హ్యవీచిశ్చ సారమేయాదనం తథా ॥ 4

తథైవ వజ్రకణకః క్షారకర్దమపాతనమ్ ।
రక్షోగణాశనంచాపి శూలప్రోతనిరోధనమ్ ॥ 5

తిరోధనాభిధం విప్రాః తథా సూచీముఖాభిధమ్ ।
పూయశోణితభక్షఞ్చ విషాగ్నిపరిపీడనమ్ ॥ 6

అష్టావింశతిసఙ్ఖ్యాతం ఏతన్నరకసఞ్చయమ్ ।
న యాతి మనుజో విప్రాః స్వామితీర్థనిమజ్జనాత్ ॥ 7

విత్తాపత్యకలత్రాణాం యోఽన్యేషామపహారకః ।
స కాలపాశబద్ధోఽయం యమదూతైర్భయానకై ః ॥ 8

తామిస్రే నరకే ఘోరే పాత్యతే బహువత్సరమ్ ।
స్నాతి చేత్స్వామితీర్థే స తస్మిన్నాఽసౌ నిపాత్యతే ॥ 9

మాతరం పితరం విప్రాన్ యో ద్వేష్టిపురుషాధమః ।
స కాలసూత్రనరకే విస్తృతాయుతయోజనే ॥ 10

అధస్తాదగ్నిసన్తప్తే ఉపర్యర్కమరీచిభిః ।
ఖలే తామ్రమయే విప్రాః పాత్యతే క్షుధయాఽర్దితః ॥ 11

స్నాతి చేత్పుష్కరిణ్యాం వై తస్మిన్నాఽసౌ నిపాత్యతే ।
యో వేదమార్గముల్లఙ్ఘ్య వర్తతే కుపథే నరః ॥ 12





1) తామిశ్రము 2) అంధతామిశ్రము 3) మహారౌరవము 4) రౌరవము 5) కుంభీపాకము 6) కాలసూత్రము 7) అసిపత్రవనము. 3

7) కృమిభక్షము 9) అంధకూపము 10) సందంశము 11) శాల్మలీ 12) లాలాభక్షము 13) అవీచి 14) సారమేయాదనము 4

15) వజ్రకణకము 16) క్షారకర్దమపాతనము 17) రక్షోగణా శనము 18) శూలప్రోతనిరోధనము 5

19) తిరోధనము 20) సూచీముఖము 21) పూయశోణితభక్షము 22) విషాగ్ని పరిపీడనము. 6

ఈ విధముగా నిరువది యెనిమిది నరకసమూహములను స్వామి తీర్థమున స్నానమొనరించిన మనుజుడు పొందనేరడు. 7

డబ్బును, బిడ్డలను, భార్యను, ఇతరులను అపహరించిన మనుష్యుడు భయంకరులగు యమకింకరుల కాలపాశముచే బంధింపబడి 8

చాల సంవత్సరములు ఘోరమగు తామిస్రనరకమునపడవేయ బడును. స్వామిపుష్కరిణిలో స్నానమాచరించిన ఆ నరకము కలుగనేరదు. 9

తల్లిదండ్రులను, బ్రాహ్మణులను ద్వేషించు నీచమానవుడు మిక్కిలి పొడవు వెడల్పుగల కాలసూత్రనరకమున 10

క్రింద అగ్నిచే దహింపబడుచుండగా పైన సూర్యకిరణములు కాల్చుచుండగా రాగితో చేయబడిన బాణలియందు మిక్కిలి యాకలిచే పీడింపబడుచు పడవేయబడును. 11

స్వామిపుష్కరిణిలో స్నానమాచరించిన యా నరకమున పడవేయబడడు. వేదము చెప్పిన మార్గమును విడచి చెడ్డమార్గమున నడచు మనుష్యుడు 12

సోఽసిపత్రవనే ఘోరే పాత్యతే యమకిఙ్కరైః ।
స్నాతి చేత్స్వామితీర్థే తు తస్మిన్నాఽసౌ నిపాత్యతే ॥ 13

యోఽశ్నాతి పఙ్క్తిభేదేన పక్వం సూపాదికం నరః ।
అకృత్వా పఞ్చయజ్ఞాన్వా భుఙ్క్తే మోహేన స ద్విజాః ॥ 14

పాత్యతేఽయం యమభటైః నరకే క్రిమిభోజనే ।
భక్ష్యమాణః క్రిమిశతైః భక్షయన్ క్రిమిసఞ్చయాన్ ॥ 15

స్వయఞ్చ క్రిమిభూతస్సన్ తిష్ఠేద్యావ దఘక్షయమ్ ।
స్నాతి చేత్స్వామితీర్థే వై తస్మిన్నాఽసౌ నిపాత్యతే ॥ 16

యో హరే ద్విప్రవిత్తాని స్నేహేన బలతోఽపి వా ।
అన్యేషామపి విత్తాని రాజా తత్పురుషోఽపి వా ॥ 17

అయోమయాగ్నికుణ్డేషు సన్దంశై స్సోఽపి పీడితః ।
సన్దంశే నరకే ఘోరే పాత్యేతే యమపూరుషైః ॥ 18

స్నాతి చేత్స్వామితీర్థే తు తస్మిన్నాఽసౌ నిపాత్యతే ।
అగమ్యాం యోఽభిగచ్ఛేత స్త్రియం వై పురుషాధమః ॥ 19

అగమ్యం పురుషం యోషిత్ అభిగచ్ఛేత వా ద్విజాః ।
తావయోమయనారీఞ్చ పురుషఞ్చాప్యయోమయమ్ ॥ 20

తప్తావాలిఙ్గ్య తిష్ఠన్తౌ యావచ్చన్ద్రదివాకరమ్ ।
సూచ్యాఖ్యే నరకే ఘోరే పాత్రతే యమకిఙ్కరైః ॥ 21

స్నాతి చేత్స్వామితీర్థే చ తస్మిన్నాఽసౌ నిపాత్యతే ।
బాధతే సర్వజన్తూన్యో నానోపాయైరుపద్రవైః ॥ 22





యమకింకరులచే ఘోరమగు అసిపత్రవనమున పడవేయబడును. స్వామిపుష్కరిణిలో స్నామాచరించిన ఆ నరకము నందజాలడు. 13

ఏ మనుష్యుడు పంక్తిలో కూర్చుని తానుమాత్రమే వండిన పప్పు మొదలగు భోజ్యపదార్థములను భుజించినను, పంచమహా యజ్ఞముల నొనరింపక అజ్ఞానమున భుజించినచో 14

ఓ బ్రాహ్మణులారా! నరకమున యమభటులచే పడవేయబడి అనేక పురుగులచే తినబడుచు తాను పురుగులను భుజించుచు 15

తాను గూడ పురుగుగానయి పాపము శమించువరకు నుండును. స్వామితీర్థమున స్నానము నాచరించిన యా నరకము చేకూరదు. 16

స్నేహముచేతనో బలమువలననో బ్రాహ్మణధనమును దొంగి లించినవాడును, ఇతరుల ధనసంపదల హరించిన రాజుగాని యాతని భటులుగాని 17

ఇనప అగ్నిగుండములలో శూలాదులచే పీడింపబడుచు యమకింకరులచే సందంశ నరకమున పడవేయబడును. 18

స్వామిపుష్కరిణిలో స్నానమాచరించిన యా నరకము తొలగి పోవును. పొందరాని స్త్రీనిపొందు నీచమానవుడుకాని 19

పొందరాని పురుషునిపొందు స్త్రీగాని 20

ఓ విప్రులారా! వారు వరుసగా చక్కగా కాలినఇనుముతో చేయబడిన స్త్రీ, పురుష విగ్రహములను ఆలింగనము చేసికొని చంద్ర సూర్యులుండునంతకాలము సూచీ ముఖనరకమున పడవేయ బడుదురు. 21

స్వామి తీర్థమున స్నానమాచరించిన యా నరకము సంభవింపదు. అనేక బాధాకరములగు నుపాయములచే సకల జంతువులను బాధించువాడు 22

శాల్మలీనరకే ఘోరే పాత్యతే బహుకణ్టకే ।
స్నాతి చేత్స్వామితీర్థే తు తస్మిన్నాఽసౌ నిపాత్యతే ॥ 23

రాజా వా రాజభృత్యో వా యః పాషణ్డమనుద్రుతః ।
భేదకో ధర్మసేతూనాం వైతరణ్యాం నిపాత్యతే ॥ 24

స్నాతి చేత్స్వామితీర్థే తు తస్మి న్నాఽసౌ నిపాత్యతే ।
వృషలీసఙ్గదుష్టో వా శౌచాద్యాచారవర్జితః ॥ 25

త్యక్తలజ్జః త్యక్తవేదః పశుచర్యారతః సదా ।
స పూయవిష్ఠామూత్రాసృక్ శ్లేష్మపిత్తాదిపూరితే ॥ 26

అతిబీభత్సనరకే పాత్యతే యమకిఙ్కరైః ।
స్నాతి చే త్స్వామితీర్థే తు తస్మిన్నాఽసౌ నిపాత్యతే ॥ 27

యః శ్వభిః మృగయుర్వన్యాన్ బాణైర్వా బాధతే మృగాన్ ।
స విద్ధ్యమానో బాణౌఘైః పరత్ర యమకిఙ్కరైః ॥ 28

ప్రాణరోధాఖ్యనరకే పాత్యతే యమకిఙ్కరైః ।
స్నాతి చేత్స్వామితీర్థే తు తస్మిన్నాఽసౌ నిపాత్యతే ॥ 29

దామ్భికోఽయః పశూన్ యజ్ఞే విధ్యనుష్ఠానవర్జితః ।
హన్త్యసౌ పరలోకేషు వైశసే నరకే ద్విజాః ॥ 30

కృన్త్యమానో యమభటైః పాత్యతే యమకిఙ్కరైః ।
స్నాతి చేత్పుష్కరిణ్యాం వై తస్మిన్నాఽసౌ నిపాత్యతే ॥ 31

ఆత్మభార్యాం సవర్ణాం యో రేతః పాయయతే యది ।
పరత్ర రేతః పాయీ స రేతః కుణ్డే నిపాత్యతే ॥ 32





చాల ముండ్లుకలిగిన శాల్మలీనరకమున పడవేయబడును. స్వామితీర్థమున స్నానమాచరించిన యా నరకము ననుభవించడు. 23

పాషండమతము ననుసరించి ధర్మసూత్రముల ఖండించు రాజుకాని రాజభటుడుకాని వైతరిణీనదిలో పడవేయబడును. 24

స్వామి పుష్కరిణీ స్నానమున నా నరకము సంభవింపనేరదు. శూద్రస్త్రీసంగమముచే దుష్టుడైనవాడై ఆచారవ్యవహారములను వీడి 25

సిగ్గులేక వేదములను చదువక పశువువలె ప్రవర్తించుటలో మగ్నమగువాడు చీము బలము మూత్రము శ్లేష్మపిత్తాదులచే నిండిన 26

అతిభయంకర నరకమున యమకింకరులచే పడవేయబడును. స్వామితీర్థ స్నానమున నాతడు ఆ నరకమున పడవేయబడడు. 27

వేటయందలి యాశతో నెవడు వేటకుక్కలచేగాని, బాణములచేగాని యడవి మృగముల వేటాడునో యాతడు పరలోకమున యమకింకరులచే బాణసముదాయములచే గ్రుచ్చబడుచు 28

ప్రాణరోధమను నరకమున యమకింకరులచే పడవేయబడును. స్వామితీర్థమున స్నానమాచరించిన యా నరకము కలుగనేరదు. 29

ఓ ద్విజులారా! దంభాచారుడై, శాస్త్రానుష్ఠానములేనివాడై యజ్ఞంలో పశువులను వధించేవాడు పరలోకంలో విశసనమనే నరకంలో 30

యమకింకరులచే నరకబడుతాడు. స్వామిపుష్కరిణిలో స్నానం చేసినచో ఆ నరకంలో పడడు. 31

తనకు సరియైన జాతిలో పుట్టిన తన భార్యచేనెవడు రేతస్సు త్రాగించునో ఆతడు నరకమున రేతస్సునే త్రాగుచు రేతఃకుండమున పడవేయబడును. 32

స్నాతి చేత్పుష్కరిణ్యాం వై తస్మిన్నాఽసౌనిపాత్యతే ।
యో దస్యుర్మార్గమాశ్రిత్య గరదో గ్రామదాహకః ॥ 33

వణిగ్ద్రవ్యాపహారీ చ స పరత్ర ద్విజోత్తమాః ।
వజ్రదంష్ట్రాభిధే ఘోరే నరకే పాత్యతే చిరమ్ ॥ 34

స్నాతి చేత్స్వామితీర్థే తు తస్మిన్నాఽసౌ నిపాత్యతే ।
విద్యన్తే యాని చాన్యాని నరకాణి పరత్ర వై ॥ 35

తాని నాఽప్నోతి మనుజః స్వామితీర్థనిమజ్జనాత్ ।
పుష్కరిణ్యాం సకృత్స్నానాత్ అశ్వమేధఫలం లభేత్ ॥ 36

ఆత్మవిద్యా భవేత్సాక్షాత్ ముక్తి శ్చాపి చతుర్విధా ।
న పాపే రమతే బుద్ధిః న భవేద్దుఃఖమేవ వా ॥ 37

తులాపురుషదానేన యత్ఫలం లభతే నరైః ।
తత్ఫలం లభ్యతే పుమ్భిః స్వామితీర్థ నిమజ్జనాత్ ॥ 38

గోసహస్రప్రదానేన యత్పుణ్యం హి భవేత్ నృణామ్ ।
తత్పుణ్యం లభతే మర్త్యః స్వామితీర్థనిమజ్జనాత్ ॥ 39

ధర్మార్థకామమోక్షాణాం యం యమిచ్ఛతి పూరుషః ।
తం తం సద్యః సమాప్నోతి స్వామితీర్థనిమజ్జనాత్ ॥ 40

మహాపాతకయుక్తో వా యుక్తో వా సర్వపాతకైః ।
సద్యః పూతో భవేద్విప్రాః స్వామితీర్థనిమజ్జనాత్ ॥ 41

ప్రజ్ఞా లక్ష్మీర్యశః సమ్పత్ జ్ఞానం ధర్మో విరక్తతా ।
మనఃశుద్ధిర్భవే న్నౄణాం స్వామితీర్థనిషేవణాత్ ॥ 42





స్వామితీర్థస్నాన మా పాపకూపమునుండి రక్షించును, మార్గమున నిలచిదోచు కొనువాడును, విషము నొసంగినవాడును, గ్రామముల దహించినవాడును, 33

వర్తకుని ద్రవ్యము నపహరించినవాడు చనిపోయినపిమ్మట వజ్రదంష్ట్రమను ఘోర నరకమున పడవేయబడును. 34

స్వామిపుష్కరిణిలో స్నానమాచరించిన ఆ నరకము సంభవింప నేరదు. స్వామితీర్థస్నానముచే నింకనుమిగిలియున్న నరకము లేవియు దరిజేరజాలవు. 35

పుష్కరిణిలో ఒక పర్యాయము స్నానమాచరించిన మాత్రముననే అశ్వమేధయాగ మొనరించిన ఫలితము నందవచ్చును. 36

ఆత్మజ్ఞానము సాక్షాత్కరించును. నాలుగు విధములగు (సాలోక్య, సారూప్య, సామీప్య, సాయుజ్యము అనెడు) ముక్తియు కలుగును. పాపము నాచరించుటలో బుద్ధి కలుగనేరదు. దుఃఖమణువంతైనను కలుగనేరదు. 37

స్వామిపుష్కరిణీ స్నానముచే మనుజులు తులాపురుష దానముచే (మనుష్యుని తూచిన ద్రవ్యమును దానముచేయుట) లభించు ఫలముల పొందగలరు. 38

వేయిగోదానముల పుణ్యమును స్వామితీర్థస్నానముచే మనుజులు పొందగలుగు చున్నారు. 39

స్వామిపుష్కరిణీ స్నానముచే ధర్మ అర్థ కామ మోక్షములలో దేనిని కోరిన నది వెంటనే సిద్ధించును. 40

మహాపాతకములనొనరించినవాడైనను, సమస్తపాపములతోకూడిన వాడైనను స్వామిపుష్కరిణీస్నానముచే వెంటనేపవిత్రుడగును. 41

స్వామిపుష్కరిణీ స్నానముచే మంచిబుద్ధి, ఐశ్వర్యము, కీర్తి, సంపద, మోక్ష-జ్ఞానము, ధర్మము, వైరాగ్యము, మనో నైర్మల్యమనునవి సిద్ధించును. 42

బ్రహ్మహత్యాయుతఞ్చాపి సురాపానాయుతం తథా ।
అయుతం గురుదారాణాం గమనం పాపకారిణామ్ ॥ 43

స్తేయాయుతం సువర్ణానాం తత్సంసర్గాశ్చ కోటిశః ।
శీఘ్రం విలయమాయాన్తి యానితుల్యాని చాస్తికాః ॥ 44

బ్రహ్మహత్యాసమానాని సురాపానసమాని చ ।
గురుస్త్రీగమనేనాపి స్వామితీర్థనిమజ్జనాత్ ॥ 45

సువర్ణస్తేయతుల్యాని తత్సంసర్గసమాని చ ।
తాని సర్వాణి నశ్యన్తి స్వామితీర్థనిమజ్జనాత్ ॥ 46

## స్వామితీర్థమహిమాఽశ్రద్ధాలూనాం మహానరకప్రాప్తిః

ఉక్తేష్వేతేషు సన్దేహో న కర్తవ్యః కదాచన ।
జిహ్వాగ్రే పరశుం తప్తం ప్రక్షిపన్తి చ కిఙ్కరాః ॥ 47

అర్థవాదమిమం సర్వం బ్రువన్వై నరకం వ్రజేత్ ।
సూకరః స హి విజ్ఞేయః సర్వకర్మ బహిష్కృతః ॥ 48

అహో మౌర్ఖ్య మహామౌర్ఖ్యం అహో మౌర్ఖ్యం ద్విజోత్తమాః ।
స్వామితీర్థాభిధే తీర్థే సర్వపాతకనాశనే ॥ 49

అద్వైతజ్ఞానదే పుంసాం భుక్తిముక్తిప్రదాయిని ।
ఇష్టకామప్రదే నిత్యం తథైవాజ్ఞాననాశనే ॥ 50

స్థితేఽపి తద్విహాయాఽయం రమతేఽన్యత్ర వై జనః ।
అహో మోహస్య మాహాత్మ్యం మయా వక్తుం న శక్యతే ॥ 51

స్నాతస్య స్వామితీర్థే తు నాస్తికాద్భయమస్తి వై ।
స్వామితీర్థఞ్చ పశ్యన్తి తత్ర స్నాన్తి చ యే నరాః ॥ 52





కోట్లకొలది బ్రహ్మహత్యాపాతకములు, కల్లుత్రాగు పాపములు, గురునిభార్యను పొందు పాపములు. 43

బంగారమును దొంగిలించు పాపములు, అట్టి దొంగలతో సహవాసము నొనరించిన పాపములు స్వామితీర్థ స్నానముచే వెంటనే నశించును. 44

స్వామిపుష్కరిణీ స్నానముచే బ్రహ్మహత్యతో సమానమైన పాపములు, కల్లుత్రాగుటతో సమానమగు పాపములు, గురు భార్యను పొందుటవంటి పాపములు, బంగారమును దొంగిలించుటతో సమానమగు పాపములు. అట్టివారితో స్నేహము నాచరించుట వలన కలిగిన పాపములన్నియు భస్మీభూతములగుచున్నవి. 45,46

## స్వామితీర్థ మాహాత్మ్యమున నమ్మకము లేనివారికి సంభవించు పాపములు

ఈ పైన చెప్పిన విషయములలో సందేహించినవారి నాలుకపై యమకింకరులు బాగుగా కాలిన గండ్రగొడ్డలిని పడవేయుదురు. 47

ఈ పైన చెప్పిన స్వామిపుష్కరిణీ తీర్థమాహాత్మ్యమునంతయు కేవలము పొగడ్తయే యనువారు నరకము కేగుదురు. అట్టి మనుజుడు సమస్త విహితకర్మలను చేయుటకనర్హుడై వ్యర్థమగు పందివంటివాడని తెలియవలెను. 48

మహర్షిపుంగవులారా! సకలకల్మషహరమును 49

మనుజుల కద్వైత (సర్వము బ్రహ్మాత్మకమే) జ్ఞానమును కలిగించు నట్టియు, ఇహలోకమున భుక్తిని, చనిపోయినపిమ్మట మోక్షము నొసంగునట్టియు, ఇష్టములగు కోరికల నిచ్చునట్టియు, అజ్ఞానమును నశింపజేయు స్వామిపుష్కరిణి 50

యుండగా జనులు దానిని వీడి యితర విషయములయందాసక్తి కలిగియున్నారే. అయ్యో! ఎంత మూఢత్వమెంతమూఢత్వము. అజ్ఞానమునకుగల మహిమ నాకు వచింప శక్యముకానిది. 51

స్వామితీర్థమున స్నానమొనరించిన వానికి పాషండునివలన భయము లేనేలేదు కదా! స్వామితీర్థమును సేవించినను, అందు స్నానమాచరించినను 52

స్తువన్తి చ ప్రశంసన్తి స్పృశన్తి చ నమన్తి చ ।
న పిబన్తి హి తే స్తన్యం మాతౄణాం ద్విజపుఙ్గవాః ॥ 53

ఏవం వః కథితం విప్రాః స్వామితీర్థస్య వైభవమ్ ।
భుక్తిముక్తిప్రదం నృణాం సర్వపాపనిబర్హణమ్ ॥ 54

ఇతి శ్రీస్కాన్దపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే శ్రీస్వామిపుష్కరిణీ
తీర్థమహిమానువర్ణనం నామ ద్వితీయోఽధ్యాయః

# అథ తృతీయోఽధ్యాయః

## ధర్మగుప్త చరిత్ర వర్ణనమ్

### వ్యాజేన మిత్రద్రోహస్య మహాపాతకత్వ కథనమ్

**శ్రీ సూతః :-**
భూయోఽపి సమ్ప్రవక్ష్యామి స్వామితీర్థస్య వైభవమ్ ।
యుష్మాకమాదరేణాహం నైమిశారణ్యవాసినః ॥ 1

నన్దోనామ మహారాజః సోమవంశసముద్భవః ।
ధర్మేణ పాలయామాస సాగరాన్తాం ధరామిమామ్ ॥ 2

తస్య పుత్రః సమభవత్ ధర్మగుప్త ఇతి స్మృతః ।
రాజ్యరక్షాధురం నన్దో నిజపుత్రే నిధాయ సః ॥ 3

జితేన్ద్రియో జితాహారః ప్రవివేశ తపోవనమ్ ।
తాతే తపోవనం యాతే ధర్మగుప్తాభిధో నృపః ॥ 4

మేదినీం పాలయామాస ధర్మజ్ఞో నీతితత్పరః ।
ఈజే బహువిధైర్యజ్ఞైః దేవానిన్ద్రపురోగమాన్ ॥ 5





స్తోత్రములు రచించి చదివినను, దానిని పొగడినను తాకినను నమస్కరించినను ఓ బ్రాహ్మణశ్రేష్ఠులారా! వారు తిరిగి పుట్టరు. 53

బ్రాహ్మణోత్తములారా! మనుష్యులకు భుక్తి ముక్తిదాయకమును, సర్వకల్మష హరమునగు స్వామితీర్థ వైభవమును మీకు తెలిపితిని అని పలికెను. 54

ఇది శ్రీస్కాందపురాణమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమున శ్రీస్వామి పుష్కరిణీ
తీర్థమహిమను వర్ణించుటయనెడు రెండవ అధ్యాయము.

# మూడవ అధ్యాయము

## ధర్మగుప్త చరిత్ర

### నెపమున మిత్రద్రోహము మహాపాతకమని తెలుపుట

**సూతుడు :-**
నైమిశారణ్యమున వసించు శౌనకాది మహర్షులారా। మీ యందలి ఆదరముచే నేను స్వామితీర్థ వైభవమును మరల తెలిపెదను. 1

చంద్రవంశమున జన్మించిన నందుడను మహారాజు సముద్రముల వరకు వ్యాపించిన భూమండలమునంతను ధర్మముగా పరి పాలించెను. 2

ఆతనికి ధర్మగుప్తుడను పుత్రుడు జన్మించగా నాతనిపై రాజ్యపరిపాల నాభారము నుంచి నందుడు 3

ఇంద్రియములను జయించి శాస్త్రోక్తాహారములచే మాత్రమే శరీర పోషణనొనరించుకొనుచు తపోవనమున ప్రవేశించెను. తండ్రి తపోవనమున కేగినంతనే ధర్మగుప్తుడు 4

బ్రాహ్మణానాం దదౌ విత్తం క్షేత్రాణి చ బహూని సః ।
సర్వే స్వధర్మనిరతాః తస్మిన్ రాజని శాసతి ॥ 6

కదాచిన్నాఽభవత్పీడా తస్మింశ్చోరాదిసమ్భవా ।
కదాచిద్ధర్మగుప్తోఽయం ఆరుహ్య తురగోత్తమమ్ ॥ 7

వనం వివేశ విప్రేన్ద్రాః మృగయారసకౌతుకీ ।
తమాలతాలహిన్తాల కురవాకులదిఙ్ముఖే ॥ 8

విచచార వనే తస్మిన్ సింహవ్యాఘ్రభయానకే ।
మత్తాలికులసన్నాద సమ్మూర్ఛితదిగన్తరే ॥ 9

పద్మకల్హారకుముద నీలోత్పలవనాకులే ।
తటాకే రససమ్పూర్ణే తపస్విజనమణ్డితే ॥ 10

తస్మిన్వనే సఞ్చరతో ధర్మగుప్తస్య భూపతేః ।
అభూద్విభావరీ విప్రాః తమసాఽవృతదిఙ్ముఖా ॥ 11

రాజాఽపి పశ్చిమాం సన్ధ్యాం ఉపాస్య వినయాన్వితః ।
జజాప చ వనే తత్ర గాయత్రీం వేదమాతరమ్ ॥ 12

సింహవ్యాఘ్రాదిభీత్యాఽస్మిన్ వృక్షమేకం సమాశ్రితే ।
రాజపుత్రే తదభ్యాశం ఋక్షః సింహభయార్దితః ॥ 13

అన్వధావత వృక్షం తం ఏకః సింహో వనేచరః ।
అనుద్రుతః స సింహేన ఋక్షో వృక్షముపారుహత్ ॥ 14

ఆరుహ్య ఋక్షో వృక్షస్తం దదర్శ జగతీపతిమ్ ।
వృక్షస్థితం మహాత్మానం మహాబలపరాక్రమమ్ ॥ 15





ధర్మములను చక్కగా నెఱింగి నీతిమార్గముననే చరించుటయందాసక్తుడై భూమిని పరిపాలించెను. ఇంద్రుడు మొదలగు దేవతలను అనేక యజ్ఞములచే నారాధించెను5

బ్రాహ్మణులకు చాలధనమును మిక్కుటములగు భూములను దానమొసంగెను. ధర్మగుప్తుని రాజ్యపరిపాలనమున ప్రజలంద రును స్వవర్ణాశ్రమ ధర్మమునందే ఆసక్తి కలిగియుండిరి. 6

దొంగలు మొదలగు వారివలన నెన్నడును బాధకలుగలేదు. ఇట్లుండ నొకనాడు ధర్మగుప్తుడు మంచి గుఱ్ఱము నెక్కి 7

వేటయందాసక్తికలవాడై తాఫించవృక్షములు, తాటిచెట్లు, గిఱకతాడి చెట్లు, ఎఱ్ఱపూవుల పెద్దగోరింటచెట్లు పెరిగి దిక్కులయందు వ్యాపించియుండునట్టియు. 8

సింహములు పులులచే భయంకరమైనట్టియు, తేనెత్రాగి మదించిన తుమ్మెదల ఝుంకారము లచే దిక్కుల చివరలన్నియు మారుమ్రోగు చుండగా 9

పద్మములు, ఎఱ్ఱకలువలు, కలువలు, నల్లకలువల సముదాయము లచే వ్యాపింపబడి నట్టియు నీటితో చక్కగా నిండియున్న చెరువులు కలిగినట్టియు, తపోధనులచే నలంకరింపబడినట్టియు 10

వనమున సంచరించుచుండగా దిక్కులందంతటను నంధకారము వ్యాపించు నట్లుగా రాత్రి యాయెను. 11

రాజు వినయముగా సాయం సంధ్యావందన మాచరించి వేదమాతయగు గాయత్రిని జపించెను. 12

సింహములు పులుల భయముతో రాజపుత్రుడొక వృక్షము నెక్కగా నాతని సమీపముననే సింహమువలన మిక్కిలి భయపడుచు ఆ చెట్టువైపు పరుగెత్తుచున్న ఎలుగుబంటి యొకటి కానుపించెను. 13

అది అడవియందలి సింహము వెంబడించగా నా చెట్టుపైకెక్కెను. 14

ఉవాచ భూపతిం దృష్ట్వా ఋక్షో௨యం వనగోచరః ।
మా భీతిం కురు రాజేన్ద్ర! వత్స్యావో రజనీమిహ ॥ 16

మహాసత్త్వో మహాకాయో మహాదంష్ట్రః సమాకులః ।
వృక్షమూలం సమాయాతః సింహో௨యమతిభీషణః ॥ 17

రాత్ర్యర్ధం భజ నిద్రాం త్వం రక్ష్యమాణో మయోద్యతః ।
తతః ప్రసుప్తం మాం రక్ష శర్వర్యర్ధం మహామతే॥ 18

ఇతి తద్వాక్యమాకర్ణ్య సుప్తే నన్దసుతే హరిః ।
ప్రోవాచ ఋక్షం సుప్తో௨యం నృపో మే త్యజతా௨మితి॥ 19

తం సింహయబ్రవీదృక్షో ధర్మజ్ఞో ద్విజసత్తమాః ।
భవాన్! ధర్మం న జానీతే మృగరాజ! వనేచర ॥ 20

విశ్వాసఘాతినాం లోకే మహాకష్టం భవత్యహో ।
న హి మిత్రద్రుహాం పాపం నశ్యేద్యజ్ఞాయుతైరపి ॥ 21

బ్రహ్మహత్యాదిపాపానాం కథఞ్చిన్నిష్కృతిర్భవేత్ ।
విశ్వాసఘాతినాం పాపం న నశ్యేజ్జన్మకోటిభిః ॥ 22

నాహం మేరుం మహాభారం మన్యే పఞ్చాస్య! భూతలే ।
మహాభారమిమం మన్యే లోకవిశ్వాసఘాతుకమ్ ॥ 23

ఏవముక్తో௨థ ఋక్షేణ సింహస్తూష్ణీం బభూవ హ ।
ధర్మగుప్తే ప్రబుద్ధే తు ఋక్షః సుష్వాప భూరుహే ॥ 24

తతః సింహో௨బ్రవీద్భూపం ఏనం ఋక్షం త్యజస్వమే।
ఏవముక్తో௨థ సింహేన రాజా సుప్తమశఙ్కితః ॥ 25





ఆ భల్లూకమాచెట్టునెక్కి మహాత్ముడును మహాబలపరాక్రమవంతు డును చెట్టుపై నున్న రాజును జూచెను. 15

అట్లారాజును చూచి రాజేంద్రా! భయపడవలదు. ఈ రాత్రికిచట విశ్రమింతము. 16

మిక్కిలి బలముకలిగి పెద్ద శరీరము కలిగి భయంకరములగు కోరలుకలిగి మహాభయంకర మగు సింహము చెట్టుమొదటకు వచ్చినది. 17

ఓ బుద్ధిమంతుడా । నేను నిన్ను మిక్కిలి జాగరూకతతో రక్షింతును. సగము రాత్రివరకు నీవు నిద్రపొమ్ము. అనంతరము మిగిలిన రాత్రి యంతయు నిద్రించుచున్న నన్ను నీవు రక్షింపుము. 18

ఇట్లు పలికినంతనే రాజట్లే యగుగాక యని నిద్రించెను. అంత సింహము భల్లూకముతో-నిద్రించుచున్న రాజును నాకాహారముగా త్రోసివేయుమని యడిగెను. 19

ధర్మముల నెఱింగిన భల్లూకమామాటను విని "అడవియందు సంచరించు సింహరాజా! నీవు ధర్మము నెఱుంగవు. 20

చేసిన మేలును మరచువారికి గొప్ప ఆపద సంభవించును. అనేకవేల యజ్ఞముల నాచరించినను స్నేహితుల కొనరించిన పాపమునకు శాంతి కలుగనేరదు. 21

బ్రహ్మహత్యాదులవలన కలిగిన పాపముల కేవిధముననైన శాంతి కలుగవచ్చునే గాని నమ్మినవారిని మోసగించిన వారి పాపము కోటి జన్మలకైనను నశించదు. 22

సింహరాజా! భూమిలో మేరుపర్వతము బరువని నేను తలంచను. అంతకంటెను లోకమును నమ్మించి వంచించిన పాపమునే భారముగా తలతును. 23

అని భల్లూకము పలుకగనే సింహము మిన్నకుండెను. ధర్మగుప్తుడు సగము రాత్రి గడచి మేలుకొనినంతనే భల్లూకము చెట్టుమీదనే నిద్దురపోయెను. 24

స్వాఙ్కన్యస్తశిరస్కం తం ఋక్షం తత్యాజ భూతలే ।
పాత్యమానస్తతో రాజ్ఞా సమాలమ్బితపాదపః ॥ 26

ఋక్షః పుణ్యవశాత్ వృక్షాత్ న పపాత మహీతలే ।
స ఋక్షో నృప మభ్యేత్య కోపాద్వాక్యమభాషత ॥ 27

కామరూపధరో రాజన్! అహం భృగుకులోద్భవః ।
ధ్యానకాష్ఠాభిధో నామ్నా ఋక్షరూపమధారయమ్ ॥ 28

కస్మాదనాగసం సుప్తం అత్యాక్షీన్మాం భవాన్ నృప ।
మచ్ఛాపాదతిశీఘ్రం త్వం ఉన్మత్తశ్చర భూతలే ॥ 29

ఇతి శప్త్వా మునిర్భూపం తతః సింహమభాషత ।
న సింహస్త్వం మహాయక్షః కుబేరసచివః పురా ॥ 30

హిమవద్గిరిమాసాద్య కదాచిత్త్వం వధూసఖః ।
అజ్ఞానాద్గౌతమాభ్యాసే విహారమతనోర్ముదా॥ 31

గౌతమోఽప్యటజాద్దైవాత్ సమిదాహరణాయ వై ।
నిర్గతస్త్వాం వివసనం దృష్ట్వా శాపముదాహరత్ ॥ 32

యస్మాన్మమాశ్రమేఽద్యత్వం వివస్త్రః స్థితవానసి ।
అత స్సింహత్వమద్యైవ భవితా తే న సంశయః ॥ 33

ఇతి గౌతమశాపేన సింహత్వమగమత్పురా ।
కుబేరసచివో యక్షో భద్రనామా భవాన్ పురా ॥ 34

కుబేరో ధర్మశీలో హి తద్భృత్యాశ్చ తథైవ హి ।
అతః కిమర్థం త్వం హంసి మామృషిం వనగోచరమ్ ॥ 35





అంత సింహమారాజుతో భల్లూకమును నాకాహారముగ విడువుమని యడిగినంతనే ధర్మగుప్తుడేమియు సంకోచింపక 25

తన యొడిలో తలనుంచి నిద్రించుచున్న భల్లూకమును భూమిపై పడునట్లు త్రోసివేసెను. అట్లు రాజు పడద్రోయుచుండగా నా భల్లూకము చెట్టును పట్టుకొని 26

అదృష్టవశమున క్రింద పడకుండెను. అది రాజునొద్దకు వచ్చి కోపముతో 27

"రాజా! నేను నాకు వలయు రూపముల ధరించువాడను. భృగు వంశమున జన్మించితిని. నా పేరు ధ్యానకాష్ఠుడు, నేను భల్లూకరూపమును ధరించితిని 28

ఏమియు నపరాధము నొనర్పక నిద్రించుచున్న నన్నేల పడద్రోసి తివి? నా శాపమువలన నీవు వెంటనే పిచ్చివాడవై భూమిపై సంచరింపుము" 29

అన్ని యిట్లు రాజును శపించి సింహముతో – మృగరాజా। నీవు సింహముకావు మహాయక్షుడవు, మున్ను కుబేరుని మంత్రివి, 30

ఒకానొకప్పుడు నీవు నీ భార్యతోగూడ హిమవత్పర్వమునకేగి తెలియక గౌతముని కుటీర సమీపమున సంతోషముతో విహరించితివి. 31

గౌతమ మహర్షి దర్భలను తెచ్చుకొనుటకై దైవవశమున కుటీరము నుండి బయటకు వచ్చి వస్త్రవిహీనుడవై సంచరించుచుంటివి గాన నీవిపుడే సింహరూపము నందెదవు. సందియము వలద'ని శపించెను. 32

నా ఆశ్రమమందు వివస్త్రుడవై ఉండటం వల్ల నీవిపుడే సింహత్వమును నిస్సందేహముగా పొందెదవు 33

నీ పేరు మున్ను భద్రనాముడందురు, గౌతముని శాపవశమున పూర్వము కుబేరుని మంత్రివైన నీకీ రూపము కలిగినది. 34

కుబేరుడు ధర్మమునాచరించుటయే స్వభావముగా గలవాడు. అతని సేవకులునట్లే యుండవలెను. కావున నీవడవిలో సంచరించు ఋషినగు నన్నేల చంపజూచెదవు.

ఏతత్సర్వమహం ధ్యానాత్ జానామి హి మృగాధిప ।
ఇత్యుక్త్వో ధ్యానకాష్ఠేన త్యక్త్వా సింహత్వమాశు సః॥ 36

యక్షరూపం గతో దివ్యం కుబేరసచివాత్మకమ్ ।
ధ్యానకాష్ఠమసావాహ ప్రాఞ్జలిః ప్రణతో మునిమ్ ॥ 37

అద్య జ్ఞాతం మయా సర్వం పూర్వవృత్తం మహామునే ।
గౌతమః శాపకాలే మే శాపాన్తమపి చోక్తవాన్ ॥ 38

ధ్యానకాష్ఠేన సంవాదః ఋక్షరూపేణ తే యదా ।
తదా నిర్ధూయ సింహత్వం యక్షరూపమవాప్స్యసి ॥ 39

ఇతి మామబ్రవీద్బ్రహ్మన్ గౌతమో మునిపుఙ్గవః ।
అద్య సింహత్వనాశాన్మే జానామి త్వాం మహామునే ॥ 40

ధ్యానకాష్ఠాభిధం శుద్ధం కామరూపధరం సదా ।
ఇత్యుక్త్వా తం ప్రణమ్యాథ ధ్యానకాష్ఠం స యక్షరాట్ ॥ 41

విమానవరమారుహ్య ప్రయయావలకాపురీమ్ ।
ఉన్మత్తరూపం తం దృష్ట్వా మన్త్రిణస్తు నృపోత్తమమ్ ॥ 42

పితుస్సకాశమానిన్యుః రేవాతీరే నృపోత్తమమ్ ।
తస్మై నివేదయామాసుః మతిభ్రంశం సుతస్య చ ।
జ్ఞాత్వా తు పుత్రవృత్తాన్తం పితా వై నన్దనస్తదా ॥ 43

## జైమినివాక్యాత్త్వాత్ స్వామితీర్థస్నాతస్య ధర్మగుప్తస్యోన్మాదనివృత్తిః

పుత్రమాదాయ సహసా జైమినేరన్తికం యయౌ ।
తస్మై నివేదయామాస పుత్రవృత్తాన్తమాదితః ॥ 44





ఇది యంతయు నాకు ధ్యానమువలన తెలిసినద'ని భల్లూక రూపుడగు ధ్యానకాష్ఠుడు
తెలుపుచుండగనే వెంటనే ఆ యక్షుడు సింహరూపమును విడిచి 36

కుబేరుని మంత్రియగు యక్షరూపమును పొందెను. ధ్యాన కాష్ఠమహర్షికి
వందనమాచరించి 37

మునీంద్రా! నా పూర్వజన్మవృత్తాంతమంతయును ఇపుడు తెలిసినది. గౌతముడు
శాపమునిచ్చునపుడే నాకు శాపము పోవుటనుకూడ. 38

నీవు భల్లూకరూపుడగు ధ్యానకాష్ఠునితో సంభాషించినపుడు నీ సింహరూపము
పోయి యక్షరూపమును పొందెదవ'ని అనుగ్రహించెను. 39

నేడు నాకు సింహరూపము పోవుటచే నీవు మహామునివనియు, 40

ఇష్టమువచ్చిన రూపములను ధరించువాడనియు ధ్యానకాష్ఠుడను పేరుగల
మహర్షివనియు పవిత్రుడవనియు తెలిసికొంటిన'ని మరల నమస్కరించి 41

గొప్ప విమానమునెక్కి అలకాపురికేగెను. పిచ్చివాని వేషమునున్న రాజేంద్రునిగాంచి
మంత్రులు 42

రేవాతీరమున తపమాచరించుచున్న తండ్రివద్దకాతనిని తీసికొని వచ్చి తమ
కుమారునకు మతిచెడినద'ని విన్నవించిరి. అపుడు తండ్రియగు నందనుండు
కుమారుని వృత్తాంతము నెఱింగి 43

## జైమిని మహర్షి తెలుపగా స్వామిపుష్కరిణిలో స్నానమాచరించుటచే ధర్మగుప్తునకు పిచ్చిపోవుట

పుత్రుని తోడ్కొని జైమినిమహర్షి వద్దకేగి పుత్రుని వృత్తాంతమును మొదటి నుండియు
విన్నవించుకొనెను. 44

భగవన్! జైమినే! పుత్రో మమాద్యోన్మత్తతాం గతః ।
అస్యోన్మాదవినాశాయ బ్రూహ్యుపాయం మహామునే ॥ 45

ఇతి పృష్టశ్చిరం దధ్యౌ జైమినిర్మునిపుఙ్గవః ।
ధ్యాత్వా తు సుచిరం కాలం నృపనన్దనమబ్రవీత్ ॥ 46

ధ్యానకాష్ఠస్య శాపేన హ్యున్మత్తస్తే సుతోఽభవత్ ।
తస్య శాపస్య మోక్షార్థం ఉపాయం ప్రబ్రవీమి తే ॥ 47

సువర్ణముఖరీతీరే వేఙ్కటో నామ పర్వతే ।
సర్వపాపహరే పుణ్యే నానాధాతువినిర్మితే ॥ 48

స్వామిపుష్కరిణీ చేతి తీర్థమస్తి మహత్తరమ్ ।
పవిత్రాణాం పవిత్రం హి మఙ్గళానాఞ్చ మఙ్గళమ్ ॥ 49

శ్రుతిసిద్ధం మహాపుణ్యం బ్రహ్మహత్యాదిశోధకమ్ ।
నీత్వా తత్ర సుతం తేఽద్య స్నాపయస్వ మహామతే ॥ 50

ఉన్మాదస్తత్క్షణా దేవ తస్య నశ్యేన్న సంశయః ।
ఇత్యుక్తస్తం ప్రణమ్యాసౌ జైమినిం మునిపుఙ్గవమ్ ॥ 51

నన్దః పుత్రం సమాదాయ స్వామిపుష్కరిణీం యయౌ ।
తత్ర చ స్నాపయామాస పుత్రం నియమపూర్వకమ్ ॥ 52

స్నానమాత్రాత్తతః సద్యో నష్టోన్మాదోఽభవత్సుతః ।
స్వయం సస్నౌ స నన్దోఽపి స్వామిపుష్కరిణీజలే ॥ 53

ఉషిత్వా దినమేకన్తు సహపుత్రః పితా తదా ।
సేవిత్వా వేఙ్కటేశంచ శ్రీనివాసం కృపానిధిమ్ ॥ 54





మరియు స్వామీ! పిచ్చివాడగు నా పుత్రునకు పిచ్చితొలంగు నుపాయమును తెలుపుమని ప్రార్థింపగా 45

మునిశ్రేష్ఠుడైన జైమినిమహర్షి చాల కాలము ధ్యానించి రాజుతో నిట్లు పలికెను. 46

ధ్యానకాష్ఠుని శాపమున నీ పుత్రుడు పిచ్చివాడాయెను, ఆ శాపముపోవు ఉపాయమును తెలుపుచున్నాను. 47

సువర్ణముఖరీ తీరమున సకల పాపవినాశకరమును, పవిత్రమును, అనేక గైరికాదిధాతువులచే నిర్మింపబడిన వేంకటాచలము కలదు. 48

దానిపై స్వామిపుష్కరిణియను గొప్ప తీర్థరాజము కలదు. అది పవిత్ర వస్తువులలో పవిత్రమైనది. మంగళప్రదవస్తువులలో మంగళ ప్రదమైనది. 49

వేదములయందు ప్రసిద్ధికెక్కినది. గొప్ప పుణ్యమునొసంగునది. బ్రహ్మహత్యాది పాపముల పరిహరించునది. నీ పుత్రునచ్చటకు తోడ్కొనిపోయి స్నానము చేయించిన 50

పిచ్చి వెంటనే తగ్గుననుటలో సందియములేద’ని తెలుపగా రాజామహర్షికి నమస్కరించి 51

తన పుత్రునితో స్వామిపుష్కరిణికేగి అందు పుత్రుని యథా శాస్త్రముగ స్నానముచేయించెను. 52

వెంటనే పుత్రునకు పిచ్చి తొలగిపోయెను. రాజు కూడ స్వామిపుష్కరిణిలో స్నానమాచరించి 53

పుత్రునితో గూడ ఒక దినమచ్చటనుండి దయాసముద్రుడును శ్రియఃపతియగు వేంకటేశుని సేవించి 54

పుత్రమాపృచ్ఛ్య నన్దస్తం ప్రయయౌ తపసే వనమ్ ।
గతే పితరి పుత్రోఽపి ధర్మగుప్తో నృపో ద్విజాః! ॥ 55

ప్రదదౌ వేఙ్కటేశస్య బహువిత్తాని భక్తితః ।
బ్రాహ్మణేభ్యో ధనం ధాన్యం క్షేత్రాణి చ దదౌ తదా ॥ 56

ప్రయయౌ మన్త్రిభిస్సార్ధం స్వాం పురీం తదనన్తరమ్ ।
ధర్మేణ పాలయామాస రాజ్యం నిహతకణ్టకమ్ ॥ 57

పితృపైతామహం విప్రాః ధర్మగుప్తోఽతిధార్మిక ః ।
ఉన్మాదైరప్యపస్మారైః గ్రహైర్దుష్టైశ్చ యే నరాః ॥ 58

గ్రస్తా భవన్తి విప్రేన్ద్రాః తేఽపి చాత్ర నిమజ్జనాత్ ।
పుష్కరిణ్యాం విముక్తాస్స్యుః సత్యం సత్యం వదామ్యహమ్॥ 59

స్వామిపుష్కరిణీం త్యక్త్వా తీర్థమన్యద్వ్రజేత్తు యః ।
స్నిగ్ధం స గోపయస్త్యక్త్వా స్నుహీక్షీరం ప్రయాచతే ॥ 60

స్వామితీర్థం స్వామితీర్థం స్వామితీర్థమితి ద్విజాః । ।
త్రిః పఠన్తో నరా ఏవం యత్ర క్వాపి జలాశయే ॥ 61

స్నాన్తి సర్వే నరాస్తే వై యాస్యన్తి బ్రహ్మణః పదమ్ ।
ఏవం వః కథితా విప్రా! ధర్మగుప్తకథా శుభా ।
యస్యాః శ్రవణమాత్రేణ బ్రహ్మహత్యా వినశ్యతి ॥ 62

ఇతి శ్రీస్కాన్దపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
స్వామిపుష్కరిణీ మహిమానువర్ణనం
నామ తృతీయోఽధ్యాయః.





పుత్రుని యనుమతిపై తపమొనరింపలెనని తపోవనమున కేగెను. అనంతరము ధర్మగుప్తుడు 55

వేంకటేశునకు భక్తితో ననేక విధములుగా ధనమును, బ్రాహ్మణు లకు ధనధాన్యములను, భూములను సమర్పించి 56

తన మంత్రులతోగూడ తన పట్టణమునకేగెను. తాతతండ్రుల వలన సంరక్షింపబడిన రాజ్యమును. తానును పరమ ధార్మికుడై శత్రుబాధలు, ఈతిబాధలు 57

లేకుండునట్లుగా పరిపాలించెను. పిచ్చిపట్టినవారు, మూర్ఛరోగులు, దుష్టగ్రహపీడితులు 58

ఈ స్వామిపుష్కరిణిలో స్నానమాచరించినవాని పీడతొలగును. ఇది ముమ్మాటికిని నిజమని పలుకుచున్నాను. 59

స్వామిపుష్కరిణిని వీడి ఇతరతీర్థముల కేగినవారు చిక్కని తీయని ఆవుపాలను వదలి జెముడి పాలను కోరునట్లే యగును. 60

"స్వామిపుష్కరిణి, స్వామిపుష్కరిణి, స్వామిపుష్కరిణి" యని ముమ్మారుచ్చరించి ఏ నదిలో స్నానమాచరించినను 61

వారందరును మోక్షమునందుచున్నారు. శౌనకాది మహర్షులారా। పవిత్రమగు ధర్మగుప్త చరిత్రమును వింటిరిగదా! దీనిని వినినంతనే బ్రహ్మహత్యవలన కలిగిన పాపము సాంతముగ నశించును. 62

ఇది శ్రీస్కాందపురాణమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున
స్వామిపుష్కరిణి మహిమను వర్ణించుటయనెడు
మూడవ అధ్యాయము.

# అథ చతుర్థోఽధ్యాయః

## సుమత్యాఖ్యద్విజవృత్తాన్తః

శ్రీసూతః :-

భో భో తపోధనా స్సర్వే నైమిశారణ్యవాసినః ।
స్వామితీర్థస్య మాహాత్మ్యం భూయోఽపి ప్రవదామ్యహమ్॥ 1

పురా కిరాతీసంసర్గాత్ సుమతిః బ్రాహ్మణస్సురామ్ ।
పీతవాన్ పుష్కరిణ్యాం స స్నాత్వా పాపాద్విమోచితః ॥ 2

ఋషయః :-

సుమతిః కస్య పుత్రోఽసౌ కథం స చ సురాం పపౌ ।
కథం కిరాత్యాసక్తోఽభూత్ సూత! పౌరాణికోత్తమ ॥
సర్వేషాం విస్తరాదేతత్ వద త్వం కృపయాఽధునా ॥ 3

శ్రీ సూతః :-

మహారాష్ట్రాభిధే దేశే బ్రాహ్మణః కశ్చిదాస్తికః ।
యజ్ఞదేవ ఇతి ఖ్యాతో వేదవేదాఙ్గపారగః ॥ 4

దయాలురాతిథేయశ్చ శివనారాయణార్చకః ।
సుమతిర్నామ పుత్రోఽభూ ద్యజ్ఞదేవస్య తస్య వై ॥ 5

పితరం స పరిత్యజ్య భార్యామపి పతివ్రతామ్ ।
ప్రయయావుత్కలే దేశే విటగోష్ఠీపరాయణః ॥ 6

కాచిత్కిరాతీ తద్దేశే వసన్తీ యువమోహినీ ।
యూనాం సమస్తద్రవ్యాణి ప్రలోభ్య జగృహే చిరమ్ ॥ 7





# నాల్గవ అధ్యాయము

## సుమతి యను బ్రాహ్మణుని వృత్తాంతము

శ్రీసూతుడు :-

శౌనకాది మహామునులతో-నైమిశారణ్యమున నివసించు మహర్షులారా! స్వామిపుష్కరిణీ తీర్థమాహాత్మ్యమును మరల తెలిపెదను, 1

పూర్వము సుమతియను బ్రాహ్మణుడు బోయదాని స్నేహమువలన కల్లుత్రాగియు స్వామిపుష్కరిణీతీర్థమున స్నానముచేసి పాపము నుండి విముక్తుడయ్యెను. ఇట్లు తెలుపగా

మహర్షులు :-

పురాణములను చెప్పువారలలో నగ్రగణ్యుడవగు సూతా! సుమతి ఎవరి పుత్రుడు? ఎందులకు సురాపానము చేసెను? ఎట్లు బోయదానియందాసక్తి కలవాడాయెను? నీవు దయతో మాకందరి కిపుడీ చరిత్రను వివరముగా తెలుపుమని మహర్షులడుగగా 3

సూతుడిట్లు చెప్పనారంభించెను :-

మహారాష్ట్రదేశమున భగవంతునియందును, శాస్త్రములయందును విశ్వాసము కలిగి వేదవేదాంగములు చక్కగా సొంతముగ చదివినట్టియు. 4

దయకలవాడును, అతిథులనారాధించుటలో ఆరితేరినవాడును. శివకేశవుల నిరువురను సేవించువాడునగు యజ్ఞదేవుడను బ్రాహ్మణు డుండెను. అతనికి సుమతియనుపుత్రుడుండెను. 5

ఒకప్పుడు సుమతి తండ్రిని పతివ్రతయగు భార్యను విడిచి వేశ్యా సల్లాపసంసక్తుడై ఉత్కలదేశమున కేగెను. 6

అచ్చట యువకులను మోహింపచేయుచు వారి సమస్తవస్తు సము దాయమును తీసికొనుచు నొక బోయవనిత నివసించుచుండెను. 7

తస్యా గృహం స ప్రయయౌ సుమతిర్బ్రాహ్మణాధమః ।
సుమతిం సా చ జగ్రాహ కిరాతీ నిర్ధనం ద్విజమ్ ॥ 8

తయా యుక్తోఽథ సుమతిః తత్సంయోగైకతత్పరః ।
ఇతస్తతశ్చోరయిత్వా బహుద్రవ్యాణి సన్తతమ్ ॥ 9

## సుమత్యాఖ్య ద్విజస్య కిరాతీసంగాత్ మహాపతక ప్రాప్తిః

దత్త్వా తయా చిరం రేమే తద్గృహే బుభుజే చ సః ।
ఏకేన చషకేణాసౌ తయా సహ సురాం పపౌ ॥ 10

ఏవం స బహుకాలం వై రమమాణస్తయా సహ ।
పితరౌ నిజపత్నీఞ్చ నాస్మరద్విషయాతురః ॥ 11

స కదాచిత్కిరాతైస్తు చౌర్యం కర్తుం యయౌ సహ ।
విప్రస్య కస్యచిద్గేహే సో ఽపి కైరాత వేషభృత్ ॥ 12

## బ్రాహ్మణ వధః దుర్విమోచ బ్రహ్మహత్యానిదానమ్

యయౌ చోరయితుం ద్రవ్యం సాహసీ ఖడ్గహస్తవాన్ ।
తద్గృహస్వామినం విప్రం హత్వా ఖడ్గేన సాహసాత్ ॥ 13

సమాదాయ బహు ద్రవ్యం కిరాతీభవనం యయౌ ।
తం యాన్తమనుయాతిస్మ బ్రహ్మహత్యా భయఙ్కరీ ॥ 14

నీలవస్త్రధరా భీమా భృశం రక్తశిరోరుహా ।
గర్జన్తీ సాట్టహాసం సా కమ్పయన్తీ చ రోదసీ ॥ 15

అనుద్రుతస్తయా సోఽయం బభ్రామ జగతీతలే ।
ఏవం భ్రమన్ భువం సర్వం కదాచిత్సుమతి స్స్వయమ్ ॥ 16





బ్రాహ్మణత్వము పూర్తిగానశించిన సుమతి ఆమె యింటికేగెను. ధనము లేకున్నను ఆ బ్రాహ్మణునా బోయవనిత స్వీకరించెను. 8

సుమతి ఆ బోయదానిని కూడి దాని సహవాసమునందే యాసక్తి కలిగి సదా అటు నిటు తిరుగుచు చాలవస్తువులను దొంగిలించి 9

## సుమతియను బ్రాహ్మణునకు బోయవనిత సహవాసమున మహా పాతకము సంభవించుట

ఆమె కొసంగి చాలకాలమామెతో సుఖించుచు యామె యింటనే భుజించుచుండెను. అంతియేకాక ఒకే గిన్నెలోని కల్లును ఆమె త్రాగగా నాతడును త్రాగెను. 10

ఇట్లాతడామెతో క్రీడించుచు భోగలాలసుడై తల్లిదండ్రులను, భార్యను తలంచకుండెను. 11

అతడొకనాడు బోయవారితో తానును బోయవాని వేషముతో నొక బ్రాహ్మణుని యింట దొంగతనమునకై యేగెను. 12

## బ్రాహ్మణుని చంపుట ఘోరమైన బ్రహ్మహత్యకు కారణము

అతని చేతిలో ఖడ్గముకూడ నుండెను. అతడాఖడ్గముతో నా గృహ యజమానియగు బ్రాహ్మణుని సాహసముగా చంపివేసెను. 13

అనంతరం మాయింటిలోని ద్రవ్యమునంతను దొంగిలించి బోయవనిత యింటి కేగుచుండగా భయంకరమైనదియు, 14

నల్లని వస్త్రములను ధరించినదియు, మిక్కలి యెఱ్ఱనగు జుట్టుకల బ్రహ్మహత్య పకపకమని గట్టిగానవ్వుచు గర్జించుచు భూమ్యాకాశములను కంపింపజేయుచు నాతనిని వెంబడించెను. 15

ఆతడామెచే వెంబడింపబడుచు ప్రపంచమంతయు తిరుగుచు 16

స్వగ్రామం ప్రయయౌ భీత్వా విప్రబన్ధుర్దురాత్మవాన్ ।
అనుద్రుతస్తయా భీతః ప్రయయౌ స్వగృహం ప్రతి ॥ 17

బ్రహ్మహత్యాప్యనుద్రుత్య తేన సాకం గృహం యయౌ ।
పితరం రక్ష రక్షేతి సుమతి శ్శరణం యయౌ ॥ 18

'మాభైషీ'రితి తం ప్రోచ్య పితా రక్షితుముద్యతః ।
తదానీం బ్రహ్మహత్యేయం తత్తాతం ప్రత్యభాషత ॥ 19

బ్రహ్మహత్యా :-
మైవ త్వం ప్రతిగృహ్ణీష్వ యజ్ఞదేవ! ద్విజోత్తమ ।
అసౌ సురాపీ స్తేయీ చ బ్రహ్మహా చాతిపాతకీ ॥ 20

మాతృద్రోహీ పితృద్రోహీ భార్యాత్యాగీ చ పాతకీ ।
కిరాతీసఙ్గదుష్టశ్చ హ్యేనం ముఞ్చ దురాత్మకమ్ ॥ 21

గృహ్ణాసి చేదిమం విప్ర మహాపాతకినం సుతమ్ ।
త్వద్భార్యామస్య భార్యాఞ్చ త్వాఞ్చ పుత్రమిమం ద్విజ॥ 22

భక్షయిష్యామి వంశఞ్చ తస్మాన్ముఞ్చ సుతం త్విమమ్ ।
ఇమం త్యజసి చేత్పుత్రం యుష్మాన్ ముఞ్చామి సామ్ప్రతమ్॥ 23

నైకస్యార్థే కులం హన్తుం అర్హసి త్వం మహామతే ।
ఇత్యుక్త : స తయా తత్ర యజ్ఞదేవోఽబ్రవీచ్చ తామ్ ॥ 24

యజ్ఞదేవః :-
బాధతే మాం సుతస్నేహః కథమేనం పరిత్యజే ।
బ్రహ్మహత్యా తదాకర్ణ్య ద్విజోక్తం తమభాషత ॥ 25

అయం హి పతితో భూత్వా వర్ణాశ్రమబహిష్కృతః ।
పుత్రేఽస్మిన్ మా కురు స్నేహం నిన్దితం తస్య దర్శనమ్ ॥ 26





దుర్మార్గుడగు భ్రష్టబ్రాహ్మణుడు తన గ్రామమమునకేగి తన యింటికేగెను. 17

బ్రహ్మహత్యయు బ్రాహ్మణుడయ్యు బ్రాహ్మణవర్ణాశ్రమ ధర్మములను వీడి శూద్రుడై దురాచారపరుడగు నా బ్రాహ్మణునితో గూడ నాతని యింటికేగెను. సుమతి తండ్రిని రక్షింపుము రక్షింపుమని శరణు వేడెను. 18

తండ్రి పుత్రుని భయపడవలదని పలికి రక్షించుటకు ప్రయత్నించగా నపుడు బ్రహ్మహత్య యాతని తండ్రితో 19

బ్రహ్మహత్య :-
బ్రాహ్మణశ్రేష్ఠా! యజ్ఞదేవ! నీవు వీనిని పరిగ్రహింపవలదు. ఈతడు కల్లు త్రాగువాడు, దొంగతనము నొనరించువాడు, బ్రహ్మహత్య నొనరించువాడు మిక్కిలి పాపాత్ముడు, 20

మాతాపితరులకు ద్రోహమొనరించినవాడు, భార్యనువిడచిన పాపి, బోయవనితతో స్నేహమొనరించి దుర్మార్గుడయినవాడు కాన నీ పాపాత్ముని విడచివేయుము. 21

అట్లు కానిచో నీ భార్యను, ఈతని భార్యను, నిన్ను, నీ పుత్రుని 22

మీ వంశమును మ్రింగివేయుదును. కావున నీ పుత్రుని వదలిపెట్టుము. వీనిని మీరు విడచిన నేను మిమ్మిపుడే విడచెదను. 23

ఒక్కని నిమిత్తముగా నీవు కులమును నాశనమొనరింపవలద'ని పలుకగా యజ్ఞదేవుడామెతో 24

యజ్ఞదేవుడు :-
నన్ను పుత్రునియందలి స్నేహము బాధించుచున్నది. ఈతని నెట్లు విడువగలను అనెను. అంతట బ్రహ్మహత్య ఆ మాటకు 25

వీడు వర్ణాశ్రమ ధర్మములవీడిన దుర్మార్గుడు, వీనియందు ప్రీతినుంచకుము. వీనిని చూచుటయు గర్హించతగినదియే. 26

ఇత్యుక్త్వా బ్రహ్మహత్యా సా యజ్ఞదేవస్య పశ్యతః ।
తలేన ప్రజహారస్య పుత్రం సుమతినామకమ్ ।
రురోద 'తాత తాతే'తి పితరం ప్రబ్రువన్ ముహుః ॥ 27

### సుమతిం ప్రతి దుర్వాసః కథిత బ్రహ్మ హత్యాముక్త్యుపాయః

రురుదు ర్జనకో మాతా భార్యాఽపి సుమతేస్తదా ।
ఏతస్మిన్నన్తరే తత్ర దుర్వాసాః శఙ్కరాంశజః ॥ 28

దిష్ట్యా సమాయయౌ యోగీ ధార్మికో మునిసత్తమః ।
యజ్ఞదేవోఽథ తం దృష్ట్వా మునిం రుద్రావతారకమ్॥ 29

స్తుత్వా ప్రణమ్య శరణం యయాచే పుత్రకారణాత్ ।
దుర్వాస! స్త్వం మహాయోగిన్ సాక్షాద్వై శఙ్కరాంశకః ॥ 30

త్వద్దర్శనమపుణ్యానాం భవితా న కదాచన ।
బ్రహ్మహా చ సురాపీ చ స్తేయీ చాభూత్సుతో మమ ॥ 31

ఏనం ప్రహర్తు మాయాతా బ్రహ్మహత్యాఽపి వర్తతే ।
భూయాద్యథా మే పుత్రోఽయం మహాపాతకమోచితః ॥ 32

ఘోరా చ బ్రహ్మహత్యేయం యథా శీఘ్రం లయం వ్రజేత్॥
తముపాయం వదస్వాద్య మమ పుత్రే దయాం కురు॥ 33

అయమేవ హి పుత్రో మే నాన్యోఽస్తి తనయో మునే! ।
అస్మిన్ మృతే తు వంశో మే సముచ్ఛిద్యేత మూలతః ॥ 34

తతః పితృభ్యః పిణ్డానాం దాతాఽపి న భవేద్ధ్రువమ్ ।
తతః కృపాం కురుష్వ త్వం అస్మాసు భగవన్ మునే ॥ 35

ఇత్యుక్తః స తదోవాచ దుర్వాసాః శఙ్కరాంశకః ।
ధ్యాత్వాఽథ సుచిరం కాలం యజ్ఞదేవం ద్విజోత్తమమ్ ॥ 36





అని పలికి యజ్ఞదేవుడు చూచుచుండగనే అరచేతితో సుమతిని గట్టిగాకొట్టెను. సుమతియు తండ్రీ! తండ్రీయని పలుకుచు గట్టిగా నేడ్చెను, 27

### సుమతికి దుర్వాసుడు బ్రహ్మహత్య పోవునుపాయమును తెలుపుట

సుమతి, తల్లిదండ్రులను భార్యయు కూడ నాతని స్థితికి విలపించ సాగిరి. 28

ఇంతలో రుద్రాంశ సంభూతుడును, యోగాభ్యాసపరుడును, మునిశ్రేష్ఠుడగు దుర్వాసుడదృష్ట వశమున నచ్చటికేతెంచెను. రుద్రునియవతారమూర్తియగు నా దుర్వాసునిగాంచి యజ్ఞదేవుడు 29

అతనిని స్తుతించి, నమస్కరించి పుత్రునికొరకై శరణుజొచ్చుచు 'దుర్వాసా మీరు యోగీంద్రులు, సాక్షాత్తుగా శంకరుని యంశమున నవతరించినవారు. 30

పాపాత్ములకు మీ దర్శనభాగ్యము కలుగనేరదు. నాపుత్రుడు బ్రహ్మహత్య నొనరించినవాడు, కల్లు త్రాగినవాడు, దొంగతనము నొనర్చినవాడు 31

వీనిని చంపుటకు బ్రహ్మహత్య వచ్చియున్నది. నా పుత్రుని బ్రహ్మహత్యా పాతకమెట్లు విడుచును? 32

భయంకరమగు నీ బ్రహ్మహత్య శీఘ్రముగా నెట్లు నశించును? అయ్యా! నా పుత్రునియందు దయయుంచి యుపాయమును తెలుపుడు. 33

నాకీతడొక్కడే పుత్రుడు. నాకితర సంతానములేదు. ఈతడు చనిపోయిన నా వంశము పూర్తిగా నశించిపోవును. 34

అటుపిమ్మట పితృదేవతలకు పిండముల నొసంగువారుండబోరు. ఇది నిశ్చయము. కావున మహానుభావా! మాయందు దయను చూపుమని ప్రార్థింపగా 35

శంకరుని యంశవలన పుట్టిన దుర్వాసుడు చాలాకాలమాలోచించి యజ్ఞదేవునితో 36

దుర్వాసః :-
యజ్ఞదేవ కృతం పాపం అతిక్రూరం సుతేన తే ।
నాస్య పాపస్య శాన్తిః స్యాత్ ప్రాయశ్చిత్తాయుతైరపి ॥ 37

తథాఽపి తే సుతస్యాహం తస్య పాపస్య శాన్తయే ।
ప్రాయశ్చిత్తం వదిష్యామి శృణు నాన్యమనా ద్విజ! ॥ 38

## సుమతేః స్వామిపుష్కరిణీస్నానాత్ బ్రహ్మహత్యావిముక్తిః

వేఙ్కటాద్రౌ మహాపుణ్యే సర్వపాతకనాశనే ।
స్వామిపుష్కరిణీ చేతి వర్తతే మఙ్గళప్రదా ॥ 39

స్నాతి చేత్తవ పుత్రోఽయం పాతకాన్ముచ్యతే క్షణాత్ ।
ఏవం శ్రుత్వా మునేర్వాక్యం యజ్ఞదేవో మహామతిః ॥ 40

పుత్రమాదాయ సుమతిం స్వామిపుష్కరిణీం గతః ।
స్నాపయామాస సుమతిం హత్యయా పీడితం సుతమ్ ॥ 41

ఆకాశవాణీ తం విప్రం ఉవాచ మధురస్వరా ।
యజ్ఞదేవ! మహాభాగ! స్నానేనానేన సువ్రత! ॥ 42

పూతోఽభవత్తవ సుతః సంశయం మా కృథా ద్విజ ।
ఏవం ప్రభావం తత్తీర్థం పాపవృక్షకుఠారకమ్ ॥ 43

ఏవం వః కథితం విప్రాః ఇతిహాసం పురాతనమ్ ।
శృణ్వతాం పఠతాఞ్చాఽపి వాజపేయఫలం లభేత్ ॥ 44

ఇతి శ్రీస్కాన్దపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే శ్రీస్వామిపుష్కరిణీ
తీర్థమహిమానువర్ణనం నామ చతుర్థోఽధ్యాయః.





దుర్వాసుడు :-
యజ్ఞదేవా! నీ పుత్రుడొనరించిన పాపమతిక్రూరమైనది. ఈ పాపమునకు అనేక ప్రాయశ్చిత్తములచేనైనను శాంతి లేదు. 37

అయినను నీ పుత్రునకు నేనా పాపవిముక్తికై ప్రాయాశ్చిత్తమును తెలిపెదను. సావధానముగా వినుము. 38

## స్వామిపుష్కరిణిలో స్నానము చేయుటచే సుమతికి బ్రహ్మహత్య పోవుట

మహాపవిత్రమును, సకలపాప వినాశనకరమునగు శ్రీ వేంకటా చలమున సకల శుభములనొసంగు స్వామిపుష్కరిణి కలదు. 39

అందు నీ పుత్రుడు స్నానమాచరించిన బ్రహ్మహత్యాపాతకము క్షణములో నశించు'నని తెలుపగా 40

బ్రహ్మహత్యాపాతకముచే పీడింపబడుచున్న సుమతి యను తన పుత్రుని తీసికొనిపోయి స్వామిపుష్కరిణిలో స్నానముచేయించెను. 41

అంతలో "యజ్ఞదేవా! మహానుభావా! సచ్చరిత్రా! ఈ స్వామిపుష్కరిణీ స్నానముచే 42

నీ పుత్రుడు పవిత్రుడాయెను. సంశయింపకుమ"ని ఆకాశవాణి తీయనిపలుకులతో పలికెను. ఇట్లు స్వామిపుష్కరిణి పాపములనెడు మహావృక్షములకు గండ్రగొడ్డలి వంటిది. 43

శౌనకాది మహామునులారా! ఇట్లు మీకు పురాతనమైన చరిత్రను తెలిపితిని. ఇది వినినవారికిని, చదివినవారికిని వాజపేయయాగ ఫలితము చేకూరును. 44

ఇది స్కాందపురాణమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున
స్వామిపుష్కరిణీతీర్థమహిమను వర్ణించుటయనెడు నాల్గవ అధ్యాయము.

# అథ పఞ్చమోఽధ్యాయః

## రామకృష్ణతీర్థమాహాత్మ్యమ్

శ్రీ సూతః :-

వేఙ్కటాఖ్యే మహాపుణ్యే సర్వపాతకనాశనే ।
కృష్ణతీర్థస్య మాహాత్మ్యం శృణుధ్వం సుసమాహితాః ॥ 1

యత్ర మజ్జనమాత్రేణ కృతఘ్నోఽపి విముచ్యతే ।
పితౄన్ మాతౄః గురూన్ చావ మన్యన్తే మోహమోహితాః ॥ 2

యే చాప్యన్యే దురాత్మానః కృతఘ్నా నిరపత్రపాః ।
తే సర్వే కృష్ణతీర్థేఽస్మిన్ శుద్ధ్యన్తి స్నానమాత్రతః ॥ 3

కృష్ణనామా మునిః పూర్వం వేఙ్కటాహ్వాయభూధరే ।
అవర్తత తపః కుర్వన్ విష్ణుం ధ్యాయన్ సమాహితః ॥ 4

స తత్ర కల్పయామాస స్నానార్థం తీర్థముత్తమమ్ ।
తత్ర స్నాత్వా సకృన్మర్త్యః కృతఘ్నోఽపి విముచ్యతే ॥ 5

అత్రేతిహాసం వక్ష్యామి పురాణం పాపనాశనమ్ ।
యస్య శ్రవణమాత్రేణ నరో ముక్తిమవాప్నుయాత్ ॥ 6

పురా బభూవ విప్రేన్ద్రో రామకృష్ణో మహామునిః ।
సత్యవాక్ శీలవాన్ వాగ్మీ సర్వభూతదయాన్వితః ॥ 7

శత్రుమిత్రసమోదాన్తః తపస్వీ విజితేన్ద్రియః ।
పరే బ్రహ్మణి నిష్ణాతో బ్రహ్మతత్త్వకసంశ్రయః ॥ 8





# అయిదవ అధ్యాయము

## రామకృష్ణతీర్థమాహాత్మ్యము

**శ్రీ సూతుడు :-**

మహర్షులారా! సకల కల్మషహరమును, మహాపవిత్రమునగు శ్రీవేంకటాచలమునగల కృష్ణతీర్థమాహాత్మ్యమును వినుడ'ని సూతుడు ప్రారంభించెను. 1

తల్లిదండ్రులను పెద్దలను అజ్ఞానముచే నవమానించువారును, చేసినమేలును మరచినవారును శ్రీరామకృష్ణతీర్థమును స్నానము చేసిన మాత్రముననే యా పాపమునుండి విముక్తులగుదురు, 2

అట్లే యితర పాపాత్ములును, చేసినమేలును మరచినవారును, శాస్త్రనిషిద్ధ కర్మల నాచరించుటలో సిగ్గులేనివారును యీ కృష్ణతీర్థ స్నాన మాత్రమువలననే పవిత్రులగుచున్నారు. 3

పూర్వము కృష్ణుడను ముని శ్రీ వేంకటాచలమున స్థిరచిత్తముతో శ్రీమన్నారాయణుని ధ్యానించుచు తపమాచరించుచుండెను. 4

అక్కడాతను స్నానమునకై గొప్ప సరస్సును నిర్మించెను. అందు చేసిన మేలును మరచిన పాపముచే పీడింపబడు మనుజుడొక పర్యాయము స్నానమాచరించిన మాత్రముననే యా పాపము నుండి విముక్తుడగుచున్నాడు. 5

ఈ విషయమున పాపములనశింపజేయునదియు వినిన మాత్రముననే మనుజునకు మోక్షప్రదమునగు నొక ప్రాచీన చరిత్రను చెప్పెదను. 6

సత్యమును పలుకువాడును సాధుస్వభావుడును, మంచి వాగ్నైపుణ్యమును కలవాడును, సకల ప్రాణులయందు దయగల వాడును 7

అపకారమొనర్చిన వారియందుకూడ ఉపకారులయందువలెనే ప్రవర్తించువాడును. అంతరింద్రియ నిగ్రహము బహిరింద్రియ నిగ్రహముకలవాడును, తపశ్శాలియు పరమాత్మయందే గాని యితర చింతలులేని ధ్యానముకలవాడును, బ్రహ్మతత్త్వము నాశ్రయించిన వాడును. 8

ఏవం ప్రభావః స మునిః తపస్తేపే సుదారుణమ్ ।
స వై నిశ్చలసర్వాఙ్గః తిష్ఠన్ సర్వత్ర భూతలే ॥ 9

పరమాణ్వన్తరం వాపి న స్వస్థానాచ్చచాల సః ।
స్థిత్వా తత్ర తపస్యన్తం అనేకశత వత్సరాన్ ॥ 10

తం చాక్రమత వల్మీకం ఛాదితాఙ్గం చకార వై ।
వల్మీకాఽఽక్రాన్తదేహోఽపి రామకృష్ణో మహామునిః ॥ 11

అకరోత్తప ఏవాసౌ వల్మీకం న త్వబుద్ధ్యత ।
తస్మింశ్చ తప్యతి తపో వాసవో మునిపుఙ్గవే ॥ 12

విసృజ్య మేఘజాలాని వర్షయామాస వేగవాన్ ।
ఏవం దినాని సప్తాఽయం వవర్ష చ నిరన్తరమ్ ॥ 13

ధారావర్షేణ మహతా వృష్యమాణోఽపి వై మునిః ।
తద్వర్షం ప్రతిజగ్రాహ నిమీలితవిలోచనః ॥ 14

మహతా స్తనితేనాఽశు తదా బధిరయఞ్ఛ్రుతీ ।
వల్మీకస్యోపరిష్టాద్వై నిపపాత మహాశనిః ॥
తస్మిన్ వర్షతి పర్జన్యే శీతవాతాదిదుస్సహే ॥ 15

## రామకృష్ణాఖ్యమహర్షి తపః ప్రసన్న భగవదావిర్భావః

వల్మీకశిఖరం ధ్వస్తం బభూవాశనితాడితమ్ ।
తదా ప్రాదురభూద్దేవః శఙ్ఖచక్రగదాధరః ॥ 16

వినతానన్దనారూఢో వనమాలావిభూషితః ।
రామకృష్ణస్య తపసా తోషితో వాక్యమబ్రవీత్ ॥ 17





ఇట్టి ప్రభావము గల రామకృష్ణుడను బ్రాహ్మణుడింద్రియములనన్నిటిని నిగ్రహించి భూమిపై 9

ఆవగింజలో నర్ధభాగమంతైనను తాను కూర్చొనిన చోటునుండి కదలక ఘోర తపమాచరించెను. అట్లు నిశ్చలముగనుండి యనేక నూర్ల సంవత్సరములు తపమాచరించుచున్న 10

ఆ తపస్విపై పుట్టపోసిపోయెను. కాని రామకృష్ణమహాముని పుట్టచే, తన శరీరమంతయు కప్పివేయబడినను 11

పుట్టనెఱుంగకయే తపమాచరించుచుండగా దేవేంద్రుడు 12

మేఘములను పంపి మిక్కిలి వేగముతో ఏడు దినములు ఎడతెరపి లేకుండ వర్షమును కురిపించెను. 13

అయినను ఆ మహాముని కండ్లుమూసికొని యా ధారపాతముగ కురియుచున్న వర్షమును సహించెను. 14

గొప్ప గర్జనతో చెవులను గింగురుమనునట్లొనర్చుచు వినలేని వానినిగాచేసెను. పుట్టపై గొప్పపిడుగుపడెను. అట్లు చలిగాలి, సహింపరానియట్లు వర్షము కురియుచుండగా 15

## రామకృష్ణుడను మహర్షి తపమునకు మెచ్చి భగవంతుడు ప్రత్యక్షమగుట

పిడుగుపడుటచే పుట్టయొక్క పైభాగము పడిపోయెను. అంత శంఖచక్రగదాధారియై 16

గరుత్మంతునిపైనెక్కి వనమాలచే నలంకరింపబడిన శ్రీమన్నారాయణుడు రామకృష్ణుని తపమునకు మెచ్చి ప్రత్యక్షమై 17

తపోనిధే! రామకృష్ణ! వేదశాస్త్రార్థపారగ ।
మదావిర్భావదివసే యః స్నాతి మనుజోత్తమః ॥ 18

తస్య పుణ్యఫలం వక్తుం శేషేణాపి న శక్యతే ।
మకరస్థే రవౌ విప్రః పౌర్ణమాస్యాం మహాతిథౌ ॥ 19

పుష్యనక్షత్రయుక్తాయాం స్నానకాలో విధీయతే ।
తద్దినే స్నాతి యో మర్త్యః కృష్ణతీర్థే మహామతిః ॥ 20

సర్వపాపవినిర్ముక్తః సర్వాన్ కామాన్ లభేత సః ।
మదావిర్భావదివసే కృష్ణతీర్థజలే శుభే ॥ 21

స్నాతుం తత్ర సమాయాన్తి స్వపాపపరిశుద్ధయే ।
దేవాః మనుష్యా సర్వే చ దిక్పాలాశ్చ మహౌజసః ॥ 22

ఏతే సర్వే మహాత్మానః కోటిసూర్యసమప్రభాః ।
తే సర్వే కృష్ణతీర్థేఽస్మిన్ స్నానాత్ పూతా భవన్తి హి ॥ 23

త్వన్నామ్నేదం మహాతీర్థం లోకే ప్రఖ్యాతిమేష్యతి ।
ఇత్యుక్త్వా శ్రీనివాసశ్చ తత్రైవాన్తరధీయత ॥ 24

ఏవం ప్రభావం తత్తీర్థం మహాపాపవిశోధనమ్ ।
బుద్ధిశుద్ధిప్రదం పుంసాం సర్వైశ్వర్యప్రదాయకమ్ ॥ 25

ఏవం వః కథితం విప్రాః కృష్ణతీర్థస్య వైభవమ్ ।
శృణ్వతాం పఠతాఞ్చైవ విష్ణులోకప్రదాయకమ్ ॥ 26

ఇతి స్కాన్దపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
రామకృష్ణతీర్థమహిమానువర్ణనం నామ పఞ్చమోఽధ్యాయః.





తపశ్శాలీ! రామకృష్ణా! వేదశాస్త్రముల నాసాంతముగ చదివినవాడ! నేనవతరించిన రోజున యేమనుజశ్రేష్ఠుడీ తీర్థమున స్నానమొనరించునో 18

యాతని పుణ్యఫలమును వర్ణించుట కాదిశేషునకైనను శక్యము కాదు. సూర్యుడు మకరరాశియందుండగా పౌర్ణమిపుణ్యతిథియందు 19

పుష్యమీనక్షత్ర మీ తీర్థరాజమున స్నానమొనరింపతగిన సమయము. ఆ రోజుననిందు స్నానముచేసిన బుద్ధిమంతుడు 20

పాపములుపోయి సకల కోరికలు ననుభవించును, నేనవతరిం చిన పుణ్య దినమున కృష్ణతీర్థ సలిలమున 21

స్నానమాడి సకల పాపములు నశింపజేసికొనుటకై దేవతలు, మనుజులు మిక్కిలి తేజోవంతులగు దిక్పాలురు వత్తురు. 22

వీరందరును మహానుభావులు. కోటి సూర్యులతో సమానమగు కాంతికలవారు, వారందరునుకృష్ణతీర్థమున స్నానమాడి పవిత్రులగుదురు. 23

రామకృష్ణా! నీ పేరుతోనే ఈ తీర్థరాజము ప్రఖ్యాతినొందు''న పలికి శ్రీనివాసుడంతర్ధాన మాయెను. 24

ఇట్టి ప్రభావముగల రామకృష్ణతీర్థము మహాపాపముల పోగొట్టునది. సకలైశ్వర్యముల నిచ్చునదియై విరాజిల్లుచున్నది. 25

మహర్షులారా! రామకృష్ణతీర్థరాజ వైభవమును తెలిపితిని. ఇది వినినవారికిని చదివిన వారికిని మోక్షసామ్రాజ్యము సిద్ధించును. 26

ఇతి శ్రీస్కాందపురాణమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున
రామకృష్ణతీర్థ మహిమను వర్ణించుటయనెడు ఐదవ అధ్యాయము.

# అథ షష్ఠోఽధ్యాయః

## శ్రీవేఙ్కటాద్రౌ జలదానప్రశంసా

శ్రీసూతః :-

వేఙ్కటాఖ్యే మహాపుణ్యే తృషార్తానాం విశేషతః ।
జలదానమకుర్వాణః తిర్యగ్యోనిమవాప్నుయాత్ ॥ 1

తస్మాద్వేఙ్కటశైలేన్ద్రే యథాశక్త్యనుసారతః ।
జలదానం హి కర్తవ్యం సర్వేషాం జీవనం మహత్ ॥ 2

అత్రైవోదాహరన్తీమం ఇతిహాసం పురాతనమ్ ।
విప్రస్య గృహగోధాయాః సంవాదం పరమాద్భుతమ్ ॥ 3

## హేమాఙ్గస్య జలదానాకరణేన గృహగోధికాత్వప్రాప్తిః

పురా చేక్ష్వాకువంశేఽభూత్ హేమాఙ్గ ఇతి భూమిపః ।
బ్రహ్మణ్యో బ్రహ్మభూయిష్ఠో జితామిత్రో జితేన్ద్రియః ॥ 4

యావన్తో భూమికణికాః యావన్తస్తోయబిన్దవః ।
యావన్త్యుడూని గగనే తావతీర్గాః దదాత్యసౌ ॥ 5

యేనేష్టయజ్ఞదర్భైశ్చ భూమిర్బర్హిష్మతీ స్మృతా ।
గోభూతిలహిరణ్యాద్యైః తోషితా బహవో ద్విజాః ॥ 6

తేనాదత్తాని దానాని న విద్యన్త ఇతి శ్రుతమ్ ।
తేనాదత్తం జలఞ్చైకం సుఖలభ్యధియా ద్విజాః ॥ 7

బోధితో బ్రహ్మపుత్రేణ వసిష్ఠేన మహాత్మనా ।
అమూల్యం సర్వతో లభ్యం తద్దాతుః కిం ఫలం లభేత్ ॥ 8





# ఆరవ అధ్యాయము

## శ్రీవేంకటాచలమున నీటినిచ్చిన వారిని పొగడుట

సూతుడు :-

శౌనకాది మహర్షులకు మరల సూతుడిట్లు చెప్పుటకారంభించెను. మహాపవిత్రమగు శ్రీవేంకటాచలమున ముఖ్యముగా దాహము గొనినవారికి నీటినియ్యనివారు పశుపక్ష్యాదిజన్మలనందుదురు. 1

కావున శ్రీవేంకటాచలమున తమ తమ శక్త్యానుసారము నీటిని దానముచేయవలెను. అన్నిటిలోను నీరే గొప్పది. 2

ఈ విషయములో ప్రాచీనమగు నీ చరిత్రనుచెప్పుదురు. బ్రాహ్మణునియొక్కయు, యింటియందలి బల్లియొక్కయు సంభాషణ మిక్కిలియద్భుతమైనది. 3

## హేమాంగుడను రాజు నీటినొసంగకుండుటచే నింటిలో బల్లిగా నగుట

పూర్వము చేతనా చేతనములకు సర్వావస్థలలోను హితమైన వాడును, పరమాత్మయందాసక్తి కలవాడును,శత్రువుల జయించిన వాడును, ఇంద్రియములను జయించిన వాడునై యిక్ష్వాకు వంశమున హేమాంగదుడను రాజు కలడు. 4
ఇసుకరేణువు లెన్నికలవో, నీటిబిందువులెన్నికలవో, ఆకాశమున నెన్ని నక్షత్రములుకలవో యన్ని గోవుల నాతడు దానమొనరించెను. 5

ఈ రాజేంద్రుడొనరించిన యజ్ఞమునందలి దర్భల (బరిహవిస్సు) చేతనే భూమికి బార్హిష్మతి యని పేరు కలిగెను. గోదాన, భూదాన, తిలదాన, స్వర్ణదానాదులచే చాలామంది బ్రాహ్మణులు సంతసించిరి. 6

అతడు తేలికగా లభించునను బుద్ధితో నొక జలమును మాత్రమే దానము చేయలేదు. కాని, యీత డొసంగని దానమే లేకుండెను. 7

మహానుభావుడును బ్రహ్మపుత్రుడునగు వసిష్ఠుడు తెలిపినను విలువ లేనిది, అంతటను లభించు వస్తువును దానముచేసినవారికి కలుగు ఫలమేమి? యని 8

## సత్పాత్రదానేన నీచాతినీచ జన్మజ నివర్ణనమ్

ఇతి దుర్ధీః హేతువాదైః న జలం దత్తవాన్ విభుః ।
అలభ్యదానే పుణ్యం స్యాత్ ఇత్యవాదీత్ సయుక్తికమ్ ॥ 9

సఆనర్చ ద్విజాన్ వ్యఙ్గాన్ దరిద్రాన్ వృత్తికర్శితాన్ ।
నాఽనర్చ శ్రోత్రియాన్ విప్రాన్ బ్రహ్మజ్ఞాన్ బ్రహ్మవాదినః ॥ 10

ప్రఖ్యాతాన్ పూజయిష్యన్తి సర్వం లోకాః సహార్హణైః ।
అనాథానామవిద్యానాం వ్యఙ్గానాఞ్చ కుటుమ్బినామ్ ॥ 11

దరిద్రాణాం గతిః కా వా? తస్మాత్తే మద్దయాఽస్పదాః ।
ఇతి దుష్టేషు పాత్రేషు దత్తవాన్ కిమపి స్వకమ్ ॥ 12

తేన దోషేణ మహతా చాతకత్వం త్రిజన్మసు ।
ఏకజన్మని గృధ్రత్వం శ్వత్వం వా సప్తజన్మసు ॥ 13

ప్రాప్య పశ్చాద్గృహే జాతో భూపోఽయం గృహగోధికా ।
శ్రుతకీర్తేస్తు భూపస్య మిథిలాధిపతే ర్ద్విజాః ॥ 14

గృహ ద్వారప్రతోల్యాం స్మ వర్తతే కీటకాశనః ।
అష్టాశీతిషు వర్షేషు స్థితం తేన దురాత్మనా ॥ 15

## శ్రుతదేవపాదోదకసేవనేన హేమాఙ్గస్య జాతిస్మరణమ్

విదేహాధిపతేర్గేహం కదాచిదృషిసత్తమః ।
శ్రుతదేవ ఇతి ఖ్యాతః శ్రాన్తో మధ్యాహ్న ఆగమత్ ॥ 16

తం దృష్ట్వా సహసోత్థాయ జాతహర్షో నరాధిపః ।
మధుపర్కైః సుసమ్పూజ్య తస్య పాదావనే జనీః ॥ 17





## సత్పాత్రదానమును చేయనిచో మిక్కిలి నీచజన్మ కలుగునని చెప్పుట

కుతర్కములచే దుష్టబుద్ధితో నీటినిమాత్రము దానము చేయ కుండెను. మరియు దొరకని వస్తువునిచ్చిననే కదా పుణ్యమని యుక్తులతో వాదించెను. 9

అవయవలోపము కలవారిని, దరిద్రులను, తమ తమ వ్యాపారము లచే కృశించినవారగు బ్రాహ్మణులను పూజింపకుండెను. వేదవిహిత ఆచారపరులను, పరమాత్మ నెఱింగినవారును, పరమాత్మను గురించి చర్చించువారిని (వేదాధ్యయనపరులను) పూజింపకుండెను. 10

సాధారణముగా జనులందరును నన్నివిధముల ప్రఖ్యాతి కలిగినవారినే పూజాద్రవ్యములతో పూజింతురు. దిక్కులేనివారికి చదువురానివారికి, అవిటివారికి, చాల సంతానము కలిగిన వారికి 11

దరిద్రులకు గతియేమి? కావున వారే నాకు దయనీయులు. అని పలికి యా రాజు దానమున కర్హతలేనివారికే తన ధనమును దానమొసంగు చుండెను. 12

ఆ గొప్ప దోషముచే నా రాజు మూడు జన్మలలో చాతకరూపమును, ఒక జన్మమున గ్రద్దరూపమును, ఏడు జన్మలందు కుక్కరూపము పొంది 13

యనంతరము ఓ బ్రాహ్మణులారా! ఆ రాజు మిధిలా నగరాధీశుడగు శ్రుతకీర్తి గృహమున బల్లిగా జన్మించి 14

సింహద్వారము ద్వారబంధముపై పురుగులను తినుచు ఎనుబది యెనిమిది సంవత్సరములుండెను. 15

## శ్రుతదేవుని పాదములు కడిగిన నీటిని సేవించుటచే హేమాంగునకు తన జీవితము జ్ఞాపకమునకు వచ్చుట

ఒకానొకప్పుడు శ్రుతదేవుడను మునీంద్రుడు విదేహరాజు నింటికి యలసటను చెంది మధ్యాహ్నసమయమున వచ్చెను. 16

అతనిని గాంచినంతనే రాజు వెంటనే లేచి సంతసించి మధుపర్కము మొదలగు పూజాద్రవ్యములచే చక్కగా పూజించి అతని పాదములను కడిగిన 17

అపో మూర్ధ్నాఽవహత్ క్షిప్తైః తదోక్షి ప్తైశ్చ బిన్దుభిః ।
దైవోపదిష్టకాలేన ప్రోక్షితా గృహగోధికా ॥ 18

సద్యో జాతిస్మృతిరభూత్ కృతకర్మాఽతిదుఃఖితా ।
త్రాహి త్రాహీతి చుక్రోశ బ్రాహ్మణం గృహమాగతమ్ ॥ 19

తిర్యగ్జన్తురవం శృత్వా బ్రాహ్మణో విస్మితోఽభవత్ ।
కుతః క్రోశసి గోధే త్వం దశేయం కేన కర్మణా ॥ 20

ఉపదేవోఽథ దేవో వా త్వం నృపోఽథ ద్విజోత్తమః ।
కస్త్వం బ్రూహి మహాభాగ త్వామద్యాఽహం సముద్ధరే ॥ 21

ఇత్యుక్తః స నృపః ప్రాహ శ్రుతదేవం మహాప్రభుః ।
అహమిక్ష్వాకుకులజః శస్త్రవిద్యావిశారదః ॥ 22

యావన్తో భూమికణికాః యావన్తస్తోయబిన్దవః ।
యావన్త్యుడూని గగనే తావతీః గాః అదామహమ్ ॥ 23

సర్వైర్యజ్ఞైర్మయా చేష్టం పూర్తాన్యాచరితాని మే ।
దానాన్యపి చ దత్తాని ధర్మజాతం స్వనుష్ఠితమ్ ॥ 24

తథాఽపి దుర్గతిర్జాతా న మే చోర్ధ్వగతిర్విభో ।
త్రివారం చాతకత్వం మే గృధ్రత్వఞ్చైకజన్మని ॥ 25

సప్తజన్మసు చ శ్వత్వం ప్రాప్తం పూర్వం మయా ద్విజ ॥
ధరతాఽనేన భూపేన చాపః పాదావనేజనీః ॥ 26

బిన్దవో దూరముక్షిప్తాః తైః సిక్తోఽహం కథంచన ।
తదా జన్మస్మృతిరభూత్ తేన మే హతపాప్మనః ॥ 27





నీటిని తలపై జల్లుకొనెను. అట్లు జల్లుకొనిన నీటిబిందువులు భాగ్యవశమున విముక్తికాలమగుటచే నింటియందలి బల్లిపైపడెను. 18

వెంటనే దానికి తన పూర్వజన్మ చరిత్ర జ్ఞాపకమురాగా తానొనరించిన కృత్యమునకు మిక్కిలి దుఃఖించి యింటికివచ్చిన బ్రాహ్మణుని "రక్షింపుము, రక్షింపు"మని యేడ్వసాగెను.

బల్లి ధ్వనిని విని బ్రాహ్మణుడాశ్చర్యమును చెంది"నీ వెందులకట్లు బాధగా నరచుచున్నావు? నీకీ అవస్థ ఎందులకు కలిగినది? 20

నీవు దేవకింకరుడవా? దేవతా? రాజేంద్రుడవా? బ్రాహ్మణోత్తము డవా? నీ వెవడవు? చెప్పుము, నిన్ను నేనిపుడుద్ధరింతును. 21

ఇట్లడుగగా నా బల్లి "నేను యిక్ష్వాకు కులమున జన్మించిన మహారాజును; శస్త్రవిద్యయం దారితేరినవాడను 22

ఇసుకరేణువు లెన్నియో, నీటిబిందువు లెన్నియో, ఆకాశమున నక్షత్రములెన్నియో అన్ని గోవులను నేను దానమొనరించితిని. 23

అనేక యజ్ఞముల నొనరించితిని, ఇష్టాపూర్తుల నొనరించితిని, దానములనొసంగితిని, ధర్మముల నన్నిటిని చక్కగా నొనరించితిని. 24

అయినను నాకు చెడ్డజీవితమే సంభవించినది. నాకు స్వర్గాదిగతులు లభింపలేదు. మూడు జన్మలలో చాతక రూపమును, ఒక జన్మయందు గ్రద్దరూపమును25

ఏడు జన్మలయందు కుక్కరూపముపొంది యిపుడీ రూపముననుండి మీ పాదములు కడిగిన నీటిని ఈ రాజు ధరించుచు 26

దూరముగా పడునట్లు జల్లుకొనుటచే యా నీటిబిందువులచే నేనెటులనో తడుపబడగా నా పాపమునశించి నాకు నా పూర్వజన్మ జ్ఞానము కలిగెను. 27

గోధాజన్మాని భవ్యానీ త్వష్టావింశతి మే ద్విజ ।
దృశ్యన్తే దైవదిష్టాని బిభ్యతే జన్మభిర్భృశమ్ ॥ 28

న కారణం ప్రపశ్యామి తన్మే విస్తరతో వద ।
ఇత్యుక్తః స ద్విజః ప్రాహ జ్ఞాతం విజ్ఞానచక్షుషా ॥ 29

## శ్రుతదేవదత్తపుణ్యేన హేమాఙ్గస్య గోధికాత్వముక్తిః

శృణు భూప! ప్రవక్ష్యామి తవ దుర్గతికారణమ్ ।
న జలన్తు త్వయా దత్తం వేఙ్కటాహ్వయభూధరే ॥ 30

తజ్జలం సులభం మత్వా న మౌల్యమితి నిశ్చితః ।
నాధ్వగానాం ద్విజాతీనాం ఘర్మకాలేఽప్యజానతా ॥ 31

తథా పాత్రం సముత్సృజ్య హ్యపాత్రే ప్రతిపాదితమ్ ।
జ్వలన్తమగ్నిముత్సృజ్య న హి భస్మని హూయతే ॥ 32

తులసీం తు సముత్సృజ్య బృహతీ పూజ్యతే ను కిమ్ ।
అనాథవ్యఙ్గపఙ్గుత్వం న ప్రయోజకతామియాత్ ॥ 33

పఙ్గ్వాద్యా యేఽప్యనాథా హి దయాపాత్రం హి కేవలమ్।
తపోనిష్ఠాః జ్ఞాననిష్ఠాః శ్రుతిశాస్త్రపరాయణాః ॥ 34

విష్ణురూపాః సదా పూజ్యాః నేతరే తు కదాచన ।
తత్రాపి జ్ఞానినోఽత్యర్థం ప్రియా విష్ణోః సదైవ హి ॥ 35

జ్ఞానినామపి భూపాల విష్ణురేవ సదా ప్రియః ।
తస్మాత్ జ్ఞానీ సదా పూజ్యః పూజ్యాత్ పూజ్యతరః స్మృతః ॥ 36

న జలన్తు త్వయా దత్తం సాధవో వా న సేవితాః ।
తేన తే దుర్గతిశ్చేయం ప్రాప్తా చేక్ష్వాకునన్దన! ॥ 37





నాకింకను బల్లిజన్మమిరువది యెనిమిది జన్మలవరకు కలుగవలసిన దని దైవనిర్ణయమై కనపడుచున్నది. నేనాజన్మలనుండి మిక్కిలి భయపడుచున్నాను. 28

నాకిట్టి జన్మలుకలుగుట కేమి కారణమో తెలియకున్నది. నాకు విస్తారముగా తెలుపుడ'ని యడిగెను. అంత నా బ్రాహ్మణుడు తన దివ్యదృష్టితో తెలిసికొనిన దాని నిట్లు తెలిపెను. 29

## శ్రుతదేవమహర్షి ఇచ్చిన పుణ్యమువలన హేమాంగునకు బల్లిరూపము తొలగిపోవుట

రాజా! నీ యధోగతికి కారణమును తెలిపెదను వినుము. శ్రీ వేంకటాచలమున 30

నీరు సులభముగా లభించునదిగాన ముఖ్యముకాదని తలంచి నీవు వేసవికాల మందైనను అజ్ఞానముచే బాటసారులగు బ్రాహ్మణులకు నీటినొసంగవైతివి. 31

అంతియకాక తగిన పాత్రను విడచి అర్హతలేనివారికి దానమొసంగి తివి. చక్కగా ప్రజ్వరిల్లు చున్న అగ్నియందుకాక బూడిదయందె వరైన హోమముచేయు వారుందురా? 32

తులసిచెట్టును విడచి గంజాయిమొక్కను పూజింపనగునా? దిక్కులేనివారు, కుంటి వారలు దానమున కనర్హులు, (ఆలోపములు దానమిచ్చుటకు నిమిత్తముకావు) 33

కుంటివారు మొదలగు అంగహీనులు దిక్కులేనివారును దయ చూపదగిన వారేకాని తపోధనులు, జ్ఞానులు, వేదముల యందు శాస్త్రములయందాసక్తి గలవారు 34

సాక్షాత్తుగా విష్ణునియంశమున జన్మించినవారు. వారెల్లపుడును పూజ్యులే. ఇతరు లెప్పుడును పూజ్యనీయులుకారు. అందునను, జ్ఞానులు విష్ణువునకు మిక్కిలి యిష్టులు. 35

జ్ఞానులకు విష్ణు వత్యంతప్రీతిపాత్రుడు కావున జ్ఞాని పూజనీయుల కంటెను పూజనీయుడై విలసిల్లుచున్నాడు. 36

హేమాంగా! నీ వెన్నడును నీటినొసంగకపోవుట, సత్పురుషులను సేవింపకుండుట యనెడు దోషముల నొనరించుటచే నీ కిట్టి యధోగతి ప్రాప్తించినది. 37

వేఙ్కటాద్రౌ కృతం పుణ్యం తుభ్యం దాస్యామి శాన్తయే ।
భూతం భవ్యం భవత్తేన కర్మజాతం విజేష్యసి ॥ 38

ఇత్యుక్త్వాఽప ఉపస్పృశ్య దదౌ పుణ్యమనుత్తమమ్ ।
యద్దత్తం బ్రాహ్మణే వాపి స్నానం చైకదినే కృతమ్ ॥ 39

తేన ధ్వస్తాఖిలాగ స్తు త్యక్త్వా చ గృహగోధికా ।
రూపం కర్మోచితం ఘోరం సద్యోఽదృశ్యత పూరుషః ॥ 40

దివ్యం విమానమారుఢో దివ్యస్రగ్వస్త్రభూషణః ।
పశ్యతామేవ సాధూనాం మైథిలస్య గృహాన్తరే ॥ 41

బద్ధాఞ్జలిపుటో భూత్వా పరిక్రమ్య ప్రణమ్య చ ।
అనుజ్ఞాతో యయౌ రాజా స్తూయమానోఽమరైర్దివమ్ ॥ 42

తత్ర భుక్త్వా మహాభోగాన్ వర్షాయుతమతన్ద్రితః ।
స ఏవ చేక్ష్వాకుకులే కకుత్స్థోఽభూన్మహారథః ॥ 43

సప్తద్వీపమహీపాలో బ్రహ్మణ్యః సాధుసమ్మతః ।
దేవేన్ద్రస్య సఖా విష్ణోః అంశ ఏవం మహాప్రభుః ॥ 44

బోధితస్తు వసిష్ఠేన సర్వాన్ ధర్మాన్ మనోహరాన్ ।
అనుష్ఠాయాఖిలాన్ రాజా తేన ధ్వస్తాశుభాదికః ॥ 45

దివ్యం జ్ఞానం సమాసాద్య విష్ణో సాయుజ్యమాప్తవాన్ ।
తస్మాద్వేఙ్కటశైలేన్ద్రః పుణ్యపాపవినాశనః ॥ 46

తస్మింశ్చ జలదానన్తు విష్ణులోకప్రదాయకమ్ ।
ఏవం వః కథితం విప్రాః జలదానస్య వైభవమ్ ।
వేఙ్కటాద్రౌ మహాపుణ్యే సర్వపాతకనాశనే ॥ 47

ఇతి శ్రీస్కాన్దపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే
జలదానవైభవవర్ణనం నామ షష్ఠోఽధ్యాయః.





నేను శ్రీ వేంకటాచలమున నొనరించిన పుణ్యమును నీ పాప శాంతికై యొసంగెదను. దానివలన జరిగినది జరుగబోవునది జరుగుచున్న కర్మలన్నిటిని జయించగలవు. 38

అని పలికి నీటిని ఆచమించి గొప్పపుణ్యము నొసంగెను. బ్రాహ్మణుడు తానొక దినమున పుష్కరణిలో చేసిన స్నానమువలన లభించిన పుణ్యమును దానముచేసినంతనే తన కర్మకుతగిన ఘోరమగు 39

తన పాపములన్నియు నశించి ఇంటియందు బల్లిగానుండిన తన పాపకర్మలచే వచ్చిన ఘోరరూపమును విడచి వురుషరూపమును ధరించెను. 40

దివ్యవస్త్రములను ధరించి దివ్యాభరణములచే నలంకరింపబడి సజ్జనులందరును చూచుచుండగనే మిధిలాపతి గృహమున 41

చేతులను జోడించుకొని ప్రదక్షిణమాచరించి నమస్కరించి వారిచే ననుమతింపబడి దేవతలచే స్తుతింపబడుచు దివ్యవిమానము నధిష్ఠించి వెడలిపోయెను. 42

స్వర్గలోకముననేకవేల సంవత్సరము లమితోత్సాహముతో మహాభోగముల ననుభవించి ఇక్ష్వాకు కులమున మహారథుడగు కకుత్థ్సుడై జన్మించెను. (ఆయుధవిద్యయందు) 43

కకుత్థ్సు నేడుదీపములకు రాజు, బ్రహ్మధ్యానముకలవాడు, సజ్జనసమ్మానితుడు, దేవేంద్రుని స్నేహితుడు విష్ణ్వంశసంభూతుడు. 44

వసిష్ఠునిచే నన్నిధర్మములను చక్కగా బోధింపబడి యా ధర్మముల నన్నిటి నాచరించి దానివలన పాపములన్నియు పోగొట్టుకొని 45

దివ్యజ్ఞానమునుపొంది శ్రీమన్నారాయణుని సాయుజ్యమునందెను. కావున శ్రీవేంకటాచలము మోక్షవిరోధులగు పుణ్యపాపముల నశింపజేయునదై విరాజిల్లుచున్నది. 46

ఆ వేంకటాచలమున నీటినొసంగుట విష్ణులోకము నొసంగును. శౌనకాది మహర్షులారా ఈ విధముగా మహాపవిత్రమై సకలపాప వినాశకరమైన శ్రీవేంకటాచలమున దాహముకొనినవారికి నీటి నొసంగుటవలన లభించు పుణ్యముయొక్క వైభవము చెప్పబడినది. 47

ఇది శ్రీస్కాందపురాణమున శ్రీవేంకటాచల మాహాత్మ్యమున
జలదాన వైభవమును వర్ణించుటయనెడు ఆరవ అధ్యాయము.

# అథ సప్తమోఽధ్యాయః

## శ్రీవేఙ్కటాచలక్షేత్రాదివర్ణనమ్

శ్రీ సూతః :-
వేఙ్కటాద్రేస్తు మాహాత్మ్యం భూయోఽపి ప్రవదామ్యహమ్।
యుష్మాకం సావధానేన శృణుధ్వం సుసమాహితాః ॥ 1

పృథివ్యాం యాని తీర్థాని బ్రహ్మాణ్డాన్తర్గతాని చ ।
తాని సర్వాణి వర్తన్తే వేఙ్కటాఽహ్వాయభూధరే ॥ 2

తస్మిన్ నగోత్తమే పుణ్యే వసన్తం పురుషోత్తమమ్ ।
శఙ్ఖచక్రధరం దేవం పీతామ్బరధరం శుభమ్ ॥ 3

కౌస్తుభాలఙ్కృతోరస్కం భక్తానామభయప్రదమ్ ।
దేవదేవం విశాలాక్షం వేదవేద్యం సనాతనమ్ ॥ 4

అఙ్గకోసలకర్ణాట కాశీగుర్జరదేశగాః ।
చోళకేరళపాణ్డ్యాది సర్వదేశసముద్భవాః ॥ 5

సకుటుమ్బాశ్చ సేవార్థం ఆయాన్తి ప్రతివత్సరమ్ ।
దేవాశ్చ ఋషయ స్సిద్ధాః యోగినః సనకాదయః ॥ 6

### చతుర్ముఖారబ్ధ బ్రహ్మోత్సవకథనమ్

యే భాద్రపదమాసే తు వేఙ్కటేశమహోత్సవే ।
సేవాం కుర్వన్తి తే సర్వే నిష్పాపా ఉత్తమోత్తమాః ॥ 7

తత్ర శ్రీవేఙ్కటేశస్య బ్రహ్మా లోకపితామహః ।
చకార కన్యామాసే తు ధ్వజారోహమహోత్సవమ్ ॥ 8





# ఏడవ అధ్యాయము

## శ్రీవేంకటాచలక్షేత్రాదులను వర్ణించుట

శ్రీ సూతుడు :-
మహర్షులారా! వేంకటాచల వైభవము నింకను తెలిపెదను. నిర్మల మనస్కులై సావధానముగా (జాగరూకులై) వినుడని సూతుడుమరల చెప్పుట కారంభించెను 1

భూమియందు ప్రపంచమందంతటను ఎన్ని తీర్థరాజము లున్నవోనవియన్నియు శ్రీ వేంకటాచలమునునున్నవి. 2

ఆ పవిత్ర పర్వతశ్రేష్ఠమున నివసించుచున్నట్టియు, శంఖచక్ర ధారియు, మిక్కిలి ప్రకాశించువాడును, పచ్చని శుభ్రమైన పట్టువస్త్ర మును ధరించినవాడును. 3

కౌస్తుభమణిని వక్షస్థలమున ధరించినవాడును, భక్తులకభయము నొసంగు వాడును. దేవాదిదేవుడును, విశాలవక్షస్థలము కలవాడును. వేదములచే తెలియతగినవాడును, అనాది పురుషుడునునగు శ్రీనివాసుని సేవించుటకు 4

అంగ, కోసల, కర్ణాట, కాశి, గుర్జర, చోళ కేరళ, పాండ్యదేశముల యందలి వారును, ఇంకను అనేక దేశీయులును 5

కుటుంబములతోగూడ ప్రతిసంవత్సరము వచ్చుచుందురు. దేవతలు, ఋషులు, సిద్ధులు. సనకాదియోగీంద్రులును విచ్చేయుదురు. 6

### చతుర్ముఖ బ్రహ్మచే నారంభింపబడిన బ్రహ్మోత్సవమును చెప్పుట

భాద్రపదమాసమున శ్రీ వేంకటాచలపతికి మహోత్సవము జరుగు నపుడు సేవల నొనర్చిన వారు పాపములు లేక సజ్జన శ్రేష్ఠులగుదురు 7

శ్రీ వేంకటాచలమున వేంకటాచలపతికి బ్రహ్మ, కన్యామాసమున ధ్వజారోహణ మహోత్సవము నాచరించెను. (అదియే బ్రహ్మోత్సవ ప్రారంభము) 8

ప్రతివర్షఞ్చ తత్సేవా నిమిత్తం సర్వమానవాః ।
సర్వే దేవాశ్చ గన్ధర్వాః సిద్ధాః సాధ్యాః మహౌజసః ॥ 9

బ్రహ్మోత్సవే భగవతః సమాయాన్తి ద్విజోత్తమాః ।
విద్యానాం వేదవిద్యేవ మన్త్రాణాం ప్రణవో యథా ॥ 10

ప్రాణవత్ ప్రియ వస్తూనాం ధేనూనాం కామధేనువత్ ।
తథా వేఙ్కటశైలేన్ద్రః క్షేత్రాణాముత్తమోత్తమః ॥ 11

శేషవత్ సర్వనాగానాం పక్షిణాం గరుడో యథా ।
దేవానాన్తు యథా విష్ణుః వర్ణానాం బ్రాహ్మణో యథా ॥ 12

తథా వేఙ్కటశైలేన్ద్రః క్షేత్రాణా ముత్తమోత్తమః ।
భూరుహాణాం సురతరుః భార్యేవ సుహృదాం యథా ॥ 13

తీర్థానాన్తు యథా గఙ్గా తేజసాన్తు రవిర్యథా ।
తథా వేఙ్కటశైలేన్ద్రః క్షేత్రాణాముత్తమోత్తమః ॥ 14

ఆయుధానాం యథా వజ్రం లోహానాం కాఞ్చనం యథా।
వైష్ణవానాం యథా రుద్రో రత్నానాం కౌస్తుభో యథా ॥ 15

తథా వేఙ్కటశైలేన్ద్రః క్షేత్రాణాముత్తమోత్తమః ।
సనేన సదృశో లోకే విష్ణుప్రీతివివర్ధనః ॥ 16

న మాధవసమో మాసో న కృతేన సమం యుగమ్ ।
న చ వేదసమం శాస్త్రం న తీర్థ గఙ్గయా సమమ్ ॥ 17

న జలేన సమం దానం న సుఖం భార్యయా సమమ్ ।
న కృషేస్తు సమం విత్తం న లాభో జీవితాత్పరః ॥ 18





ప్రతి సంవత్సరము నా సేవను సేవించుటకై సమస్తమునులు తేజోవంతులగు దేవతలందరు, గంధర్వులు, సిద్ధులు, సాధ్యులు, 9

బ్రహ్మోత్సవమునకు వేంచేయుదురు. విద్యలలో వేదవిద్యవలెను. మంత్రము నోంకారమువలెను. 10

ప్రియమైన వస్తువులలో ప్రాణమువలెను, ఆవులలో కామధేనువు వలెను వేంకటాచలము పుణ్యక్షేత్రములలో మిక్కిలి శ్రేష్ఠమైనది. 11

పాములన్నిటిలో నాదిశేషునివలెను, పక్షులలో గరుడపక్షివలెను. దేవతలలో విష్ణువలెను, వర్ణములలో బ్రాహ్మణులవలెను. 12

పుణ్యక్షేత్రములలో శ్రీ వేంకటాచల మత్యుత్తమమైనది. వృక్షములలో కల్పవృక్షము, స్నేహితు(హితైషు)లలో భార్యవలెను. 13

నదులలో గంగానదివలెను, తేజస్సులలో సూర్యునివలెను, శ్రీవేంకటాచలము పుణ్యక్షేత్రము లలో మహాశ్రేష్ఠమైనది. 14

ఆయుధములలో వజ్రాయుధము, లోహములలో బంగారము, విష్ణుభక్తులలో రుద్రుడును, రత్నములలో కౌస్తుభమువలె 15

వేంకటాచలమన్ని పుణ్యక్షేత్రములలో నగ్రస్థానము నలంకరించి యున్నది. ఇది లోకమున స్నానమువలె విష్ణునకు మిక్కిలి ప్రీతిని కలిగించునది. 16

మార్గశిర మాసముతో సమానమగు మాసములేదు. కృతయుగము వంటి యుగములేదు. వేదమువంటి శాస్త్రములేదు, గంగవంటి తీర్థములేదు, 17

నీటితో సమానమైన దానములేదు, భార్యతో సమానమైన సుఖములేదు, వ్యవసాయముతో సమానమగు ధనములేదు. జీవితముకంటె లాభములేదు. 18

న తపోఽనశనాదన్యత్ న దానాత్ పరమం సుఖమ్ ।
న ధర్మస్తు దయాతుల్యో న జ్యోతిశ్చక్షుషా సమమ్ ॥ 19

న తృప్తిరశనాత్తుల్యా న వాణిజ్యం కృషే స్సమమ్ ।
న ధర్మేణ సమం మిత్రం న సత్యేన సమం యశః ॥
యథా తథా భగవతః స్థానేన సదృశం న హి ॥ 20

యత్కీర్తనం సకలపాపహరం మునీన్ద్రాః
యద్వన్దనం సకలసౌఖ్యద మేవలోకే ।
యాత్రాఽపి యం ప్రతి సురైరపి పూజనీయా
తాదృఙ్ మహాన్ భవతి వేఙ్కటశైలముఖ్యః ॥ 21

తస్యానుభావం ప్రవదామి భూయః
సమస్తతీర్థాని వసన్తి యత్ర ।
ఏవం సమస్తేషు చ ముఖ్యతీర్థం
శ్రీస్వామినామాఽస్తి సరోవరం తత్ ॥ 22

మహాత్మ్యమేతస్య మయోచ్యతే కథం యత్పశ్చిమే రోధసి భూవరాహః ।
ఆలిఙ్గ్య కాన్తామతిసౌమ్యమూర్తిః విరాజతే విశ్వజనోపకారీ ॥ 23

శ్రీస్వామిపుష్కరిణ్యాశ్చ దక్షిణే వేఙ్కటేశ్వరః ।
ఆలిఙ్గితనపుర్లక్ష్మ్యా వరదో వర్తతే చిరమ్ ॥ 24

ఏవం వః కథితం విప్రాః క్షేత్రమాహాత్మ్యముత్తమమ్ ।
యః శృణోతి సదా భక్త్యా విష్ణులోకే మహీయతే ॥ 25

ఇతి శ్రీస్కాన్దపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే క్షేత్రమహిమానువర్ణనం
నామ సప్తమోఽధ్యాయః.





ఉపవాసమునుమించిన తపములేదు. దానముకంటె సుఖము లేదు. దయతోసమానమగు ధర్మములేదు.కంటితోసమానమగు కాంతిలేదు 19

అన్నముకంటే తృప్తినిచ్చునదిలేదు. వర్తకము వ్యవసాయముకంటె గొప్పది కాదు. ధర్మముతో సమానమైన మిత్రుడులేదు. సత్యముతో సమానమైన కీర్తిలేదు. అట్లే భగవన్నివాసభూమియగు వేంకటా చలము కంటె పుణ్యక్షేత్రములేదు. 20

దేనిని స్తుతించిన సకలపాపములు నశించునో, దేనికి నమస్క రించిన సకల సౌఖ్యములు చేకూరునో, యేపుణ్యక్షేత్రయాత్ర దేవతకును గౌరవింపతగినదో అట్టి శ్రీవేంకటాచలము మహనీయ మైనది. 21

సమస్త తీర్థము లెచ్చట నివసించునో ఆ వేంకటాచల వైభవమును మరల చెప్పెదను. వేంకటాచలమువలెనే స్వామి పేరుగల స్వామి పుష్కరిణియు సకల తీర్థములలో ముఖ్యమైన తీర్థము. 22

దీని మాహాత్మ్యమును నే నెంతని వర్ణింపగలను? దీనికి పశ్చిదిశ యందు భూదేవితో కూడిన వరాహస్వామి భార్య నాలింగన మొనరించుకొని సుందరమూర్తియై ప్రపంచము నందలి మానవకోటికుపకారమొనరించువాడై ప్రకాశించుచున్నాడు. 23

శ్రీస్వామిపుష్కరిణికి దక్షిణదిక్కున శ్రీ శ్రీనివాసుడు లక్ష్మీదేవిచే నాలింగనము చేయబడిన శరీరముకలవాడై వరముల నొసంగు వాడై నిత్యనివాసమును చేయుచున్నాడు. 24

శౌనకాది మహర్షులారా! ఈ విధముగా గొప్పదగు వేంకటాచలక్షేత్ర మాహాత్మ్యమును మీకు తెలిపితిని. దీనిని భక్తితో వినువారు విష్ణులోకమున పూజింపబడుదురు. 25

ఇది శ్రీ స్కాందపురాణమున శ్రీవేంకటాచలమాహాత్మ్యమున
క్షేత్రమహిమను వర్ణించుట యనెడు ఏడవ అధ్యాయము.

# అథ అష్టమోఽధ్యాయః

## శ్రీవేఙ్కటేశ్వర వైభవవర్ణనమ్

శ్రీ సూతః :-

అథేదానీం ప్రవక్ష్యామి వేఙ్కటేశ్వరవైభవమ్ ।
యచ్ఛ్రుత్వా సర్వపాపేభ్యో ముచ్యతే నాత్ర సంశయః ॥ 1

శ్రీవేఙ్కటేశ్వరం దేవం యః పశ్యతి సకృన్నరః ।
స నరో ముక్తిమాప్నోతి విష్ణుసాయుజ్యమాప్నుయాత్ ॥ 2

దశవర్షైస్తు యత్పుణ్యం క్రియతే తు కృతే యుగే ।
త్రేతాయామేకవర్షేణ యత్పుణ్యం సాధ్యతే నృభిః ॥ 3

ద్వాపరే పఞ్చమాసేన తద్దినేన కలౌ యుగే ।
తత్ఫలం కోటిగుణితం నిమిషే నిమిషే నృణామ్ ॥ 4

నిస్సన్దేహం భవేదేవం శ్రీనివాసవిలోకినామ్ ।
శ్రీవేఙ్కటేశ్వరే దేవే తీర్థాని సకలాన్యపి ॥ 5

విద్యన్తే సర్వదేవాశ్చ మునయః పితరస్తథా ।
ఏకకాలం ద్వికాలం వా త్రికాలం సర్వదైవ వా ॥ 6

యే స్మరన్తి మహాదేవం శ్రీనివాసం విముక్తిదమ్ ।
కీర్తయన్త్యథవా విప్రాః తే ముక్తాః పాపపఞ్జరాత్ ॥ 7

నారాయణం పరం దేవం వేఙ్కటేశం ప్రయాన్తి వై ।
పూజితం శఙ్ఖరాజేన సచ్చిదానన్దవిగ్రహమ్ ॥ 8

తస్య స్మరణమాత్రేణ యమపీడాఽపి నో భవేత్ ।
శ్రీనివాసం మహాదేవం యేఽర్చయన్తి సకృన్నరాః ॥ 9





# ఎనిమిదవ అధ్యాయము

## శ్రీవేంకటాచలపతి వైభవమును వర్ణించుట

శ్రీ సూతుడు :-

మహర్షులారా! ఇపుడు వేంకటేశ్వర వైభవము తెలిపెదను. దీనిని వినిన వారు సకల పాపములనుండి విడువబడుదురు. 1

శ్రీ వేంకటేశ్వరుని ఒకమారు దర్శించిన మాత్రముననే మనుజునకు మోక్ష సామ్రాజ్యము లభించును. 2

కృతయుగమున పది సంవత్సరములును, త్రేతాయుగమున నొక సంవత్సరమును, 3

ద్వాపరయుగమున నైదు నెలలును, కలియుగమున నొకదినమును సంపాదింప వలసిన పుణ్యము కోటిరెట్లు ఎక్కువగా నొకేనిముషమున 4

శ్రీనివాస సందర్శన భాగ్యముచే నిస్సందేహముగా లభించును. శ్రీ వేంకటేశ్వరుని యందు సకల తీర్థములు 5

సర్వదేవతలు, మునులు, పితృదేవతలు నివసింతురు. రోజునకొక పర్యాయము కాని రెండు వేళలయందుకాని మూడు వేళలయందు కాని సర్వకాలముల యందుకాని 6

మహానుభావుడగు ముక్తిప్రదాయకుడగు శ్రీనివాసుని తలంచినను కీర్తించినను పాపపంజరమునుండి బయటపడుదురు. 7

నారాయణుడును పరదైవమును, శంఖరాజవిరాజితుడునునగు శ్రీవేంకటేశుని 8

తలచిన మాత్రమున యమునివలన భయముకలుగనేరదు. మహానుభావుడగు శ్రీనివాసుని ఒక పర్యాయమైనను అర్చించువారికి 9

కిం దానైః కిం వ్రతైస్తేషాం కిం తపోభిః కిమధ్వరైః ।
వేఙ్కటేశం పరం దేవం యో న చిన్తయతి క్షణమ్ ॥ 10

అజ్ఞానీ స చ పాపీ స్యాత్ స మూకో బధిర స్తథా ।
స జడోఽన్ధశ్చ విజ్ఞేయః ఛిద్రం తస్య సదా భవేత్ ॥ 11

శ్రీనివాసే మహాదేవే సకృద్దృష్టే మునీశ్వరాః ।
కిం కాశ్యా గయయా చైవ ప్రయాగేనాపి కిం ఫలమ్ ॥ 12

దుర్లభం ప్రాప్య మానుష్యం మానవా ఇహ భూతలే ।
వేఙ్కటేశం పరం దేవం యే పశ్యన్త్యర్చయన్తి వా ॥ 13

జన్మ తేషాం హి సఫలం తే కృతార్థాశ్చ నేతరే ।
వేఙ్కటేశే పరే దేవే దృష్టే వా పూజితేఽపి వా ॥ 14

శమ్భునా బ్రహ్మణా కిం వా శక్రేణాప్యఖిలామరైః ।
వేఙ్కటేశే మహాదేవే భక్తియుక్తాశ్చ యే నరాః ॥ 15

తేషాం ప్రణామస్మరణఽపూజాయుక్తాస్సు యే నరాః ।
న తే పశ్యన్తి దుఃఖాని నైవ యాన్తి యమాఽలయమ్ ॥ 16

బ్రహ్మహత్యాసహస్రాణి సురాపానాయుతాని చ ।
దృష్టే నారాయణే దేవే విలయం యాన్తి కృత్స్నశ ॥ 17

యే వాఞ్ఛన్తి సదా భోగం రాజ్యఞ్చ త్రిదశాలయే ।
వేఙ్కటాద్రినివాసం తే ప్రణమన్తు సకృన్ముదా ॥ 18

యాని కాని చ పాపాని జన్మకోటికృతాని చ ।
తాని సర్వాణి నశ్యన్తి వేఙ్కటేశ్వరదర్శనాత్ ॥ 19





దానములచేకాని, వ్రతములచేగాని, తపస్సులచేగాని, యజ్ఞములచే గాని నిమిత్తములేదు. దేవాదిదేవుడగు వేంకటేశుని క్షణమైనను ధ్యానించని మనుజుడు10

జ్ఞానహీనుడు, పాపాత్ముడు, మూగవాడు, చెవిటివాడు, మందబుద్ధి కలవాడు, గ్రుడ్డివాడనియే భావింపబడుచున్నాడు. వాని కెల్లపుడును చేటువాటిల్లును. 11

పురుషోత్తముడగు శ్రీనివాసు నొకపర్యాయము సేవించిన కాశికి పోవలసిన యవసరము లేదు. గయకు వెళ్లనావశ్యకత లేదు. ప్రయాగను సందర్శించు నియమములేదు. 12

భూలోకమున దుర్లభమగు మనుష్యజన్మమును బడసిన మనుజులు పరదేవతయగు వేంకటేశుని సేవించిన పూజించిననేకదా 13

వారి జన్మ సఫలతనొందుట, వారు ధన్యులగుట. సేవించనివారి జన్మవ్యర్థము. వేంకటేశుని సేవించినను పూజించినను 14

బ్రహ్మరుద్రదేవేంద్ర దేవతాదుల యనుగ్రహమునకై పాటుబడనవ సరములేదు. వేంకటేశునియందే భక్తికల మనుష్యులకు 15

నమస్కరించువారు. తలచువారు, వారిని పూజించువారికి దుఃఖములుకాని నరకముకాని సంభవింపనేరవు. 16

అనేకవేల బ్రహ్మహత్యలు, పదివేలు కల్లుత్రాగుటవలన లభించిన పాపములు శ్రీనివాస సందర్శనభాగ్యమున పూర్ణముగా నశించును. 17

ఎల్లప్పుడు సుఖముల కోరువారును, దేవేంద్రభోగము నభిలషించు వారును శ్రీనివాసుని భక్తితో నొకపరి నమస్కరించవలెను. 18

శ్రీ వేంకటాచలపతి దర్శనభాగ్యమున కోటి జన్మలలో నాచరించిన పాపములన్నియు నశించును. 19

సమ్పర్కాత్  కౌతుకాత్ లోభాత్ భయాద్వాఽపి చ సంస్మరన్।
వేఙ్కటేశం మహాదేవం నేహాముత్ర చ దుఃఖభాక్ ॥ 20

వేఙ్కటాచలదేవేశం కీర్తయాన్నర్చయన్నపి ।
అవశ్యం విష్ణుసారూప్యం లభతే నాత్ర సంశయః ॥ 21

యథైధాంసి సమిద్ధోఽగ్నిః భస్మసాత్కురుతే క్షణాత్ ।
తథా పాపాని సర్వాణి వేఙ్కటేశ్వరదర్శనాత్ ॥ 22

వేఙ్కటేశ్వరదేవస్య భక్తిరష్టవిధా స్మృతా ।
తద్భక్తజనవాత్సల్యం తత్పూజాపరితోషమ్ ॥ 23

స్వయం తత్పూజనం భక్త్యా తదర్థే దేహచేష్టితమ్ ।
తన్మాహాత్మ్యకథావాంశ్చ శ్రవణ ప్యాదర స్తథా ॥ 24

స్వరనేత్రశరీరేషు వికారస్ఫురణం తథా ।
శ్రీనివాసస్య దేవస్య స్మరణం సతతం తథా ॥ 25

వేఙ్కటాద్రినివాసం తం ఆశ్రిత్యై వో పజీవనమ్ ।
ఏవ మష్టవిధా భక్తిః యస్మిన్ మ్లేచ్ఛేఽపి వర్తతే ॥ 26

స ఏవ ముక్తిమాప్నోతి శౌనకాద్యా మహౌజసః ।
భక్త్యా త్వనన్యయా ముక్తిః బ్రహ్మజ్ఞానేన నిశ్చితా ।
వేదాన్తశాస్త్రశ్రవణాత్ యతీనామూర్ధ్వరేతసామ్ ॥ 27

సా చ ముక్తిర్వినా జ్ఞానం వేదాన్తశ్రవణోద్భవమ్ ।
యత్యాశ్రమం వినా విప్రాః విరక్తిఇచ్ఛ వినా తథా ॥ 28





ఒకరి స్నేహమువలనగాని, కుతూహలమువలనగాని, లోభము వలనకాని, భయము వలనకాని వేంకటేశుని తలంచినవారికి ఇహపరలోకములలో దుఃఖములుండ నేరవు. 20

శ్రీ వేంకటాచలపతిని కీర్తించినను పూజించినను తప్పక విష్ణు సారూప్యము నొందుదురనుటలో సందియములేదు. 21

చక్కగా ప్రజ్వరిల్లుచున్న అగ్నిసమిధలను క్షణములో భస్మమొనరించునటుల వేంకటేశుని దర్శన మన్నిపాపముల క్షణములో నశింపజేయును. 22

శ్రీ వేంకటాచలపతిని పూజించు విధానము 1) శ్రీ వేంకటేశుని భక్తుల యందు వాత్సల్యము కలిగియుండుట (లేక) శ్రీ వేంకటేశుని భక్తుల వాత్సల్యమునకు లక్ష్యమైయుండునట్లు వర్తించుట 2) శ్రీ వేంకటేశుని పూజలను సేవించి సంతోషించుట 23

3) స్వయముగా భక్తితో వేంకటేశుని పూజించుట 4) వేంకటేశునికై తనదేహమును తన సమస్త కార్యములనర్పింప సిద్ధముగా నుండుట 5) శ్రీవేంకటేశుని చరిత్రలను చెప్పుట. ఇతరులు చెప్పు నపుడాదరముతో వినుటలో శ్రద్ధ 24

6) ఆ కథలను వినునపుడు స్వరమునందు, కండ్లలోను సర్వాంగములలోను సంతోష చిహ్నములుదయించుట 7) శ్రీ శ్రీనివాసు నెల్లవేళలయందును తలంచుట 25

8) శ్రీ వేంకటాచల నివాసము శ్రీనివాసుని నాశ్రయించి జీవించుట యనునెనిమిది విధములైయున్నది. ఈ ఎనిమిది విధముల భక్తియు చండాలునియందున్నను 26

ఓ గొప్పతేజోవంతులగు శౌనకాది మహర్షులారా! ఆతడే ముక్తి నందగలుగు చున్నాడు. శ్రీమన్నారాయణునికంటె నితరుల యందెన్నడునించుకేనియునుండని భక్తిచేతను, బ్రహ్మజ్ఞానము చేతను, ఊర్ధ్వరేతస్కులగు యతీంద్రులకు వేదాంతశ్రవణమువలనను ముక్తిలభించుట నిశ్చయము. 27

ఆ ముక్తి వేదాంతము వినుటవలన బడసిన జ్ఞానములేకున్నగాని, సన్యాసాశ్రమమును స్వీకరింపకగాని, వైరాగ్యముదయించకున్న గాని కలుగనేరదు. 28

సర్వేషాఞ్చైవ వర్ణానాం అఖిలాశ్రమిణామపి ।
వేఙ్కటేశ్వరదేవస్య దర్శనాదేవ కేవలమ్ ॥ 29

అపునర్భవదా ముక్తిః భవిష్యత్యవిలమ్బితమ్ ।
కృమికీటాశ్చ దేవాశ్చ మునయశ్చ తపోధనాః ॥ 30

తుల్యా వేఙ్కటశైలేన్ద్ర శ్రీనివాసప్రసాదతః ।
పాపం కృతం మయాఽనేకం ఇతి మా క్రియతాం భయమ్॥ 31

మా గర్వః క్రియతాం పుణ్యం మయాఽకారీతి వా జనైః ।
వేఙ్కటేశే మహాదేవే శ్రీనివాసే విలోకితే ॥ 32

న న్యూనాః నాధికాశ్చ స్యుః కిన్తు సర్వే మహాజనాః ।
వేఙ్కటాఖ్యే మహాపుణ్యే సర్వపాతకనాశనే ॥ 33

శ్రీనివాసం పరం దేవం యః పశ్యతి సభక్తికమ్ ।
న తేన తుల్యతామేతి చతుర్వేద్యపి భూతలే ॥ 34

వేఙ్కటేశ్వరదేవేశం యః పూజయతి భక్తితః ।
స కోటికుసంయుక్తః ప్రయాతి హరిమన్దిరమ్ ॥ 35

శ్రీనివాసాచ్చ న సమం నాధికం పుణ్యమస్తి వై ।
వేఙ్కటాద్రినివాసం తం ద్వేష్టి యో మోహమాస్థితః ॥ 36

బ్రహ్మహత్యాయుతం తేన కృతం నరకకారణమ్ ।
తత్సంభాషణమాత్రేణ మానవో నరకం వ్రజేత్ ॥ 37

శ్రీనివాసపరా వేదాః శ్రీనివాసపరా మఖాః ।
శ్రీనివాసపరా స్సర్వే తస్మాదన్యం న విద్యతే ॥ 38





కాని అన్ని వర్ణములవారికిని అన్ని ఆశ్రమములవారికిని శ్రీ శ్రీనివాసుని దర్శన మాత్రముననే

పునర్జన్మలేని ముక్తి వెంటనే లభించును. పెద్దపురుగులు, చిన్నపురుగులు, దేవతలు, మునులు, యోగీంద్రులు 30

శ్రీనివాసుని యనుగ్రహమువలన నా పర్వతమునందు సమానాదరములు కలవారే యగుచున్నారు. "నేను చాల పాపముల నొనర్చితినే" యని భయపడవలదు. 31

లేక "నేను చాల పుణ్యముల నాచరించితి"నని గర్వపడవలదు. శ్రీ వేంకటాచలపతిని దర్శించగానే 32

నీచులు మహాత్ములను తారతమ్యము లేకుండును. మరియు వారందరును పూజనీయులే. సర్వపాపనిర్వాపకమగు మహాపవిత్ర వేంకటాచలమున 33

పురుషోత్తముడగు శ్రీనివాసుని భక్తితో సేవించినవారితో నాల్గువేదముల నెఱింగినవారైనను సమానులు కాజాలరు. 34

శ్రీ వేంకటాచలపతిని భక్తితో పూజించినవారు కోటి వంశముల వారితో మోక్ష సామ్రాజ్యమును బడయుదురు. 35

శ్రీ శ్రీనివాసుని సంసేవనముకంటె గొప్ప పుణ్యముకాని సమానమైన పుణ్యముకాని లేదు. అజ్ఞానముచే నా దేవుని దూషించినవారికి 36

నరకహేతువులగు అనేక బ్రహ్మహత్యలుచేసిన పాపము సంభ వించును. అట్టివానితో మాట్లాడినంతమాత్రముననే మనుజుడు నరకమును పొందును. 37

శ్రీనివాసుని గురించినవే వేదములు శ్రీనివాసుని విషయముగా నొనరించినవే యజ్ఞములు. శ్రీనివాసుని గూర్చియే సకలమును ఆయనకుకానిది ఇతరమేమియును లేదు. 38

అన్యత్సర్వం పరిత్యజ్య శ్రీనివాసం సమాశ్రయేత్ ।
సర్వయజ్ఞతపోదాన తీర్థస్నానే తు యత్ఫలమ్ ॥ 39

తత్ఫలం కోటిగుణితం శ్రీనివాసస్య సేవయా ।
వేఙ్కటాద్రినివాసన్తం చిన్తయన్ ఘటికాద్వయమ్ ॥ 40

కులైకవింశతిం ధృత్వా విష్ణులోకే మహీయతే ।
స్వామిపుష్కరిణీతీర్థే స్నానం దేవస్య దర్శనమ్ ॥ 41

యది లభ్యేత వై పుంసాం కిం గఙ్గాజలసేవయా ।
వేఙ్కటేశం పరం దేవం యః కదాఽపి న పశ్యతి ॥ 42

సఙ్కరః స తు విజ్ఞేయో న పితుర్బీజసమ్భవః ।
తస్మాత్ సర్వప్రయత్నేన వేఙ్కటేశో దయానిధిః ॥ 43

ద్రష్టవ్యో ఽతిప్రయత్నేన పరలోకేచ్ఛయా ద్విజాః ।
ఏవం వః కథితం విప్రాః వేఙ్కటేశస్య వైభవమ్ ॥ 44

యస్త్వేతత్ శ్రుణుయాన్నిత్యం పఠతే చ సభక్తికమ్ ।
స వై వేఙ్కటనాథస్య సేవాఫలమవాప్నుయాత్ ॥ 45

*ఇతి స్కాన్దపురాణే శ్రీవేఙ్కటాచలమాహాత్మ్యే వేఙ్కటేశ్వరవైభవానువర్ణనం*
*నామ అష్టమోఽధ్యాయః*





ఇతర కార్యములన్నియును వీడి శ్రీనివాసుని శరణుపొందవలెను, సర్వయజ్ఞములకు, తపములకు, దానములకు తీర్థస్నానములకేది ఫలమో 39

అది శ్రీనివాసుని సంసేవనముచే కోటిరెట్లు మిన్నగా లభించును. శ్రీ వేంకటాచలనివాసుని రెండుఘడియల కాలము ధ్యానించిన 40

తన యిరువదియొక్క వంశములవారును మోక్షసామ్రాజ్యము నలంకరింతురు. స్వామిపుష్కరిణీ స్నానము శ్రీనివాసుని సందర్శనభాగ్యము 41

లభించిన మనుజులకు గంగానదిలో మునుంగవలసిన యవసరములేదు. పరదైవమైన శ్రీ వేంకటేశుని నెన్నడును సేవించనివాడు 42

సంకరజాతియందు పుట్టినవాడుగా తలంపబడునేగాని తండ్రివలన కలిగినవాడు కాడు. కావున నేవిధముగానైనను కృపాసముద్రుడగు శ్రీనివాసుని 43

మోక్షమునుగోరి సందర్శింపవలెను. మహర్షులారా । ఇట్లు శ్రీ వేంకటాచలపతి వైభవమును తెలిపితిని. 44

దీనిని ప్రతిదినము భక్తితో చదివినవారు వినినవారు శ్రీ వేంకటేశుని సేవించిన ఫలితమును బడయగలరు. 45

*ఇది శ్రీ స్కాందపురాణమున శ్రీ వేంకటాచలమాహాత్మ్యమున*
*వేంకటేశ్వర వైభవమును వర్ణించుటయనెడు ఎనిమిదవ అధ్యాయము.*